శ్రీ ర స్తు.

లక్షణకవి కస్తూరి రంగయకవికృత

# ఆనందరంగరాట్ఛందము.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము.

1922.

All Rights Reserved.

| పేజీ. | పద్యము. | పంక్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|---|
| 39 | 55 | 3 | వార | తార |
| | 57 | 2 | కారయితా | కారయితు |
| 40 | 72 | 2 | బురువై | బురువౌ |
| 41 | 79 | 1 | బోనాడుదురో | బోనాడుదురా |
| | 82 | 1 | కురుజా | కురూజా |
| 43 | 102 | 2 | వేదినః | వేధినః |
| | 104 | 1 | వ్యాప్తంబై | వాప్తంబై |
| 45 | 119 | 1 | సర్ణములకు | పర్ణములకుఁ |
| 46 | 124 | 2 | సేనాని | సేనాని |
| | | 7 | లాగు | లాకు |
| | 126 | 2 | కసమువు | కసమపు |
| | 127 | 2 | యయితులు | దయితులు |
| 47 | 131 | 2 | సనము | సవము |
| | | ,, | సనని | సవలి |
| 49 | 144 | 2 | గను | గనుక |
| 51 | 165 తర్వాత | 1 | కవిసరిర్ప | కవిసర్ప |
| | 166 | 1 | గీస్తుత్యా | గీస్తుత్యా |
| 52 | 173 | 3 | లోప్పు | లోప్పుఁ |
| | ,, తా | 4 | చొప్పున | చొప్పునఁ |
| 53 | 175 | 4 | నిడ | నిడఁ |
| | 177 | 2 | దాఁగృతి | దాకృతి |
| | 180 | 3 | కప్రుడు | కొక్షగు |
| 54 | 186 | 2 | కమర | కమగు |
| | ,, తా | 4 | మూడు | మూఁడు |
| 55 | 194 | 1 | గజానాం | గణానాం |
| 56 | 200 | 2 | గొత్రైయ...గూడే | గోత్రీయ...గూడ |
| 57 | 209 | 4 | ఘటా | ఘట |
| 61 | 233 | 2 | డగు | దగు |
| | 237 | 2 | విడఁగా | లిడఁగా |
| 62 | 241 | 8 | భెల్లు | బెంట్లు |

| పేజీ | పద్యము. | బంతి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|---|
| 63 | 248 | 2 | క్రియమ్ | శ్రియన్ |
| 65 | 258 | 2 | మెసగు | మెసఁగు |
| 68 | 269 | 7 | కేశ | కేశవ |
| | 270 | 4 | విప్రలకు | విప్రకుల |
| | 272 | 2 | భైక్షవం | చైక్షవం |
| 69 | 275 | 1 | వారితావి | వారితాలి |
| 70 | 280 | 1 | శాబామ్ | శాబామ్ |
| 73 | 6 | 3 | పభబభల్ | పఫబభల్ |
| | | 4 | పవర్గు | బవర్గు |
| 73 | 8 | 2 | ముఞ్ | ముల్ |
| 74 | 11 | 7 | ఘుఙ్ | ఘుఞ్ |
| 77 | 25 | 2 | తగుఁ | తగఁ |
| | 27 | 1 | కోష్ఠం | కోష్ఠ |
| 81 | 56 | 1 | దనుపట్టు | గనుపట్టు |
| 82 | 62 | 2 | కలఁతిగ | కలతిగ |
| 84 | 77 | 2 | లగు, ప్రథమ | లగుఁ, బ్రథమ |
| 85 | 89 ముందు | 1 | ఆనుశాసతిక | ఆనుశాసనిక |
| | | | (అంతట నిట్టే సవరించుకొనునది) | |
| 87 | 105 | 2 | శ్లేశ | క్లేశ |
| | 106 | 1 | చి, ట్టేసియు | బి, ట్టేనియు |
| | | 8 | చిందఅవందఅగుఁగాఁగ | చిందఅవందఅగాఁగ |
| 89 | 117 | 1 | రాజులఁ | రాజుల |
| 91 | 150 | 1 | వినంగా | వినఁగా |
| 94 | 158 | 1 | నిషివిషు | మసిషివి |
| 96 | 180 | 1 | దేశ్లీ | దేశి |
| | 181 | 2 | బ్బరపు | బ్బురపు |
| 98 | 193 | 1 | నలినఁ | నలిఁ |
| | 194 | 2 | వాగ్ఘారుఁ | వాగ్ఘరుఁ |
| 103 | 289 తా | 1 | క్ష్బ్ధ | క్ష్మాబ్ధ |
| 106 | 261 | 8 | ముప్పిఁ | ముష్టిఁ |
| 110 | 294 | 2 | సర్ధింపంగ | మర్దింపఁగ |

| పేజీ. | పద్యము. | బంతి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|---|
| 111 | 302 | 1 | జ్ఞాయ | జ్ఞాన |
| | 308 | 2 | య్యానుే | యాను |
| 113 | 324 తా | 2 | జ్ | అజ్ |
| 117 | 357 | 2 | మేనుగఁ | మేనునఁ |
| 125 | 41 | 1 | జరిప | జరిత |
| | | ,, | బరగు | పరగు |
| | | 2 | జెవ్వులకు | జెవ్వులకుఁ |
| 127 | 54 | 3 | గాన | గావ |
| | 56 | 3 | పాటి | సాటి |
| | 59 | 1 | వచ | నీచ |
| 127 | 61 | 1 | నురలు | నరలు |
| 128 | 70 | 1 | మెకట | లోకట |
| 131 | 89 | 1 | బండి | బంతి |
| | 91 | 1 | వ్రానిఁ | వానిఁ |
| | | 2 | లబ్దా | లబ్ధా |
| 132 | 94 | 3 | విడుచు | లిడుచు |
| | 95 | 2 | మాత్రలనో | మాత్రనయొ |
| | ,, | 4 | నాలుగన | నాలుగవ |
| | 95 తా | 3 | 32 | 3౨ |
| | | 4 | యింటి | యింట |
| 136 | 106ముందు | 1 | ప్రసవపర | ప్రసవశర |
| 148 | 135 | 2 | జండప్పృష్ట్వ | జాడన్పృష్టో |
| 149 | | 2 | ఖేదంబులు | భేదంబులఁ |
| | | 12 | పష్ఠికి | షష్ఠికేఁ |

144 వ పేజీలో 164వ పద్యమునకుఁ దర్వాత పద్యసంఖ్య మారినవి.

శ్రీ ర స్తు.

# ఆనందరంగరాట్ఛందము.

---

## పీ ఠి క.

శ్రీవక్షస్స్థలి ముద్దుగుల్కుచును ధాత్రీదేవినీలాసతుల్
తీవిం బ్రేమల నొప్ప నిర్జరసమూహాటీకోటి సద్భక్తిచే
సేవ ల్సేయఁగ హర్షరీతిఁ గొలువై చెల్వొందు లోకేశ్వరుం
డావిష్ణుం డొగిఁ బ్రోచుఁగాత దయతో నానందరంగాధిపున్. 1

ఉ. తెల్లనికొండ యిల్లుగను దెల్లనిగిబ్బరౌ వారువంబుగాఁ
జెల్లనిరేఖఁ దాల్చికొని తెల్లనిమిన్కులవానిఁ బువ్వుఁగాఁ
దల్లని త్రాఁచు సొమ్ముగను దెల్లమిగాఁ గయికొన్నయట్టి యా
తెల్లనిసామి రంగనృపధీమణి కీవుతఁ గీర్తిసంపదల్. 2

చ. ముదిమయు వారిలోనఁ గడుముఖ్యుఁడు ముందటిజాతి కేఁడు ప్రాఁ
జదువుల కాణయాచి పజసామి తనంత నె కల్గుమేటి న
న్నదుటను బ్రాయసంప్రతి కను ల్దగ చాకము గల్గువేల్ప స
న్మోదమున రంగభూపతికిఁ బూర్ణతరాయు వొసంగుఁ గావుతన్. 3

సీ. ఘనమహాపద్మవైఖరి నంఘ్రులు వహింపఁ గచ్ఛపసుహీమ మీఁగాళ్లు గాంచ
మకరసంతదనుఁ జేమఁటు జంఘ లింపొంద శంఖరీతి గళంబు సరవిఁ జెందఁ
బద్మరాగప్రౌఢిఁ బాణిద్వయము గేరఁ గుందవిస్ఫూర్తిఁ బల్కులదుర మీఱ
నిందీవరోన్నతి నీక్షణంబు లదల్ప నీలవైభవముఁ బెన్నెఱులు దాల్ప
తే. సామకుందవక్షస్స్థలి నమరులక్ష్మి, ప్రకటమతియగు వజారతరాయవిజయ
రంగ దానందరంగధరావిభునకుఁ, జెలఁగునవనిధు లిచ్చి రక్షించుఁ గాత ! 4

సీ. బలుఁ దావి సుధదీవివలె తీవి గలమోవి పై దంతకాంతులు పరిఢవిల్ల
నునుగప్పుమవిచొప్పునను మెప్పు గలకొప్పు నవలతఁ బుట్టిల్లుగను జెలంగ
సితధామఁ దగుసోముగతి గోము గలమోము నను నవ్వువెన్నెల లెసఁగి కాయ
మరుతూపులను బాపు నెఱవైపు గలచూపులందు దయాదృష్టి చిందుచుండ

తే. నీపరాశక్తికన్న వేల్పెవరు మిన్న, గన్నవేలుపని విపన్నగణము లెన్న
మారునిసామేనుఁ గైకొన్న యయ్యపర్ణ, పూని యానందరంగేంద్రుఁ బ్రోచుఁగాత!

సీ. వాలుకపై నటనము సేయుఁగజయాన పుస్తకరూపమై పొసఁగుచాన
భజన చేసినవారిపాలి కల్పకవల్లి యన్నిభాసలు తానయైనతల్లి
మూర్ధమ్మైనను జగత్పూజ్యఁ జేయునవధూటి యఖిలవర్ణాత్మక యైనబోటి
నిస్తులశోణమాణిక్యవీణాపాణి మత్తవనప్రియమంజువాణి

తే. వాణి శ్రీనందగోపాలవంశజలధి, రాజతిరువేంగళేంద్రగర్భప్రశస్త
నవ్యమౌక్తికమైన యానందరంగ, నృపమనోంబుజమున నెప్డు నిలుచుఁగాత! 6

తే. ఆనయమును దాను గజముఖుఁడయ్యుఁ దండ్రి, యైనపంచాస్యుచేఁ బూజ నందిగట్టి
గణపతి సమగ్రభోగభాగ్యంబు లొసఁగుఁ, గాత యానందరంగభూకాంతునకును.

వ. అని ప్రార్థించి. 8

సీ. ఆదిమసుకవి భీమనకు దండము వెట్టి యన్నయభట్టుకు నర్థి మ్రొక్కి
యమరఁ దిక్కనసోమయాజికిఁ గేల్మోడ్చి కవిరాక్షసునకుఁ జోకఁ బ్రణమిల్లి
అల్లసాని పెద్దన కంజలి గావించి శ్రీనాథునకు రెండుచేతు లెత్తి
రంగనాథునకు సాష్టాంగంబు గావించి యలభాస్కరునికిఁ జోహారు చేసి

తే. బాణ భవభూతి భారవి భాస కాళి,దాస దండి మయూరాద్యుదారసుకవి
రాజిరాజత్పదాబ్జపరాగ మెలమి, మస్తకస్థలి ధరియింతు మహితభక్తి. 9

ఆ. వాణి వేణిరీతి వన్నెగా మిన్నగాఁ, గలియఁ గూర్చు కవిత కవిత గాక
కసువ..నట్లు పస లేనికవితయుఁ, బలుకఁ గవిత యగునె పవిదె గాక. 10

ఉ. ఒప్పును దప్పులేనికృతి యుగ్మలి.........తిరొప్పునుక్
దప్పును రెండు గల్గుకృతి దక్కఁగ హీనపు నాతిజాతి రో
తప్పును లేక యొప్పుగను దార్కొనుసత్కృతి రూపరేఖలన్
జొప్పడు ప్రౌఢ యౌ వయసు సుందరిరీతిగ బా తలంపఁగన్. 11

వ. అని యిష్టదేవతానమస్కారంబును సుకవిపురస్కారంబును గుకవితిరస్కారంబును గావించి యొద్దియేనియు నొక్కదివ్యప్రబంధంబు నిబంధింపఁగా మది నెంచు నవసరంబున. 12

సీ. తనయుక్తి తనభక్తి తామరసాసను నతనితనూభవు నపహసింపఁ
దనకీర్తి తనమూర్తి దైత్యకులాంతకు నతనితనూభవు నటమరి(టి)ంపఁ
దనశక్తి తనబల్మి దాక్షాయణీభర్త నతనితనూభవు ననువుఁ గాంచఁ
దనపైపుఁ దనరొంపు ధారాధరతురంగు నతనితనూభవుఁ బ్రతిభ మించ

ధరణి ప్రాంసుమహారాజదత్తమత్త, కరటిఘటఘోటకభటాదిఘనవిభూతి
ప్రబల శ్రీమద్విజారతరాయవిజయ, లాంఛనానందరంగధరావరుండు. 13

అమితవిక్రము లైనవాదురావు లొకచోట నొకచోట మత్తరావుత్తతతి
సరిలేక మితిమీఱుసరదారు లొకచోట నొకచోట రాయబారికసమాజ
మమరఁ గుంపినివర్తకావళి యొకచోట నొకచోటఁ దక్కుసుద్యోగిజనము
ఘనధరామండలాఖండలు లొకచోట నొకచోట రాయనియోగిచయము

లొకట శాబ్దికతార్కికసుకవిరాజ, వందిమాగధగాయకవైణికభట
నటవిటులుగొల్వఁగా సమున్నతవిభూతి, రమణఁగొల్వుండె నానందరంగవిభుఁడు. 14

వెండియు సముద్దండభుజాదండమండలాగ్రఖండితారిభూమండలాఖండలశుండా
లకాండవరూథినీమండలుండును, మండలీకృతకోదండ ముక్తచండకాండదండి
తాభియాతిసమూహ ఢిల్లీశ్వరప్రముఖరాజన్యమూర్ధన్యమస్తక నిస్తుల కోటీరకోటీ
రచితశోణమణి శ్రేణీవిరాజిత పదరాజిత ప్రాంసుమహారాజేంద్ర హృదయాను
గతచర త్కుంపినీప్రభువర్య సర్వకార్యనిర్వాహణచణ మనీషావిశేషుండును,
శేషశయనచరణారవిందమకరంద తుందిలేందిందిరాయమాణ మానసక థాభి
(కిడాంబి) శ్రీనివాసాచార్యవర్యపదభక్తిశైభవుండును, భవనాంతర ప్రవర్ధమాన
సామ్రాజ్యలక్ష్మీవిలాసభాసురుండును, సురధేను మందాకినీ మందార కుందార
వింబారి బృందారకాహారహారడిండీర తుషారక్షీరపారావారవారణాహిత సితఘ
నాఘన ఘనసారనారదపారదశారదాశరధరదరపురస్స హరగిరిశుభ్రమరాళ హరి
దంతకరిదంతనితాంత కాంతియశస్సమాక్రాంత భూనభోంతరుండును, తరతమ
ప్రజ్ఞావిచక్షణుండును, క్షణక్షణ ప్రవర్ధితోత్సాహబాహుళ్యుండును నగుచు నిగ
నిగమను మగతాలనిగరాలజిగి చాలఁజాలుకొను జాళువారుటంపు బోదియలప్రోది
యుల మించుపగడాలజగడాలకంబంబుల డంబుమీఱి విడంబించునిరాజచందువుల
నందగించి చెలువొందె నిండుసరిగెబవాతిపనివాఱ్వజాలరులకా జాలుకొని శ్రోత్త
ముత్తియపుగుంపుల నింపఁజాలుతివాసులరతనంపు జతినంబుల మించు జలతారు
బారిమెఱుఁగుదిండ్లు బటువుదిల్లలు నుల్లసిల్లుకొల్వుకూటంబున సుఖాసీనుండై
సకలరాజాధిరాజపరివృతుం డగుపట్టాభిరామమూర్తి తెఱంగున నిఖిలయాదవసమ
న్వితుండైనకృష్ణదేవుని తీవిని సమస్తబృందారకసంసేవితుం డైనదేవేంద్రునిచందం
బున నపారతారకాగణమధ్యభాసమానుం డగుపూర్ణచంద్రునియోజం దేజరిల్లుచు
నొకయెడ జితామిత్రు లగుమిత్రులును, నొకచెంతఁ బురోహితు లగుపురోహితు
లును, నొకచాయ గాయకులగుగాయకులును నొకదండఁ బండితు లగుపండితులును,
నొకయోర నర్థు లగు నర్థులును వెలయ నొకక్రేవ నిజకీర్తిప్రతాపదీపిత గద్యపద్యా

త్తకదివ్యప్రబంధంబుల వందిబృందంబు కైవారంబు సేయ నొకతెప భావధనశాస్త్ర ప్రవీణ లగుగణికామణికాగణంబులు స్వాభావరీతి సకారమ్యంబుగ నృత్యగీతవాద్యాభినయంబు లభినయంబుగా మెరయింప నొకచక్కి రాయసము లగురాయసములును, నొకవంకఁ బ్రవర్తకు లగుప్రవర్తకులును, నొకచోట, నిష్కపటవంతు లగునిష్కపటవంతులును, నొకపొంత మహాదాశుచిత్ర విస్తారశ్లేషావిశేషాధిక సాహిత్యంబులు కవిరాజులు ప్రకటింప నొకయిక్కఁ బరమపావనరామాయణభారత భాగవతాష్టాదశపురాణేతిహాసప్రసంగ నిగూఢార్థ తత్పరతావాదప్రతివాదంబులు సేయుశాస్త్రజ్ఞు లెసంగ నొకదాపున బహువిధసమర నిపుణతాసహాయశూరవీర సందోహంబును, నొకచేరువ నప్పాజి భట్టి యుగంధరాదిమంత్రి మూర్ధన్యప్రతిమాన మనీషావిభవాప్రతిమాన మానభాసమాను లగునమాత్యశేఖరులును, నొక్క దిక్కున నటవిటభట పరిహాసిక వైణిక వైతాళిక ప్రముఖపరివారంబును యథాస్థానంబులం బరివేష్టించి కొలువ భూలోకదేవేంద్రునిచందంబున వైభవోన్నతుఁడై పేరోలగంబునఁ గొలువుండి. 15

మ. నను శ్రీసాంబపదాబ్జసేవకు నపర్ణాపూర్ణకారుణ్యభా
జనసంశీలుఁ జతుర్విధాంధ్రకవితాసల్లక్షణగ్రంథశో
ధనధీసంయుతు భావగర్భితపదపద్యాళిప్రబంధానుబం
ధనునిన్ గస్తురిరంగసత్కవిని జెంతం బిల్చి సెయ్యంబునన్. 16

మ. కవితాధోరణి సెన్న నీవలె సమగ్రఖ్యాతి గైకొన్నవా
రవనిం బ్రౌఢు లనేకు లొప్పెదరు వారల్లెందఱున్నన్ భవ
త్కవితల్ భద్రకరంబు లయ్యె నదిగాకన్ మాకుఁ బట్టంపుస
త్కవి వీవైతివి గావునన్ బుధమణీ కస్తూరిరంగాగ్రణీ! 17

క. అబ్బురముగ నీచే నొక, కబ్బము గావించి దానిఁ గైకొని కీర్తుల్
జొబ్బిల నందఱితో నను, గబ్బిగఁ బాలన మొనర్తుఁ గడు ముద మొదవన్. 18

తే. సప్తసంతానములను శాశ్వతయశంబు, దనరఁ జేయును సత్ప్రబంధంబు గాన
గరిమతో నొకలక్షణగ్రంథమును మదంకితమ్ముగ రచియింపు మనుచుఁ బలికె. 19

వ. సగౌరవంబుగా సన్మానించి పనిచిన నమందానందంబు డెందంబున సందడింప మందిరంబునఁ జేరి మదంతరంగంబున. 20

క. భువనోపకారముగ నన్నవమగ నాపేర లక్షణగ్రంథమునున్ (మునక)
వివరింపు మనుచుఁ బలుకుట, నవరణ నేఁ జేయుసుకృతసారము గాదే! 21

వ. కావున నాదిమకవిభీమన ప్రభృతులు గావించినదశవిధచ్ఛందంబులు, లక్షణశాస్త్రంబులుం గ్రోడీకరించి యందుఁ గలసారం బంతయు లక్షణంబుగాఁ గైకొని కాళి

దాసాదిగీర్వాణకవులు నన్నయభట్టప్రముఖాంధ్రకవులు గావించిన మహాకావ్యం
బులందు లక్ష్యంబులు వివరించి సకలకవిసమ్మతంబుగా నానందరంగచ్ఛందం బను
లక్షణగ్రంథంబు విస్తరించెద 22

తే. వనలతోఁ గూడి వాసించు నాగరత్ని, శంఖమునఁ గూడి తీర్థ మౌజలము భాతిఁ
బూర్వసుకవీంద్ర సాహిత్యములను గలసి, నేను రచియించుసాహితి నెగడకున్నె? 23

వ. అని యిం తిం తనరానిసంతసంబున వజారత రాయవిజయానందరంగ రాయచక్రవర్తి
పేర నంకితంబుగ ఛందంబుఁ బొందింప నుద్యుక్తుండ నగుటం జేసి తత్కృతిపతి
వంశావతారం బభివర్ణించెద. 24

సీ. ఏదేవ దేవునిపాదపరాగంబు శిరసావహించు నిర్జరసమూహ
మేమహామహుదివ్యనామకీర్తనములు భజనగావింతురు పరమమౌను
లేస్వామిశుభమూర్తి నీక్షింప నుదిఁ గోరి కమలజప్రముఖులు వెదకుచుందు
రేదయానిధియపాంగేక్షణం బాశించి వ్యాసాదిసద్భక్తు లాశ్రయింతు
తే. రట్టిపురుషోత్తమునిఁ బరమాత్ముఁ డైన, కృష్ణదేవుని సుతునిఁగాఁ బ్రేమఁ బడసి
బలిమిఁగలిమిని మించి వేల్పల్లెనుండు, నందుఁ డొక నాఁడు సంతతానందుఁ డగుచు.

సీ. శ్రీకృష్ణమూర్తి నీక్షించి మించినభక్తిఁ "బరమాత్మ జగదీశ భక్తవరద
నీ విట్లు ఎను దేవదేవకీదేవులకడుపునఁ బుట్టి నాకొడుక వనఁగ
నమరి సమస్తలోకములను సత్కీర్తి యొనరఁ జేసితివి యింకొక్కమనవి
యున్నది నీవు సమున్నతప్రేమ మద్వంశంబున జనింపవలయు" ననుచు
తే. వెలమిఁ బ్రార్థింప నట్టులే కలియుగమున, నవతరించెద నని చాల నాదరించి
పలుక నానందుఁ డుల్లంబు పల్లవిల్ల, నల్ల వేల్పల్లె శ్రీ లుల్లసిల్ల వెలసె. 26

క. అతనిమనుమలు భువన, ఖ్యాతభుజాబలవినిర్జితారాతిధరి
త్రీతలనాథులు కొండఱు, నూతనరాజ్యపరిపాలనోత్సుకు లగుచున్. 27

తే. ప్రబలి తమకు విభాగసంప్రాప్త మగుచు, నెగడుమంజీరవాణీమణీతటాక
మంచితనిజోత్తమాంగంబు లనుపురత్రయమును నేలుచు నుండిరి హర్షమునను. 28

క. ఆం తగ్రవంశజుఁడు గో, విందనృపతి యయనపురము వెస నేలుచు శ్రీ
లంది యశంబొంది విజయ, నందనుఁ డను పేర వెలయునందనుఁ బడసెన్. 29

వ. ఇట్లు వడసిన యాకుమారశిరోముఖుఁడు దినదిన ప్రవర్ధమానుండై, చతుష్షష్టివిద్యా
విశారదుండై సకలశుభలక్షణలక్షితుండయి తేజరిల్లుచు నొక్కనాఁడు మృగయా
వినోదంబుగా వనాంతరంబునకుం జని యచ్చట విహరించుసమయంబున. 30

సీ. ఘనుఁడు విద్యారణ్యుఁ డను పుణ్యపురుషుఁడు, బహుళతరైశ్వర్యపదవిఁ గోరి
పరదేవతోపాస్తి బహుకాల మొనరింప, నయ్యంబ ప్రత్యక్షమగుచు నీదు
కోర్కె లీడేర్తు నింకొకజన్మమున కంచుఁ, బలికిన వ్యాకులపాటుఁ జెంది
సన్న్యసించినను దత్క్షణమున నాదేవి, సాన్నిధ్యమై మహైశ్వర్యసమితి
తే. బలిమి నొసఁగినఁ జింతించి తెలివిఁ గాంచి, విజయనగరాఖ్యపురము గావించి మించి
దీనిఁ బాలించుటకు యోగ్యుఁ డైనవాఁడె, యెవ్వఁడో యని యాత్మలో నెంచుచుండ.

తే. ఆమహారణ్యసీమ వేఁటాడు విజయ,నందనునిఁ జూచి యతని నానగరమునకు
శ్రీకరంబుగఁ బట్టాభిషిక్తుఁ జేసి, విజయనందనరాయ లనఁ బేరొసంగె. 32

చ. అతఁడు సమస్తభూమివలయం బనవద్య విశేషనీతిప
ద్ధతిఁ దగ నేలుచుం గుటిలదర్పవిరోధివరూధినీహిమ
ప్రతతిసహస్రభానుఁ డనఁ బ్రస్తుతికెక్కె మనోజ్ఞభాషియై
శ్రితజనపోషియై ప్రజలఁ జేకొని ప్రోచెను వన్నెవాసిగన్. 33

సీ. ఆమహామహునకు రామచంద్రాఖ్యరాయలు పుట్టె నతనికి నెంచ (యంబ) దేవ
రాయ లావిభునకు రాజశేఖరరాయ లానరేంద్రునకు గోళనరసింహ
రాయ లతనికి శ్రీరామచంద్రేశుఁ డాఘనునకు లాంగూలగజపతీంద్రుఁ
డతనికి గరుడమహాదేవరాయ లాధీరున కచ్యుతదేవరాయ
తే. లాయనకు వీరనరసింహరాయనృపతి, చంద్రు లుదయించి గండఱు ఛత్రపతులు
చక్రవర్తులునై ధరాచక్ర మేలి, మేలుఁ గాంచిరి ప్రజలు మేల్మే లనంగ. 34

సీ. ఆవీరనరసింహభూవరుపట్టంపురాణి లక్ష్మమయందు రామదేవ
రాయలు తిరుమలరాయలు శ్రీరంగరాయ వేంకటపతిరాయఘనులు
హేమంతరాయ లీరేవురు పుట్టిరి యడపకత్తె నదీపాలి యందుఁ
గృష్ణరాయలు పుట్టి కీర్తిగా నప్పాజి యనుమంత్రిఁ గూడి రాజ్యంబుఁ జేసె
తే. యశము రెట్టింప బంధువు లనుమతింపఁ, దొలుతఁ జెప్పిన రేవురుదొరలు కొంత
సీమ కధిపతులై రందు రామదేవ, నృపతిమణి చంద్రగిరిదుర్గ మేలుచుండె. 35

క. ఆరామదేవరాయధ,రారమణునకును దివాకరసమద్యుతియై
మీఱి కళాధరుఁ డనెడుకు,మారుఁడు జనియించె వంశమండనుఁ డగుచున్. 36

చ. లలితగుణాభిరాముఁ డకలంకయశోవిభవుండు సింహస
ద్బలుఁడు కళాధరుండు తన తాతలనాఁటిమిరాశి యై సము
జ్జ్వలబలశాలియై యనఁగఁ బట్టణరాజ్యముఁ జేరి యచ్చటం
జెలువుగ రాజ్యపాలనము సేయుచునుండె ననేకవర్షముల్. 37

క. వెరయోధ తదీయకళాధరునకుఁ గామునికి గర్భదారకుఁ డనఁగా
వరపుత్త్రుఁ డొకఁడు పుట్టెను, గరికలభమతిని బలవికాస ప్రౌఢిన్. 38

వ. అతఁడు దినదినప్రవర్ధమానుం డై నిఖిలవిద్యానిధానుం డై వదాన్యగుణవిభాస
మానుం డై యయ్యనగరము పాలించుచుండెఁ దదీయకీర్తి నిఖిలదేశంబుల నిండి
యెండుకొనినం జూచి కుముదుంబు మొదలుగాఁ గలకవిదిగ్గజంబు లెనమండ్రు
గోలకొండనుండి వెలువడి యాగర్భదారకనృపాలుని రాజధాని యైన యయ్యన
పురంబుఁ జేరి నగరివాకిట వచ్చె నెవ్వ నంతు వద్దకణజంబు ముందఱఁ జిందియున్న
ధాన్యం బేర్పఱించు నేర్పరియే గర్భదారకుం డని యచ్చటివారలచే నెఱింగి యిట్టి
వాఁడు మన కేమి త్యాగమీయఁబోయెడి నెందుకు వచ్చితిమని మంతనంబున
గొంతచింతించి యంతలో నినుమంత దిటవుఁ దెచ్చుకొని యతని చెంతం జేరి యాశీర్వ
దించిన రాజన్యమూర్ధన్యుండు వారియంతరంగం బెఱింగి చిఱునవ్వు నవ్వుచు
యవ్విద్వన్నికరంబును దన యంతఃపురంబునకుం దోడ్కొని పోయి రంగలరారు
బంగారుపళ్లెంబులఁ జిరత్నంబు లగునవరత్నంబు లుంచి చేఱు చేఱు వడ్డించి భుజి
యింపుఁ డని యుపచరించిన నయ్యర్థు లతనిసమర్థతకు హెచ్చుగా మెచ్చినం జూచి
యనంతరంబ షడ్రసోపేతంబుగా భోజనంబుఁ జేయించి వలయు ధనకనకవస్తు
వాహనభూషణాంబరంబులు బహుమతు లొసంగి యొసంగినప్రేమను వీడ్కొలి
పిన వార లుప్పొంగి. 39

సీ. శిబిన్నపాలుఁడు ఘనశ్రీమంతుఁ డై యుండి తూఁచియిచ్చిన యట్టికొంచెఁ దనము
వైరోచనుఁడు చక్రవర్తి యై యుండి యాఁ గొలిచి యిచ్చిన యట్టి పలుచఁదనము
పుడమిలో ధారాధరుఁడు ఘనుఁ డై యుండి వెలలు నెట్టుట యిచ్చు ములుచఁదనము
వెరదాత యనుపేరఁ బరఁగి రాధేయుండు బదులుకు బదులిచ్చుపరుసఁదనము
తే. పొర నిందించి నీకీర్తి సన్నుతించు, వారికిని వారి...యవ్వారిగాను
ధన మొసంగెడుదాతలదాత వీవె, ప్రకటగుణశీల గర్భదారకనృపాల ! 40

చ. ఇఁక నినువంటిదాత గలఁడే త్రిజగంబులలోన నెన్నఁగా
సకలగుణాభిరామ యని సారెకు సన్నుతిఁ జేసి గోలకొం
డకుఁ జని గర్భదారకుగుణాతిశయంబుల నెల్ల మేలు త
ప్పక మలకాంకభూపతికిఁ బల్కిన నాతఁడు సంతసింపుచున్. 41

తే. గర్భదారకుఁ బిలిపించి గారవించి, ఛత్రపతి యనుపేరను వేత్రపురము
కోటిరాజ్యంబు రథరథ్యపంజరములు, సన్నుతు లొసంగి పనుప నుత్సాహలీల. 42

ఉ. వేత్రపురంబుఁ జేరి కనువేడుక మీఱఁగ దానధర్మముల్
పాత్ర మెఱింగి సేయుచు నపారయశంబును గాంచి యొంతయుం

బుత్రులు లేమి డెందమునఁ బొక్కుచు నుండెడు గర్భదారక
చ్ఛత్రపతిక్ష్మాపతికి సారసనేత్రు దయాసమగ్రతన్. 43

క. శ్రీలక్ష్మాంబయు(ఁ బలి)దును, శోభనరనాథశౌరి సూనృతభాషా
శీలుఁడు పడసుల నరణీ, పాలుఁడుఁ దిరుమలవిభుండుఁ బ్రభవించి రొగిన్. 44

వ. అందు. 45

సీ. సకలజనామోదచర్య వాక్యప్రౌఢి నేదాత యాధాత నెగ్గులాడుఁ
గమనీయరూపరేఖావిలాసస్ఫూర్తి నేభర్త శ్రీభర్త నెగురుమాడు
వసరూనతరసమగ్రైశ్వర్యవిఖ్యాతి నేరాజు రారాజు నే పణంచుఁ
బ్రవిమలతేజోవిభాసమానోన్నతి నేయినుం డాయినునాయఁ దెగడు
తే. నట్టి శ్రీనందగోపవంశాబ్ధిసంప్రగర్భదారకనరపాలగర్భశుక్తి
మౌక్తికం బైన శోభయమహీశరేంద్రు, సుగుణముల నెవ్వరికి నైనఁ బొగడవశమె.

తే. అట్టి సరయోధ యగుశోభయాధిపతికి, శ్రీమదలమేలుమంగాసమానమణికిఁ
బొమ్మయప్రభుఁ డుదయించి భోగభాగ్య, గరిమ సరమన్నదొరలెన్న ఖ్యాతిఁ గాంచె.

చ. వెలవెలఁ బోక యప్పుగొని వృద్ధిని జెందక మూలవస్తువుల్
అల్లి భువిఁ బాఁతుకోకను ఫలావధి నొందక ని(ల్పి)చ్చి యిచ్చి యా
కులపడకుండ నేని యొకకొంత సమం బగుఁ గల్పకం బిలన్
వెలయఁగ బొమ్మయప్రభుని విస్ఫుటదానకలావిభూతికిన్. 48

వ. అని జనులు వొగడ ఖ్యాతిని గాంచి. 49

క. నయనమ్మయందుఁ గనియె, న్నయనోత్సవ మొంద సుతుల నయముగఁ బెదబొ
మ్మయనరనాథుని చినబొ, మ్మ మధీశునిఁ గవనసూరు నమితోదారున్. 50

సీ. ఆచిన్నబొమ్మనృపాగ్రణిగర్భాబ్ధిసంగ్రుఁ డై బొమ్మ యుత్తమపుండు
నయనప్రభుండు కృష్ణప్రభుండు వర్ధమానావనిపతి రామధీపరుండు
లక్ష్మీనృపాలలలామంబు నగఁ బెట్టిపుట్టి లోలనగురును బుత్రి యైన
మంగళావతి పుట్టె మహిఁజాల వర్ధిల్ల నంద్రగాఁదగు బొమ్మయాధిపతికి
తే. జాయ యైతిరుమానుజమ్మ యందు, శేషగిరివిభుండు శ్రీనివాసవెంకటేంద్రు
డనఁగ నిద్దఱుసుతులు మంగమ్మ యనెడు, తనయ జనియించి కాంచిరి భువనయశంబు.

క. శివిని నావెంగడధా, త్రీవిభునకు నందనులుగఁ దిరుమలనాథుఁడున్
గోవిందనృపతి వెంగడభూవరు లుదయించి రమితభుజబలు లగుచున్. 52

తే. చతురుఁ డౌతిర్మలధరాధిపతికి వెంకటాచలక్ష్మాపాలశేఖరుం డవతరించె
మతియు గోవిందనరనాథమణికి రంగస్వామి జనియించె నుగుణాబ్ధి రామఁడనఁగ. 53

వ. ఇంతకు మున్ను వివరించియున్న బొమ్మన్నపాలక రామానుజాంబికాగర్భశుక్తి ము
క్తాయమానభవ్యగాత్రుండును, సకలజనమిత్రుండును, బుధ్యాచారిత్రుండును,
నైనతిరువేంగడధరణీరమణుండు శుక్లపక్షసుధాకరునిచందంబున దినదినప్రవర్ధమా
నుండై రాజాధిరాజపూజనీయుండై తేజరిల్లుచు. 54

సీ. నీలకంధరురీతి నీలకంధరభాతిఁ దనదానవిభవంబు ఘనతఁ గాంచ
రాజరాజును మీఱి రాజరాజును గేరి తనమహైశ్వర్యంబు ఘనతఁ గాంచఁ
జిత్రభానుని గెల్చి చిత్రభాను నదల్చి తనవిక్రమోన్నతి ఘనతఁ గాంచ
హరినందనునిమించి హరినందనుహసించి తనమోహనాకృతిఘనతఁగాంచ
తే. నందగోపాలవంశరత్నాకరైక,పూర్ణచంద్రాయితాంగవిస్ఫూర్తి బొమ్మ
యాపనీపాలరామానుజాంబికాత్మ,జుఁడగుతిరువేంగళేంద్రుండు వెలయు. 55

సీ. అసురగురుండైన నాతనిదెస కేగి యనుసారిగా మాటలాడఁ గలఁడె
చతురాననుండైన నతనిచమత్కృతికింతైన నుత్తరం బీయఁగలఁడె
యలబృహస్పతియైన నతని యోజనరీతి దీర్ఘదర్శితఁ గని తెలుపఁగలఁడె
యాదిశేషుండైన నతనివాగ్ధాటికిఁ బ్రతిపోటిగా నిల్చి పల్కఁగలఁడె
తే. యెంతమతియెంత చతురతయెంతయుక్తి, యెంతవాక్ప్రౌఢియని జనులెల్లఁబొగడ
నెగడెఁదిరువేంగళేంద్రుండుజగతిలోన, భూపమాత్రుఁడెయవతారమూర్తిగాక.

సీ. తీరనివ్యాజ్యము ల్తీరుగుపూనుచు యుక్తి తీరనితగవులు దీర్చుశక్తి
యెటువంటివారలైన నెంతలేదనుపద్దు ఫార్సిను భాషను కథ ల్పల్కుముద్దు
సమయోచితముగ నిసభలఁ బల్కుచు నేర్పు హితుల నేరములు సహించునోర్పు
తనకుఁబ్రియోక్తు లందఁబల్కఁదగువీఁక పురుషసింహ మనంగఁబొసఁగుడాక
తే. గాంచి యిలఁజా(ల)తి దొరల మెప్పించి మించి,కవులఁదనియించి చుట్టాల గారవించి
యహితుల నణంచి దిక్కుల యశము నించి,ప్రబలు శ్రీతిరువేంగడప్రభుకిరీటి. 57

వ. ఇవ్విధంబున మహాయోగశాలియై ప్రాంసుహింగ్లీజుదినమార్గయులందాయుం పరు
దొరయపురతకేశు మొదలయినజాతిభాషావిశేషంబులఁ బ్రవీణతఁ గాంచి యాయా
జాతిపాదరులకుం దెలియనిగూఢార్థంబులఁ దెలియఁజేసి వారిచే మేలు మేలని
పొగడికలు గాంచి యితరమతంబుల మర్మకర్మంబులన్నియుఁ బరిశీలించి జ్ఞాననిధు
లయినసకలకలావల్లభసన్నిభులగు తోటరమల్లు ప్రముఖులకు విశదపడనిభావార్థం
బుల మాటమాత్రంబున నాటలవలెఁ దేటపఱిచి బుద్ధి మూర్తీభవించినట్లు ధైర్యంబు
సాక్షాత్కరించినట్లు, చాతుర్యంబు రూపంబు గైకొన్నట్లు నీతి యాకృతిం దాల్చి
నట్లు దేజరిల్లి పరేంగితజ్ఞానంబును, దారతమ్య విమర్శనంబును ఘటనా ఘటన
సామర్థ్యంబును నుచితానుచిత కార్యవివేచనంబును గలిగి యవ్యాజపరోపకార

మూర్తియై దిగంతపరివ్యాపితవిశాలకీర్తియై ప్రవర్తిల్లునమ్మహాపురుషుని ప్రభఁజూచి
సైరింపఁజాలక ఫ్రాంసుకుంపిని కార్యధురంధరుం డైన [1]జంన్రాలు పట్టంబునుం
బూని దొరతనంబు సేయు ముశియానె జన్రాలు కొన్నికుచోద్యంబులు సేసి నా
నాఁట హెచ్చుగా మచ్చరించిన నాజాడ తెలిసి యేవిధంబున నైన నితని మట్టు
పెట్టెదనని యెంతయుం బంతగించి సీమకు సూత్రంబులుపన్ని లక్షాంతరంబులు
కర్చుచేసి విస్తారంబుగా దస్తరంబులు వ్రాయించి ఫ్రాంసురాజస్యన కౌజన్రాలు
దుర్వ్యాపారంబు తెలిఁగించి తత్క్షణంబునం బదులుదొరను రప్పించి యాతని
చేత నామూశేయే చెరను వానిఁ బట్టి కట్టించి కొట్టించి గిడ్డంగిన వేయించి యనమనం
బునం గలచలం బంతయుఁ దీర్చికొని పద్దుచెల్లించితి నని యెల్లవారలుం గొనియాడఁ
గుంపిని(ణి)కి ముఖ్యమంత్రియై యవతారపురుషుం డనఁదగిన మూశేను నంతటిదొర చేత
మెప్పులొందుమఁ బెంపొందినంజూచి నవాబులు, సంస్థానపతులు, సాఁటివారలు
వర్తకులు నాశ్చర్యంబునం బొదలి యిట్లనిరి. 58

స. [2]జాతికౌంసేలు మేజాపల్కపైఁ గొట్టి లీల నేఘనుఁడు చెల్లించుకొనియె
సీమమట్టు ఫిరాదు చేసి దస్త్రాల్ వ్రాసి యేతంత్రి [3]కపితాను నెత్తఁ గొట్టెఁ
దగఁ బ్రాంసుదొరలతోఁ దగవులకేర్పడియేదిటవరి నిర్వహించి మించెఁ
గరితోరుపట్నాలు గలుగుమంత్రులలోనఁ జెలఁగి యేమేటి ప్రసిద్ధిఁ గాంచె
తే. సకలభాషలు మాటాడఁజదువవ్రాయ,నిపుణతసహించియెవ్వాఁడు నెగడెజగతి
నట్టితిరువేంగళేంద్రుగుణాతిశయము,తెలమిఁ బన్నగపతి కైన నెన్న నలవి? 59

సీ. ఏతంత్రియుజ్జ్వలశ్వేతాతపత్రంబు పరితాపమును జేయుఁ బగతురకును
తేజనపాలుని తేజంబు చీఁకట్లు గ్రమ్మించు రిపుకోటికన్నుఁగవల
కేనెరయోధను దానఘనుం డధికము సేయు వైరికోకానలంబు
నేమంత్రిసత్కీర్తిసోముఁ డించిం(కిం)చు నిర్నిద్రారిసేనాసముద్రములను
తే. జగతి నేమేటి నెరడాక సాటియైన,మంత్రులకు గుండె గాలంబునాడ్కి దనరు
నట్టితిరువేంగళేంద్రుదీ పైనయోధ,కలుగనేర్చునె మూఁడులోకములయందు. 60

క. అతనికులపాలికామణి,పతిభక్తివిశాల బంధుపరిపాల యరుం
ధతిసదృశశీల బుధసన్నుతసద్గుణజాల లక్ష్మమాంబిక వెలయున్. 61

చ. సతిపతులిద్ద రెంతయును సం(తతి)పద గాంచు తలంపునన్ మహా
వ్రతములఁ దీర్థయాత్రలఁ దపంబులు బ్రాహ్మణపూజనముల్ శివా
లయతనిలయంబులున్ వనచయంబులు సత్రము లగ్రహారముల్
వితతతటాకపాళి చలివెందర లచ్చపుభక్తి సేయఁగన్. 62

1 General. 2 Council. 3 Captain.

వ. ఇవ్విధంబున నప్పుధూవరులు సుపుత్త్రులం బడయుటకై కావించుపూజల శ్రీ
కృష్ణమూర్తి సంతసిల్లి తొల్లి నందునికులంబున నవతరించెదనని యతనికి వరం
బొసంగినవిధంబు దలంచి యీతిరువేంగడనాథునకు లక్ష్మమాంబికకుంగూర్మి
నందనుండునై యుద్భవింతుంగాక యని నిశ్చయించి. 63

మ. క్షితిలోఁ గోసలరాజవర్యసుతకున్ శ్రీరాముఁ డాపార్వతీ
పతికిన్ శక్తిధరుండు గల్గుగతి గృష్ణస్వామి విఖ్యాతిగా
నతులప్రౌఢిని లక్ష్మమాంబసుతుఁడై యానందరంగక్షమా
పతిచంద్రుండన నుద్భవించెను గలాభాగప్రపూర్ణాకృతిన్. 64

క. అతనికి సహోదరుండై మతిధృతివితరణకళాచమత్కారమహో
న్నతుఁడు తిరువేంగడమహీపతి యుద్భవమయ్యెఁ జెలంగె బాలార్కశ్రీయన్. 65

సీ. ధైర్యంబు సంతతౌదార్యంబు శౌర్యంబు గాంభీర్యచాతుర్యకౌశలములు
మతి శక్తి ఘనయుక్తి మధురోక్తి పితృభక్తి యుచితజ్ఞతయునీవియోర్పునేర్పు
దాక్షిణ్యమును జల్లఁదనము చక్కదనంబు రసికత యాశ్రితరక్షకతయుఁ
దారతమ్యప్రౌఢి తంత్రంబు శీలంబు సత్యవాక్యోన్నతి చలము బలము
తే. నుగ్గుతోఁ బాలతోఁ దల్లి యొసరఁగూర్చి ప్రేమ నల్లారుముద్దుగాఁ బెంచినట్టు
లఖిలసుగుణాభిరాముఁడై యనుదినంబుఁ బ్రబలె నానందరంగభూపతికిరీటి. 66

చ. తెలివికిఁ బుట్టినిల్లు జగదీశుల కెల్లను మేలుబంతి వి
ద్యల కొరగల్లు తాలిమికిఁ దావు వదాన్యతకున్ నిధాన మా
ప్తులకును మెట్టపంట కవిభూసురవాటికి గల్పవాటియై
కలియుగకృష్ణమూర్తి యనఁ గాంచెను రంగవిభుండు కీర్తులన్. 67

సీ. శ్రీవిష్ణునంశచే నావిర్భవము చెందుకతమున శ్రీరంగపతి యనంగ
సర్వజనానందసంధాయి యగుటచే నెలమి నానందరంగేంద్రుఁ డనఁగ
నఖిలదిక్కుల విజయముఁ గాంచగా విజయానందరంగభూజాని యనఁగ
మెచ్చి పాచ్ఛా కితాబిచ్చుటచే వజారతవిజయానందరంగరాయ
తే. లనఁగ బౌరుషనామధేయముల వెలసి శుక్లపక్షసుధాకరస్ఫూర్తిగాను
దినదినంబున కమితవర్ధిష్ణుఁ డగుచుఁ దేజరిల్లును దులలేనిరాజసమున. 68

సీ. బంగారుకొండ దా ముంగిట నమరెనో సురభూజరాజంబు పెరటిచెట్టో
శ్రీరామమాడసంచితముగానున్నదో కామధేనువు దొడ్డిఁ గట్టినాఁడో
రసవాదశక్తి కరస్థలామలకమో తఱుచునిక్షేపంబు దొరకినదియొ
తగఘనాంజనవిద్యఁ దా నేర్చుకొన్నాఁడో స్పర్శవేధియు బొక్కసమునఁ గలదో

తే. కాకయుండిన నిటుల లక్షలకొలంది, నిచ్చి యర్థులఁ దనియింప నెవరికశక్య
మని జనంబులు దనకీర్తి వినుతిసేయఁ, బ్రబలు జితవైరి యానందరంగశౌరి. 69

శా. అంతం జెంగలిపట్టునం దనరుశేషాద్రీంద్రుసత్పుత్రి యా
కాంతారత్నము రూపవిభ్రమకళాకారుణ్యదాక్షిణ్యవి
భ్రాంతిన్ లక్ష్మిని మించుసద్గుణసమాజన్ మంగతాయీసతిన్
సంతోషంబునఁ బెండ్లియాడె విభవైశ్వర్యంబు లుప్పొంగఁగన్. 70

సీ. సదమలపతిభక్తి సాత్వ దరుంధతి యసమానగుణముల నాదిలక్ష్మి
దీనులపాలిటిదేవతారత్నంబు నన్నదానప్రౌఢి నన్నపూర్ణ
యాశ్రయించినవారి కమరునిక్షేపంబు పాలుపొందునోర్పున భూమిదేవి
కొనియాడువారికిఁ గొంగుబంగారంబు బంధుజనములకుఁ బారిజాత
తే. మనుచు జనులెల్ల వేనోళ్ల నభినుతింప
సత్యమును ధర్మమును బద్దుఁ జల్లఁదనము
దయయు దాక్షిణ్యమును బూని ధరను బ్రబలు
మాననికురుంబ యలమేలుమంగమాంబ. 71

సీ. కన్నులా చిన్నారిపొన్నారికి బిడారు చూపులా కరుణకుఁ బ్రాపు దాపు
పలుకులా సత్యసంపదలకుఁ బుట్టిల్లు గుణములా యమృతానకు నిలయంబు
వితరణమా సదావిశ్వవిఖ్యాతంబు శీలమా లోకప్రసిద్ధికరము
చిత్తమా బహుధర్మచింతనాయత్తంబు పుణ్యమా సౌజన్యమునకుఁ దావు
తే. నగుచు నీసతీమణికిఁ జెన్నలరు నట్టి, శ్రీమదలమేలుమంగమ్మ చెయ్యినట్టి
నదిమొదలు ప్రాజ్యసామ్రాజ్యపదవిరంగ, భూపతికినాఁడునాఁటికుప్పొంగకున్న.

సీ. పెండ్లియాడినమొదల్ పెనిమిటి కైశ్వర్య మధికమై వెలసినయదృష్టంబు
చేపట్టినదిమొదల్ చెలువునకును గీర్తి విస్తరిల్లుచువచ్చువిస్మయంబు
బొట్టుగట్టినమొదల్ పురుషునకునుమండలాధిపత్యము వచ్చునద్భుతంబు
చేకొన్నయదిమొద ల్చెలఁగి భర్తకు దొరా దొరలెల్ల స్వవశులై పరఁగువింత
తే. యింతయంతని కొనియాడ నెవరివశము, మహితలక్షణవతి యైనమంగతాయి
యాదిలక్ష్మియె నిజము కాదనిన నెట్లు, రంగశౌరికిఁబట్టంపురాణియగును. 73

క. అని జనములు దనుఁ బొగడఁగ, ఘనతరగోభూహిరణ్యకన్యాదానా
ద్యనుపమదానంబులు భక్తినిభూసురకోటి కొసఁగి కీర్తిఁ జెలంగున్. 74

వ. అంత. 75

గీ. సీమలోనుండి ఫ్రాన్సురాట్ఛేఖరుండు,పసిఁడిబెత్తంబుభూషణాంబరము లనిచి
కంపి సదబాసినమీయఁ బ్రేమమీఱి, రహి చెలఁగమీఁటియానందరంగశౌరి. 7

సీ. వినువక యేవేళ విశదవృత్తి భరించు కులపర్వతంబులకొలఁది యెఱిఁగి
చెదరి మూలకుమూలఁ జేరినహరిదంత దంతావళంబులఁదారిఁ జూచి
యెన్నాళ్లకును దల యెత్తనేరకయుండు పన్నగవల్లభు బలిమి గాంచి
సతతంబు తా నధోగతిఁ బడియున్నట్టికచ్ఛపప్రభునియోగ్యత గణించి
తే. లీల సర్వంసహారమణీలలామ, శ్రీనజారతరాయఁడై చెలఁగువిజయ
రాజితానందరంగవీరాగ్రగణ్య, పటుభుజాస్తంభమున నిల్చి ప్రమదమొందె. 77

వ. తదనంతరంబ. 78

సీ. సదమలాచారంబు సత్యవాక్యప్రౌఢి యమర చెల్వొందు లక్ష్మాంబ యనఁగ
దయయు దాక్షిణ్యంబు ధారాళగుణముచే హవణిల్లుకతన స్వర్ణాంబయనఁగ
అమరిక బుద్ధి శీలము నోర్పు నేర్పుచేఁ జెలువొందుజానకీదేవి యనఁగ
హరిభక్తి గురుభక్తి యాశ్రితావనశక్తిఁ బరఁగి శ్రీత్రిపురసుందరి యనంగ
తే. నలుగురు సుపుత్త్రికలు తదానందరంగ, రాయశేఖరునకు మంగతాయిసతికి
నుదయమొందిరి సంతతాభ్యుదయ మొదవఁ, దల్లిదండ్రులయుల్లము ల్పల్లవింప.

క. ఆవిజయరాయరంగసుధీవరుసహజన్ముఁడైనతిరువేంగడగో
త్రావిభుఁడు నాఁడునాఁటికిఁ, బూవులచేరత్తినటులఁ బొసఁగి చెలంగెన్. 80

గీ. ప్రాన్సుపుడతకేసుహార్వపార్స్య తెనుఁగు, నరవమును మొదలయి నభాషాంతరముల
మాటలాడఁజదువ నావాఁడు మేటియగుచు, సాంద్రతరకీర్తితిరువేంగడేంద్రుఁడమరె.

క. నెరయోధరై తగినయాతిరువేంగడభూపమణికిఁ దిరువేంగడధీ
పరమహాళి రాజరాజేశ్వరి యనుసత్పుత్త్రికయును జనియించి రాగిన్. 82

సీ. చక్కఁదనంబునఁ జక్కఁ రవిలుకాఁడు చల్లఁదనంబునఁ జందమామ
మిక్కుట మైనట్టితెక్కుకు శేషాహి విక్రమక్రమమున విక్రమార్కుఁ
డమరు నశ్వారోహణమున రేవంతుఁడు సురుచిరవాక్ప్రౌఢి సురగురుండు
ఘనదానవైఖరిఁ గలియుగకర్ణుండు సత్యవాక్యమున నజాతవైరి
తే. యనఁగఁ జెలువొంది తిరువేంగడావనీంద్రు
గర్భకలశాంబునిధికి రాకామృగాంకుఁ
డగుచు నానందరంగేంద్రుఁ డనుదినంబు
మనుపఁ దిరువేంగడేంద్రుండు మహినిఁ బ్రబలె. 83

వ. తదనంతరంబ. 84

సీ. ప్రభవవత్సరధనుర్మాసశుద్ధాష్టమిభానువాసరము రేవతియుఁ దనర
లగ్నంబు కటకమారాశిని కేతువు నాలుగింటను సూర్యనందనుండు

నాఱింట రవిబుధు లలసప్తమమున బృహస్పతికవిరాహు లష్టమమున
మహితనూజుఁడు నవమమునఁ జంద్రుఁడుఁగతి ఘనసార్వభౌమయోగం బెసంగ
తే. రాయసింహాసనాసీన రంగపతికి
శ్రీమదలమేలుమంగాసతీమణికిని
రమణ ముద్దువిజయానందరంగరాయ
చంద్రుఁ డుదయించెసత్కళాసాంద్రుఁ డగుచు. 85

సీ. ఈధన్యుఁ డేకదా యెలమి సాక్షాద్విష్ణు నంశచే నుదయించినట్టిదేవుఁ
డీఘనుఁ డేకదా యిల ఢిల్లిపాచ్ఛాయిచేతఁ బూజలు గాంచు శ్రీనిధానుఁ
డీరాజరాజేగదా రాజసింహాసనోద్దామసామ్రాజ్యయోగశాలి
యీమహామహుఁ డేగదా మేటిమండలాధీశుల మ్రొక్కు లందెడికిరీటి
తే. యనుచు సకలమహీపాలు రభినుతింప, శుక్లపక్షస్ఫురత్సుధాంశువలెదినది
నప్రవృద్ధి ముద్దువిజయానందరంగ, రాయమణి పట్టభద్రుఁడై రహిఁ జెలంగు. 86

క. ఈలీల నిరుపమానమహాలక్షణశాలి యగుచు నతఁ డాదవినయా
వేశం దనరునవగ్రహ, లీలావసరములు నేర్పరించెద వేడ్కన్. 87

వ. తద్విధంబు. 88

సీ. రతనంబులను జాల జతనమౌ మొలనూలు బలుకిరీటంబు సొమ్ములు చెలంగఁ
జెలిచల్వఁ గట్టి ముత్తియపుఁ జేరులు దాల్చి మురువైన సంగోలు పూనిగొన్న
సింహాసనస్థుఁడై చెనఁటివైరులఁ గొట్టి యఖిలధరామండలాధిపత్య
గర్వసంజనిత మహాఘనసంభ్రమమునంగుఁ జిత్తంబు లీనతఁ జేసి నుంచి
తే. తగ నజాతారి యగుచు నుత్తరముఖముగఁ
బొడవుగాంచుచుఁ గుడిక్రేవ యొడరఁగాను
అలుక తోఁచుట యవసరంబయ్యె కటక
లగ్నయుతకేతునవసరోల్లాస మరయ. 89

గీ. మఱిచతుర్థాధిపతి శని సరిగ కంబి, నీలివలువకిరీటభూషాదిఁ దాల్చి
తూర్పు గని కుడికాలు ముందుంచి నిల్చి, యమరకేతుపట్టము గట్టు నవసరంబు. 90

సీ. మఱియు నయ్యాఱింట మెఱయుచున్న బుధుండు లలిమీఱఁ బసపు దళ్లడముఁ బూని
బలుతోలుకుళ్లాయిపై నిన్నగొల్సును జుట్టిజంబెంబు వేసుకొని విల్లు
నమ్ము చేఁ బూని యాయనిలునిదెస కేగి బలిమి సమస్తభూముల జయించి
యాగ్నేయదిక్కున కందుండి చనుదెంచి గగనమండలమున కెగసి నిలిచి
తే. దక్షిణాభిముఖంబుగాఁ దనరి యూర్ధ్వదృష్టి గైకొని శరము సంధించినించి
పంతమున ముజ్జగముల దహింతుననుచు, నాగ్రహావేశమున నుండు నవసరంబు. 91

గీ. ఆఱిటను బగునిసుడుపీతాంబరంబు,నరకిరీటము ముత్యాలసరులు దాల్చి
పరఁగుగజ్జెలహాయు మిక్కిలి పశ్చిమమున, హాసుగా స్వారివెలుపడునవసరంబు. 92

గీ. సప్తమాధిపతిగురుండు స్వర్ణకాంతి,వెలయఁ గేతుసామ్రాజ్యాభివృద్ధి యొసఁగి
తగ శిరోవేష్టనముఁ బూని దక్షిణముగ, నమరి నైఋతిదిశఁ జూచునవసరంబు. 93

సీ. ఆసప్తమాస్థాన మగుమకరంబున దీపించుశుక్రుఁడు తెల్లపాగ
తెల్లకోకలు గట్టి దివ్య మలాపచ్ఛనిగంధంబుఁ బూసుకొకాంతతోడఁ
దూర్పుఁ బడమటివాస్తువుగు దక్షిణముగ నెసఁగువాఁకిలి గలయింటిలోనఁ
బట్టెమంచముమీఁదిపఱుపుపై నమరి యష్టైశ్వర్యసంపన్నుఁ డగుచు నెడను
తే. జెయ్యి తలక్రింద నిడి డిండిమెరపూఁదిరాజ్యమునఁ గల్గుమదవదరాతివితతి
నత్రిమంబున ఖండింప నాత్మలోన,నమరి యోజన గావించునవసరంబు. 94

సీ. మఱియును నాసప్తమస్థితరాహువు యమునిముఖముఁ బోలునట్టిముఖము
రక్తనేత్రముల ఘోరముగాను జూపట్టి యశుభాయుద్యోగములను బూని
భక్షించునంతఁ గోపంబుతో వాయవ్యదిశఁ దల యాగ్నేయదిశను దోఁక
యుంచి కేతువును నత్యుగ్రతఁ జూచుచునని శంబు సకలగ్రహములు తనను
తే. వెఱచునట్లు సహంకారవివశుఁ డగుచు,నుండువేళ శరీరంబు రెండుగాను
విఱిచి గాయాలచేఁ బ్రగ్గములఁబిసోలియనని మీఁదనుబడియుండు నవసరంబు. 95

గీ. అష్టమాధిపతి కుజుండు నరుసుమూర్తి,యుములఁ దగుకిరీటమును దూణాంబరంబు
చెలఁగుసింహాసనమును దనచేత నెత్తి,యచటి కేతువు కొనఁ గెడునవసరంబు. 96

సీ. నవమాధిపతి శశి పవడాలకంబముల్ రతనాలకొణిగలు వితతములుగ
వెన్నెకోకలు చందువలు గలమంటపం బొకటినిర్మించి యందున్న తాన
నమున సుహాసుగ నర్తనసుగీతవాద్యము ల్గను గొంచు లేఖలువినుచు రాజ్య
శాసనుఁడై ధాన్యరాశి కట్టించుటను రెండుప్రక్కలఁ బైఁడివెండికుప్ప
తే. లొనర రత్నపరీక్ష చేయుచును గేతు,జాతిపలుకును రెండవయాతఁ డగుచు
దిండుచేరుకొపడమటిదిక్కుఁ జూచి, యధికసంతోషమున నుండునవసరంబు. 97

క. ఈవిహీ నవగ్రహములు ని,జావసరప్రౌఢిఁ దనరి జాతకునకు సు
శ్రీయోగబలి(శ్రీవితతా)యుద్యోగమ,హావిభవములొసఁగనతఁడుహావణిల్లునెడన్.

సీ. ప్రభవమొందిననాఁడెప్రాంసురాజేంద్రు ంసు బహుమానములు చాలఁబనిచినదియుఁ
బలుక నేర్చిననాఁడే పాచ్చాయి మొదలైన ప్రభువులుసత్పృత్యులై పరఁగినదియు
నడువనేర్చిననాఁడె కడినిసీమను సుబా దొరతనంబువహించి మెఱసినదియు
నాడనేర్చిననాఁడె మఖిలసూపతులచేఁ గానుకకప్పము ల్గాంచినదియుఁ

తే. జనవనేర్చిన నాఁడె విస్తారమండ, లాధిపత్యంబుఁ బూని చెలంగినదియు
నందకులజముద్దువిజయానందరంగ, నృపతికే కాక కలుగునే యితరులకును. 99

సీ. చందమామను మించు నందమౌ నెమ్మోము కమలంబుల హసించు కనులగోము
కదియఁబట్టినఁ బాలుగారు చెక్కుల ఠీవి చిగురుటాకును మీఱు చిన్ని మోవి
వాసించు సంపెఁగవంటి చక్కని ముక్కు నగ్రాలఁ గేరు పల్వరుస చొక్కు
నన్నె దేరు విశాలవక్షఃస్థలము వీఁక యొనరు నాజానుబాహువుల జోఁక
తే. కలిగి మహి మహాపురుషలక్షణత నమరు, నితఁడు రాయసింహాసనాధీశుఁ డగుట
కేమియాశ్చర్య మని జను లెల్లఁ బొగడఁ, బ్రబలు ముద్దువిజయానందరంగశౌరి.

వ. అంత. 101

సీ. మహిఁ బ్రమోదూతసంవత్సరాశ్వయుజశు, క్లాష్టమిదినమున నమరునుత్త
రాషాఢయందుఁ దివ్యం బైనలగ్నంబు మేషమౌ రాశిని మెఱయ గురుఁడు
మిథునానఁ గేతువు మెలఁతయం దంగారకుండు తుల నర్కశుక్రబుధులును వృశ్చి
కమునఁ మందుఁడు కార్ముకమున రాహువు మకరమ్మునఁ జంద్రుం డసురహిఁ జెలంగి
తే. కలితసామ్రాజ్యవిభవయోగం బెసంగ, రంగనృపతికి నలమేలుమంగకును
దనర రెండవపుత్త్రుఁడై తగి కుమార, విజయతిరువేంగడేంద్రుఁ డావిర్భవించె.

క. ఇల రామలక్ష్మణులవలె, బలకృష్ణులరీతి జంటఁ బాయక వారు
జ్జ్వలయోగశాలులై తగి, తలిదండ్రులు సంతసింపఁ దనరుచు నలరిన్. 108

వ. ఇట్లా పుత్త్రరత్నంబులు దినదినప్రవర్ధమానప్రతిభఁ బ్రబలిన నందగ్రజుండగు
ముద్దువిజయానందరంగరాయనృపాలుఁడు బాలగోపాలమూర్తివలె ముద్దుగుల్కు
చు సేతుశీతాచలాంతరధరావలయం బంతయు నేకచ్ఛత్త్రాధిపత్యంబుగా నేలుచు
రాయసింహాసనారూఢుం డగుటం జేసి యతని ప్రబలజాతకఫలశుభసూచకంబు
నానాఁట విస్తరిల్లె వెల సూకతంబునఁ దదీయయోగాతిశయంబునకు దృష్టాంతం
బెట్టిదనిన. 104

క. ఇమ్మహిఁ బ్రబలినఢిల్లి యమ్మహమ్మదుషా పాదుషా ధరాధీశ్వరుచే
క్కమ్మున నాసరజంగు, నమ్మునఁ జేకొనక మెలఁగినఁ దా విని కినుకన్. 105

గీ. వడిగ నాసరజంగు సత్వం బడంచి, కోరి దక్షిణసుబ కట్టుకొమ్మటంచు
ఘనమహారాయతమహమదీసుఖానుఁ బూని, పాదుషా పంపనతఁడు దోర్బలము చెలఁగ.

వ. తద్విధంబునఁ బరిపంథికంధరసందోహగంధవహాదుస్సహగంధాంధసింధుర బంధుర
సైంధవవరూథినీసంగతుం డై తరంగిణీభుజోత్తుంగతరంగమాలికలపోలికై దళంబు
వెంటనంటిరా వెడలి యుండం దగులదుష్టుల నుట్టువెట్టి యుష్టులం జేపట్టి మట్టు

మీఱినచలంబునం బలం బగ్గలంబై కనుపట్టి బహుదూరంబు గడచివచ్చునెడఁ దన
కుం బ్రాంసురాజు సహాయంబు సేయవలె నని మంతనంబునం జింతించి యా పుదు
చ్చేరికుంపినికిం గార్యస్వతంత్రియుఁ దండ్రియు మంత్రియు నైనవిజయానంద
రంగనృపాలపుంగవునకుఁ గాగిదంబు వ్రాసి తనకు సహాయంబు సేయవలె నని
ప్రార్థించిన నత్తెఱంగంతయు దొర యైన [1]డూప్లెక్సు మహారాజున కెఱింగించి
పరమప్రయత్నంబున నతని సమ్మతిలంజేసి నిజతంత్రశక్తివలన నాతారకుం దగిన
సూత్రంబులం బన్నియు, నచ్చటం జేరంబడియున్న ఛందాసాహేబు న్విడిపించి
యాహిరాయిత మొహ(దీను) దిసీఖాను వెంటనంటిరా దిట్టపఱిచి పుదుచ్చేరి నున్న
రజాసాహేబునకు నవాబుతనం బిప్పించి, యతనివెనువెంట విక్రమవిక్రమార్కు
లగుఫ్రాన్సుసోల్దారులను నసహాయశూరు లగుబారుసిపాయీలను గూర్చి తగినజగ
డంపుసామానుల దిట్టపఱిచిన నమితోత్సాహంబున వెలువడి యారజాసాహేబు,
ఛందాసాహేబు, హిరాయిత మొహ(దీను) దిసీఖానుండు మొదలయినశూరు లేక
స్థులై ఫ్రాంసుపౌఁజునుమున్నిడుకొని అనవర్దిఖానుని నతనిపౌఁజును నిముసమాత్రం
బున ముంచి యార్కాడాక్రమించి మించినకీర్తిచేఁ బ్రకాశించినయానిజామునబా
బుల పుదుచ్చేరికిఁ బిలిపించి సకలవైభవంబులతోన దొరచెంతం దోడ్కొనిపోయి
నవరత్నభూషణాంబరంబులు నపారంబుగా బహుమతినిగావించి మధుర, తంజా
పురి, మైసూరు, యిక్కేరి మొదలైనసంస్థానంబుల నిట్టట్టుగావించి తమపై దండెత్తి
వచ్చి నాసరజంగు లక్షగుఱ్ఱంబుతోఁ బుదువాపురినావరించుకొనిన వాని నాసెట్టున
నిలువనీయక తఱుమఁగొట్టి గులాంనహుషుమహమ్మదుఖానుని బలాయమానునిం
జేసి తురకతమాషుఖానుని నిర్నామంబుగావించి నబుసిందుఖానుని దండంతయుఁ
జాఱలాడించి మహమ్మదుఅబరాల్పాళయం బంతయు నెత్తఁగొట్టించి మహమ
దల్లిఖానునిపౌఁజంతయుఁ బటాపంచలై పాఱందఱిమి మఱియునుం గలుగువీరా
ధివీరుల నెచ్చ టఱకా లూఁదనీక చెల్లాచెదరుగావించి పరాక్రమించినయట్టి
రొమిడ నాహిరాయిత మొహదీనుఖానుఁడు నాసరజంగుదళంబునం జొచ్చి పీనుం
గుపెంటలు గావించి పేర్చి యార్చి పోరాడి యవగడంబుగా వారిచేఁ బట్టువడిన
యాసుద్ది విని కట్టల్క రెట్టింప సామాద్యుపాయభేదంబులం దంత్రంబులం
బన్ని యన్నాసరజంగుం ద్రుంగడంచి వారిదండంతయుఁ జాఱలాడించి యొప్ప
టియట్లు హిరాయత మొహదీనుఖానుని నిజాముపట్టనంబునఁ బ్రతిష్ఠించి యతనివలన
వజారతరాయఁ డనుబిరుదుపేరునుం జెంగలిపట్టుకిల్లా జాగీరునుం గుమారశేఖరుం
డైనముద్దువిజయానంద రంగరాయాగ్రణిపేర మూఁడువేలగుఱ్ఱంబునకు మనసుబా
దారీనంబును నవపత్తుమాయిమురాతంబు మొదలయిన మహారాజలాంఛనంబులుం

1 Dupleix,

గైకొని దొరలైనమూస్లిక్సరాశేంద్రునిచేత నావబాబునిజాములచేత ననేక స్తో
త్రంబులం బడసి యపారం బైన కీర్తింగాంచిన సకలదేశాధీశు లానందకందళిత
హృదయారవిందు లై. 107

సీ. సాతారలో నున్న చందసాహేబును జెఱఁబాపి పిల్పించు నెఱతనంబు
ధృతి హీరాయితమెహదీఖాను జతఁజేసి యనవర్ధిఖానుఁ గొట్టినచలంబు
హెచ్చుగా దండెత్తి వచ్చినవాసరజంగును దునిమినసాహసంబు
నార్కాడు మొదలైనయట్టికర్ణాటక సుబకునబాబుగాఁ బ్రబలికీర్తి
తే. దాఁకఁగాఁ గృష్ణ హద్దుకన్యాకుమారి,దాఁకఁ గలిగినదేశమంతయును గట్టి
నట్టిసామర్థ్యము విజయానందరంగ,ఘనునకేగాక యొరులకుఁ గలదె ధరను? 108

ఉ. వింతకు నందగోపకులవీరవరేణ్యుఁడు రంగధారణీ
కాంతునిచేతిహేతికినుకన్ వెస మార్కొని పోరఁ జూచుదు
ర్దాంతునిజామసైన్యనికరంబులు కొద్దినిబోవసియదా
నంతకు నంతకుం బెఱచునంతకు నంతకుఁ జేరునంతకున్. 109

సీ. పురినుండి వెడలి గోపురి గొని వాకిళ్లు చొరవ నేర్చినరీతి చోద్య మయ్యె
రణమండలిని జొచ్చి రవిమండలముఁ జొచ్చి చనునది మిగుల నాశ్చర్య మయ్యె
నెత్తురుటేట మునింగి మిన్నేట తేలినచంద మెన్న విచిత్ర మయ్యెఁ
గరికుంభములనుండి సురవధూకుచకుంభములకు లంఘించు టద్భుతము నయ్యె
తే. రాయవినుతవజారతరాయవిజయ, విక్రమానందరంగభూవిభునిహేతి
జగడమున నింద్రజాలవిద్య గనుపింప,నలయుఁగాదేని రిపు లిట్లు మలఁగఁగలర ?

క. అని యిట్లు సకలజనములుఁ, గొనియాడ ననర్ఘ రత్న ఘోటకమదవా
రణభూషణాంబరంబులు, ఘనమోదము మీఱ నజరుఁ గైకొని వేగన్. 111

సీ. ముషర్ఫరి యాసైనులుష్కరిఖానుఁడు గరిమ యబ్బలిమీరుఖానుధీరుఁ
డబ్బల్లబీఖానుఁ డబ్బల్లతీఫుఖాన్ ఘనులు దిలావరుఖాను మేటి
ప్రబలుఁ డాహిమ్మదుఖాదరుఖానుఁడు పైదుషరీఫుఖాన్ పానవాసు
ఖానులు మహామదుఖాను నవాసులఖానుఁ డల్లనమోషిఖాను మేటి
తే. యాదిగాఁ బేరుపెంపుచే నమరుపాఁజా, దార్లు హుమరావులును కిల్లాదారులు సర
దారులు వజీరులును సుబాదార్లు దొరలు, వచ్చి రానందరంగభూవరునిసభకు. 112

వ. మఱియును. 113

సీ. సరసరాజారామచంద్రరాయాగ్రణి జాకోటినింబాళుజనవరుండు
ధైర్యవంతుఁడు సులుతాన్ జనింబాళును మాధవరావు దామర్లవారు

మట్లవారను హనుమంతరావు బరికి వేంకటరావుకపీలజంగు
నలరామరాజేంద్రుఁ డేఁచభూపాలుండు మగరాలవారును మాళరాజు
తే. వారు తక్కినపాళెయప్పట్లదొరలు, ప్రబలుమోకోజిపంతులు రామదాస
పండితార్యులు మొదలైన ప్రభువు లెల్ల, వేడ్క వచ్చిరి శ్రీరంగవిభునిసభకు.

వ. ఇట్లుతివైభవంబున సకలరాజాధిరాజులు నదురుగైకొని భేటికి వచ్చునెడ నతనినగరి వాకిలి నీవు ముందు నేను ముందని చొరవ నేఁగుచుంబోయి యచ్చటి నకీబులు మహాలుదార్లచే నిలువరింపఁబడి వెలవెలఁబోయి యొండొరుల మొగంబులఁ జూచు కొనుచు. 115

సీ. ఈవహజారముచెంత నెంతయు భేటికై చేరి నిల్వనిదునేదారు లెవ్వ
రీబంకునందు నకీబులచేత... ద్రొబ్బులు పడనినవారు లెవ్వ
రీవాకిటను జాళువావెండిబెత్తాలచేఁ బెట్లువడనివజీరు లెవ్వ
రీదరుబారున నెపుడుదౌవారికులఁ గనివేఁడనిహుగురావు లెవ్వ
తే. రైన నేమాయె నివి యవమానము లన, రాదు మహి నెంతవారికి రంగవిభుని
సన్నిధిని హెచ్చుతక్కువ లెన్నఁదగునె, యనుచుఁ జేరిరి వారంద అతనిసభకు.116

తే. ఇటులు సభఁజేరి వైభవం బెసఁగ మత్త,వారణతురంగకాంచనవస్త్రరత్న
భూషణంబులబహుమానములు నొసంగ, నదురుఁ గైకొని యతులితానందముగను.

తే. వారివారికిఁ దగునుపచారములును
బలికి మర్యాద లొనరించి బాగుగాను
కరితురగరత్నభూషణాంబరము లొసఁగి
పనుప వీడ్కొని రుత్సాహభరితు లగుచు. 118

సీ. తనరాక విన్నమాత్రమున బల్లిదుఁడైన ఢిల్లిపాచ్ఛాగుండె తల్లడిల్లఁ
దనధాళ విన్నయంతనె జయసింగును భయపడి కౌన్కళప్పము లొసంగఁ
దనపేరు విన్నంత దద్దరిల్లి మరాటిపాఁజు చీకాకుగాఁ బరువులెత్తఁ
దనయాజ్ఞ బలుసుబాదారులు నితరదేశాధినాథులు శిరసావహింప
తే. జగతిఁ బెంపొంద నాసురజంగువంటి,వాని నవలీలఁ దెగటార్చి వన్నె వాసి
చెందినవజారతవిజయానందరంగ,ఘనునిదృష్టికి నెవరైనఁ గాని యెదురె! 119

చ. నిలుకడ లేక ముందటికి నిల్వక నూటికి మించ కేరికిం
దెలియక యుండుబ్రహ్మలిపి ధీరవజారతరంగశౌరి త్రా
యుఁలలితశాసనాక్షరము లుర్విఁ దిరంబుగ నాస్తి రైయసం
ఖ్యలు నయి తేట యాఘనతఁ గాంచవె పూజ్యులు సేయుకార్యముల్. 120

సీ. ఏఘనుజయభేరికాఘనధ్వని విన్నఁ బరరాజహంసలు పఱువులెత్తు
నేవరేంద్రునిధాటి నీక్షించినంతనె భోగికులంబులు పుట్టలెక్కు
నేరాజుతేజంబు నిసుమంత విన్నంత శత్రుచక్రంబులు సంచలించు
నేనృపకేసరి హెచ్చుధాటికను విన్న వైరికుంజరపాళి పూరిగఱచు
తే. నట్టియానందరంగధరాధినాథు, బలపరాక్రమవైఖరిఁ బ్రస్తుతింప
వశమె మహిలోన మనవంటివారి కనుచుఁ, బొగడుచును దమతమదేశములకుఁజనిరి.

వ. ఇవ్విధంబున నబాబులు మొదలగునఖండమండలాధీశ్వరులచేఁ బొగడికలు గాంచి యసమానవైభవంబు, ననుపమానకీర్తి, ననూనప్రభావంబు, నహీనదాతృత్వంబు, నఖండసామ్రాజ్యంబు, నపారతరైశ్వర్యంబు, నమితోత్సాహంబు, ననవరతలక్ష్మీకటాక్షంబు గలిగి చెలంగుచు నొక్కనాఁడు నిజపుత్త్రికాపుత్త్రికలకు వివాహమహోత్సవంబులు గావింప నిశ్చయించి చతుస్సముద్రముద్రితం బైనభూమండలంబునం గలుగుప్రముఖులకు నాకల్యాణమహోత్సవంబు గనుంగొన వచ్చుటకై శుభపత్రికలును వస్త్రతాంబూలంబులుం దగువారిచేఁ బనిచి సకలలక్షణవతి యగుజానకీదేవిని నక్షీణలక్ష్మీకటాక్షవీక్షణాలంకృతుం డైనస్కందనృపాలపురందరునకు నిత్యకల్యాణసౌభాగ్యవతి యైనత్రిపురసుందరీదేవిని, నహార్యవర్యధైర్యస్థైర్యశౌర్యగాంభీర్యౌదార్యచాతుర్యైశ్వర్యధుర్యుం డగుచిదంబరనాథనరనాథునకు నగణ్యతారుణ్యలావణ్యసౌగుణ్యనైపుణ్యమహాపుణ్యవతి యగురాజరాజేశ్వరిని నశేషభాషామనీషావిశేషాశేషీకృతశేషాహిభాషాయోషాస్వామి యగునారాయణభూపాలునకుం గన్యకాప్రదానంబులు సేయసమకట్టి యసమానసమానలసమానరూపానునయదాననిదానసుగుణనిదానసకలకలావిరాజమాన యానారోహణసమాశ్రయుఁడునై సహజనందనుం డగుతిరువేంగడమహీపాలపుంగవునకు శ్రితజనకల్పకవల్లియుం బల్లవాధరీమతల్లియు నైనకనకవల్లీదేవినిం బరిణయంబుగాఁ గైకొన నిర్ణయించి కుబేరునిపుష్పకంబును గేరి యింద్రుని యాస్థానమండపంబును మీఱి, మయునిసభతోడఁ సరిపోరి, లక్ష్మీరంగస్థలంబుదారి విలసిల్లు పెండ్లిచవికె లొనరఁ జేయించి రెండులక్షలు నిష్కంబులుం బెండ్లిసెలవులు నేమకంబులుం జేసికొని దొడ్డకొంచెంబుల నెంచక నలువదిదినంబులు నొకనాఁటిచందంబునం బెండ్లివేడుకల నొనరింప నిశ్చయించి భూదాన కన్యాదానోపనయనదానాన్న దాన భూరిదానంబులును బదియాఱువిధంబుల మహాదానంబు లొనరించి యథాశాస్త్రప్రకారంబున వివాహమహోత్సవం బొనరించునవసరంబున. 122

ఉ. శంబరవైరినిం గెలుచుచక్కఁదనంబును వారివంటిభో
గంబును గల్గుకందవిభు కందనృపుం గబరీనిరస్తరో

అంబకదంబ మంజులకలానికురుంబ గుణావలంబ నె
య్యంబున జానకమ్మ వరియించె హరిన్ వరియించు శ్రీవలెన్. 123

సీ. కలితాబ్ధికన్యకాకలితశుభాగారు నభినవమదనమోహనశరీరు
నిఖిలలోకైకవరితకీర్తివిస్తారు భానునూనుసమానదానశూరు
విశ్వవిశ్రుతసర్వవిద్యజ్ఞనాధారు జాంబూనదాచలసదృశధీరు
ఘనసదాశివమహీకాంతప్రియకుమారు శ్రీచిదంబరనాథనృపనజీరు

తే. మానవిభవసమానసుశ్రీనిధాన, యైనత్రిపురసుందరి పెండ్లియాడెఁ గోరి
జనకసుకుమారి శ్రీరామచంద్రుఁ జేరి, పెండ్లియాడిన దారిన ప్రేమ మీఱి. 124

మ. రవితేజున్ ఘనపుణ్యమూర్తిని యశోలంకారునిన్ వీరరా
ఘవునారాయణభూమిపాలకమణిం గారుణ్యసంశీలన
ర్మవచోజాలగుణాలవాల యగుశ్రీమద్రాజరాజేశ్వరీ
యువతీముఖ్య వరించె గౌరి వృషవాహుం బెండ్లియైనట్టులన్. 125

సీ. సంతతసత్యభాషాహరిశ్చంద్రుని వరనందగోపాలవంశచంద్రుఁ
డనఘుఁ డాతిరువేంగడాధీశుపౌత్రుఁడు తిరువేంగడక్ష్మాధిపతిపుత్త్రిఁ
డానందరంగభూజానిప్రియకుమారుఁ డలపెరంబూరిపట్టణవిహారుఁ
డలమేలుమంగాంబ యరిమె పెంచినబాలుఁ డలకుమారతిరువేంగళనృపాలుఁ

తే. డతులలక్షణవతి రూపవతి శుభవతి, పుణ్యవతిని యరుంధతిఁ బోలుకనక
వల్లిసతి నుల్లమలర వివాహమయ్యెఁ, గృష్ణమూర్తి రుక్మిణిని వరించినటులు. 126

క. ఈరీతి వేడ్కమీఱఁ గుమారీమణులకును సత్కుమారునకు మహో
దారతఁ గల్యాణమ్ముల, శ్రీ రంజిలఁ జేసి ముదము చేకొని వెలయన్. 127

సీ. రాజాధిరాజులు రాయమన్నీలు సుబాదారులు వజీరు ఫౌఁజుదారు
సంస్థానపతులు నిజాముల్ నవాబులు వర్తకుల్పాళెయప్పట్టిదొరలు
మొదలైనవారు సొంపుగఁ బెండ్లివేడుక గనుఁగొని యాశ్చర్యకలితు లగుచు
నవరత్నభూషణాంబరగజాశ్వంబులు నదరులు ఘటియించి బదులుగాంచి

తే. వీడ్కొనిన యంతనత్యంతవిభవ మొదవ,నల్లురకు ముప్పురకుఁజాల నరణమిచ్చి
కూఁతురులు మదిఁ గోరినకోర్కు లొసఁగి, యొసఁగి సౌభరిసంతతి పొసఁగి వెలయు.

సీ. ఇటులు సమస్తధాత్రీంద్రులు వజీర్లు బలురాయమన్నీర్లు ఫౌఁజుదార్లు
మొదలైనదొరలచేఁ బొగడికల్ గైకొని పుత్రులు పుత్త్రికా పౌత్త్రులాప్త
భృత్యులు మంత్రులు హితులు బంధువులతోఁ దామరతంపరదారి నలరి
యాసేతుశీతాచలాంతరావనియందు నాచంద్రతారార్కయశము నించి

తే. మెఱయుదాతలదాతయై మేటి యగుచు, శ్రీపెరంబూరివంశకిరీటి యగుచు
రాజసమున వజారతరాయవిజయ, విక్రమానందరంగభూవిభుఁడు వెలయు. 129

## షష్ఠ్యంతములు.

క. ఇత్యాదిసకలగుణసాం,గత్యునకు నసాధ్యకార్యఘటనాధుర్యునకుఁ
నిత్యమహాసత్యమహా,కృత్యమహారాజమణికిఁ గృతధోరణికిన్. 130

క. కలహాశనబలశాసన, జలజాసనభక్తివిభవచాతుర్యునకుఁ
ఖలభీషణబలశోషణ, బలభూషణునకు నపారపటుధిషణునకున్. 131

క. భటనాయకనటనాయక, విటగేయకసద్విశేషవితరణగుణికిఁ
గుటిలాహితపటవాతత,చటులోద్ధతశౌర్యనికరసజలాబ్దునకున్. 132

క. కమలాహితకమలాహిత, కమలాహితసదృశశౌర్యకరుణాకృతికిఁ
సుమనోగమసుమనోవిమ, లమనోజ్ఞమణీసముజ్జ్వలవిభూషునకున్. 133

క. నందకులామందకలా,నందవిలాసప్రభావునకు సారసభూ
నందనహారిచందనహారి, చందనహారినిభయశోవిశాలద్యుతికిన్. 134

క. యావనజనపావనఘన,పావనగుణశాలికి సముపార్జితభాస్వ
ద్భావిజయశ్రీవిజయ,శ్రీవిజయానందరంగనృపచంద్రునకున్. 135

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన లక్షణచూడామణి యైన యానందరంగచ్ఛందం బను పేరం జెలువొందులక్షణగ్రంథంబునకుం గవితాలక్షణప్రకరణంబునకుం గలిగినమార్గంబు లన్నియు విశదంబుగా వివరించెద. 136

# ప్రథమాశ్వాసము.

## గ్రంథప్రారంభము.

శ్రీరామారమణపదాం
భోరుహపూజావిశేష బుధసత్కృతిమం
దారా! విపత్కుశైల
దారా! యానందరంగధరణీశమణీ ! 1

గీ. అవధరింపుము నీపేర నంకితముగ, సకలలక్షణగ్రంథవిస్తారసార
ఘటిమ యన్నియు నొకటిగా ఘటనపఱిచి, లక్షణగ్రంథ మొనరింతు రంగనృపతి!

కం. సుకవీంద్రులు తల లూఁచఁగ, సుకవు లొగిన్ దలలు వంచుకొనఁ జేసెద నే
నొకలక్షణకావ్యంబును, రకముగ నానందరంగరాట్ఛంద మనన్. 3

గీ. లక్షణమె కాని యెఱుఁగరు లక్ష్యపటిమ, లక్ష్యమే కాక యెఱుఁగరు లక్షణంబు
కొంద ఱీనంద జానంద మొంద లక్ష్య, లక్షణము లేర్పరించెద రంగనృపతి! 4

వ. తద్విధం బెట్టిదనిన. 5

కం. చను నుత్తమగండాథ, ర్వణమానుమదనంతసు(న)కవి రాక్షసజయదే
వనుత శ్రీధరగోక, ర్ణనీలకంఠాదిభీమనచ్ఛందంబుల్. 6

వ. ఉత్తమగండచ్ఛందము, మానుమచ్ఛందము, అథర్వణచ్ఛందము, అనంతచ్ఛందము, కవిరాక్షసచ్ఛందము, జయదేవచ్ఛందము, శ్రీధరచ్ఛందము, గోకర్ణచ్ఛందము, నీలకంఠచ్ఛందము, ఆదిమకవిభీమనచ్ఛందము యీదశవిధచ్ఛందంబులు గాక లక్షణగ్రంథములగు [1]నన్నయభట్టులక్షణసారంబును, చిన్నకోటపెద్దిరాజు నలంకారశాస్త్రంబును, రఘునాథీయలక్షణదీపికయును, భైరవునికవిగజాంకుశమును, నప్పనయాంధ్రప్రయోగరత్నాకరంబును, సెట్టిప్రెగడ కవిసర్పగారుడమును, దాతంభట్టుకావ్యచింతామణియును, మల్లన[2]పాదాంగచూడామణియు నను నీమొదలగు లక్షణకావ్యంబులందుఁ గలుగు కవితాలక్షణప్రకరణంబు లన్నియుఁ

1 అన్నయ. 2 వాదాంగ; పాదాంగద.

క్రోడీకరించి సారవంతంబుగా సకలకవిజనసమ్మతంబుగా లక్షణలక్ష్యంబు లేర్పఱచి భవదీయ విపులకృపావిభవసంపాదిత మనీషాచాతుర్యంబున వివరించెద నాకర్ణింపుము. 7

## గణాష్టకసంభవనిర్ణయము.

క. హరుని త్రినేత్రములం దిగ, గురువు లాదవి మగణ మయ్యెఁ గురుతుగ వరుసన్
యరసతజభనగణంబులు, స్థిరముగ దానికి జనించె శ్రీరంగనృపా! 8

గీ. అదు లచ్చులు కాదులు వ్యంజనములు, హల్లు లనఁ జెల్లు నందులో యరలవశష
సహ లంతస్థ లూష్మ లన సంజ్ఞఁ దనరు, సుందరీమోహనాంగ యానందరంగ!

## స్త్రీపున్నపుంసకాక్షరనిర్ణయము.

గీ. సక్షలును రెండు నొత్తనియక్షరములుఁ, బదియు మగలచ్ఛపలు నొత్తఁబడినపదియు
రమణు లౌ ఙఞణనమయరవహలళలు, రహిని బేడులౌ నానందరంగశౌరి. 10

వ. సకారక్షకారములు రెండు నొత్తనియక్షరము లగుకగచజటడతదపబయనుపదియును గూడఁ బండ్రెండక్షరములు పురుషజాతివి. అకారాదిస్వరములు పదునాఱును, నొత్తుగలయక్షరములు పదియును, శషలు రెండును మొత్త మిరువదేడక్షరములు స్త్రీజాతివి. ఙఞణనమయరలవహాళ యను నీపదునొకండక్షరములు నపుంసకజాతివి అని తెలియునది. మఱియు నీశ్వరునిమూఁడుకన్నులనుండి మూఁడుగురువులు పుట్టి మగణ మాయెను. దానివలన వరుసగా యగణరగణసగణతగణజగణభగణనగణంబులు పుట్టెను. 11

## గణంబు లుద్భవించిన యామములు.

గీ. వరవిని జయవిజయశంఖమహాశంఖ,ము లను జాల మయరసలు జనించె
రాత్రిజాము లైనరామవిరామసు, ప్తప్రసుప్తలఁ దజభనలు పుట్టె. 12

క. ఏజామునఁ గృతిఁ బూన్చిన, నాజామగణంబె మొదట నమరింపక చే
కొని చెప్పఁదగదు సద్గుణ,రాజిత యానందరంగ! రమణీయాంగా! 13

వ. ఆయెనిమిదిగణములు నెనిమిదిజాములయందుఁ బుట్టినవి గనుక నందుఁ బగటిజాము లయిన జయవిజయశంఖమహాశంఖముల మగణయగణరగణసగణంబు లుద్భవించె. రాత్రిజాము లయినరామవిరామసుప్తప్రసుప్తలయందుఁ దగణజగణభగణనగణంబులు జనియించినవి. కాన సుకవీంద్రుఁ డేవేళఁ గృతి సేయ నుపక్రమించె నావేళఁ బుట్టినగణమును పద్యాదిని బ్రయోగించినఁ గృతీశ్వరునకుఁ దనకు మేలుగలుగును. భేదముగాఁ జెప్పినఁ గీడొదవును. 14

ఇందుకు లక్ష్యము, కవిసర్పగారుడమున:—

సీ. జయవిజయంబులు శంఖమహాశంఖ,ము లనంగఁ బగటిజాములు చెలంగు
రాత్రిజాల్ రామవిరామను ప్రప్రసు, ప్తలు ననఁగా భువిఁ బరగుచుండు
నీయెనిమిదిజాలఁ బాయక మగణాది, గా జనించె గణాష్టకంబు వరుస
నేజామునను గావ్యఁ జేలమిఁ గబ్బంబును, విరచింపఁ బూనె నవ్వేళయందు
తే. నుచ్ఛవం బైనగణముఁ బ్రయోగమునకు, శుద్ధి గాఁ గూర్పలేక విజ్ఞోడుపడఁగ
గణము లూహించి కూర్చుబికారికవి,పద్య మొల్లఁడు ప్రభు కాసపడెడువాఁడు.

బీజాక్షరనిర్ణయము - వానిశుభాశుభ ఫలములు.

క. ఆదిక్షాంతాక్షరముల, నైదువరుస లునుప వరుస కవి పది యగుచుఁ
బ్రోదిఁ బవనాగ్నిభూజల,ఖోదితబీజాక్షరమ్ము లొగి రంగనృపా! 16
గీ. అనిలబీజాళి శోకదం బగ్నిబీజ,సమితి మడియించు భూమిబీజములు శ్రీద
మంబుబీజము ల్ముదనిచ్చు నభ్రబీజ,రాజి లేము లొసంగు శ్రీరంగభూప! 17

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఊ | ఏ | క | చ | ట | త | ప | య | ష | ౧౦ |
| ఆ | ఋ | ఐ | ఖ | ఛ | ఠ | థ | ఫ | ర | స | ౧౦ |
| ఇ | ౠ | ఓ | గ | జ | డ | ద | బ | ల | హ | ౧౦ |
| ఈ | ఌ | ఔ | ఘ | ఝ | ఢ | ధ | భ | వ | ళ | ౧౦ |
| ఉ | ౡ | అం | ఙ | ఞ | ణ | న | మ | శ | క్ష | ౧౦ |

వ. అకారము మొదలు క్షకారముతుదఁ గలయేఁబదియక్షరముల నైదువరుసలుఁగ వ్రాసిన నవి వరుసకుఁ బదియక్షరము లగును. అందు మొదటివరుసయందలి "అ ఊ ఏక చటతపయష" లను నీపదియు వాయుబీజాక్షరములు. వీనిఁ బద్యాదినుంచిన నశుభము. రెండవవరుసయందలి "ఆ ఋ ఐ ఖ ఛ ఠ థ ఫ ర స" లను నీపదియు నగ్నిబీజాక్షరములు. వీనిఁ బద్యాదినుంచిన నశుభము. మూఁడవవరుసయందలి "ఇ ౠ ఓ గ జ డ ద బ ల హ" లనునీపదియు భూబీజాక్షరములు. వీనిఁబద్యాది నునుప శుభము. నాలవవరుసయందలి "ఈ ఌ ఔ ఘ ఝ ఢ ధ భ వ ళ" లను పదియక్షరములు జలబీజాక్షరములు. వీనిఁ బద్యాదినుంచిన శుభము. ఐదవ వరుసయందలి

"ఉ ఞా అం జ ఞ ణ న మ శ క్ష"లను నీపదియు నాకాశబీజములు. వీనిఁ బద్యా
ది నునుప నశుభము. కాన సుకవీశ్వరు లగువారిది విచారించి పద్యముల రచియిం
చునది. 18

ఇందుకు లక్ష్యము, కవిసర్పగారుడమున:—

§సీ. అఇఉఋఌను మఱి యాదీర్ఘవర్ణంబు, లైను నేకారాను లైదు నవని
వరుసఁ గవర్గాదివర్గపంచకమును, యాదు లైదును షాను లైదుఁ గూడ
నొండొంటితోఁ గూర్చి యొనరదొంతిగఁ జేర్చి, మాను గాఁ జూచిన వానిలోనఁ
బ్రథమాక్షరంబులు పవనబీజంబులు, నవలివి దహనబీజాక్షరములు

తే. నవనిబీజంబు లాతృతీయాక్షరములు, వారిబీజంబు లాతలు వాతి లిపులు
గగనబీజంబు లేనవకడలవెల్ల, వానికీడును మేలును వలయుఁ దెలియ. 19

§మ. క్షితిబీజంబులు సంపద ల్పొదలఁ బోషించుఁ గా బయోబీజముల్
సతతంబుఁ బ్రమదం బొనర్చు శిఖిబీజంబు ల్మృతిం జేయు మా
రుతబీజంబులు శోకవారిధిఁ బడం ద్రోయుఁ గా నభోబీజముల్
పతి నత్యంతదరిద్రుఁ జేయుఁ గృతులం బద్యాది నొందించినన్. 20

అనంతచ్ఛందము:—

గీ. పరగుఁ గవితగద్యపద్యంబులన పాద,కల్పనంబు వలను గద్యమునకుఁ
బాదనియతి నొప్పఁ బద్యంబు లవియు వృ,త్తములు జాతులనఁగ[1] దనరుఁ గ్రమ్మ.
(1. 6.)

## యతిప్రాసంబు లుంచు తెఱఁగు.

క. ఎన్నిట యతి రాఁదగునని, రన్నిట సంస్కృతమునందు నగు విచ్ఛేదం
బెన్నిట యతి రాఁదగు నని, రన్నిటఁ దెనుఁగునను మొదటియక్షర మమరున్. 22

సాహిత్యరత్నాకరమున:—

"ఛందోజ్ఞాన మిదం పురా త్రిణయనా ల్లేభే గుహం నందిరాట్
తస్మా త్ప్రాప సనత్కుమారక తతోఽగ స్త్య స్తతో వాక్పతిః,
తస్మా ద్దేవపతి స్తతః ఫణిపతి స్తస్యానుజః పింగళ
స్తచ్ఛిష్యై ర్బహుభి ర్మహాత్మభి రిదం భూమౌ ప్రతిష్ఠాపితమ్."

§ఈరెండుపద్యములు కవిసర్పగారుడములోనివని ఇక్కడ స్పష్టముగా ఉన్నది; గాని, వీటినే (కొద్దిగా పాఠభేదములతో) కవిజనాశ్రయములోనైతము చూచినాము (చూ. సంజ్ఞ. 58, 59) నిజముగా ఇవి ఎవరిపద్యములో తెలియదు.

1 నమరుఁ.

అధర్వణచ్ఛందమున:—

గీ. ఇందువకాళివలన నందిగాంచినచ్ఛంద, మెలమిఁ జదివి రౌకరివలన శౌకరు
లలి సనత్కుమార కలశజ జీవ ప్రత్యారి శేష పింగళాఖ్యు లోలి. 23

## గురులఘుసంజ్ఞలు.

క. సున్నలు గలవర్ణములు స్వమున్నతదీర్ఘాక్షరములు నూఁదినలిపులుఁ
జెన్నుగ గురువులు దక్కినవన్నియుఁ బరికింప లఘువు లగు రంగనృపా! 24

వ. సున్నలు గలయక్షరములు, దీర్ఘములగునక్షరములు, సంయుక్తాక్షరములకు ముం
దున్నయక్షరములు ఇవియన్నియు గురువులు. తక్కినవి లఘువులు. 25

గీ. చంద్రవంకవిధము వ్రాయుసంజ్ఞ గురువు, మరునిబాణమువలె వ్రాయుగురుతు లఘువు
నట్టిగురులఘుత్రయముచే నగుగణములు, రసికమందార యానందరంగధీర! 26

వ. గురువు ∪, లఘువు ।, ఇట్లు తెలియునది. 27

క. మొదలక్షరంబు వడి యగుఁ, బదపడి రెండవది వెలయుఁ బ్రాసం బగుచుం
బదపద్యవృత్తజాతుల, నిదియే యానందరంగ! నృపసారంగా! 28

క. చరణాదిని లఘువుండిన, గురువుండిన నట్లు నాలుగుచరణములకుం
సరిపడ రచియింపవలెం, బరవిజయానందరంగ వసుధాధిపతీ! 29

## గణములు.

వృత్తరత్నాకరమున:—

"ఆదిమధ్యావసానేషు యరతా యాంతి లాఘవమ్,
భజసా గౌరవం యాంతి మనౌతు గురులాఘవే."

గీ. మొదల నడుమను దుద గురు లౌదవేని
భజస లగు నట్ల లఘువులు పరగెనేని
యరత లగు నాది మూఁడేసిగురువు లున్నఁ
దగ లఘువు లున్న మగణంబు నగణ మగును. 30

క. రంగేంద్రా యన మగణము, రంగన యన భగణమయ్యె రంగేంద్ర యనన్
సంగతిగఁ దగణ మయ్యె శ్రీరంగా యన యగణమయ్యె రంగనృపాలా! 31

క. సరస యనఁగ నగణం బగు, సరసా యన సగణ మంశజా యన రగణం
బిరవొందఁ జిత్తారి యనన్, మరి జగణం బయ్యె రంగమహిపతిచంద్రా! 32

క. సగణంబు లఘువు సలమగు,నగణంబును లఘువు నలము నగణము గురువుం
నగము గురుయుగము గగము గ,మగణము గురులఘువు సగణ మగు లఘుగురువుల్.

వ. సగణముతోఁ లఘువుకూడిన సలము. నగణముతోఁ లఘువు కూడిన నలము. నగణముతోఁ గురువుగూడిన నగము. రెండుగురువులుండిన గగము. ఒకగురువు నొకలఘువు గూడిన హగణము. ఒకలఘువు నొకగురువు గూడిన వగణ మని తెలియునది. 34

క. భగణము రగణము తగణము, నగము నలము సలము దేవనాయకగణముల్
తగు నహము లినగణంబులు, మిగిలిన విందుగణములు సుమీ రంగనృపా! 35

వ. భగణము, రగణము, తగణము, నగము, నలము, సలము ఇవి యాఱు నింద్రగణములు. నగణము హగణము ఈరెండును సూర్యగణములు. తక్కినవి చంద్రగణములు. 36

## కందపద్యలక్షణము.

క. గగనలభజసలలోఁ ద్రిశ, రగణంబులు గూర్చి మునివిరతి తుదగురువుగా
జగణము సరంట నలజలు, మొగినాఱిట నిలుపఁ గంద మొగి రంగనృపా! 37

వ. గగము, నలము, భగణము, జగణము, సగణము యీయైదుగణములలోన మొదటి చరణమునకు మూఁడుగణములు రెండవచరణమున కైదుగణములు నుండఁజెప్పిన సగముపద్య మగును. తక్కినసగము నిట్లె యుండఁగునది. దీనికి యతి మొదటిచరణము మూఁడుగణములు, రెండవచరణమున మొదటిమూఁడుగణములు మొత్తమాఱుగణములు పోఁగా నేడవగణముయొక్క మొదటియక్షరమునకుఁ దగులవలెను. పద్యమంతియు నలములుగాఁ జెప్పినను రెండవచరణముకడపటను నాలవచరణముకడపటను గురువులుండవలెను. బేసిగణము జగణముగా నుండరాదు. ఆఱవగణము జగణముగనైనను, నలముగనైన నుండవలెను. ఇన్నిరీతుల నమరి నాల్గుప్రాసములతోఁ గూడినది కందపద్యము. 38

## సీసపద్యలక్షణము.

క. సురరాజు లాఱుగురు భాస్కరు లిద్దఱుఁ గూడ నొక్కచరణ మటువలెనే
చరణములు నాల్గు గీతియు, నరుదొందిన సీసపద్య మగు రంగనృపా! 39

వ. ఆ యింద్రగణములు నావెనుక రెండుసూర్యగణములు గూడిన నొకచరణము, అట్టి చరణములు నాల్గును, నొకగీతియుఁ గూడిన నది సీసపద్యము. 40

## గీతపద్యలక్షణము.

గీ. అబ్జహితులు మువ్వురు మహేంద్రు లిద్దఱు, నైదుగురుదినేశు లాటవెలఁది
ఇనుఁ డొకండు నింద్రు లిద్దఱు నిద్దఱు, రవులు తేటగీతి రంగనృపతి! 41

వ. ఆటవెలఁది యనపద్యమునకు మొదలిచరణమునఁ గ్రమముగ సూర్యగణములు మూఁడు, నింద్రగణములు రెండును, రెండవచరణమున నైదుసూర్యగణములను

నుండఁజెప్పిన నిది సగముపద్యమగును. తక్కినసగము నిట్లేయని యెఱుఁగునది. తేటగీతియనుపద్యమునకు మొదటిచరణమున సూర్యగణమొకటియు నింద్రగణములు రెండును మరల సూర్యగణములు రెండును నిర్యైదుగణము లుండవలెను. తక్కిన మూఁడుచరణములు నిట్లే యని యెఱుంగునది. ఈ రెండుజాతులగీతములకుఁ జరణ చరణమున మూఁడవగణమువెనుక యతియైనను బ్రాసయతియైన నుండవలెను. 42

## వృత్తలక్షణము.

### ఉత్పలమాలికాలక్షణము.

ఉ. పన్ని పదాయతిన్ భరనభారవసంజ్ఞగణాళిఁ గూడి య
త్యున్నతవృత్తితోఁ దనరు నుత్పలమాలిక రంగధీమణీ ! 43

వ. భగణరగణనగణభగణభగణరగణనగణనగణములును, పదియవయక్షరము యతియుఁ గలదొకచరణము. ఇట్టి నాల్గుచరణములు చెప్పిన నుత్పలమాలిక యగును. 44

### చంపకమాలికాలక్షణము.

చ. సలలితరీతితో నజభజాజరసంజ్ఞగణాళిఁ జంపకం
బలవడు రుద్రవిశ్రమసమంచితమై తగి రంగభూపతీ ! 45

వ. నగణము, జగణము, భగణము, మూఁడుజగణములు, రగణములును, యతి పదు నొకండవ యక్షరముగను జెప్పిన నొకచరణము. అట్టిచరణములు నాలు గొకచంపక మాలావృత్త మగును. 46

### శార్దూలవిక్రీడితలక్షణము.

శా. సారంబౌ మసజల్ సతాగురువులన్ శార్దూలవిక్రీడితం
బారూఢిం బదమూఁటఁ గల్గుయతిచే నానందరంగాధిపా ! 47

వ. పదుమూఁడవయక్షరము యతియు, వరుసగా మగణము, సగణము, జగణము, సగణము, తగణము, తగణము యీయాఱుగణములు, నొకగురువును గలయది యొక చరణము. ఇట్టివి నాల్గైన నొక శార్దూలవిక్రీడితవృత్తము. 48

### మత్తేభవిక్రీడితలక్షణము.

మ. నలువొందన్ సభరల్ నమల్ యవలతో నంగూడి మత్తేభ మిం
పలరారున్ బదునాలుగౌ విరతిచే నానందరంగాధిపా ! 49

వ. పదునాల్గవయక్షరము యతియు వరుసగా సగణము, భగణము, రగణము, నగణము, మగణము, యగణము, వగణము నిరూఁడుగణములు గలిగిన నొకచరణము. ఇవి నాలు గైన మత్తేభవిక్రీడితం బగును. 50

### ద్విపదలక్షణము.

క. సురపతిగణములు నాలుగు, తరణిగణద్వయముఁ గూర్పఁ దనరు ద్విపద యీ
తెఱఁగున నలుచరణమ్ములు, సరసుల్ గొనఁ జౌపద యనఁజను రంగనృపా. 51

వ. నాలుగింద్రగణములు రెండు సూర్యగణములు నొకచరణమగును. ఇట్టిచరణములు రెండు ద్విపద యనఁబడును. ఇట్టి నాలుగైనఁ జౌపద యనఁబడును. వీనినే మహానవమిపద్య మందురు. 52

### ప్రస్తారక్రమము.

గీ. వరుస సర్వగురువు లుంచి గురువుక్రింద, లఘువు నపలఁ బైబంతిలాగు వ్రాసి
దాపట గురువు లుంచఁ బ్రస్తారమయ్యె, ననఘ యానందరంగ రాణ్మాగ్రగణ్య

వ. ఎన్నవఛందము ప్రస్తరింపవలసిన నన్నిగురువులు వ్రాసి తొలిగురువుక్రింద లఘువు వ్రాసి యాపలఁ బైబంతిలాగుననే వ్రాసి దాపల నంతట గురువులే యుంచవలెను. ఇట్లన్నియు లఘువు లగుదనుకఁ బ్రస్తరించవలెను. ఇదియే ప్రస్తారక్రమము. 54

సులక్షణసారమున:—

క. చాలుగను సర్వగురులిడి, లాలితముగ గురువుక్రింద లఘువు వెలుపలన్
ఓలిసమంబును దాఁపలి, వ్రాలునకున్ గురువులిడినఁ బ్రస్తార మజా! 55

### ఇనేంద్రచంద్రగణప్రస్తారము.

గీ. గురువు లొగి రెండు మూఁడు నా ల్గుంచి ప్రస్త
రింపఁ బ్రభవించు గణముల రెండు త్రోసి
లఘుగణాదుల నొక్కొక్క లఘువుఁ బెట్ట
రవిబలారీందుగణము లౌ రంగధీర! 56

వ. రెండుగురువు లుంచి ప్రస్తరించిన నాల్గుగణములు పుట్టును. అందు రెండుగణములు మొదటఁ ద్రోసి తక్కినరెంటలో లఘువు మొదలనుండుగణము మొదల మఱియొక లఘువుఁ గూర్చితొనినచో హగణనగణము లగును. ఇవి సూర్యగణములు. మూఁడు గురువు లుంచి ప్రస్తరించిన నెనిమిదిగణములు పుట్టును. అందు మొదలిరెండుగణములు గాక తక్కినయాఱుగణములలో మొదట లఘువుగలగణమునకు మఱియొక లఘువుఁ జేర్చినయెడ నవి రగణము, నగణము, తగణము, సలము, భగణము, నలము అగును. ఈయాఱుగణములు నింద్రగణములు. నాలుగుగురువులుంచి ప్రస్తరింపఁ బదునాఱుగణములు పుట్టును. అందు మొదటి రెండుగణములుగాక తక్కినపదునాల్గుగణములలో మొదట లఘువుగలగణము మొదల నొక లఘువుఁ జేర్చిన రగురువు, నగగము, తగురువు, సవము, భగురువు, నవము, మలఘువు, సహము, రలము,

నహము, తలము, సలలము, భలము, నలలము నను నీగణములు అగును. ఇవియే చంద్రగణములు. 57

అనంతచ్ఛందము:—

క. ద్వి త్రి చతుర్గురుభవములు, ధాత్రీధవ రెండు మఱఁపఁ దక్కిన గణముల్
మిత్రేంద్రచంద్రు లనఁదగు, మాత్రాదిగణంబు మొదల మాత్రలు నిలుపన్. 58
(1. 18.)

మఱియుఁ బదునాలుగుచంద్రగణములకు నుదాహరణములు:—

సీ. కదనశూరా నగగంబు కమలనేత్ర నహ మరిమర్దన నాఁగ సలల
మిందురుచి భలంబు నందకుఁడా యన్న భగురు రంగాధీశ మగణలఘువు
సువజారతా యన్న సవ మనసుస్వాంత సహము రంగాధిపసంజ్ఞ తలము
రంగశౌరి రలంబు రసికమణీ యన్న నవ మమితగుణ నా నలల మయ్యె

తే. రగణగురువు రంగరాజా యనంగ విద్వన్నుతా యనంగఁ దగణగురువు
విజయుఁడా యనంగ విజయుఁడ విజయాంక, నాఁగ నొప్పు నగము నలము సలము.

వ. ఇవ్విధంబున గణాష్టకసంభవనిర్ణయంబును, స్త్రీపున్నపుంసకాత్మకనిర్ణయంబును, గణంబు లుద్భవించినయామంబులును, బీజాక్షరనిర్ణయంబును, వానికు భాశుభఫలంబులును, యతిప్రాసంబు లుంచు తెఱంగును, గురులఘుసంజ్ఞలును, గందసీసగీతవృత్తద్విపదలక్షణంబులును, నినేంద్రచంద్రగణప్రస్తారంబును వివరించినాఁడ. నింక మగణాద్యష్టగణంబులకు నధిదేవతాగ్రహాదినిర్ధారణంబును, నన్యోన్యగణ సాంగత్యంబును, వానికు భాశుభఫలంబులును, బంచాశద్వర్ణసముద్భవనిర్ణయంబును, దజ్జాతిగ్రహాధిదేవతాఫలబీజనాయకనిర్ణయంబును, దదుపహారవస్త్రభూషణవర్ణవిమర్శనంబును, దదూర్ధ్వముఖాధోముఖపార్శ్వముఖసమముఖవివేచనంబును, నమృతాక్షరవిషాక్షరప్రకటనంబును, సంయుక్తనరఫలాఫలంబులును, సురనరతిర్యగాగ్రహాక్షరభేదంబులును, నల్పప్రాణమహాప్రాణాక్షరసూచనంబును, జీవపక్షమృతపక్షసంగతులును, దగ్ధజ్వలితధూమితనక్షత్రవిమర్శనంబును, రాశివిరోధంబులును, సత్త్వరజస్తమోవేళాపరిశీలనంబును, రాశ్యధిపతిప్రకారంబును, నుచ్చనీచస్థానవిధంబును, గ్రహమిత్రామిత్రసమత్వభావంబులును, గ్రహపరనిష్పత్తియు, భూసురాదివర్ణంబులకు గ్రహమైత్రిముఖ్యపొంతనములు పరికించు తెఱంగును, షోడశచక్రక్రమంబును, మాతృకాభ్యాసపూజావిధానంబును నివి మొదలుగాఁ గలకవితాలక్షణప్రపంచంబు వివరించెద నవధరింపుము. 60

మ. పరరాజన్యచమూభిదుగ్రబలదీప్రస్థాన ప్రస్థాన[1]భా
గురుభేరీరవసంచలీకృతదిశాకుంభీన కుంభీనసే

---

1 భాం, మరు.

శ్వరనికాశవచః ప్రమోదితసుధీసంతాన సంతానఖే
చరకాసినసమానదానకలనాసస్నాన సస్నానదా ! 61

పంచచామరము:—

దరాతికంపితాజిభూసదాపరాజయాంతభా
గరాతిరాజసుందరీకరాబ్జఘూయమానచా
మరప్రకాండసంభవోగ్రమారుతప్రవృద్ధమా
నరౌద్రదుస్సహప్రతాపనవ్యహవ్యవాహనా ! 62

క. సితధారావిస్ఫురదసి, లతికాసంచలితముష్కరవిపక్షధరా
పతిజీవమారుత వజ్రా,రత విజయానందరంగరాయ శుభాంగా ! 63

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరకరుణాకటాక్ష లబ్ధసాహితీవిభవధర్మవెచ్చకుల జలధిసముదమిత్ర శ్రీవత్సగోత్రపవిత్ర వేంకటకృష్ణార్యపుత్ర విద్వజ్జనమిత్ర కుకవిజనతాలతాలవిత్ర యార్వేలకమ్మనియోగికులీన లక్షణకవికస్తూరిరంగయనామధేయ ప్రణీతం బైనయానందరంగచ్ఛందం బనులక్షణచూడామణియందుఁ బ్రథమాశ్వాసము.

# ద్వితీయాశ్వాసము.

శ్రీవనితాతాండవలసి
తావాసవిలాస మందహాసవదనరా
జీవ తిరువేంగళేంద్ర ని
శ్రీవిజయానందరంగ! నృపసారంగా! 1

గీ. అవధరింపుము నీపేర నంకితముగ, సకలలక్షణగ్రంథవిస్తారసార
పటిమ లన్నియు నొకటిగా ఘటనపఱిచి, లక్షణగ్రంథ మొనరింతు రంగనృపతి. 2

వ. తద్విధం బెట్టిదనిన. 3

### అష్టగణాధిదేవతాగ్రహాదినిర్ణయము.

క. మగణాద్యష్టగణములకుఁ, దగ దేవత గ్రహము రాశి తార రసము యో
ని గణమ్ము జాతి ఫలితము, జిగి రూప మెఱుంగవలయు శ్రీరంగనృపా! 4

వ. మగణము మొదలయిన యష్టగణములకు నధిదేవతలు, గ్రహములు, రాసులు, నక్ష
త్రములు, రసములు, యోనులు, గణములు, జాతులు, ఫలములు, కాంతులు,
రూపములు, ఇవి పదునొకండువిధము లని తెలియునది. 5

మగణమునకు:—

క. ధర వేల్పు జ్యేష్ఠ తారక, పురుషుఁ డసురగణము శూద్ర బుధుఁడు గ్రహము రౌ
ద్ర రసము పసురుచి శుభఫల, మురువృశ్చికరాశి వారిణయోని మగణమా. 6

వ. మగణమున కధిదేవత భూమి, నక్షత్రము జ్యేష్ఠ, రూపము పురుషుఁడు, రాక్షస
గణము, శూద్రజాతి, గ్రహము బుధుఁడు, రౌద్రరసము, పచ్చనికాంతి, శుభ
ఫలము, వృశ్చికరాశి, వారిణయోని యని తెలియునది. 7

ఇందుకు లక్షణము పాదాంగచూడామణియందు:—

చ. పరగ ధరాధిదైవతము పచ్చనికాంతియు శూద్రజాతియా
నరయ బుధుండు తద్గ్రహము హాటకవర్ణ మతండు తత్ఫలం

బురుశుభ మెన్నఁగా హారిణయోనియు వృశ్చికరాశి నిర్జరే
శ్వరవరతార దైత్యగణసంగత(ముక్)మా మగణంబు శంకరా. 8

కవిసర్పగారుడమున:—

మ. ధరదైవంబు గ్రహంబుసౌమ్యుఁడు హరిద్వర్ణంబుదశ్కాంతి యా
సురమాహింపగణంబు జాతి దలఁపించుక్ శాద్రి(శూద్ర)యాయోనిదా
హారిణం బుజ్జ్వలతారజ్యేష్ఠ రసమున్య దౌద్ర మారాశితే
లురుభద్రంబు ఫలంబు నా మగణ మింపొందుక్ బుధస్తుత్యమై. 9

చమత్కారచంద్రికయందు:—

“క్షేమం సర్వగురుర్ధత్తే మగణో భూమిదైవతః” 10

సాహిత్యచంద్రోదయమున:—

“సౌమ్యోఽపి మగణః క్రూరః క్రూరం గణ ముపాశ్రితః,
క్రూరగ్రహసమాయుక్త శ్శత్రుదేశే బుధో యథా,
బుధః పాపయుతః పాపీ క్షీణచంద్రోఽన్యథామతః.” 11

శ్రీధరచ్ఛందంబున:—

క. మగణం బెప్పుడు శుభకర, మగు నైనక్ గూరగణము నది డాసినచోఁ
దెగి చంపు బుధుఁడు క్రూరుం, డగు గ్రహమును గదిసి క్రూరుఁడై యనుమాడ్కిన్.

అలంకారచూడామణియందు:—

“కర్తుః కారయితు శ్చైవ మగణో బుధకర్తృకః,
సగణేన సమాయుక్త స్సర్వకామఫలప్రదః.” 13

కవిగజాంకుశమున:—

క. మగణంబు పద్యముఖమున, సగణముతోఁ గూర్చి చెప్పఁ జనుఁ గృతి యొండెన్
దగఁ బద్య మిడిన భర్తను, నగణితముగ నర్థసిద్ధు లను సత్యముగన్. 14

మఱియును, గావ్యచింతామణియందు:—

క. జగతి గణంబుల కెల్లను, మగణము కారణముగాన మగణముఁ గదియన్
నిగిడించు గణము లెల్లను, దగ శుభ మొనరించుఁ గీడు తగులదు ధానన్. 15

వ. ఇట్లు మగణసగణముల కన్యోన్యమైత్రి గనుకఁ బద్యాదిని బ్రయోగార్హమని పూర్వ
కవులు నిశ్చయించుటచేతను మగణ ముత్తమ మయ్యెను. 16

ఇందుకులక్ష్యము, రఘువంశము మొదటఁ గాళిదాసు:—

“వాగర్థావివసంపృక్తౌ” అనియును. 17

ఆదిపర్వము మొదట శబ్దశాసనుఁడు:—

"శ్రీవాణీగిరిజాః" అనియెను. 18

వ. మఱియు నాంధ్రగీర్వాణములయం దనేకులు ప్రయోగించినారు. 19

యగణమునకు:—

గీ. జలము వేల్పు కాంతి తెలుపు పూర్వాషాఢ,చుక్క రసము కరుణ రొక్క మీవి
నరగణమ్ము బ్రాహ్మణది రాశి విల్లు గ్రహము కవి కపియోని యగణమునకు. 20

వ. అధిదేవతజలము, కాంతితెలుపు, పూర్వాషాఢానక్షత్రము, కరుణరసము, ధనప్రదము, మనుష్యగణము, బ్రాహ్మణజాతి, అఁడుది, ధనూరాశి, శుక్రుఁడు గ్రహము, వానరయోని. 21

ఇందుకు లక్ష్యములు, పాదాంగచూడామణియందు:—

చ. జల మధిదైవముగ రజితసన్నిభకాంతి కులంబు విప్రుఁడుగ
ఫలము ధనంబు తద్గ్రహము భార్గవుఁ డాతనివర్ణ మెన్నఁగాఁ
దెలుపు జలంబు [1]తారకము తెల్లమిగా ధనురాశి యోనియుగ
బలిముఖ మాగణంబున్నృగణంబును నా యగణాన కీశ్వరా. 22

కవిసర్పగారుడమున:—

మ. అలరగ దైవము వారి బ్రాహ్మ్యము కులం బావన్నె తెల్పర్థమా
ఫల మాయోని ప్లవంగ మాగణము చెప్పగ మానవం బాగ్రహం
బలశుక్రుండు రసంబు దాఁగరుణ పూర్వాషాఢనక్షత్ర మి
మ్ములఁ గోదండము రాశి నా యగణ మొప్పంగ గోవిదస్తుత్యమై. 23

చమత్కారచంద్రికయందు:—

"కరో త్యర్థా నాదిలఘు ర్యగణో వారిదైవతః" 24

సాహిత్యరత్నాకరమున:—

"ప్రకృత్యా యగణో నిత్యం శ్రీకరః కథ్యతే బుధైః,
సఏవ వికృతిం యాతి సగణోనుగతో యది." 25

గోకర్ణచ్ఛందంబున:—

క. సయలం జెప్పిన శుభ మగు, జయలం జెప్పినను బళికి జయకీర్తు లగుగ
రయలం జెప్పిన నెంతయుఁ, బ్రియ మగు మఱి మయలఁ జెప్పఁ దెంపానరించుగ.

---

1 తారయును జెల్లమిగా ధనురాశి రాశియుగ, బలిముఖయోనియుగ నరగణం బగు నయ్యగణంబు శంకరా.

వ. అని యున్నదిగనుక యగణము శుభప్రదమేయైనను సద్గణసాంగత్యముచేత విశే
షముగ శుభఫలము నిచ్చును. 27

రగణమునకు:—

గీ. గ్రహము భౌముఁ డగ్నికర్త శృంగారంబు, రస మసురగణంబు రాచవెలఁది
భయముఫలము కృత్తికయు తార కెంపుడాల్, రాశి యోని యజము రగణమునకు.

వ. గ్రహమంగారకుఁడు, అగ్ని దేవత, శృంగారరసము, అసురగణము, క్షత్రియజాతి,
యాఁడుది, ఫలము భయము, నక్షత్రము కృత్తిక, కాంతి యెఱుపు, రాశి యోని
యు మేషము. 29

ఇందుకు లక్ష్యములు, పాదాంగచూడామణియందు:—

చ. జ్వలనుఁ డధీశుఁడుఁ గులము క్షత్రియముఁ బవడంపుఁ గాంతి పెం
పలరు గ్రహంబు భూతనయుఁ డాతఁడు రక్తపువన్నె పాపకా
ఖ్య లలితతార దైత్యగణ మయ్యజయోనియు మేషరాశియుఁ
ఫలము భయప్రదంబు రగణంబునకుఁ ద్రిదశేంద్రవందితా. 30

కవిసర్పగారుడమున:—

మ. అనలుం డీశుఁడు రాశిమేషము గ్రహంబా భౌముఁ డత్తార సం
ప్రణుతిఁ గృత్తిక దైత్య మాగణము క్షైరాజ్యంబు వంశంబు మే
క సెటిఁ యోని ఫలంబు భీ రసము శృంగారంబు సత్కాంతి కో
కనదాచ్ఛచ్ఛవి మించు నారగణ మేకాలంబు ధాత్రీస్థలిఁ. 31

చమత్కారచంద్రికయందు:—

"భీతిదాయీ మధ్యలఘూ రగణో వహ్నిదైవతః" 32

సాహిత్యచంద్రోదయమున:—

"రగణ శ్శ్రీకరః పుంసాం యగణానుగతో భవేత్.
గద్యపద్యప్రబంధాదా తత్రోదాహరణం కృతిః." 33

అథర్వణచ్ఛందంబున:—

క. భోగడొందఁ బద్యముఖమున, రగణము యగణంబుఁ గూడి రాజిల్లిన నీ
జగమంతయు నేలెడి వాఁడగుఁ గృతిపతి విభవయుక్తుఁ డగుఁ గవివరుఁడుఁ. 34

వ. రగణము కానిదైనను సద్గణసాంగత్యముచేత శుభఫలము నిచ్చును. ఈరగణ మగ్ని
గణమగుటగనుక వాయుగణ మైనసగణముతోఁ గూడినఁ జిచ్చు గాలికూడినట్టులు
కావున నటువలె నుంచరాదు. 35

సాహిత్యచంద్రోదయమున:—

"అనలానిలసంయోగం కరోతి విభుమందిరే,
మహానలభయం తత్ర భీమజ్వాలాసమాకులమ్." 36

కవికంఠపాశమున:—

"మారుతపూర్వే వహ్నౌ వహ్నిభయం శుభయుతోఽన్యేషామ్." 37

అధర్వణచ్ఛందంబున:—

క. అనలానిలసంయోగం, బనుపమకీలాకరాళ మగువహ్నిభయం
బొనరించుఁ గర్తృగృహమున, ననుమానము లేదు దీన నండ్రు కవీంద్రుల్. 38

వ. అనియున్నది గనుక రగణసగణములు కారావు. 39

సగణమునకు:—

గీ. అనిలుఁ డీశుఁడు వేఁడి గ్రహంబు మందుఁ, డంత్యజాతి తులారాశి యనురగణము
స్వాతి తార మహిషయోని క్షయఫలదము, శ్యామరుచి భయరసమున సగణ మొప్పు.

వ. వాయువుదేవత, నపుంసకుఁడు, శనిగ్రహము, చండాలజాతి, తులారాశి, రాక్షసగణము, స్వాతీనక్షత్రము, మహిషయోని, క్షయఫలము నిచ్చునది, నలుపువన్నె, భయరసము. 41

ఇందుకు లక్ష్యములు, పాదాంగచూడామణియందు:—

చ. అనిలుఁ డధీశుఁడై గువలయంబుల కొంతి కులంబు హీనమై
జనుగ్రహ మాశనైశ్చరుఁడు చాలఁగ నల్లగువన్నె తొలయాఁ
దనరఁగ రాశి స్వాతియగుఁ దార ఫలంబు క్షయంబు దానవం
బొనరగణంబు నా మహిషయోని యగుఁజ సగణాన కీశ్వరా. 42

కవిసర్పగారుడమున:—

మ. అనిలుం డీశుఁడు స్వాతితార రుచిశ్వేతాభావ మెన్నఁజ గ్రహం
బినజుండాదుల రాశి హైన్యముకులం బేపార క్షీణంబుదా
మనులబ్ధంబు భయంబు తద్రసము కారోప్ప తెమ్మెయిఁజ యోని యెం
దును దైత్యుండు గణంబు నాసగణ మొందఁజ గీర్తివిస్ఫూర్తిగన్. 43

సాహిత్యచంద్రోదయమున:—

"సగణ స్సర్వసౌభాగ్యదాయక స్సర్వదా భవేత్,
కర్తుర్మగణసాన్నిధ్యా ద్రగణో నపురో యది." 44

అప్లే కవిరాక్షసమున:—

"అనంతపదవిన్యాస చాతుర్యసరసం కవేః,
బుధో యది సమీపస్థో న దుర్జనపురో యది." 45

కవిసర్పగారుడమున:—

గీ. సగణమగణములు పొసంగిన విభవంబు, రసగణంబు లెనయఁ బ్రబలుఁ గీడు
రగణయగణయుతము రాజ్యప్రదం బగు, భయము లిరువురకును భయము లిడును.

సాహిత్యచంద్రోదయమున:—

"సౌమ్యగ్రహాధిష్ఠితత్వా త్సగణ శ్శుభదాయకః,
మిత్రామిత్రగణై స్సార్థం సౌరిశ్శుభఫలప్రదః,
శుభగ్రహానితేంద్రేజ్యౌ పాపామందారభాస్కరాః." 47

వ. సగణము కానిగైనసేమి గురుశుక్రగ్రహాధిష్ఠితగణము లగుమి పమసన స్సస, వెనుక
కుజగ్రహాధిష్ఠితగణము లేకున్నను మంచిది. 48

మఱియును, సాహిత్యచంద్రోదయమున:—

"సగణ శ్శుభదో జ్ఞేయః రగణస్య పురస్థితః." 49

అథర్వణచ్ఛందంబున:—

క. మునుకొని పద్యముఖంబున, ననిలగణం బిడిన నాయురారోగ్యంబుల్
కొనసాగు దానిముందఱ, ననలగణం బిడినఁ బలికి నలజడి సేయున్. 50

ఇందుకుఁ జెల్లుబడి, శాలినీసహకారమున-సార్వభౌమకవి:—

"అవలంబస్య హేరంబం" అనియు. 51

వృత్తరత్నాకరమున-కేదారకవి:—

"సుఖసంతానసిద్ధ్యర్థం" అనియు సగణరగణములు చేరియున్నవి. 52

## తగణము.

క. దివి వేల్పు తార పుష్యమి, దిశ జగణము కర్కట గ్రహము ధిషణుఁడు నీల
చ్ఛవి విప్రుఁడు శాంతరసము, భువి శ్రీదము యోని మేషము తగణమునకున్. 53

వ. ఆకాశము దేవత, నక్షత్రము పుష్యమి, దేవగణము, కర్కటరాశి, గ్రహము
బృహస్పతి, నల్లనికాంతి, బ్రాహ్మణజాతి, పురుషుఁడు, శాంతరసము, ఐశ్వర్య
ప్రదము, మేషయోని. 54

ఇంమకులక్ష్యము-పాదాంగచూడామణియందు:—

చ. సెఱియ నభంబు దైవతము నిలపుఁగాంతియు విప్రజాతి గీ
ర్వరుఁడు గ్రహంబుఁ గాంచనపువర్ణ మతండు ఫలంబు చెప్ప నై
శ్వర్యము వార పుష్యమియు వాలినకర్కటరాశి మేషమా
నిరవగుయోని దేవగణ మీతగణంబున కిందుశేఖరా! 55

కవిసర్పగారుడమున.—

మ. అమరక్షా మిన్నధిదైవ మక్కలము బ్రాహ్మ్యం బాగణం బెన్నదై
వము జీవుండు గ్రహంబు నల్పు రుచి యైశ్వర్యంబు లబ్ధంబు మే
షము దాయోని రసంబు శాంత మలనక్షత్రంబు పుష్యంబు రా
శి మహిక్షా గర్కటకంబు నాఁ దగణ మూత్సేకం బగుక్షా జెల్వమై. 56

ప్రయోగసరణి-సాహిత్యరత్నాకరే:—

"నిత్యం భగణసాన్నిధ్యా త్సర్వాభీష్టఫలప్రదః,
కర్తుః కారయితా శ్చైవ తగణో వ్యోమదైవతః." 57

ఉత్తమగండచ్ఛందంబున:—

క. తగణంబు తొలుతఁ బిమ్మట, భగణముఁ గదియించి నిలిపి పద్యము హృద్యం
బుగ రచియించినఁ గర్తకు, నగణితముగ నొదవు నాయురైశ్వర్యంబుల్. 58

చమత్కారచంద్రికయందు:—

"ఈశత్వ మంత్యలఘు చ తగణో వ్యోమదైవతః" 59

సాహిత్యచంద్రోదయే:—

"తగణ స్సర్వసౌభాగ్యదాయక స్సర్వదా భవేత్" 60

కావ్యచింతామణియందు:—

క. తగణంబున కధిదేవత, గగనం బని శూన్య మనుచుఁ గాదని పలుకక్షా
దగ దది మిక్కిలి మంచిది, గగనం బది నిత్యవిభవగావునఁ దలఁపక్షా. 61

అనర్ఘకావ్యమున:—

"జ్యాకృష్ట బద్ధ కటకాముఖపాణి"రితి. 62

కుమారసంభవమున:—

"అస్త్యుత్తరస్యాందిశి" 63

తర్కభాషయందు.—

"బాలోఽపి యో న్యాయనయే ప్రవేశం" 64

కృష్ణవిజయమునందు:—

"పాయా దపాయా త్పరమస్య పుంస" ఇతి. 65

కుసుమాయుధవ్యాకరణమున:—

"యే సాక్షరసమామ్నాయం" ఇతి. 66

మంత్రమహార్ణవమున:—

"ఓంకారపంజరశుకీమ్" ఇతి. 67

మంత్రదర్పణమున:—

"ఆధారపద్మవనఖేలనరాజహంసీ" అనియు నిందు మహాకవులు తగణము నాదిని ప్రయోగించిరి కాన మంచిదని తెలియునది. 68

జగణమునకు:—

క. అరుణుఁడు పతియు గ్రహము వీరరసము పురుషుండు సింహరాశి నృగణము
త్తరతార రోగదము రాజకుణస్మృతి ధేనుయోని జగణంబునకున్. 69

వ. అధిదేవత గ్రహము సూర్యుఁడు, వీరరసము, పురుషుఁడు, సింహరాశి, మనుష్య గణము, ఉత్తరానక్షత్రము, రోగకరము, క్షత్రియజాతి, రక్తవర్ణము, పశు యోని. 70

పాదాంగచూడామణియందు:—

చ. రవి యధిదైవముగా బరఁగ రాట్కులముగా గురువిందకాంతియుగా
రవి గ్రహ మెన్నఁగా నతఁడు రక్తపువర్ణము సింహరాశియు
ద్భవ మగు రోగ మాఫలము తారక యుత్తర ధేనుయోని మా
నవగణముగా దలంప జగణంబునకుగా త్రిదశేంద్రవందితా! 71

కవిసర్పగారుడమున:—

మ. అరుణుం డేలిక చాయ రక్తిమ రసం బవ్వీర మాయన్వయం
బురువై రాజ్యము రాశిసింహము గ్రహం బుష్ణాంశుఁ డుత్తార యు
త్తర రోగంబు ఫలంబు యోని యిరవొందం ధేను నమ్మానవం
బరుదారంగ గణంబు నా జగణ మింపారుం జగత్సిద్ధమై. 72

ప్రయోగసరణి, చమత్కారచంద్రికయందు:—

"రుజాకరో మధ్యగురు ర్జగణో భానుదైవతః" అనియు. 73

సాహిత్యరత్నాకరమున:—

"మధ్యేగురు ర్జో రుజ" మనియు. 74

కవికంఠపాశమున.—

"భాను ర్దుఃఖ" మనియు. 75

కుమారసంభవమున.—

"చతుర్ముఖముఖా ఇత్యాదౌ వర్ణాజగణేఽపిచ,
బ్రహ్మానామాంకితత్వేన కావ్యాదావతిశోభనః" యనియు. 76

మరలఁ జమత్కారచంద్రికయందు.—

"వర్ణోఽపి జగణశ్చైవ బ్రహ్మనామాక్షరో (రే)శివః" అనియు. 77

మరల, సాహిత్యరత్నాకరమున.—

"జగణ స్సూర్యదైవత్యో రుజం హంతి న దోషకృత్,
గణానా ముత్తమో జ్ఞేయో గ్రహాణాం భాస్కరో యథా." 78

కావ్యచింతామణియందు.—

క. అవివేకులు జగణంబును, భువి రోగము సేయు ననుచుఁ బోనాడుదు రో
కవివర్యులు శబ్దార్థము, లివరింపరు రోగహరము విదితముగాఁగన్. 79

వ. అనియు ననేకవిధములఁ జగణమును బేర్కొనియున్నారు. ఇందుకుఁ బూర్వకవిప్రయోగములు. 80

మాఘకావ్యమున.—

"శ్రియఃపతి శ్శ్రీమతి" యనియు. 81

భారవికావ్యమున.—

"శ్రియః కురుణా" మనియు. 82

ఉత్తరరామచరితమున.—

"అలం కవిభ్యః పూర్వేభ్య" యనియు. 83

కాలనిధానమున.—

"శ్రియః కరాథోపిత రత్నముద్రికా" యనియు. 84

మణిదర్పణమున.—

"దివాకరం నమస్కృత్య" అనియు. 85

భప్పన్నమున.—

"ప్రణమ్య లోకకర్తార" మనియు. 86

గణితశాస్త్రమున.—

"త్రిలోకరాజేంద్ర కిరీటకోటి" యనియు. 87

లక్షణదీపికయందు, వీరాచార్యులు.—

"ప్రణమ్య విద్వజ్జనపారిజాత" మనియు. 88

వ. ఇట్లు మహాకవిప్రయోగము లనేకము లున్నవిగనుక జగణము శుభగణసంయుక్తముగాఁ బ్రయోగింపనగును. 89

భగణమునకు.—

క. శశి పతియు గ్రహము హాస్యము, రసము సుఖద మరగయోని రాశి వృషము పే
డి సురగణము మృగశిర యుడు, పస తెల్లన వైశ్యకులము భగణంబునకున్. 90

వ. అధిదేవత, గ్రహము, చంద్రుఁడు, హాస్యరసము, సుఖమునిచ్చునది, సర్పయోని, వృషభరాశి, నపుంసకము, దేవగణము, మృగశిరోనక్షత్రము, తెల్లనికాంతి వైశ్యజాతి. 91

పాదాంగచూడామణియందు.—

ఉ. చంద్రుఁ డధీశ్వరుం డమృతసారము కాంతియు విట్కులంబు త
చ్చంద్రముఁడే గ్రహం బతనిచాయయుఁ దెల్పు వృషంబు రాశి భో
గీంద్రసుయోని దేవగణ మీప్సితసౌఖ్యము తత్ఫలం బిలన్
జంద్రువితార యెన్నఁగను జంద్రధరా భగణాన కెన్నఁగన్. 92

కవిసర్పగారుడమున.—

మ. పతి చంద్రుం డహియోని రాశి వృష మావంశంబు వైశ్యంబు దై
వత మెన్నం గణ మాఫలంబు సుఖ మావర్ణంబు శ్వేతంబు సం
యుతనక్షత్రము చెప్పఁగా మృగశిరంబున్ దద్గ్రహం బానిశా
పతి హాస్యంబు రసంబు నాభగణ మేర్పాటయ్యె సర్వంసహా. 93

సాహిత్యరత్నాకరమున.—

"దినకరముఖగ్రహే వ్యాపి యది హ శశీ వర్తతే భజతి సుగుణాన్." 94

కవిసర్పగారుడంబున.—

గీ. చంద్రుఁడే గ్రహంబు సరస నిల్చిన దాని, వర్ణమై శుభాశుభంబు లిచ్చు
భగణ మేగణంబుఁ దగిలించెఁ దత్ఫలం, బిచ్చుఁ దనకుఁ జంద్రుఁ డీశుఁ డగుట. 95

నగణమునకు.—

క. పరమాత్ముఁడు పతి తారక, భరణి పొందటిజాతి వన్నె పసుపు జయశ్రీ
కర మిష్టదంబు పురుషుఁడు, నరగణమును మేషరాశి నగణంబునకున్. 96

వ. పరమాత్ముఁడు అధిదేవత, నక్షత్రము భరణి, బ్రాహ్మణజాతి, కాంతి పసుపు, జయము రారోగ్యైశ్వర్యముల నిచ్చునది పురుషుఁడు, మనుష్యగణము, మేషరాశి. 97

పాదాంగచూడామణియందు.—

చ. గుణములకెల్ల నాకరము కోరికృతీంద్రు నిడాసియున్నదు
ర్గుణగణదోషముల్ చెఱచుఁ గోరినవస్తువినూత్నరత్నభూ
షణముల నిచ్చుఁ గావున లసత్కవిశేఖరు లెంచుసర్వల
క్షణములు గల్గి యొప్పు బుధసన్నుతమై నగణంబు శంకరా. 98

కవిసర్పగారుడమున.—

మ. పరమాత్మం డధినాయకుండు జయసౌభాగ్యైకసామ్రాజ్యపూ
జ్యరమాసంతతులీగి లబ్ధము నిజోపాంతస్థదుష్టాక్షరో
త్కరదోషాఢ్యగణౌఘధూర్తగుణముల్ ఖండించుటల్ శీలమై
వ్వరికిన్ గాదనరాదు నా నగణ మవ్యాజస్థితిన్ బొల్పగున్. 99

వ. నగణము సర్వోత్తమము గనుక దానికి గ్రహతారారాయోనిగణరసజాతులు చూడ
నక్కరలేదు. 100

చమత్కారచంద్రికయందు.—

"ధనాకర స్సర్వలఘు ర్నగణో బ్రాహ్మ్యదైవతః". 101

సాహిత్యచందోదయమున.—

"నగణస్య సమీపస్థో దుర్గణ శ్శుభదో భవేత్,
అయః కాంచనతా మేతి వివర్ణ స్స్పర్శవేదినః." 102

కవికంఠపాశమున.—

"పర్వతానాం యథా మేరు స్సురాణాం శంకరో యథా,
మృగాణాం చ యథా సింహో గణానాం నగణ స్తథా." 103

భీమనచ్ఛందంబున.—

క. ఏగణముఁ గదియు నగణం, బాగణము సమస్తమంగళావ్యాప్తం బై
రాగిల్లు నినుము పరుసపు, యోగం బునఁ బసిఁడివన్నె నూనినమాడ్కిన్. 104

ఉత్తమగండచ్ఛందంబున.—

క. చందనతరుసంగతిఁ బిచ్చమందంబును బరిమళించు మాడ్కి నమందా
నందకర మైననగణము, పొందున దుష్టగణవర్ణములు శుభమొసఁగున్. 105

అథర్వణచ్ఛందంబున.—

గీ. పర్వతములందు మేరువుభాతి యగుచు, సర్వసురలందు శంకరుచంద మగుచు
నరయ మృగములయందు సింహంబుకరణి,గణములం దెల్ల నగణంబుగరిమఁగాంచు.

వ. అని నగణ మన్నిగణములకు శ్రేష్ఠముగాఁ జెప్పఁబడినది. 107

## గణముల శుభాశుభఫలములు.

క. మయరసతజభనగణముల, సుయశా మొదలింట నిలుప శుభకనకభయ
క్షయభూతిరోగసుఖధన,చయ మొసఁగుం బలికి రంగజననాథమణీ! 108

వ. ఈయెనిమిది గణములు వరుసగా నెనిమిదిఫలముల నిచ్చును. 109

ఆదిమకవి భీమన (కవిజనాశ్రయము. సంజ్ఞ. 24).—

క. శుభసుఖరుక్షయధనకన, కభయైశ్వర్యములఁ జేయుఁ గ్రమమునఁ గావ్య
ప్రభులకు సుకవులు మొదలిడ,మభజసనయరతగణాళి మల్లయరేచా! 110

మఱియును.

## గణములజాతులు.

క. మగణంబు శూద్రకులజము, భగణము సద్వైశ్యజాతి బ్రాహ్మణజాతుల్
నగణయగణతగణంబులు, జగతీశులు జరలు నంత్యజాతి సగణమా. 111

ఉత్తమగండచ్ఛందమున.—

క. మగణము నాలవకులజము, భగణము మూఁడవకులంబు బాపలు నయతల్
రగణము జగణము రాజులు, సగణము దానంత్యజాతి సర్వజ్ఞనిధీ! 112

అధర్వణచ్ఛందంబున.—

క. నాయకుఁ డేకులమైనను, బాయక తత్కులము గణము పద్యము మొదలన్
ధీయుక్తి నిలుప మేలగు, నేయెడ సంకరము నైన నెగ్గగుఁ బలికిన్. 113

వ. అనియున్నది గనుకఁ దెలిపి ప్రయోగింపఁదగినది. 114

## గణసాంగత్యము.

సీ. మగణాంతనమయసల్ మహితభాగ్యములిచ్చు,యగణాంతమగుమసల్ యశ మొసంగు
రగణాంతభనతయల్ జగతి నేలించును,సగణాంతనభమయల్ సౌఖ్య మొసఁగుఁ
దగణాంతనభరజల్ ధనధాన్యముల నిచ్చు,జగణాంతయరతభల్ జయముఁగూర్చు
భగణాంతతనరసల్ భాగ్యవంతుని జేయు, యగణాంతరతజభల్ దిగులొసంగు

తే. రాంతసమలును భాంతమయగణములును,దాంతమయలును మాంతమాతజభరములు
సాంతజరలు జసల్ కీడు చాల నొసఁగు, నగణ మెనయ శ్రీలొసఁగునానందరంగ.

వ. మగణముదాపున నగణమగణయగణసగణము లుండిన నుత్తమము. యగణము వెనుక మగణనగణము లుండవచ్చును. రగణము వెనుక భగణము నగణము తగణము యగణము నుండవచ్చును. సగణముదాపున నగణము భగణము మగణము యగణము నుండవచ్చును. తగణము వెనుక నగణ భగణ రగణజగణము లుండవచ్చును. జగణము వెనుక యగణ రగణ తగణ భగణము లుండవచ్చును. భగ

ణమువెనుక తగణనగణ రగణసగణము లుండనగును. ఇవన్నియు సత్తమములు. యగణమువెనుక రగణతగణజగణభగణము లుండరాదు. రగణమువెనుక సగణమ గణము లుండరాదు. భగణమువెనుక మగణయగణము లుండరాదు. తగణమువెనుక మగణయగణము లుండరాదు. మగణమువెనుకఁ దగణజగణభగణరగణము లుండ రాదు. సగణమువెనుక జగణరగణము లుండరాదు. జగణము వెనుక సగణము కానేకారాదు. నగణముతో నేగణములు గూడినను నిర్దోషము లగును. 116

## అక్షరసంఖ్యాప్రకరణము.

కవిసర్పగారుడమున:—

క. శివుసద్యోజాతాదిప్రవిమలముఖపంచకమునఁ గ్రమమునను సము
ద్భవమై అ ఇ ఉ ఏ ఓ, లావిష్కృతి నవియు నేఁబదై వర్తిల్లున్. 117

వ. ఈయేఁబదక్షరములలో నాదులు ౧౬. కాదులు ౨౫. యాదులు ౯. మొత్త మేఁబదియక్షరములని యందురు. కొందఱు "అం. అః."లకు అధిదేవత రుద్రుఁడే గావున "అః" అనుఅక్షరమును నిలిపి, ఆదులు ౧౫. కాదులు ౨౫. యాదులు క్షతోడ ౧౦. మొత్తము ౫౦ అక్షరము లందురు. కావునఁ దద్విధం బెఱిఁగించెద.

క. ఈ యేఁబది వర్ణములకు, నాయక కులములు గ్రహములు ఫలబీజములున్
నాయకులు తెలియఁగావలె, శ్రీయుత యానందరంగ నృపసారంగా! 119

## అక్షరగ్రహనిర్ణయము.

సులక్షణసారమున.—

గీ. ఆదులకు రవి కాదుల కవనిజుండు, చాదులకు బుధుఁడును గవిటాదులకును
దాదులకు బృహస్పతి శని పాదులకును, యాదులకునెల్ల శశియు గ్రహంబు కృష్ణ.

వ. అమొదలు అం వఱకుఁగల ౧౫ అక్షరములకు గ్రహము సూర్యుఁడు. కవర్గము ౫ కి గ్రహము అంగారకుఁడు; చవర్గము ౫ కి బుధుఁడు; టవర్గము ౫ కి శుక్రుఁడు; తవర్గము ౫ కి బృహస్పతి; పవర్గము ౫ కి శని; యాదులు ౧౦ కి చంద్రుఁడు; ఇది అక్షరగ్రహనిర్ణయము. 121

## అక్షరములజాతులు, వానిశుభాశుభ ఫలములు.

సీ. అచ్చులలో ఋౠ అం ఌౡల్ దక్కఁగఁ, దక్కినయక్షరదశకమును గ
వర్గునఁ గలయైదుఁవర్ణముల్ ఝఙణతల్, క్షధదపబభయవశషహ లెన్న
ముప్పదియక్షరంబులు శుభంబు లొసంగు గొదువయిర్వది లిపుల్ కొదువపఱుచు
నాద్యక్షరములు పదైదును గచటవర్గాక్షరసమితి పదైదు గూడ

తే. విప్రజాతులు తపవర్గవితతి రవలు, క్షత్త్రియకులంబు యలశషసహలు వైశ్య
జాతి శక్షఅలొగి శూద్రజాతి యయ్యె, వరుస నానందరంగ! భూవరపతంగ. 124

వ. అ ఆ ఇ ఈ ఉ ఊ ఏ ఐ ఓ ఔ క ఖ గ ఘ ఙ ఝ డ ణ త క్ష ద ధ ప బ భ య వ శ ష హ యీమూప్పదియు నుత్తమములు. కడమ కూడనివి అకారము మొదలు ణకారమువఱకునుగల ౨౦ యక్షరములు బ్రాహ్మణజాతివి. త థ ద ధ న ప ఫ బ భ మ ర వ యీ ౧౨ అక్షరములు క్షత్త్రియజాతివి. య ల శ ష స హ యీ ౬ను వైశ్యజాతివి. ళ క్ష ఱ యీ ౩ను శూద్రజాతివి గనుక తెలియునది. 125

## ఏఁబదియక్షరముల కధిదేవతలు.

సీ. అగజచక్షడఘల కధిపతి విష్ణుండు, నంసపమహలకు హరుఁడు కాకు
బ్రహ్మ, ఈశలకు శ్రీ, భజ ఓఊలకు గౌరి, ణసలకు వాణి సేనాని ఛాకు
ధషలకు సూర్యుండు, ధాకుఁ బన్నగవైరి, తాకు శేషుఁడు నందిదాకు, భూమి
యాకు, గణేశుఁడు ఘా, కార్త్వికేయుఁ ల్బ, ఞాలకు వసువులు ఇకును, నగ్ని
డరలకు, శమనుండు టాకు, నైరృతి ఠాకు, జలపతి వాకు, ఖయలకుఁ గాలి
ఐఈఅకు మరుండు, ఔకుఁ జాముండియు, వారాహి ఋూకుఁ, గౌమారి ఋకును.
తే. అదితి ఊకును, బంచభూతాళి శాకు, ఖాకుజినుఁ, డభ్రకరి లాగు, ఝూకు భైర
వుండు, ఏకు వసంతుండుఁ, బొసఁగ దొరలు, రమ్యగుణహారి యానందరంగశౌరి!

అధర్వణచ్ఛందంబున.—

క. వసుధామరులకుఁ గచటలు, వసుధాపతులకును దపరవలు వైశ్యులకున్
యసహలశషలును శూద్రులు, కసమవుళక్షఱలు చెప్పనగుఁ బద్యాళిన్. 126

మఱియు ననంతచ్ఛందంబున.—

క. ఆదులు వర్గత్రయమును, భూదేవత లుతపవర్గములు రవలున్ ధా
త్రీయుతులు యలశషసహ,లాదట నూరుజులు ళక్షఱాఖ్యలు శూద్రుల్. 127

## అక్షరాణాం వర్ణవివేకః.

అలంకారసంగ్రహే.—

“ద్విజాతయః పంచదశ పూజ్యాః కచటవర్గజాః,
నృపాన్వయా స్తపరవా వర్ణా ద్వాదశ సంస్మృతాః.
యలహా శ్శషసా వైశ్యకులజాః పూజితాశ్చషట్,
ళక్షరా శ్శూద్రకులజా స్త్రయోఽవర్ణాః ప్రకీర్తితాః” 128

కవికంఠపాశే —

“అక్షరే పరిశుద్ధే తు నాయకో భూప ఉచ్యతే” 129

చమత్కారచంద్రికాయామ్ —

"న్యస్తాః కావ్యముఖే వర్ణా స్తత్తద్దైవతమూర్తయః,

కర్తుః కారయితుః శ్రోతుః కల్పయంతి శుభాశుభమ్" 180

అని యున్నది గనుక దెలియునది.

## భూసురాది చతుర్జాతులవర్ణములు.

క. ఘనశారణపీతశ్యా,మనసనభూషలు పయోవిమలఘృతమధ్వా
సనము లుపహారములుగా, ననిసురాద్యక్షరముల కగు రంగనృపా. 181

తా. బ్రాహ్మణజాత్యక్షరములకుఁ దెల్లనివస్త్రభూషణములు, నుపహారము పాలు. క్షత్రియజాత్యక్షరములకు నెఱ్ఱనివస్త్రభూషణములు నుపహారము నేయి. వైశ్య జాత్యక్షరములకుఁ బచ్చనివస్త్రభూషణములును నుపహారము తేనె. శూద్రజాత్యక్షరము లకు నల్లనివస్త్రభూషణములు నుపహారము మద్యము. కాన నేజాతియక్షరము లాదిని బ్రయోగించుచున్నారో, యాజాతియక్షరములకుఁ దగినవస్త్రభూషణ నైవేద్యముల నర్పించి మాతృకాపూజచేసి ప్రబంధము నొనఁగఁజేయునలయును గనుకఁ గవులైన వార లీరీతిని నడిపించునది.

ఇందుకుఁ గవిసర్పగారుడమున.—

సీ. కాదిత్రివర్గవర్ణాదికి మౌక్తిక,వజ్రభూషలు తెల్పు వస్త్రచయము
తపవర్గరవవర్ణ తతి కబ్జరాగంబు, తొడవులు నలువలు తొగరుచాయ
యలశషసహాబీజముల కగుపుష్యరా, గాభరణములు పీతాంబరములు
క్షక్షరమ్ములకు నీలాలసొమ్ములు కారు,కొనునలివన్నెలకోక లమరు

తే. వరుస నీనాల్గు తెఱఁగులవర్ణములకు, ననుభవం బగుద్రవ్యంబు పానవా(బా)లు
నాజ్యమును గమ్మ తేనియ యాసవంబు,దీనిఁ దెలియ కేగతిఁ గవి యౌను జగతి.182

క. ఇత్త్వము నేత్త్వ మధోముఖ,మైత్త్వం బిల నూర్ధ్వముఖము నౌత్త్వము నుత్త్వం
బోత్త్వము పార్శ్వముఖంబులు,నత్త్వంబులు సమముఖంబు లగు రంగనృపా! 183

అనంతచ్ఛందంబున.—

గీ. ఇత్త్వ మేత్త్వములును నిల నధోముఖములు, నైత్త్వ మూర్ధ్వముఖము నౌత్త్వములును
నుత్త్వదీర్ఘ మోత్త్వ మొగిఁ బార్శ్వముఖములు,సహజవర్ణసమితి సమముఖములు.184

మఱియును.— ..

గీ. మీఁదిముఖము లైన మిడియించుఁబతి నేఁట, బార్శ్వముఖము లైనఁ బాయులక్ష్మి
క్రిందిముఖము లైనఁ గీడు కల్గించును, సమముఖంబు లైన సౌఖ్య మొదవు. 185

వ. అని యున్నదిగనుకఁ బద్యాదిని శ్రీకారము చెప్పకున్నట్టైన శుభాక్షరముగా విమర్శించి యాదిని ముఖాక్షరముగా నిలుపఁదగినది. 136

## అమృతాక్షరవిషాక్షరనిర్ణయము.

కవికంఠపాశే:—

“అకచటతపయశవర్గా దమృతం ప్రోక్తం విషాణి దీర్ఘాణి” 137

గోకర్ణచ్ఛందంబున.—

క. అమృతాక్షరములు హ్రస్వము, లమరఁగ దీర్ఘములు విషము లనఁబడు దీనిన్
క్రమమున నకచటతపయశ, సముదయమునఁ దెలిసి నిలుపఁజనుఁ బద్యాదిన్. 138

తా. దీర్ఘములు లేనియక్షరము లమృతాక్షరములు గనుక నవి పద్యాదినుంచఁ దగినవి. దీర్ఘాక్షరములు విషాక్షరములు గనుక నవి పద్యాది నుంచరా దనుట. అయినను నాయక్షరము సంయుక్తాక్షర మైనచోఁ దనగుణమును విడిచి వేఱుగుణమును బొందును.

ఇందుకు లక్ష్యము, మాతృకానిధానే.—

“నిశారజః క్షారయోగా త్తీక్ష్ణతా ద్రక్తతా యథా” 139

భీమన:—

క. వినఁబడు దీర్ఘమువిషమును, ననియెడివర్ణమ్ము సంయుతాక్షరమైనన్
మనుపటిగుణములు విడివడి, తనరన్ వేఱొక్కగుణముఁ దాల్చును జేర్చన్. 140

వ. పచ్చనిపసుపు తెల్లనిసున్నము గూడిన వానివర్ణములు విడిచి రక్తవర్ణమైనట్టులనుట. శ్రీకారము దీర్ఘాక్షరమును సంయుక్తాక్షరము నయియుండి యెట్టు లత్యుత్తమ మయ్యె ననఁ దద్విధంబు వివరించెద. 141

చ. శరలకుఁ జంద్రుఁ డీకి రవి చాల గ్రహంబు లటంచు వార లి
ద్దఱు హితు లంచు నీశలకు దేవత లక్ష్మి యటంచు రాకు శ్రీ
కరుఁ డగువహ్ని యంచు మను గావ్యులు శ్రీశుభవర్ణనిర్ణయం
బరసి ఘటించి రౌ కృతుల నాదినభీష్టము లుల్లసిల్లఁగన్. 142

తా. శవర్ణమును ఈకారమును రేఫయును గూడిన శ్రీకారమయ్యెను. అందు శవర్ణరేఫలకుఁ జంద్రుఁడు గ్రహము. ఈకారమునకు సూర్యుఁడు గ్రహము. గనుక వారి కిద్దఱికి నన్యోన్యమైత్రి ఈకారశవర్ణముల కధిదేవత లక్ష్మీదేవి. రేఫ కధిపతి యగ్ని.

చమత్కారచంద్రికయందు.—

“లక్ష్మీశ్రదో హుతాశనః”అనియు. 143

శాస్త్రకారకుఁడు.—

"శ్రియ మిచ్ఛే ద్ధుతాశనాత్" అనియుఁ జెప్పుటచేత నాయగ్నియు లక్ష్మీప్ర దుఁడుగను, శ్రీకారము లక్ష్మీప్రదమని యెఱుఁగునది. 144

## లక్ష్యము.

సులక్షణసారంబున:—

క. శ్రీకారము ప్రథమంబున, బ్రాకటముగ నున్నఁ జాలు బహుదోషంబుల్
పోకార్చిశుభము లొసఁగును, బ్రాకటముగ నినుము సోఁకుపరుసమువోల్కిన్. 145

మఱియు, విశ్వేశ్వరచ్ఛందంబున:—

గీ. దిక్ప్రసిద్ధంబుగా మును దీర్ఘమయ్యు, నవఘుతరసంయుతాక్షర మగుటఁ జేసి
ధరను శ్రీకార మతిశుభదాయి యగుచుఁ, గాంచె నాన్యుక్తలిఖితవిఖ్యాతి రామ!

## సురనరతిర్యగ్గౌరవలక్షణము.

గీ. పంచవర్గాంతదుర్వర్ణపంక్తి దక్క, నాదువ సురగతు లగు నవి గురువులైన
నృగతు లగు నధోగతి యగు రేఫ తక్కు, నజఝణములు తిర్యక్కు లానందరంగ!

తా. కవర్గు, చవర్గు, టవర్గు, తవర్గు, పవర్గు యీ ౫ వర్గువులయందలి కడపటి యక్షరము లగు ఙఞణనమలు గాక తక్కినయిరువదియక్షరములు సురగతులు. అయక్షరములు గురువులైన నరగతులు. రేఫమాత్ర మధోగతి. ఆరేఫతక్కఁ దక్కినయకారాద్యక్షరములు ఙఞణనమలు ఇవి తిర్యగ్గతు లనఁబడును. పద్యాదిని సురగతులు నరగతులు నైనయక్షరములఁ బ్రయోగింపవచ్చును. తిర్యగ్గతులు కూడవు. అధోగతియగు రేఫ పనికిరాదు.

ందుకు లక్ష్యము, శ్రీధరచ్ఛందంబున:—

. సురనరతిర్యగ్గౌరవ, వరగతు లగుభూసురాదివర్ణాక్షరముల్
గురులఘువులు నరసురగతు, లరిరాయవిభాళసోమ యవనిపాలా. 148

విసర్పగారుడమున.—

. ఙణమఙఝావిహీనం బగువర్గపం, చకములఁ గల్గినక్షరము లెల్ల
సొరయంగఁ గుఱుచలై నిర్జరగతు లగు, నిడుదలై యుండిన నృగతు లగును
న ఋ ౠ ఌ ౡ ఙఞణనమలు రేఫవిహీన,యాద్యష్టకమును దిర్యక్ప్రమంబు
లగుగాని రేఫ యధోగతి యగు నిందుఁ, బ్రత్యేకదళము లేర్పడఁగ వరుస
. సురనృగత్యక్షరంబులు శుభము లొసఁగు, మధ్యఫలద తిర్యగ్గతమాత్రుకాళి
నిరయగతవర్ణ మొక్కటి సొరదుఁ గాను, ప్రాథకవులు రచించుకబ్బములయందు.

క. సురనరగతు లిచ్చు శుభము, మఱి తిర్యగ్వర్ణ పంక్తి మధ్యమఫలముం
గెరవు వధమంబురేఫయు, సరసా! యానందరంగ సదయాపాంగా! 150

మఱియు, కవికంఠపాశమున:—

"దేవనృతిర్యఙ్నారకభేదా గతయ శ్చతుర్విధావర్ణాః,
తత్ర ప్రియలఘువో దేవాః కచటతపా అథనరాదీర్ఘాః." 151

వ. అనియున్నది గాన తెలియునది.

## అల్పప్రాణ మహాప్రాణాక్షరములు.

"వర్గాణాం ప్రథమతృతీయా అంతస్థా శ్చాల్పప్రాణాః,
యథా తృతీయా స్తథా పంచమా ఇతరేసర్వేమహాప్రాణాః." 152

శ్రీధరచ్ఛందంబున.—

క. అల్పప్రాణము లతిమృదు,జలోచితవచనపంక్తి ఝుభఘుఘతములౌ
నల్పకతోరాక్షరముల,వల్పాటగునవి మహాయుతప్రాణంబుల్. 153

క. సరళము లగువర్ణములే,ధర నల్పప్రాణములు పదంపడి కఠినా
క్షరతతులె మహాప్రాణము, లరయఁగ నానందరంగ యమితశుభాంగా! 154

తా. లలితములై యొత్తఁబడనియక్షరము లల్పప్రాణము లనఁబడును. అవి మంచివి. కఠినములై యొత్తఁబడినయక్షరములు మహాప్రాణములు అవి మంచివి కావు.

## విషమాక్షరవిచారము.

ఉత్తమగండచ్ఛందంబున:—

క. అకచటపా లనఁగ నైదును, బ్రకటంబుగ బుతుల గిరులఁ బదునొక్కంటన్
వికటముగఁ బెట్టి పద్యము, సుకవులు సత్ప్రభులకీ రశుభదము లగుటన్. 155

మఱియు, భీమనచ్ఛందమున:—

క. అకచటతప లీయారును, బ్రకటితముగ బుతుల గిరులఁ బదునొక్కంటన్
వికటముగఁ బూని చెప్పిన, నకటా మఱి మడియుఁపండ నజుఁడో హరుఁడో. 156

అనంతచ్ఛందంబున.— (1. 25)

క. పురశరరసగిరిరుద్రుల,నరయ నకచటతప లిడుట యనుచిత మయ్యా
క్షరములు నరచఛజంబులు, బరిహరణీయంబు లాదిఁ బంకజనాభా. 157

వ. అని యున్నది గనుకఁ దెలిసి ప్రయోగించునది. 158

క. కృతులన్ స్త్రీపుంలింగాద్భుతశబ్దము లునుపకను నపుంసకము లిడన్
క్షితిఁ ఘోరయును క్షతికి వజ్రారతవిజయానందరంగ రాయబిడౌజా. 159

కవిసర్పగారుడమున:—

క. సంగతిగఁ గృతుల స్త్రీపుం, లింగసుశబ్దములు నిలుప లెస్సగు మొదలన్
వెంగలిబుద్ధి నపుంసక, లింగం బగుశబ్ద మిడిన లేవు సుఖంబుల్. 160

వ. అనియున్నది గనుకఁ దెలిసి ప్రయోగింపఁదగినది. 161

## దేవతావాచకభద్రవాచకములు.

క. శుభవిజయదేవతా శ్రీ, విభవాయురభీష్టకుశలవిధుముఖ్యములౌ
శుభశబ్దంబులు మొదలన్, ప్రభువులపైఁ జెప్పవలయు రంగనృపాలా. 162

వ. పద్యాదిని మంగళకరముగా నుండుశబ్దములు నిలుపఁదగు ననుట. 163

ఇందుకు లక్ష్యము, కవికంఠపాశంబున:—

"దేవతావాచకాశ్శబ్దా యేచ భద్రాదివాచకాః,
తే సర్వే నైవ నింద్యా స్స్యు ర్గణతో లిపితోఽపి వా." 164

సాహిత్యచూడామణియందు:—

"అథసిద్ధిప్రణవాదిశ్రీ చంద్రసూర్యదీర్ఘాయుః,
ఆరోగ్యకుశలవాణీసాగరమేఘాదిమంగళాశ్శబ్దాః" 165

కవిసర్పగారుడమున:—

క. తరణీందుభద్రసాగర, గిరికుశలారోగ్యమేఘగీస్తుత్యాయు
స్స్ఫురదమలకీర్తిసుమనో, త్కరాదివాచకము లిడఁగఁ దగుఁ బద్యాదిన్. 166

మఱియును.—

గీ. దేవతావాచకముల వర్తిల్లె నేని, భద్రవాచకములఁ గూడి పరగె నేని
నగణసంపర్కలబ్ధితోఁ దగిరె నేనిఁ, గ్రూరసంయుక్తలిపు లైనఁ గూడు మొదల.

మఱియును, కావ్యచింతామణియందు.—

క. నిరుపమకావ్యాదిని సుర, వరభద్రాదిప్రశస్తవాచకపదముల్
చెరసినఁ దద్దుష్టగణా, త్యక్షరదోషము లుజ్జగించి సంపద లిచ్చున్. 168

మఱియు, వసంతచ్ఛందంబున.—

క. [1]తనరఁగ శుభవాచకములు, ఘనతరముగ దేవవాచకంబులు నై పే
ర్చినగణములు వర్ణంబులు, ననింద్యములు కృతుల మొదల నహిపతిశయనా! (1–28)

## పృథివ్యాదిపంచతత్త్వములు.

గీ. ఎనిమిదియు: వాలు గా నైదు నేడుగ డెలు, పంచతత్త్వంబు లుండు రేపగలు వరుస
నందు గురుశుక్రశనులవ్యోమాది యగుచు, నడుచునవమోహనాంగ! యానందరంగ!

1 ఒనరఁగ.

తా. పృథ్వీతత్త్వమున కెనిమిది గడియలు, జలతత్త్వమునకు నాలుగుగడియలు, అగ్నితత్త్వమునకు నాలుగడియలు, వాయుతత్త్వమున కైదుగడియలు, నాకాశతత్త్వమునకు నేడుగడియలు. మొత్తము 30 గడియలు. ఆదివారము మొదలు బుధవారమువఱకుఁ బృథివ్యాదిగాఁ జరించును. గురుశుక్రశనివాసరముల నాకాశము మొదలుగాఁ జరించును. ఈయైదును వరుసగా సంపద, శుభము, ఆర్తి, రోగము, దారిద్ర్యము నిచ్చునవి గనుక నివి తెలిసి కవిత్వము చెప్పునది.

ఇందుకు లక్ష్యము, కవిసర్పగారుడమున:—

సీ. ఉర్వికి నెనిమిది యుదకంబునకు నాల్గు, గాడ్పునెచ్చెలి కాలు గాలి కైదు
నాకాశమున కేడు నై తత్త్వముల కిట్లు, ముప్పదిగడియలు తప్పకుండు
రవిశశికుజబుధదివసంబులను భూజలాగ్నివాయువులకు నాది యగుచు
వరుసఁ బ్రవర్తిల్లు గురుశుక్రశనులందు, నాకాశమున నాది యగుచు నడుచుఁ
తే. గాన నిట్లుండు వారసంగతులు దెలిసి, తత్త్వవేళల నాయైదుతత్త్వములకుఁ
గ్రమదశుభముఖార్తిరుగ్దారిద్ర్యములగు, ఫలముల నెఱింగి కవిత చెప్పంగవలయు. 171

మఱియును.

క. కలిమి శుభ మార్తి రోగము, తిలకింపఁ దరిద్రతయుఁ బృథివ్యాదిజో
నిలగగనవేళలఁ గవితలు చెప్పిన నొదవు గంగధరణీనాథా! 172

## బాలాదిపంచస్వరములు.

సీ. మొనసి శకారంబు మొదలు క్షకారంబు, వఱకును గల్గినవర్ణసమితి
ముప్పదైదక్షరంబులకు బాలకుమార, రాజ్యవృద్ధమృతస్వరంబు లనఁగఁ
బరగుచు నొక్కొక్కస్వరమున కాఱేసి, గడియ లేడేసి యక్షరము లొప్ప
గ్రమముగా నది యింద్రయమవరుణకుబేర, భర్గదిక్కులఁ దేఱుఁ బగలు వెలుఁగు
తే. నెట్టి స్వరములొండె దానికి నెదురుకొనుచుఁ, గుశలధనధాన్యపీడార్తులొసఁగువాని
ఫలముల నెఱింగి కవి కవిత్వంబు పలుకు, నాయకుని జేరు లక్ష్మి యానందరంగ!

తా. శకారము మొదలు క్షకారమువఱకుఁ గలిగిన 3౫ అక్షరములకు, బాలస్వరము, కుమారస్వరము, రాజ్యస్వరము వృద్ధస్వరము, మృతస్వరము నన ౫ విధంబుల స్వరములు చెలఁగు నందొక్కొక్కస్వరమునకు వరుసఁగ నేడేసియక్షరములవంతునఁ జెల్లును. ఒక్కొక్కస్వరమున కాఱేసిగడియలచొప్పున గలుగుటఁజేసి, బాలస్వరము తూర్పునను, కుమారస్వరము దక్షిణమునను రాజ్యస్వరము పడమరను, వృద్ధస్వర ముత్తరమునను మృతస్వర మీశాన్యమునను రేయుంబవలు వెలుఁగుచు, సంతోషము ధనలాభము, రాజ్యలాభము, శరీరపీడ, యధిక క్లేశము నన నియ్యైదు ఫలముల నిచ్చును గనుక

లక్షణకవి యగువాఁడు స్వరనిర్ణయ మెఱింగి యేదిక్కున స్వరమున్నదో యాదిక్కున కెదురుగాఁ గూర్చుండి కవిత్వము రచియించినఁ గృతిపతి కాయురారోగ్యభాగ్యములు గలుగును.

ఇందుకు లక్ష్యము, కవిసర్పగారుడమున:—

క. అసదృశ కాదిక్షాంతా, ర్ణసమూహంబునకుఁ దగు స్వరంబులు వరుసన్
పొసఁగంగను నేడింటికి, వెస బాలకుమారరాజ్యవృద్ధామృతముల్. 174

మఱియును.

వ. ప్రపదవిధిజ్ఞు లైనకవిరాజులు బాలకుమారరాజ్యవృ
ద్ధమృతము లింద్రుదిక్కునఁ గృతాంతుఁడు కాపుర మున్నచోటఁ బ
శ్చిమమున నుత్తరంబునను శ్రీగలు దిక్కున నుండుఁగానఁ బ
ద్యము నిడ దత్ఫలం బెఱిఁగి యాముఖమై రచియింపఁగాఁదగున్. 175

శా. బాలాదిస్వరపంచకంబునకు నాభానూదయం బాదిగాఁ
గాలంబు ల్విభజించి యాఘడియల్ గాఁ జేసి యొండొంటికిన్
వాలాయంబుగఁ బంచివేసి ఘనకావ్యంబుల్ కవిశ్రేష్ఠు లా
వేళన్ దత్ఫలనిర్ణయంబు కొలఁదుల్ వీక్షించి చెప్పందగున్. 176

క. బాలస్వర మతిలాభము, పాలింపఁ గుమారరాజ్యములు ధనరాజ్య
శ్రీ లరజాడ్యము వృద్ధఁ, బాలంబనఁ గడిఁదిమృతి దాఁ గృతికర్తన్. 177

వ. అనియున్నది గనుక లెస్సగాఁ దెలిసి కవిత్వముం జెప్పునది. 178

## రసమైత్రి.

క. వరకరుణాహాస్యము, లుర్వరవీరభయానకములు రౌద్రాద్భుతముల్
మఱి బీభత్సము శృంగారరసముఁ గదియింపఁ దగదు రంగనృపాలా. 179

తా. కరుణారసమునకు హాస్యరసమునకు వీరరసమునకు భయానకరసమునకు, రౌద్రరసమునకు, అద్భుతరసమునకు, బీభత్సరసమునకు, శృంగారరసమునకు నన్యోన్యవైరముగనుక రసమైత్రిఁ దెలిసి గణములలోఁ బ్రయోగించఁదగినది.

ఇందులకు, సులక్షణసారంబున.—

గీ. మున్ను శృంగారబీభత్సములకు నొంట,దరులు తమలోన వీరభయానకములు
సమవిరోధంబు రౌద్రాద్భుతముల కవుడు,హాస్యకరుణములకుఁ బగయనుదినంబు.

## జీవనిర్జీవవ్యాధిత నక్షత్రములు.

వాసిష్ఠసంహితయందు.—

"నిర్జీవం సప్తభుక్తాని సజీవం ద్వాదశ స్మృతమ్,
వ్యాధితం నవభుక్తాని సూర్యభుక్తం సమారభేత్." 181

సాహిత్యచూడామణియందు.—

"జీవయుక్తే ఘనం భాగ్యం వ్యాధ త్వ్యాధియుతేషు చ,
జీవహీనే తు మరణమ్" ఇతి. 182

క. సతచుక్కలు తగు నిర్జీవత మఱి పండ్రెండు జీవవంతంబులు వ్యా
ధితములు దొమ్మిది రవివిల,సితనక్షత్రంబు మొదలు శ్రీరంగనృపా. 183

తా. సూర్యుఁడేనక్షత్రమున నున్నాఁడో యదిమొదలు ఏడునక్షత్రములు నిర్జీవము లనఁబడును. వానియందు సాహిత్యం బారంభింపరాదు. అవ్వలిపండ్రెండునక్షత్రములు సజీవము లనఁబడును అవి మంచివి. తక్కువానినక్షత్రములు వ్యాధితములు గనుక నవి కారావని తెలియునది.

ఇందుకు లక్ష్యము, అధర్వణచ్ఛందము:—

క. కమలహితుఁ డున్ననక్షత్రము మొదలుగ నేడుదోషతమములు నడుమఁ బ్ర
మదప్రదములు పండ్రెండమరఁగ నశుభములు తొమ్మిదిఁ బద్యాదిన్. 184

## జీవపక్షమృతపక్షనక్షత్రములు.

కవికంఠపాశమున:—

"రాహుభుక్తాని ఋక్షాణి జీవపక్షే త్రయోదశ,
చతుర్దశకభోజ్యాని మృతపక్షే ప్రకీర్తితాః" 185

గీ. రాహు వసియించినట్టితారకము మొదలు, నవలిపదునాల్గు మృతము లౌ నతనిభుక్తి
కమరపదుమూఁడు జీవయుక్తములు శ్రీక,రంబు లవి యగు నానందరంగభూప!

తా. రాహువు తలక్రిందుగా నక్షత్రములఁ జరించువాఁడుగనుక నాతఁ డున్ననక్షత్రము మొదలు పదునాలుగునక్షత్రములు మృతనక్షత్రములు. కాన వానియందుఁ బ్రబంధాదిపద్య ముపక్రమించిన నశుభము. అతని భుక్తికిమైననక్షత్రములు పదుమూఁడు జీవనక్షత్రములు గనుక నవి మిక్కిలి శుభకరములని తెలియునది.

ఇందుకు లక్ష్యము, శ్రీధరచ్ఛందంబున:—

క. విదితముగ రాహుభుక్తికి, నొదవినపదుమూఁడు జీవయుక్తము లవియు
న్నదిమొదలు నెదుటితారలు పదునాలుగు మృతము లనఁగఁబడు నెల్లెడలన్. 187

కవిగజాంకుశమున:—

క. పతి మృతుఁ డగుఁ బద్యాదిని, మృతనక్షత్రంబులిడిన ; మేదురసౌఖ్యా
న్వితుఁ డగునమృతము లన నప్రతిమము లగుతారకములఁ బద్యాది నిడన్. 188

వ. అనియున్నదిగనుకఁ దెలియునది. 189

## దగ్ధజ్వలితధూమితనక్షత్రములు.

సంహితాసారే:—

"క్రూరైర్భుక్తం దగ్ధం క్రూరయుతం జ్వలితధూమితం పురతః,
శన్యర్క-రాహుమాహేయ ఏతే పాపాః ప్రకీర్తితాః." 190

క. ఇనశనికుజరాహువు లొయ్యన విడిచినయవియు నిలిచినవి యెదిరినవిఁ
ఘనదగ్ధము లన జ్వలితము, లన ధూమితము లనుతార లగు రంగన్నృపా! 191

తా. సూర్యుఁడు, శని, అంగారకుఁడు, రాహువు యీనలుగురు క్రూరగ్రహములు గనుక నాగ్రహములు అనుభవించివిడిచిన నక్షత్రములు దగ్ధము లనియు, వాసముచేయు నక్షత్రములుజ్వలితములనియు, ప్రవేశింపఁబోవు నక్షత్రములు ధూమితము లనియుఁ జెప్పఁబడును. కావునఁ బద్యాదిగణముయొక్క నక్షత్రము, ప్రబంధమారంభించిననాఁటి నక్షత్రము, ప్రభువునక్షత్రము నీమూఁడును పైనుదాహరింపఁబడిన మూఁడు తెగలలోఁ జేరకయుండవలెను.

ఇందుకు లక్ష్యము - గోకర్ణచ్ఛందంబున:—

క. క్రూరగ్రహభుక్తము లగు,తారలు దగ్ధములు; ధూమితంబులు వానిఁ
జేరంగ నెదుర నున్నవి;క్రూరయుతంబు లవి యెఱిఁగి నుజ్వలితంబుల్. 192

అథర్వణచ్ఛందంబున:—

గీ. ధనముఁ గోలుపుచ్చు దగ్ధనక్షత్రంబు, చాలఁగీడుఁ దెచ్చు జ్వలితతార
ధూమితంబు మారితునిఁ జేయు మున్నటు, గాన మొదట నిలుపఁగాదు వీని. 193

మఱియును, కవికంఠపాశంబునందు.—

"ఏవం గణానాం నక్షత్రం కర్తుర్జన్మర్క్షకం తథా,
కర్తుర్నామాదివర్ణర్క్షం శ్లోకస్యాద్యక్షరర్క్షకమ్. 194
అనుకూల్యం సముద్వీక్ష్య శ్లోకాఞ్ రచయే ద్బుధః,
అన్యథా దోషబాహుళ్య ముభయో స్స్యా న్న సంశయః" 195

కవిసర్పగారుడమున.—

గీ. గణముతారయుఁ బతితారకములు రెండు, క్షేమసిద్ధికి వ్యాధినిర్జీవగతుల
జ్వలితధూమితదగ్ధప్రసంగములను, గూర్చి రసజ్ఞులు గాకుండఁ గూర్పవలయు. 196

మఱియును, గోకర్ణచ్ఛందంబున.—

క. పతితారకుఁ బద్యముఖస్థితతారకమునకుఁ జెలిమి తెలియక జడుఁడై
కృతి యొండెఁ బద్య మొండెను విదితంబుగఁ జెప్పునతఁడు వీఁడే కాఁడే. 197

## అక్షరములకు నామనక్షత్రములఁ దెల్పువివరము.

చూచేచోలా అశ్విని ఇత్యాదులు.

వ. ఈనాలు గక్షరములు నక్షత్రములకు నాలుగుపాదములుగాఁ దెలియఁగలది. 198

## షష్ఠాష్టకములు.

గీ. మేషయుమీనతులలు మిథునవృశ్చికములు, వృషభధనులు మకరమృగవరములు
ఘటకుళీరములును గన్యకామేషములు, చేరఁదగదు రంగధామణీంద్ర! 199

తా. మీనతులలకు, మిథునవృశ్చికములకు, వృషభధనుస్సులకు, మకరసింహములకు, కుంభకటకములకు, కన్యామేషములకును, షష్ఠాష్టకములు. కావునఁ బద్యాద్యక్షరరాశికిని, ప్రభువు నక్షత్రరాశికిని ఇవి పరిహరించి చెప్పవలెను.

ఇందుకు లక్ష్యము, విశ్వేశ్వరచ్ఛందంబున.—

గీ. మీను తూని కోల మిథునంబుఁ దేలును, ఎద్దు విల్లు మొసలి పెద్దమెకము
కుండ యెండ్రకాయ గొఱ్ఱియ మగువతోఁ గూడ దేనిని మిగులఁ గూడ దండ్రు.

## సత్త్వరజస్తమోవేళానిర్ణయము.

గీ. చంద్రగురుదినముల సత్త్వంబు కుజశుక్రదివసములను రజము రవి బుధార్కి-
వాసరములఁ దమము వరలు నాలుగు గళ్లు, లగ్నమండు, శనికి రంగభూప! 201

తా. సోమగురువారముల నుదయాది సత్త్వవేళ. అంగారకశుక్రవారముల నుదయాది రాజసవేళ. రవి బుధశనివారముల నుదయాది తామసవేళ. శనివారము తప్పతక్కినవారములయందు లగ్న మొకటికి మూఁడుమ్ముప్పాతిక గడియ. శనివారమునాఁడు లగ్న మొకటికి నాలుగు గడియలు.

ఇందుకు లక్ష్యము, సంహితాసారమున.—

"సత్త్వవేళా చంద్రగురూ రాజసా కుజభార్గవౌ,
అర్కార్కిసోమపుత్రాశ్చ తమోవేళా చతుర్ఘటీ!" 202

విశ్వేశ్వరచ్ఛందంబున.—

గీ. శశిగురుదినోదయంబులసత్త్వ మొదవుఁ, గుజకవిదినోదయంబుల రజము పరగుఁ
దరణిబుధశనిదినములఁ దమము వెలయు, నాల్గుగడియలు దనరు లగ్నంబు శనికి.

వ. ఇఁక నీమూఁడువేళలలో సాహిత్యము చెప్పుటకు నిర్ణయము. 204

గీ. ఝషధను స్త్రీకటకములు సత్త్వవేళ, అజతులావృశ్చికవృషములు రజమువేళ
మకరిహరిఘటయుగము తమంబువేళ, రచనకు నయోగ్య మండ్రు శ్రీరంగధీర!

తా. మీనము, ధనుస్సు, కన్య, కటకము యీనాల్గురాసులు కలవారిపేర సత్త్వవేళఁ బ్రబంధ మారంభింపరాదు. మేషము, తుల, వృశ్చికము, వృషభము, యీనాలుగురాసులు కలవారిపేర రాజసవేళయందు దారంభింపరాదు. మకరము, సింహము, కుంభము, మిథునము యీనాల్గురాసులు గలవారిపేరఁ దామసవేళఁ బ్రబంధ మారంభింపరాదు.

ఇందుకు లక్ష్యము, కవిసర్పగారుడమున.—

సీ. అంగనాచాపమత్స్యకుళీరరాసుల వెలయువారికి సత్త్వవేళలందు
వృషభతౌలీమేషవృశ్చికరాసుల వెలయువారికి రజోవేళలందు
మకరపంచాస్యయుగ్మకకుంభరాసుల వెలయువారికిఁ దమోవేళలందుఁ
గూర్చుండి కబ్బంబుఁ గూర్చియిచ్చిన భర్త మట్టమేఁడాదికి మట్టువడును
తే. గవియు నన్నిదినాలకే కర్తతోడ, గంటగొట్టినచందాన గంతువేయు
శిథిలమై కావ్యసరణి విచ్ఛిత్తిఁ జెందుఁ, గర్తృకారసంస్కారసంగతులఁ గూడి.
వ. అనియున్నది కానఁ దెలిసి రచియించునది. 207

నక్షత్రములకు రాసు లేర్పడుచక్రము.—

అశ్విని భరణీ కృత్తికాపాదః మేషమ్—ఇత్యాదులు.

## రాశ్యధిపతులు.

గీ. రవివారికి రాజుకర్కికి నవనిజుఁ డజ, వృశ్చికములకు బుధుఁడు స్త్రీమిథునములకు
గురుఁడుఝషధనువులకు శుక్రుండువృషభ,తులలకార్కి మకరకుంభములకుఁబతులు.

తా. సూర్యుఁడు సింహమునకుఁ, జంద్రుఁడు కర్కాటకమునకు, నంగారకుఁడు మేషవృశ్చికములకు, బుధుఁడు కన్యామిథునములకు, బృహస్పతి ధనుర్మీనములకు, శుక్రుఁడు వృషభతులలకు, శని మకరకుంభములకు నధిపతు లని తెలియునది.

ఇందుకు లక్ష్యము కవిసర్పగారుడమున.—

చ. దినపతికర్త కేసరి, కధీశుఁడు కర్కికిఁ జంద్రుఁ, డుర్వినం
దనుఁ డజవృశ్చికంబులకు నాథుఁడు, సౌమ్యుఁడు రాజ యుగ్మకాం
గనలకుఁ, జాపమత్స్యములకర్త బృహస్పతి, భార్గవుండు భ
ర్త నలిఁ దులావృషంబులకు, గ్రాహఘటాప్రభుఁ డర్కజుం డగున్. 209

## గ్రహమైత్రి.

సీ. తరణికి శశికుజగురులు మిత్రులు శుక్రశనులు విద్వేషులు సముఁడు బుధుఁడు
చంద్రునకును సూర్యసౌమ్యులు మిత్రులు శనిశుక్రగురుకుజుల్ సమములౌను

కుజునకుఁ జంద్రార్కగురులు హితులు శుక్రార్కజు లతుల్యు లరాతి బుధుఁడు
బుధునకు సూర్యకావ్యులు హితు ల్శనికుజగురులును సములు చంద్రుఁడు వైరి
గురునకు రవిహిమకరకుజుల్ హితులు శత్రులు కవిబుధులు మందుండు సముఁడు
కవికి మిత్రులు బుధార్కజులు తుల్యులు కుజగురువులు చంద్రభాస్కరులురిపులు
తే. మందునకు బుధశుక్రులు మైత్రివారు, సముఁడు ధిషణుఁడు కుజసూర్యచంద్రు లరులు
గాఁగ సమమైత్రి వైరముల్ గ్రహముల కగు, రసికమణి విజయానందరంగశౌరి.

తా. సూర్యునకుఁ జంద్రాంగారకులు మిత్రులు, శుక్రశనైశ్చరులు శత్రులు, బుధుఁడు సముఁడు; చంద్రునకు సూర్యబుధులు మిత్రులు, శుక్రశనిబృహస్పతి కుజులు సములు; శత్రువులు లేరు. అంగారకునకుఁ జంద్రసూర్యబృహస్పతులు మిత్రులు, శనిశుక్రులు సములు, బుధుఁడు శత్రువు; బుధునకు సూర్యశుక్రులు మిత్రులు, శన్యంగారకబృహస్పతులు సములు, చంద్రుఁడు శత్రువు; బృహస్పతికి సూర్యచంద్రాంగారకులు మిత్రులు, శని సముఁడు, బుధశుక్రులు శత్రువులు; శుక్రునికి శనిబుధులు మిత్రులు, అంగారకబృహస్పతులు సములు, సూర్యచంద్రులు శత్రువులు; శనికి బుధశుక్రులు మిత్రులు, బృహస్పతి సముఁడు, సూర్యచంద్రాంగారకులు శత్రువులు గనుకఁ దెలియునది.

ఇందుకు లక్ష్యము, సులక్షణసారంబున.—

సీ. ఇనశశుల్ రవికుజు లినగురు ల్గురుభూజు లుశనార్కజుల్ శుక్రశశితనూజు
లన్యోన్యమైత్రివా రమరంగ బుధరవుల్ గురుసుధాధాములు కుజశశులును
మందసౌమ్యులు సమమైత్రివారలు గురుశనులును గవికుజుల్ సమములవారు
మార్తాండశుక్రులు మందప్రభాకరు లన్యోన్యశాత్రవు లైనవారు
తే. రాజసౌమ్యులు శత్రుమిత్రములవారు, గురుకవులు కుజసౌమ్యులు గురుబుధులును
శనికుజులు భార్గవేందులు సౌరిశశులు, వరుస సమశాత్రవంబుల వారు రామ. 211

మఱియును, కవిసర్పగారుడమున.—

గీ. మైత్రి యత్యుత్తమము సమమైత్రి గలయ, మధ్యమం బగు సము మధమంబుఁ దలఁప
శాత్రవము మారణము శత్రుమిత్రయుతము, జగడము విరోధ మగు సమశాత్రవమున.
వ. అనియున్నదిగనుక నిది తెలిసి సాహిత్యము ఘటించునది. 213

## గ్రహవర్ణనిర్ణయములు.

క. కవిచంద్రులు తెల్లనివా, రవనిజభాస్కరులు నెఱుపు సాంగిరసబుధుల్
పసుపుఁ బసుపు శ్యామాంబుదచ్ఛవి నల్లన యుంద్రు రంగజగతీనాథా! 214

క. సితచంద్రుఁ డిచ్చు గుశల మ్మసితసోముఁడు తుసుము రణము సేయును రక్త
ద్యుతివిధుఁడు పీతశశి ధీరత హర్ష మొసంగుఁ జాల రంగనృపాలా! 215

క. నలినారి యేగ్రహముతోఁ, గలిసెడిఁ దద్వర్ణమై శుభాశుభఫలముల్
గలిగించు భగణ మట్లనె, చెలఁగుఁ బతి చంద్రుఁ డగుట శ్రీరంగనృపా! 216

తా. చంద్రశుక్రులు తెలుపు, సూర్యాంగారకు లెరుపు, బుధబృహస్పతులు పసుపు, శనిరాహులు నలుపు, చంద్రుఁ డేగ్రహముతోఁ గూడిన నావర్ణమై యాఫలమునే యిచ్చును. తాను ప్రత్యేకముగ నుండినఁ దనఫలము నిచ్చును. శుక్రబుధబృహస్పతులతోఁ జంద్రుఁడు కూడినవాఁడు ప్రబంధ మారంభించిన శుభకరము. సూర్యాంగారక శని రాహువులతోఁ జంద్రుఁడు కూడియున్న నక్షత్రమునఁ గృతి యారంభించిన నశుభకరము. అట్టి భగణమును జంద్రాధిదైవత్యమైనగణముగనుక స్వకీయమైనఫలము నీఁజాలదు. ఏగణమునుఁ గూడియుండిన నారీతిగ శుభాశుభఫలముల నిచ్చును.

ఇందుకు లక్ష్యము, సాహిత్యరత్నాకరమందు.—

"శ్లో. రక్తే చంద్రే భవే ద్వృద్ధం కృష్ణే మృత్యు ర్నసంశయః,
తజ్జయంతు విజానీయా త్సితే శుభకరం భవేత్." 217

కవిసర్పగారుడంబున.—

గీ. చంద్రుఁ డేగ్రహంబు సరస నిల్చిన దాని,వర్ణమై శుభాశుభంబు లిచ్చు
భగణ మేగణంబుఁ దగిలినఁ దత్ఫలం, బిచ్చుఁ దనకుఁ జంద్రుఁ డీశుఁ డగుట.218

మఱియును.—

గీ. శశియు శుక్రుండు తెల్లనిచాయవారు,సవితృఁడునుమంగళుఁడుఁగెంపుచాయవారు
సౌమ్యుఁడునుజీవుఁడును బైఁడిచాయవారు, శనియు రాహువు నల్లనిచాయవారు.

గీ. ధవళచంద్రువలనఁ దనరారుఁ గుశలంబు, సమరమగును శోణచంద్రువలన
నీలచంద్రువలన నిధనంబు సిద్ధించుఁ, బీతచంద్రుఁడైనఁ బ్రీతిఁజేయు. 220

వ. అనియున్నదిగనుక నిది తెలిసి పద్యాదిగణంబులకు వర్ణంబులకు గ్రహమైత్రి
గలుగఁ జెప్పవలెను. 221

కాళిదాసు, రఘువంశమున.—

"వాగర్థావివ సంపృక్తౌ" 222

వ. అన్నాఁడుగాన నందు మొదటిమగణగగణములకు బుధశనులు గ్రహములుగనుక
ను, వకారగకారములకుఁ జంద్రాంగారకులు గ్రహములుగనుకను సమమైత్రి.223

కిరాతార్జునీయమున.—

"శ్రియః కురూణా మధిపః" 224

వ. అని యున్నది గనుక నందు మొదటి జగణతగణంబులకు సూర్యబృహస్పతులు గ్రహములు. వారి కన్యోన్యమైత్రి. శవర్ణయకారంబులకుఁ జంద్రుఁడే కర్త గనుక లెస్స. 225

ఆదిపర్వము మొదట, శబ్దశాసనుఁడు.—

"శ్రీవాణీగిరిజా" 226

వ. అనియెను గనుక నందలితొలిగణము లగురగణసగణములకు బుధశనులు గ్రహములుగనుక వారికి సమమైత్రి. శవర్ణవకారములకుఁ జంద్రుఁడు గ్రహముగనుక లెస్స యని యీజాడఁ దెలిసికొనునది. 227

ఉచ్చనీచస్థాననిర్ణయము.—

గీ. మేషవృషభమకరయోషాకటకమీన, తులలు నుచ్చగతులు తులయు వృశ్చి
కకటకఝషమకరకన్యాజములు గ్రహ, రాజినీచగతులు రంగశౌరి! 228

తా. సూర్యునకు మేషము ఉచ్చ, నీచము తుల; చంద్రునికి వృషభము ఉచ్చ, నీచము వృశ్చికము; అంగారకునికి ఉచ్చ మకరము, కర్కాటకము నీచము; బుధునకు కన్య యుచ్చము, మీనము నీచము; బృహస్పతి కుచ్చము కర్కాటకము, నీచము మకరము; శుక్రున కుచ్చము మీనము, నీచము కన్య; శని కుచ్చము తుల, నీచము మేషము.

ఇందుకు లక్ష్యము, బృహజ్జాతకమున.—

"అజవృషభమృగాంగనాకుళీరా ఝషవణిజౌ చ దివాకరాదితుంగాః." 229

అథర్వణఛందమున.—

క. స్థానచ్యుతి యగు నీచస్థానగ్రహాయుక్త మగుచుఁ దార్కొన్నయుదా
సీనగణంబులు పతికి సుఖానందముఁ జేయు నుచ్చకలితగణంబుల్. 230

గీ. బ్రాహ్మణక్షత్రవిట్ఛూద్రవర్ణములకు, ఘనత గ్రహమైత్రి గణమైత్రి కన్యకావి
దూరమును యోనిపొత్తువుల్ చేరవలయు, వరుసనానందరంగ భూవరపతంగ. 231

తా. బ్రాహ్మణులకు గ్రహమైత్రియును, క్షత్రియులకు గణమైత్రియును, వైశ్యులకుఁ గన్యాదూరమును, శూద్రులకు యోనిపొంతనము ముఖ్యముగానుండవలెను.

ఇందుకు లక్ష్యము, సంహితాసారమున.—

"గ్రహమైత్రి ర్ద్విజాతీనాం క్షత్రియాణాం గణోత్తమమ్,

కన్యాదూరంతు వైశ్యానాం శూద్రాణాం యోని రేవచ". 282

అధర్వణచ్ఛందంబున.—

క. సారగ్రహమైత్రియు నొ, ప్పారఁగ గణమైత్రి మఱియు నమరఁగఁ గన్యా
దూరము పొత్తువు యోనివి, చారముఁ దగు భూసురాదిజాతుల కెలమిన్. 283

గీ. గణముమైత్రికంటె గ్రహము ముఖ్యము గాన, మొదటిపద్యమునకుఁ గదిసినట్టి
గణయుగగ్రహంబు కర్తృగ్రహంబు జేరంగవలయుఁ గోరి రంగశౌరి! 284

తా. గ్రహమైత్రి ముఖ్యముగనుకఁ బ్రబంధాదిపద్యపు మొదటిరెండుగణములయొక్క గ్రహములు, ప్రభువుగ్రహమును విరోధము లేకుండఁ జేరియుండవలెను.

ఇందుకు లక్ష్యము, కవిసర్పగారుడమున.—

గీ. గణముసామికన్న గ్రహము సత్యము గాన, నాదిగణయుగగ్రహంబు లెనసి
కలియవలయుమఱియుఁ గర్తృగ్రహంబును, మొదలిగణముగ్రహముఁ బొసఁగవలయు.

క. కృతిమొదటిపద్యమునఁ గల, పతిపేరున కిరుదెసలను బరగులిపులకున్
జత గ్రహమైత్రియె సర్వో, న్నత మగు నానందరంగనరనాథమణీ! 286

తా. ప్రబంధాదిపద్యమునందలి ప్రభువుపేరునకు రెండుపార్శ్వముల నుండు నక్షరములకు గ్రహమైత్రి యుండిన సకలదోషములను హరించుననుట.

ఇందుకు లక్ష్యము, కవిసర్పగారుడమున.—

క. విరచించుకృతులపొందున, సరసపుఁబద్యంబుమొదల సుక్కవివర్యుల్
పరికించి విభునిపేరిటి, కిరుదెసల శుభగ్రహంబు విడఁగావలయున్. 287

గీ. ప్రభువుపేరిటఁ గృతియైనఁ బద్యమైనఁ, బూన్చిరేనియు మాతృకాపూజ లేక
లక్షణకవీంద్రు లొసఁగరు దక్షు లగుట, రసికమణివిజయానందరంగధీర! 288

ఇందుకు లక్ష్యము, సాహిత్యరత్నాకరమున.—

"ప్రభు ముద్దిశ్య పద్యంవా ప్రబంధం వా కదాచన,
నవక్తవ్యం నవక్తవ్యం మాతృకాపూజనం వినా." 289

## దేవదైత్యమానుషగణనిర్ణయము.

సీ. శ్రవణపునర్వసుల్ స్వాతిపుష్యాశ్వినుల్ రేవతిహస్తమైత్రిమృగశీర్ష
లమరగణంబులై యమరు జ్యేష్ఠవిశాఖ కృత్తికశతతారచిత్తమూల
ముఖధనిష్ఠాసర్పమఖలు దైత్యగణంబు లార్ద్రయుఁ బూర్వత్రయంబు భరణి
రహి రోహిణియు నుత్తరాత్రయంబు మనుష్యగణము లై ధరలోన గణుతికెక్కు

తే. దేవదైత్యగణమ్ములు దెవులాసంగు, మనుజరాక్షసగణములు మడియఁజేయు
సమగణమ్ములు మనుజనిర్జరగణములు, ప్రమద మొనరించు నానందరంగశౌరి! 240

తా. శ్రవణము, పునర్వసు, స్వాతి, పుష్యమి, అశ్విని, రేవతి, హస్త, అనూరాధ, మృగశీర్ష యీ ౯ నక్షత్రములు దేవగణములు. జ్యేష్ఠ, విశాఖ, కృత్తిక, శతభిషం, చిత్త, మూల, ధనిష్ఠ, ఆశ్లేష, మఖ, యీ ౯ నక్షత్రములు రాక్షసగణములు. ఆర్ద్ర, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, భరణి, రోహిణి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర యీ ౯నక్షత్రములు మనుష్యగణము. కాన నిందు దేవరాక్షసగణములు రాక్షసమానవగణములు కూడినయెడలఁ గారాదు. దేవమనుష్యగణములు కూడినను, సమగణములు కూడినను మంచిదని తెలియనది.

## యోనిపొంతనము.

విశ్వేశ్వరచ్ఛందమున.—

సీ. అశ్వినిశతతార లవిరెండు నశ్వముల్ స్వాతిహస్తంబు లచ్చపుటెనుములు
తనరుపూర్వాభాద్రయును ధనిష్ఠయు హరుల్ భరణిరేవతు లవి భద్రకరులు
అభిజిత్తు మఱియుత్తరాషాఢ ముంగిసలు రోహిణి మృగశిరల్ రూఢిఫణులు
గర్వితాశ్లేషపునర్వసు ల్పిల్లులు మఖపుబ్బ లవిరెండు మఱియెలుకలు
వినుతపూర్వాషాఢ విష్ణునామము కపుల్ పుష్యకృత్తిక లవి భువి నజములు
బడి నుత్తరోత్తరాభాద్రలు గోవులు వైశాఖచిత్తలు వఱలుపులులు
మూలయు నార్ద్రయు మేలైనశునకముల్ జ్యేష్ఠానురాధలు చెలఁగులేళ్లు
మున్ను జెప్పినవెల్ల నెన్నఁగాఁ బోతులు పిదపఁ జెప్పినవెల్లఁ బెట్టు దలఁపఁ
పోతుఁబోతునైనఁ బోరంగఁజొచ్చును నాతినాతియైనఁ బ్రీతిసేయుఁ

తే. బోతు నాతికైన నాతి పోతుకునైనఁ, గలహ మగుచునుండుఁ గాన నెఱిఁగి
స్వామిభృత్యపురుషసతులకు నాదిగా, నెంచి యోనిపొత్తు తెలుఁగవలయు. 241

తా. ఈచెప్పిననక్షత్రములలో మొదటచెప్పినవన్నియుఁ బురుషులును, వెనుకఁజెప్పినవన్నియు స్త్రీలునుగా నెంచవలెను. అశ్వమహిషములకు, నేనుఁగుసింగములకు, ముంగిపాములకుఁ, బిల్లియెలుకలకు, వానరములకు గొఱ్ఱెలకు, గోవులకుఁ బులులకు, శునకములకు లేళ్లకు, నన్యోన్యవైరము గనుకఁ దెలిపి యుంచఁగలది.

ఇందుకు లక్ష్యము, విశ్వేశ్వరచ్ఛందమున.—

గీ. హరియు గరియును బులి ధేను వహియు ముంగి
సారమేయంబు మృగము నశ్వంబు మహిష

పురయుఁ బిల్లియు సెలుక వానరము నజమును
జెలిమి యొండొంటి కనయుక పొలిసిపోవు. 242

అథర్వణఛందమున.—

గీ. ప్రభువుతారనుండి పద్యాదినిలిచిన, తారదాఁక నెంచి దానిమీఁదఁ
బదియుమూఁడుగడచి పోరిన స్త్రీదూర, పొత్తు వండ్రు వైశ్యపుంగవులకు. 243

ఇఁక భూసురాదిచతుర్జాతులకుఁ జొంతనము.

లక్ష్యము.—

"గ్రహమైత్రి ర్ద్విజాతీనాం" అనుటకు సమ్మతి. 244

శృంగారనైషధమున.—

శా. శ్రీరామాకుచమండలీమృగమదశ్రీగంధసంవాసిత
స్ఫారోదారభుజాంతరుండు ధరణీసంశ్లేషసంభావనా
పారీణుండు కృతార్థుఁ జేయుఁ గరుణాపాథోధి పద్మాక్షుఁ డిం
పారఁగ మామిడిపెద్దమంత్రిసుతు సింగామాత్యచూడామణిన్. 245

వ. పద్యాదినున్న మగణసగణములకు గ్రహములు బుధశనులుగనుక సమమైత్రి. అద్యాక్షరము లైనళవర్ణరేఫలకు గ్రహము చంద్రుఁడేగనుక లెస్స. ప్రభువుపేరున కిరుపార్శ్వముల నున్నతకార అకారములకు గ్రహములు గురుసూర్యులుగనుక నన్యోన్యమైత్రి. ఇది యుత్తమము. శ్రీకారమే యాదినున్నదిగనుక సర్వదోషహరము. ఇదిగాక మగణసగణములకు రాత్రుసగణముకాన శ్రీనాథుఁడు గణగ్రహమైత్రి అక్షరగ్రహమైత్రి పార్శ్వాక్షరగ్రహమైత్రి, పద్యాదిని శుభగణ ప్రయోగము నాగణమైత్రి వీనిని బరికించి నిర్దోషముగాఁ జెప్పినాఁడు కనుక నిట్లే మహాకవులనేకులు సలక్షణముగాఁ బ్రబంధరచనచేసి ప్రభువులపేర నంకితముచేసినారు. కనుక నాజాడ తెలియవలయును. 246

"క్షత్రియాణాం గణోత్తమమ్". 247

అనుటకు లక్ష్యము తిక్కన, ఉత్తరరామాయణమున.—

శ్రీరాస్తాం మనుమక్షితీశ్వరభుజాస్తంభే జగన్మండల
ప్రాసాదస్థిరభారభాజి దధతీ సా సాలభంజీక్రియమ్
శుండాలోత్తమగండభిత్తిషు మదవ్యాసంగవత్యాత్మనాం
యా ముక్తేజయకేశరాగి మధులిహా మానందసాంద్రాస్థితిః. 248

వ. అని యీనుగనుక మనుసురాజునక్షత్రము మఘగనుక నది రాక్షసగణములోనిది. మగణము రాక్షసగణము గనుక శుభకరము. అతనిరాశి సింహము. ఆసగణమైనమగణముయొక్క రాశి వృశ్చికముగనుక రాశివిరోధములేదు. ప్రభువుపేరున నుభయపార్శ్వములనుండు నక్షరములు రెండును సంయుక్తాక్షరము లయిన స్తకారక్షకారములలో తొలి వర్ణమందలి సకారతకారములకు జంద్రగురువులు గ్రహములుగనుక సమమైత్రి. మలివర్ణమందలి కకారషకారములకు నంగారకచంద్రులు గ్రహములు గనుక సమమైత్రి. సకారక్షకారములకు జంద్రుఁడే గ్రహముగనుక విచారించి నిర్దోషముగా నాదిని శ్రీకార ముంచిచెప్పినాఁడు. 249

“ కన్యాదూరంతువైశ్యానాం. ” 250

భీమనఛందమున (కవిజనాశ్రయం సంజ్ఞ 1).—

క. శ్రీకాంతాతిప్రియ వా, క్ఛ్రీకాంతజగత్త్రయైకసేవితనుతవి
ద్యాకాంతదివ్యకావ్యస, దేకాంతనితాంతకాంతి యీవృతమాకున్. 251

వ. అని రేచనమీఁద నంకితముగాఁ జెప్పినాఁడు కాన నాతనినక్షత్రము స్వాతి. ప్రబంధాద్యక్షర మగుశవర్ణమునకు ఉత్తరాభాద్ర. స్వాతిమొదలు ఉత్తరాభాద్రవఱకు నెంచఁగా నభిజిత్తుతోఁగూడఁ బదునాఁడునక్షత్రము లయ్యెను కాన స్త్రీదూరముదొరకెను. కృతిపతిరాశి తుల. మగణరాశివృశ్చికము గనుక రెంటికిని వైరములేదు. ఇట్లే కడవఱకుఁ దెలియునది. 252

“ శూద్రాణాంయోనిరేవచ. ” 253

శ్రీనాథుఁడు, కాశీఖండమున.—

శా. శ్రీకాశీనగరాధిరాజ్యపదవీసింహాసనస్థుండు లో
కైకగ్రామణి విశ్వనాథుఁడు విశాలాక్షీమనోభర్త సు
శ్లోకున్ దొడ్డయయల్లభూవరతనూజున్ వీరభద్రేశ్వర
క్ష్మాకాంతున్ జగనొబ్బగండని మహైశ్వర్యాన్వితుం జేయుతన్. 254

వ. అని చెప్పియున్నాఁడు. ఇందుఁ బ్రభువునక్షత్రము రోహిణి. అహియోని. మొదటిమగణము మృగయోనిగనుక రెంటికి వైరములేదు. పద్యాదివర్ణము శవర్ణముగనుక దాని నక్షత్ర ముత్తరాభాద్ర. అది ధేనుయోని. అందుకు విరోధములేదు. కృతిపతిరాశి వృషభము, గణరాశి వృశ్చికము గనుక రాశివిరోధములేదు. కృతిపతిపేరున నుభయపార్శ్వముల నుండు నకారసకారములకు గ్రహములు గురుసూర్యులు గనుక నన్యోన్యమైత్రి. కావున లక్షణకవు లైనవారు తమతమ కృతినాథునికి

నారోగ్యభాగ్యములు గలుగునట్లుగా నిర్దోషముగాఁ బ్రబంధరచన చేయుదురు.
కాన నీజాడఁ దెలియునది. 255

కవిసర్పగారుడమున. —

గీ. వర్ణనక్షత్రయోనియు వరునితార
యోనియును గూడకుండిన నొప్ప దెందు
గణముయోనియుఁ గర్తనక్షత్రయోని
యును మిగులఁ బొత్తువునఁ గూడియుండవలయు. 256

సులక్షణసారమున.—

క. ధరపైఁ గుటగుటకవితల, నరసిన శుభలక్షణంబు లబ్బవు సుమ్మీ
పరిపరిగతుల మహాకవి, వరులకవిత్వములనున్న వైఖరి రామా! 257

కవిగజాంకుశమున. —

గీ. గ్రహము చులికి గణము గరి యక్షరము పింజ
పద్య మెసగుకోల చోద్యమైన
జిహ్వ విల్లు నలుక శింజిని లక్ష్యంబు
ధూర్తజనుఁడు సుకవివార్త జోదు. 258

మఱియును సులక్షణసారంబున.—

క. లక్షణ మెఱుఁగనికవి యవ్యలక్షణుఁడు తదీయకవిత లాఘవ మదిప్ర
త్యక్షమునఁ గీడు చూపుఁ బరోక్షంబున స్వర్గసౌఖ్య మమరదు రామా. 259

మఱియును. —

గీ. గ్రుడ్డిమొండ్డు దొన్నఁ బడ్డట్లు సన్మార్గ, మెఱుఁగలేక కవిత లెట్లుచెప్ప
నగును జెప్పెనేని హాస్యాస్పదము గాన, లాక్షణికుఁడె కావలయును రామ! 260

కవిగజాంకుశమున —

సీ. అవనిగణాలిగణావలి కధిదేవతలును వర్ణాలు గ్రహంబులును వాని
కులములు ఫలములు కూర్మలు పగలును చుక్కపొత్తువులు నచ్చుగ నెఱింగి
పిదప మహాభూతబీజచింతనమును వర్ణవర్గగ్రహనిర్ణయంబు
నక్షత్రవేధయు నరిమిత్రశోధనక్రమముఁ దత్ఫలవిచారమును దెలిసి
తే. తమకు నెదురులేక తప్పించి ధారుణీ
విభులసభల బుధులు వివిధగతులఁ

తెలిసి పొగడఁ గవితచెప్పెడువారు స
త్కవులు గాక యితరకవులు కవులె? 261

వ. అని యున్నది. 262

మఱియును సులక్షణసారంబున.—

సీ. వినుత పద్యాది నిల్పినవర్ణమునకు నాథునివర్ణమున కరి తొడరకుండ
మొదటిరెండక్షరంబులు గణద్వంద్వంబు గ్రహాదైవములతోడఁ గలయకుండ
గృతినాథుపేరిటికిని బార్శ్వవర్ణముల్ కూరగ్రహాప్తిఁ గూడకుండ
దగ్ధజ్వలితధూమితవ్యాధినిర్జీవతారకలాగులఁ జేరకుండ

తే. [1]గణగణజయామములు తత్త్వగతులు రసము
లొప్పఁగాఁ బొత్తువులు తప్పకుండఁ బలుకు
కబ్బ మొక్కటియే చాలు గంపెఁడేల
లక్షణవిహీనముల్ జగద్రక్షరామ ! 263

## మిత్రారిషోడశచక్రము.

క. విధుపురహారనిధిదృగ్వననిధిరవిదిక్శాస్త్రదంతినృపమనుశరభూ
మిధరదివసత్రయోదశ, పృథుగృహముల వ్రాయవలయు శ్రీరంగనృపా ! 264

తా. చాకముగాఁ బదునాలెండ్లు వ్రాసికొని అందు నకారాది రేఁబదియక్షరములు—విధు=౧, పుర=౩, హార=౧౧, నిధి=౯, దృక్=౨, వననిధి=౪, రవి=౧౨, దిక్=౧౦, శాస్త్ర=౬, దంతి=౮, నృప=౧౬, మను=౧౪, శర=౫, భూమిధర=౭, దివస=౧౫, త్రయోదశ=౧౩, యీలెక్కమేరకు వరుసగా నకారము మొదలేఁబదియక్షరములు వ్రాసినట్టయిన నదిసిద్ధము, సాధ్యము, సుసిద్ధము, అరి. అని నాలుగుచక్రములై చక్రమొక్కటికి నాలేసియింౘ్లేర్పడును. అందు మొదటిచక్రము నాల్గిండ్లకు సిద్ధసిద్ధము, సిద్ధసాధ్యము, సిద్ధసుసిద్ధము, సిద్ధారి అనిపేరులు. రెండవ చక్రము నాల్గిండ్లకు సాధ్యసిద్ధము, సాధ్యసాధ్యము, సాధ్యసుసిద్ధము, సాధ్యారి అనిపేరులు. మూఁడవచక్రము నాల్గిండ్లకు సుసిద్ధసిద్ధము, సుసిద్ధసాధ్యము, సుసిద్ధసుసిద్ధము, సుసిద్ధారి అనిపేరులు. నాల్గవచక్రము నాల్గిండ్లకు అరిసిద్ధము, అరిసాధ్యము, అరిసుసిద్ధము, అర్యరి అనుపేర్లు. కానఁ గృతినాయకునిపేరుయొక్క మొదటియక్షరము ప్రబంధపు మొదటి యక్షరము అరి యనుచక్రపుటిండ్లలో నుండక యుండవలెను. ఉండినఁ గారాదు.

---

1 గణజవన.

| | | | |
|---|---|---|---|
| 1. అకథహ | 2. ఉజప | 3. ఆఖదళ | 4. ఊచఫ |
| 5. ఓడవ | 6. ఌఝమ | 7. ఔఢశ | 8. ౡఞయ |
| 9. ఈఘన | 10. ౠజభ | 11. ఇగధ | 12. ఋఛబ |
| 13. అఃతస | 14. ఐఠల | 15. అంణష | 16. ఏటర |

ఇందుకు లక్ష్యము, సాహిత్యరత్నాకరమున,—

"అద్యగ్నిరుద్ర గ్రహనేత్ర వేదరవిర్దిశర్తు ర్వసుషోడశాశ్చ,
మన్వంతరా బాణతురంగవాసరాస్త్రయోదశస్యుః పదవర్ణమాహుః." 265

లక్షణదీపిక.—

మ. మొదటన్ మూఁడిట రుద్రులన్ నిధికరాంభోరాసులన్ బంకజా
ప్తదిశారిద్విపరాణ్ణసుప్రభృతులన్ బాణాద్రిషుస్రంబులన్
బదమూఁటన్ గవి యేఁబదక్షరము లొప్పన్ వ్రాసి తా వ్రాసిన
ట్లది భావింపఁగ సిద్ధసాధ్యకసుసిద్ధారుల్ తగన్ శ్రీహరీ! 266

సీ. చదరమై పదియాఱుచౌకపుటిండుల యదియె షోడశచక్ర మందులోన
మొదలింట మూఁటను బదునొకంటను దొమ్మిదింట రెంటను నాలుగింటఁ బదియు
రెంటఁ బదింట నాఱింట నెనిమిదింట నలిఁ బదాఱిటఁ బదునాలుగింట
నేనవతావున నేడింటను బదిరేనింటను బదమూఁట నెనసి వెలయు

తే. నక్షరంబులు గృహముల నైదుపదులు, నిలిపి పతికోష్ఠమున నుండి పలయమఁగను
సిద్ధసాధ్యసుసిద్ధారిచింతనంబు, వెలయఁ గావించి లిపులిపు ల్విడువవలయు. 267

వ. అని కవిగజాంకుశమున నున్నదిగనుక యీషోడశచక్ర మీక్రమంబున విమర్శించు కొనునది. 268

## మాతృకాపూజావిధానము.

విప్రమాతృకకు, సిద్ధ(నిధి)ప్రదీపికయందు.—

గద్యము. అథ కుముద కుందకందుకపురందర కరిశిశిర గిరికందర శరదంబుదకంబు శశిబింబశుభ్రామ్ విభ్రాజమాన ముఖరాజీవ పరిమళ విలోలబాల మధుకర గరుదంచల పవనచలిత కుటిలకుంతలామ్, లతాంతబాణ ప్రాణబాణసహోదరీ నిజకృపాపాంగ తరంగిత సుధాపూరపూరిత దిఙ్మండలామ్, నిజకపోలతలదర్పణ ప్రతిబింబితరత్నకుండలామ్, అభినవ వికచకహ్లార కరవీరకేసరమాలతీమాలాలాలిత నీలవేణీమ్, వీణాపుస్తకపాణిపల్లవామ్, అచ్ఛేదనచందనరసేనధవళీకృతతనులతామ్, శుక సనకసనందనాది మునిబృందవందితామ్, అరవిందాసన కేశవాసవ ప్రముఖ సురనికర సన్నుతామ్, సుకవిశుకఫలితపారిజాతలతామ్, మధూకతైల నీరాజన దేవధూప కదళీఫలచషక పరిపూరిత క్షీరోపహారప్రియామ్ విప్రమాతృకాంధ్యాయేత్. అనేనవాగీశ్వరీధ్యానముక్తమ్-మంత్రరహస్యే. 269

అధర్వణచ్ఛందమున.—

చ. కలువల గొప్పఁ దీర్చి సిరిగందపు మంది మెఱుంగు ముత్తియం
బులతొడవుల్ బెడంగడరఁ బూని దుకూలముఁ గట్టి చేతులం
బొలుపగురత్నవీణియయుఁ బుస్తకముం విలసిల్లఁ గుందకు
ట్మలరుచి నొప్పు విప్రులకుమాతృక సత్కవితాప్రదాయి ర్యై. 270

క్షత్రియమాతృకకు, సిద్ధప్రదీపికయందు.—

చూర్ణిక.విదళితకురువిందపురందరగోపసిందూరసంధ్యాభ్రబంధూకబంధురప్రభాబంధురశోణామ్ శోణార్కమాణిక్యతాటంకకంకణకేయూరహారనూపురభద్రముద్రికాది విభూషణభూషితాం కదంబకుసుమకందుక విడంబితకుచకుంభభారావనమ్రమధ్యాం విద్యాధరీనికరచికురకుసుమపరాగపరిమళపరంపరార్పితమృదులపల్లవామ్, ఉత్ఫుల్లమల్లికాశోకపున్నాగ చంపకకేతకీజాతిప్రసూన మాలాబద్ధసుస్నిగ్ధవేణీం లతాంతబాణ మధురకోదండమండితకర సరోజయుగళామ్, మృగమదాగురుఘనసారచందనానులేపినీమ్, నవవికచదాడిమీకుసుమరుచిరగైరికాంబరామ్, రాజమనోహరధూపకాలాగరు (స్నేహ) దీపకనకచషకపరిపూరిత ఘృతోపహారప్రియామ్, రాజమాతృకాం ధ్యాయేత్. 271

ఇతి ధ్యానముక్తమ్.

అనేన వశ్యముఖీధ్యానముక్తమ్-తత్కథమ్.

“సంధాయ సుమనోబాణాన్ కర్షంతీం పైక్షవంధనుః,
జగజ్జైత్రాం జపారక్తాం దేవీం వశ్యముఖీం భజే.” 272

అథర్వణచ్ఛందంబున.—

చ. అలవడ సంపెఁగల్ తురిమి యచ్చపుఁగస్తురి మేనఁ బూసి కెం
పులతొడవు ల్వహించి మఱి పుష్పశరంబును దీయవిల్లుఁ జే
తుల విలసిల్లఁ గావిజిగి దూకొనుపుట్టముఁ గట్టి దీపకు
ట్మలరుచిఁ బొల్చు రాజకులమాతృక భూజనవశ్యకారి యై. 273

వ. అనియున్నది గనుకఁ గవి పూర్వోక్తప్రకారమున నుపక్రమింపఁదగినది. 274

వైశ్యకులమాతృకకు, సిద్ధప్రదీపికయందు.—

చూర్ణిక. అథ దినకరతరుణకిరణికర వికసితకనకకమలవారతావినీలజలధరాంతరనటత్తటిల్లతాఫుల్లత్కర్ణికారకోరకనిభప్రభాభాసమానామ్, అసమాన ఘుసృణకుంకుమ సంకుమదపంకభూషితవిపులకుచకలశశోభినీమ్, కనత్కనకమయమంజుమంజీరహార కేయూరమనోహారామ్, నవవికచనవమాలికాకుందశతపత్త్రివల్లికాస్తబక విలసిత కబరీమ్, అమందసౌందర్యసరసవదనారవిందకందళితమందస్మితచంద్రికాపానగర్వితపరివారగీర్వాణపురంధ్రీలోచనచకోరీమ్, ఉన్నిద్రపలాశకుసుమపరాగపరిమళితహరిద్రారంజితాంబరామ్, శంబరారిహరకుటుంబినీమ్, అంబురుహముకుళహస్తామ్ బహ్వాజ్యదీప, మాహేశ్వరధూప, కలధౌతచషక పరిపూరితమధురసోపహారప్రియాం వైశ్యమాతృకాంధ్యాయేత్. ఇతి. 275

అనేన సిద్ధలక్ష్మీధ్యానముక్తమ్. తథా.

మంత్రమహార్ణవే.—

“పీతాంబరా మంబుజయుగ్మహస్తాం శాతోదరీం నూతనహేమగౌరీమ్,
శీతాంశుబింబోపమచారువక్త్రాం సేవే సదా చేతసి సిద్ధలక్ష్మీమ్.” 276

శ్రీధరచ్ఛందంబున.—

చ. వెలయఁగ బొండుమల్లియలు వేనలి నంగమునన్ విభూషణా
వళులు ధరించి లేఁబసుపువన్నియపుట్టముఁ గట్టి కుంకుమం
బలఁది పసిండితామరలు హస్తములన్ వెలుఁగొంద భర్మని
ర్మలరుచిఁ బొల్చు వైశ్యకులమాతృక భూరిధనప్రదాయి యై. 277

వ. ఇవ్విధంబున మాతృకాధ్యానపూజలు గావించి కవి పూర్వోక్తప్రకారంబున నుపక్రమింపవలెను. 278

శూద్రమాతృకకు, సిద్ధప్రదీపికయందు.—

చూర్ణిక. అథ తరుణతరహరితతృణగరుడమణిశకలమరకతమణిపురందరనీలశ్యామలామ్, కోమలకనకకదళీదళాంకురశ్యామల కర్బురకేశపాశామ్, అభినవతారుణ్యవిభవ

వితానలీలాలాలితవిలాసమండితామ్, ఇందిరానందనసుందరహారినీలకందుకప్రస్యందకఠినకుచతటవిలుఠన్మంజుగుంజాహారలతామ్, నితాంతసుభగయూథికానువిద్ధసుస్నిగ్ధకుండలాం,దంతావళదంతకర్పూరగోరోచనానులేపితసర్వాంగీమ్,అనంగమోహనశరరూషితమేదురగ(ర)ళసోదరసుకుమారకజ్జలరేఖామనోహర విచక్షణేక్షణాంచలచలితకర్ణావతంసితకీరశాబామ్, అకలంకశశాంకధవళదంతతాటంకవిలసితామ్, అసదృశహరిచందనతరుణకిసలయరచితాంశుకామ్,మల్లికావిచిత్రబర్హాగరుదంచితకాంచనపుంఖనిశితశరవైణవబాణాసన లలితపాణిపల్లవామ్, సుకుమారకరధూపపూతైరండతలదీపకాంస్యచషకపరిపూరితహాలారసోపహారప్రియామ్,క్షూద్రమాతృకాంధ్యాయేత్. 279

అనేన త్వరితాధ్యానముక్తమ్. తథా.

మంత్రదర్పణే.—

"పర్ణాంశుకాం పరుషకుంచితకేశపాశాం కర్ణావతంసపరికల్పితకీరశాబామ్,
వేదండదానమృగనాభివిలిప్తగాత్రీం కోదండకాండవిదుషీం ప్రణమేన్నిషాదీమ్."

వ. అనియున్నది గనుకఁ గవి పూర్వోక్తప్రకారంబున నుపక్రమింపవలెను. 281

గీ. అద్దమునఁ గరి కాన్పించినట్టిపగిది, నంచితంబుగఁ గవితాప్రపంచలక్ష
ణంబు లన్నియు నిందె యున్నది గణించి, తెలియఘటనాఘటనశక్తి గలుగురాము.

మఱియును.

గీ. ఇన్నిలక్షణములు పల్కు నీశ్వరునకుఁ, దరము గాదని కవు లాత్మఁ దలఁచిరేని
ప్రకటశుభలక్షణములుండియొకటిరెండు,చాలకుండినఁగడమయేసదయహృదయ.

వ. కావున క్వచిద్దోషయుక్తమైనను, శుభబాహుళ్యమైనయెడల నది దోషరహితమని యొఱింగి రచనసేయునది. ఇది లక్షణప్రకరణము. దీని నామూలాగ్రంబుగఁ దేటపఱిచితి నింక యతిప్రాసప్రకరణంబు వివరించెద. 284

## ఆశ్వాసాంతము.

చారుమతి.—

రంగదతి సత్వర కురంగసమరాజితతురంగమమదప్రయుతసా
రంగచయముఖ్యచతురంగబలరమ్య రణరంగరిపుగర్వహృత సా
రంగతమహాగుణతరంగ కమలానటనరంగ సదపాంగకలితా
రంగనగరీనిలయ రంగవిభుభక్తమణి రంగవరనాథసోమా! 285

పంచచామరము —

గరిష్ఠబాహుగర్వమత్తకర్కశద్విషద్వసుం
ధరావరా సదృగ్యశః ప్రతాపచంద్రమోదివా

కరగ్రసక్రియోగ్ర సింహికాతనూభవాయమా
నరాద్రశాతమండలాగ్ర నందవంశభూషణా! 286

భుజంగప్రయాతము.—

నిశాధీశమందారనీహారతారా, కుశాబ్జార్జునాశ్రాభ్రగోగోమణీగీ
ర్దిశాదంతిదంతద్యుతిస్వచ్ఛలీలా, యశోవైభవోత్తుంగ యానందరంగా! 287

గద్యము. ఇది శ్రీమదుమారమణ కరుణాకటాక్ష లబ్ధసాహితీవిభవ ధర్మవెచ్చకులజలధికుముదమిత్ర శ్రీవత్సగోత్రపవిత్ర వేంకటకృష్ణార్యపుత్త్ర విద్వజ్జనమిత్ర కుకవిజనతాలవిత్రి యార్వేల కమ్మ నియోగికులీన లక్షణకవి కస్తురిరంగనామధేయ ప్రణీతం బైన యానందరంగచ్ఛందం బను లక్షణచూడామణియందు ద్వితీయాశ్వాసము.

# తృతీయాశ్వాసము.

శ్రీవిష్ణుచరణసారస
సేవాయితహృదయ రూపజితవాసవితా
రావల్లభనలకూబర
భావజ యానందరంగ పార్థివముఖ్యా ! 1

గీ. అవధరింపుము నీపేర నంకితముగ, సకలలక్షణగ్రంథవిస్తారసార
పటిమ లన్నియు నొకటిగా ఘటనపఱచి, లక్షణగ్రంథ మొనరింతు రంగనృపతి.

సీ. ఆదిమకవిభీమనార్యముఖ్యులు పల్కుఛందమ్ములను గల్గుచందములును
లక్షణగ్రంథమ్ములను గల్గుభేదముల్ పూని విమర్శించి వానిలోన
యతిభేదములు ప్రాసగతిభేదములు మాఱి యొనరఁ బూర్వకవిప్రయోగములను
వెదకి యన్నింటికి వేర్వేఱ లక్షణలక్ష్యముల్ సత్కవిరాజు లెన్న
తే. సకలజనముల కుపకారసరణిగాఁగఁ, దెలిఁగి వివరించెదను వేడ్కఁ జిత్తగింపు
రసికమూర్తి వజారతరాయవిజయ,విక్రమానందరంగేంద్ర! వినయసాంద్ర! 3

క. క్షితిఁ గవిత యనుచుఁ జెప్పిన, యతులును బ్రాసములు వలయు నన్నిటి కవి నే
జతగూర్చి వ్రాసెద వజ్రారతవిజయానందరంగరాయబిడౌజా ! 4

వ. తద్విధం బెట్లనిన నాదిమకవిభీమనచ్ఛందంబును, గవిరాక్షసచ్ఛందంబును, నథర్వణభాస్కరచ్ఛందంబులును, నుత్తమగండచ్ఛందంబును, ననంతచ్ఛందంబును, హానుమచ్ఛందంబును, జయదేవచ్ఛందంబును, శ్రీధరచ్ఛందంబును, గోకర్ణచ్ఛందంబును, నీలకంఠచ్ఛందంబును, విశ్వేశ్వరచ్ఛందంబును, నన్నయభట్టు లక్షణసారంబును, చిన్నకోటపెద్దిరాజు[1] నలంకారశాస్త్రంబును, రఘునాథయలక్షణదీపికయును, గవిసర్పగారుడంబును, గవిగజాంకుశంబును, మల్లన[2]పాదాంగదచూడామణియును మొదలుగాఁగల ఛందశ్శాస్త్రంబులు లక్షణకావ్యంబులు విమర్శించి యందు మహాకవివరులు వివరించు లక్షణంబంతయు నెఱింగి యెల్లరకుఁ దెలియునట్టులు తేటపఱిచెద నవధరింపుము. 5

1 కావ్యాలంకారచూడామణి. 2 పాదాంగచూడా; వాదాంగచూడా.

సీ. అయహాలకును గియ్యలగును కచటతపవర్గుల నాల్గేసివర్ణములుగ
నొకటొకటికి యతి యొప్పును చాదులుశషసలు తమలోన ఝాకుఁ జెల్లు
ళళలును గిల్కక్రారయు రేఫకుఁ జెలంగుఁ పభబభల్ వాకును బరగు నణలు
పొల్లక్షరములకుఁ బొసఁగు పవర్గ బిందూక్తమైనను మాకు నొనరుచుండు
తే. పుఫుబుభులకు మకారంబుఁ బూన్పవచ్చు
మఱి ఋకారంబు రేఫకు విరతియగును
వ్రాతుకగ నుండుయతు లివి వరుసతోడ
శ్రీమదానందరంగ పార్థివపతంగ. 6

తా. అకారయకారహాకారములును, గియ్యమడికలయక్షరములు నొండొంటికి యతిచెల్లును. కఖగఘ, చఛజఝ, టఠడఢ, తథదధ, పఫబభ యీాయైదువర్గములలో నాయావర్గములోని నాల్గక్షరము లొండొంటికి యతిఁజెల్లును. చఛజఝశషసక్ష యీాయెనిమిదియక్షరములు నొండొంటికి యతిచెల్లును. క్షకారము కవర్గముతోఁ జెల్లును. లకారమును, ళకారమును, వెలుపలగిలకగలయక్షరములును, క్రారవడిగలయక్షరములు నొండొంటికి యతిచెప్పవచ్చును. పఫబభవ యీాయైదక్షరములు నొకటికొకటి యతి చెల్లును. నకారణకారములును, నకారపొల్లు గలిగినయక్షరములును నొకటికొకటి యతి చెల్లును. పఫబభ యీానాల్గక్షరములకు దాఁపలసున్నలుండినచో మకారమునకు యతి చెల్లును. పుఫుబుభు యీానాల్గక్షరములును మకారమును బరస్పరము యతిచెల్లును. స్వరములలోని ఋకారమునకును రేఫకును యతిచెల్లును. ఇదియంతేయుఁ జాల వాడుకగా బహుజనులు చెప్పెదరు కావున నివియు, మహాకవిరాజులుప్రబంధములయందుఁ బ్రయోగించుయతులును, ప్రాసభేదములును వివరించెద.

ప్రాసములకు నాదిసుకవి భీమనచ్ఛందమున (సంజ్ఞ-76):—

క. భాసురము లగుచు సుకర, ప్రాసాను ప్రాసదుష్కర ప్రాసాంత్య
ప్రాసద్విప్రాసత్రి,ప్రాసము లన షడ్విధములఁ బ్రాసము లమరుఁగా. 7

మఱియు, ననంతచ్ఛందమున (1-35):—

క. సమనామప్రాసము ప్రాసమైత్రిఋత్రియును ప్రాదిసమలఘువు వికల్పము బిందు వర్ధబింద్వాఖ్య ముభయసంయుక్తసంధిగతసంజ్ఞికముల్. 8

తా. అని యివ్విధంబున సుకరప్రాసము, దుష్కరప్రాసము, అంత్యప్రాసము, అనుప్రాసము,ద్విప్రాసము,త్రిప్రాసము,చతుష్ప్రాసము, సమనామప్రాసము, ప్రాసమైత్రి,ఋప్రాసము, త్రివిధప్రాసము, ప్రాదిప్రాసము, వికల్పప్రాసము, బిందుప్రాసము, అర్ధబిందుప్రాసము, ఉభయప్రాసము, సంయుక్తప్రాసము,సంధిగతప్రాసము, సమలఘుప్రాసము అనగా ౧౯ విధముల ప్రాసములు వివరించినారు.

ఇఁకను యతులకు ఆదిమకవి భీమనచ్ఛందమున (సంజ్ఞ-62):—

క. స్వరవర్గాఖండప్రాద్యురుబిందుప్లుతములును బ్రయుక్తాక్షరముల్
పరువడి నెక్కటి పోలిక, [1]సరస లనన్ బదివిధములఁ జను వళ్లు మహిన్. 9

అని పది యతులున్ను,

పెద్దిరాజు అలంకారంబున:—

గీ. యతులు స్వరవర్గసరసగుణితవిభాగ
బిందుకాకుస్వరాఖండ భిన్నవృద్ధి
దేశ్యములు ప్రాదియెక్కటాదేశములును
పోల్కిగూఢస్వర మన నొప్పును బదాఱు. 10

అని పదాఱుయతులున్ను జెప్పి ఉన్నది. మఱిన్ని,

అథర్వణచ్ఛందంబున:—

సీ. స్వరయతుల్ ప్లుతయతుల్ సంయుక్తయతులును వర్గయతులు బిందువడి యఖండ
విరతి పోల్కివడి యభేదయతి సరసయతి చక్కటెక్కటియతులు మఱియుఁ
బ్రభునామయతియును బ్రాదులు వృద్ధులు మయతియు నిత్యసమాసయతియు
నాదేశయతులు రియతి ఋయతి వికల్పయతులు విభాగపుయతులు దేశ్య
తే. యతులు భిన్నయతులును గుణితయతులును
ప్రాదినిత్యసమాసవిరహితయతులు
ఖుఙ్యతులు శకంధుయతులు నఞ్యతు లవ
ల నసమాసయతు లిరువదెనిమిదొకటి. 11

అని యతులు ౨౯ విధములుగాఁ జెప్పి ఉన్నది. మఱిన్ని,

కవిరాక్షసచ్ఛందంబున:—

శా. శ్రీదైతాయతు లిర్వదొక్కటియగున్ ఋప్రాదినిత్యజ్ఞకా
క్వాదేశంబులు వృద్ధిఖుఞ్సరసనామాఖండవర్గప్లుత
ప్రాఙుల్ బిందువిభాగముల్ స్వరజముల్ మాసుస్వరంబుల్ విక
ల్పాదుల్ చక్కటిపోల్కియెక్కటియుఁ గావ్యాళిన్ బ్రసిద్ధంబగున్. 12

అని ౨౧ విధములుగా చెప్పివున్నది. మఱియు,

నన్నయభట్టు లక్షణసారంబున:—

మ. స్వరవర్గప్లుతముల్ శకంధుగణఋత్వప్రాద్యభేదోర్వను
స్వరభిన్నప్రభుకాకునిత్యములు దేశ్యజ్ఞోభయాఖండముల్

---

1 సరసలు నాఁ బదియును వళ్లు చను నిద్ధాత్రిన్.

సరసాదేశవిభాగవృద్ధులునుసమాసంయుక్తవికల్పముల్
గరిమంబోలికచక్కటెక్కటియనంగా నిర్వాదేశాయతుల్. 13

వ. అని౨౩విధములుగాఁజెప్పియున్నవి. ఇదిగాక జయదేవచ్ఛందంబునతొమ్మిదియతులున్ను, కవిలోకసంజీవనియందు పండ్రెండుయతులున్ను, అనంతచ్ఛందంబునఇరువదినాలుగు యతులున్ను, నీలకంఠచ్ఛందంబున ఇరువదియైదు యతులున్ను, శ్రీధరచ్ఛందంబున ముప్పదియతులున్ను ఉత్తమగండచ్ఛందంబున పదునెనిమిదియతులును గా వారువారు వేఱువేఱువిధంబుల నేర్పరిచి యుండుదురు. వాని నన్నిటిని బరికించి యిందు స్వరయతియు, గూఢస్వరయతియు, కాకుస్వరయతియు, నాహ్వానప్లుతయతియు, రోదనప్లుతయతియు, సంశయప్లుతయతియు, గానప్లుతయతియు, వృద్ధియతియు, నఞ్సమాసయతియు, భిన్నయతియు, నిత్యసమాసయతియు, దేశ్యయతియు, మకారయతియు, వికల్పయతియు, బిందుయతియు, ప్రాదియతియు, నర్ధబిందుయతియు, నాదేశయతియుఁ, బ్రభునామాఖండయతియు, ఋజ్యతియు, శకంధుయతియు, సంయుక్తయతియు, విభాగయతియు, చక్కటియతియు, సరసియతియు, నభేదయతియు, నెక్కటియతియు, ఋయతియుఁ, బ్రాకృతాదేశయతియు, బోలికయతియు, నఖండయతియు, సములఘుప్రాసయతియు, రియతియు, గుణితపుయతియుఁ, బ్రాసయతియు నివిమొదలుగాఁగలయతిభేదంబులును బ్రాసవిన్యాసంబులును విమర్శించి యన్నియు నొకటిగా సంఘటించి దానిదానికిఁ బూర్వకవిప్రయోగమ్ములు లక్షణలక్ష్యంబులు నిలిపి యేయేజాతిలక్షణంబులు వివరించిన వందుకు భవదీయనామాంకితంబులుగా బద్యంబులు రచియించి యనంతరంబ లక్ష్యంబులు లిఖియించి భవదీయదయావిశేషసంపాదితమదీయమనీషాచమత్కారంబుఁ జేటపఱచెద. పామరులు పండితు లగురీతిఁ బండితులు సంతసిల్లుభాతిగా వారేర్పరిచిన యీయానందరంగచ్ఛందంబున ముందుగాఁ బ్రాసంబులు వివరించెద నందు. 14

## సుకరప్రాసలక్షణము.

పెద్దిరాజు నలంకారంబున (7-74):—

క. సుకుమారము శ్రుతిసుఖదము, నకలంకము నైనవర్ణ మాద్యక్షరస్పృ
ష్టికి రెండవప్రాయిసుమీ, సుకరప్రాసం బనంగ సులభము కృతులన్. 15

తా. లలితమై చెవికింపుగానుండే అక్షరము ప్రాసస్థానమునందుంచితే అది సుకరప్రాసము.

క. వరకవులపాలిపెన్నిధి, సరసుం డానందరంగజనపతి గాకన్
మతి యెవ్వ రనుచుఁ బలికిన, ధర సుకరప్రాస మనఁగఁ దగుఁ గృతులందున్. 16

మఱిన్ని, భీమనచ్ఛందంబున (సంజ్ఞ-78):—
క. పరమోపకార ధరణీసురవరసురభూజ సుగుణసుందర తరుణీ
స్మరనిభ సుకరప్రాసం, బరుదుగఁ గృతులందు నొప్పు నభినుతచరితా. 17

## దుష్కరప్రాసము.

పెద్దిరాజు నలంకారచూడామణియందు (7-78):—
క. పరువడిఁ బాదాదుల నుచ్చరణాసహ్యాక్షరముల సమకూర్చిన దు
ష్కర మనియెడు ప్రాసం బగు, సరసాలంకారమగుచుఁ జనుసత్కృతులన్. 18

తా. చెవికింపుగాక, నోటమెదుగక, దుస్తరముగా నుండేఅక్షరములు ప్రాస చెప్పితే నది దుష్కరప్రాస మనఁబడును.

లక్ష్యము.—
క. నిష్కపటజనులకెల్లను, నిష్కపటంబులను రంగనృపమణి యెంతో
నిష్కర్ష నొసఁగు ననఁగా, దుష్కర మనుప్రాస మై కృతులఁ జేరొందుఁగా. 19

అనంతచ్ఛందంబున (1-70):—
క. దోఃకీలితమణికటక యుఃరఃకలితరమావినోద రంజితసుజనాం
తఃకరణ ఖండితారిశిరఃకందుక యనిన దుష్కరప్రాస మగున్. 20

## అంత్యప్రాసము.

పెద్దిరాజు నలంకారచూడామణియందు (7-80):—
క. మొదలిచరణంబుకడ శుభపద మయ్యెడిప్రాయి యన్నిపాదంబులకుఁగా
దుదలందు నుండఁ జెప్పిన, నది యంత్యప్రాస మనఁగ నమరుం గృతులఁగా. 21

తా. మొదటిచరణముకడపట నున్నయక్షర మేదో ఆఅక్షరముచొప్పుగానే నాల్గుచరణాలయందు నంతమున నుండఁ జెప్పిన నది యంత్యప్రాస మగును. అని యమమునఁ బద్యమునకుఁ బ్రాసాక్షరమెద్దియో యదియ యంత్యమందుండునట్లు చెప్పిన మఱియు లెస్సఁగా నుండు ననియందురు.

లక్ష్యము:—
క. శ్రీజయకీర్తిసమాజా, రాజిలునానందరంగరాయబిడౌజా
ధీజనకల్పకభూజా, నాఁ జనుఁ బ్రాసాంత్యమై యినస్ఫుటతేజా! 22

మఱియు, భీమనచ్ఛందంబున (సంజ్ఞ-88):—
క. జనసుతభీమతనూజా!, మనయార్జిత విభవతేజ సుభగమనోజా,
వినుతవిశిష్టసమాజా!, యన నంత్యప్రాస మిది యహార్పతితేజా! 23

## ద్వంద్వత్రిప్రాసములు.

పెద్దిరాజు నలంకారచూడామణియందు (7-82):—

క. క్రమమునఁ బాదాదుల యం, దమలము లై రెండుమూఁడు నక్కరములు చె
న్నమరిన ద్వంద్వత్రిప్రాసము లనఁగాఁ బరగు వానిఁ జనుఁ దెలియంగన్. 24

తా. చరణాదిని మొదటి అక్షరము గాక అవతలి రెండక్షరములు చెప్పిన అక్షరములే నాలుగు చరణాలకు ప్రాసములు వస్తే అది ద్వంద్వప్రాస మగును ఆరీతిగా మూఁడేసి అక్షరములు వస్తే అది త్రిప్రాస మగును.

ద్వంద్వప్రాసమునకు లక్ష్యము:—

క. శ్రీరంగరమణ సేవా, పారంగతుఁ డైనరంగపార్థివమణి యా
సారంగ మెక్కు తగుఁ జను, దేరం గని పొగడ రనఁగ ద్విప్రాస మగున్. 25

భీమనచ్ఛందంబున (సంజ్ఞ-82):—

క. దోసంబు లేక వస్తుని, వాసం బై పరగఁ జెప్పవలయును ద్వంద్వ
ప్రాసం బుచితాక్షరవి, న్యాసంబుగఁ గృతుల రేచ [1]యభినవచరితా. 26

త్రిప్రాసమునకు లక్ష్యము:—

క. కొమ్మనెరా బాళిని నిను, రమ్మనెరా తనదు మేను రంగాధిప! నీ
సొమ్మనెరా విడిదికిఁ దో, తెమ్మనెరా యనుచుఁ బల్కెఁ ద్రిప్రాస మగున్. 27

భీమనచ్ఛందంబున (సంజ్ఞ-84):—

క. దానమున సత్యమున నభి, మానమునం బోల్ప నీసమానము ధరణిన్
గాన మనం ద్రిప్రాసము, దాన మనోహార మగును బుధస్తుతచరితా. 28

## చతుష్ప్రాసము.

ఉత్తమగండచ్ఛందంబున:—

గీ. మొదటివ్రాయి గాక కొదువ నాల్గక్షరములును నాల్గుచరణములను గలుగఁ
జెప్పినదియె కృతుల నొప్పు జతుష్ప్రాస, మనఁగ సుకవు లెన్న వాదిదేవ! 29

తా. చరణమున మొదటియక్షరము గాక తక్కిననాల్గక్షరములు చరణచరణానకు జెప్పితే అది చతుష్ప్రాసము.

లక్ష్యము.—

క. నిరతనమూచివ్నా(ఘ్న)విభవత, నిరతనమును గాంచి రంగనృపమణి యొవరీ
ధరతనముం గలయని బల్కు, దొరతనమును బూనె ననఁ జతుష్ప్రాస మగున్. 30

1 నయతత్వనిధీ ; నయవినయనిధీ.

అనంతచ్ఛందంబున (1-73):—

క. వారణవరద నిశాటవి,దారణ వీరావతార ధరణీనలయో
ద్ధారణ నరమునినుత యని, ధోరణిగాఁ జెప్ప నది చతుష్ప్రాసమగుఁగా. 31

తా. ఈయాఱువిధము లగుప్రాసములు నిండావాడుక అయినందుచేత లక్ష్యాలు ప్రబంధాదులనుండేపి యెత్తివ్రాయలేదు. తక్కినప్రాసములకు వ్రాయవలెను గనుక వ్రాస్తున్నాను.

ఋకారప్రాసము.

క. ఆరయ రేఫలు మూఁడు ఋకార మొకటి ప్రాసముగను గదియించినచో
మీఱు ఋకారప్రాసము, పేరున నానందరంగ పృథ్వీరమణా! 32

తా. స్వరములలో ఉండే ఋకారము ౧, రేఫలు 3 గాని, ఋకారములు 3, రేఫ ౧ గాని కూర్చి నాలుగుచరణములకు ప్రాసములుగా వుంచుకొని పద్యము చెప్పవచ్చును.

లక్ష్యము, అథర్వణచ్ఛందంబున:—

క. ఆరయ స్వరగణ మయ్యె ఋకారము ఋప్రాస మగుచుఁ గదియును రేఫన్
జేరి తనయురముఁ దన్నిన, యా ఋషిపాదములు పిసికె నచ్యుతుఁ డనఁగన్. 33

భారతము, ఆరణ్యపర్వమున.—

క. ఆఋషి కామరుఁడు గట్టిన, చీరలు మృదులములు నవ్యచిత్రములు మనో
[1]హారులు నాతనిపృథుకటి,భారమ్మున నొక్క కనకపట్టము మెఱసెన్. 34

ప్రాదిప్రాసము.

గీ. ప్రాది యైననకారశబ్దములు మూఁటి, కొకనకారంబు రేఫసంయుక్త మగు న
కార మొక్కటి మూఁడుణకారములకుఁ, బ్రాసములు చెల్లు నానందరంగధీర! 35

తా. ప్ర అనే ఉపసర్గయాదిగా గలనకారశబ్దము "ప్రాణ" అనుశబ్దమయ్యెను గనుక అశబ్దములు మూఁటికి ఒకనకారప్రాసము చెల్లును. నకారములు మూఁటికి రేఫతో చేరిన ణకార మొకటి చెల్లును.

అనంతచ్ఛందంబున (1-48).—

గీ. ప్రాది యై[2]ననకారంబు ప్రాణమగుట,పరగ నణలకు [3]నొండొంటఁ బ్రాసమైత్రి
శ్రోణిధరుఁ డెత్తె నేనుఁగుప్రాణమనఁగ,దానవారాతి ప్రేతలప్రాణ మనఁగ. 36

1 హారము లాతని; హారితము లతని. 2 యనశబ్దంబు. 3 వేర్వేఱఁ బ్రాసమయ్యె.

బృందావనసంభవము,[1] వరాంతం అప్పన్న:—

క. పోసుద్యోగము చేసిన, ప్రాణంబా యిదియె నీకుఁ బాథేయం బా
మానిని మందస్మితమధురాననచంద్రికలఁ గ్రోలి యరుగుము పిదపన్. 37

వరాహపురాణమున:—

క. శ్రీనారాయణ నిన్నున్, బ్రాణముగాఁ జూచుకొని... 38
అని వున్నది గనుక తెలియవ్రాసినాను.

బిందుప్రాసము.

గీ. రహిని బ్రాసాక్షరాదివర్ణంబు గిలుక, నమరియుండిన నది బిందు వగుచు బిందు
వర్ణములఁ జేరి ప్రాసమై వన్నెకెక్కు, సుందరీమోహనాంగ యానందరంగ! 39

తా. మూఁడుచరణముల ప్రాసాక్షరములకు మొదటియక్షరములకు సున్న లుండి ఒకయక్షరానకు వలపలిగిలక వుంటే అదిన్ని సున్నగలయక్షరమై ప్రాసము చెల్లును.

లక్ష్యము, అనంతచ్ఛందమున (1- 51).—

గీ. పేర్చి పొల్లునకారంబు [2]బిందు వగుచు
[3]మీఁది సున్న ధకారంబు నూఁదఁ బ్రాస
బంధ మగుఁ గృష్ణుఁ డుదయించినను ధరిత్రి
యంతయును నిరుపద్రవం బయ్యె ననఁగ. 40

మఱిన్ని, సారంగధరచరిత్రమున:—

క. కన్దోయి చల్లగా నిటు, కందోయి నృపాలు లెస్సగా నింకొకమా
ఱందఱిముందఱ నీవని, చిందఱవందఱయి గుట్టు చిట్టాడంగన్. 41

హరికథాసారము, చతుర్థాశ్వాసము, అల్లసాని పెద్దన.—

క. అంబరము వగుల నార్చి ప్రలంబాసురుఁ డాగ్రహము వెలయఁ గదిరిన వే
శం బలరాముఁడు చేముస, లంబున వానితలఁ ద్రుంచె లావు మెఱయఁగన్. 42

భారతము, ఆరణ్యపర్వమున.—

మత్త. అమ్మునీంద్రునివాసశక్తిఁ దదంగరాజ్యములందు మే
ఘమ్ము లెల్లకెలంకులం గడుఁ గ్రమ్మి సర్వజనప్రమో

1 బృందావనసారంబున (ఈపద్యము అప్పకవీయములో మధుసేవనమునందు అని ఇచ్చి యున్నది) 2 బిందువగుట 3 మీఁద సున్నధకారంబు నూఁదఁ బ్రాస.

దమ్ముగాఁ బ్రచలద్భ్రుకాజ్జలధార లొప్పఁగ వృష్టిఁ జే
సె మ్మహానదులుఁ మహాసరసీచయమ్ములు నిండఁగాన్. 43

భారతము, ఆదిపర్వమున.—

లయగ్రాహి. కమ్మనిలతాంతములకు మ్మొనసి వచ్చు మధుపమ్ము... 44

అని వున్నది గనుక జాడ తెలుసుకోఁగలది.

## అర్ధబిందుప్రాసము.

అనంతచ్ఛందంబున (1. 52).—

గీ. సార్ధ బిందువులై తేలినట్టిటపల, కరయఁ బ్రాసంబు నిర్బిందువైనఁ జెల్లు
వీఁపు మాఁపును మఱి తలమోపు నయ్యె, మాట లేటికి మేటి తాఁ బేటికనిన. 45

నన్నయభట్టు లక్షణసారంబున:—

గీ. ఒకటి కరసున్న గలిగి మూఁటి కవి లేక
ప్రాసములు లఘుపదము లై పెనిజెల్లుఁ
గృతుల నొక్కొక్కచో నది యొట్టులనిన
నీఁకను నెఱిఁగింతుఁ జెప్పెడి సుకవు లనఁగ. 46

తా. కచటతప వర్గాక్షరములలో అరసున్న గలయక్షరములు మూఁడు, సున్న లేనియక్షర మొకటిగాని, సున్న లేనియక్షరములుమూఁడు, అరసున్న గలయక్షర మొకటిగాని వున్నట్టయితే ప్రాసము చెల్లును.

లక్ష్యము.—

గీ. వీఁక నానందరంగమహీకళత్తుఁ, డాటల విధంబు రిపులను వేఁటలాడి
డాపురం బైనవైరంబు వాపుకొనియెఁ, జూచినవజీరు లొగిఁ దలలూఁచగాను. 47

మఱియు, భారతము, విరాటపర్వమున (2-271):—

క. నాకొఱతఁ దీర్చి వచ్చితి,సకొఱఁతయె యింక నూతునిం దెగఁజూడన్
లోకము వంచింపం దగుఁ, జీఁకటి రేయెదవ నేమిచేయుదొ చెపుమా. 48

మఱిన్ని, భారతము, ఆదిపర్వమున (2-42):—

క. అపన్నగముఖ్యులఁ దన్వఁపుఁనఁ బెట్టుకొని పఱచి విపినములు మహా
ద్వీపంబులు గిరు లలఘునిళాపాలపురములు చూపెఁ జని వారలకున్. 49

భారతము, ఉద్యోగపర్వమున, (4-407):—

క. మేటు లగురథికులను నొక,నాఁటికి వేవుర వధింతు నరుశరములునో
నాటి పడవైచునంతను,వేఁటాడెనఁ బ్రతిబలంబువీరుల నెల్లన్. 50

వరాహపురాణమున.—

క. ఆచింతామణి ముని తన, యేచమణుచు దాఁక నీక పృథుశోభముచే
దాఁచుకొనుఁ గాక నాచే, నీచే నిఁక మోసపోవునే నరనాథా! 51

వ. అనివున్నది గనుక సూచనగా వ్రాసినాను.

## అభేదప్రాసము.

కవిరాక్షసచ్ఛందమున.—

క. ళళలకు లడలకు నొకటొక, టలవుగఁ బ్రాసంబు యతియు నావపలకు న
వ్వలఁ దడలకు రళలకు యతి, వెలయుఁ బ్రాసంబు తగ దభేద మిది యగుఁన్.

ఉత్తమగండచ్ఛందంబున.—

క. లడలు లళలు నొండొంటికి, వడి ప్రాసము చెల్లు రలలు వపలును దడలున్
వడిఁ జెల్లుఁ బ్రాస మమరదు, కడు నరయ నభేదసంజ్ఞఁ గను నివియెల్లన్. 53

తా. లకారడకారములకు, లకారళకారములకుఁ బ్రాసములు యతులు చెప్పవచ్చును. వకారమునకు పవర్గమునకున్ను, దకారడకారములకున్ను, రకారలకారములకున్ను యతిమాత్రము చెప్పవచ్చును. ప్రాసము లుండవు.

ఇందుకు లక్ష్యము.—

క. వ్రీడావతు లలసగతిన్, వేడుక నానందరంగవిభుసముఖమునన్
జోడుగ నటియింతురు పటు,తాళవిభేదముల నద్భుతాభినయములన్. 54

నందిసింగన వరాహపురాణమున.—

క. దాడింబబీజముల మగ,రాలన్ గురువిందములను రహిఁ బరుసగ నా
బాలామణి దంతద్యుతి, ధాలించును మూల నుంచుఁ బ్రాసున నుంచున్. 55

నృసింహపురాణమున.—

సీ. ఈశాపు నిలంపు గోడను దను వింత, దనుపట్టు తీవంచు శంబములను... 56

అథర్వణాచార్యులు భారతమున.—

క. తాలాంకుతుములసమర, క్రీడకుఁ దాళగలవాఁడు క్షితిలోపల నె
వ్వాఁడును లేఁడన్ని యుండకు, నీడగ్గర నున్నవాఁడ నే నెల విమ్తూ. 57

శతముఖరామాయణమున.—

సీ. చూడు మంచును సప్తతాళముల్ దెగవ్రేయ, వీక్షించి రవిపట్టి విస్తువోయి... 58

1 ప్రబంధరాజమున.—

క. పీఠి డావతు లయ్యెడ నీ, లీలన్ బుష్పాపచయకలితఘనకేళిన్
లాలితజనితశ్రమ లై, యాలో జలకేళి కాంతు లటచన నెదుటన్. 59

వ. అని యిట్లు బహుప్రబంధములయం దున్నదిగనుక దెలియగలది. 60

## వర్గప్రాసము.

నన్నయభట్టు లక్షణసారంబున.—

గీ. కనదవర్గద్వితీయథకారమునకు, బ్రాస మొకచో జతుర్థధవర్ణ మైన
గాకను దకారమునకు ధకార మైన, నమరినది యు వర్గప్రాస మండ్రు కృతుల. 61

కవిరాక్షసచ్ఛందంబున.—

క. తిలకింపద దవర్గములో, పలినలువర్ణము ద్వితీయవర్ణ మది యుం గా
కలతిగ వర్ణము నాలవ, దలరినవర్గంపు బ్రాసమండ్రు కవీంద్రుల్. 62

తా. తవర్గథకారమునకును ధకారమునకును దకారమునకును ధకారమునకును బ్రాసము చెల్లును.

లక్ష్యము.—

గీ. ప్రోది నానందరంగభూనాథుకీర్తి, యీధరిత్రి స్థిరంబుగా బాదుకొనియె
సాధురక్షణు డతనిదే మేధగాని, మేధయే యన్యులది వట్టిగాథ గాని. 63

మఱియు, పుత్తేటి రామభద్రయ రామాభ్యుదయమున.—

క. గాధేయోక్తపురాతన, గాథానిరవద్యపద్యగద్యగ్రహణా
సాధారణానివారణ,మేధానిధు లైనయట్టిమిత్రకులేంద్రుల్. 64

ఎఱ్ఱాప్రగ్గడ, సంక్షేపరామాయణమున:—

క. అదశరథసూనుండు ప,యోధిజలం బింకజేసి యొకశరమున గ్ర
వ్యాదవిభు దునిమి సీతను, మోదంబున జేకొనె సురపుంగవు లెన్నన్. 65

అల్లసాని పెద్దన, హరికథాసారమున.—

క. ఆదేవోత్తముడు సుధాం,భోధి వటైకాగ్రిమదళమున బాలుం డై
చేదోయిచేత దక్షిణ,పాదము గొని నోట జేర్చె బకపకనగుచున్. 66

భారతము, ఆదిపర్వము (2-20):—

ఉ. కాదన కిట్టిపాటియపకారము తక్షకు డేకవిప్రసం
బోధనజేసి చేసె బుధపుంగవ నీవు ననేకభూసురా

1 ప్రబంధరాజవిజయ వేంకటేశ్వరవిలాసము.

పాదితసర్పయాగమున భస్మము సేయుము తక్షకాదికా
కోదరసంహతిఁ హుతవహోగ్ర సముగ్ర శిఖాచయమ్ములన్. 67

అనియున్నదిగాన జాడ తెలియునది.

## త్రివర్ణప్రాసము.

శ్రీధరచ్ఛందంబున.—

గీ. కృతులఁ ద్రత్వత్రయమ్మును దత్వ మొకటి, యటులుగాక తవర్ణత్రయముఁ ద్రకార
మొకటి ప్రాసంబులుగ నిల్ప సుకవిచంద్రు, లవనిలోఁ ద్రివర్ణప్రాస మండ్రు శౌరి.

ఇంకను అనంతచ్ఛందంబున (I. 45):—

గీ. [1]సంధిఁబల్క త్రికారంబు చనుఁ దకార, సదృశ మై త్రికారప్రాససంజ్ఞఁగలిగి
అత్రివిక్రముఁ డభయప్రదాత యనఁగ, వాక్త్రిపథగోజ్జ్వలులు విష్ణుభక్తు లనఁగ.

తా. త్రకారములుగావుండే అక్షరములు మూఁటికిన్ని ఒక్క తకారమైనా, తకారములు మూఁటికిన్ని ఒక్క త్రకారమైనా ప్రాసములుగా వుంచి చెప్పవచ్చును.

క. దాతలదాత యనంగా, రీతిగ నానందరంగనృపమణి గని వి
ఖ్యాతి నెరయోధ యతఁడే, యీత్రిభువనమునను గలుగునృపతులలోనన్. 70

మఱిన్ని, నంది సింగన బలరామవిజయమున.—

క. క్షత్రియధర్మంబున మాం, ధాత్రుఁడు రాజ్యంబు నీతిఁ దగఁ బాలించెన్
శాత్రవరహితంబుగ నిజ, గోత్రము వెలయంగఁ బ్రజలు గొనియాడంగన్. 71

నాచనసోముని హరివంశమున.—

[2]శా. నాతో మార్కొనలేరు నిర్జరమరున్నాగేంద్రబృందారకా
రాతు ల్మున్నగ దేవసంఘము లె పోరన్ లేవు సాంగ్రామికుం
డీత్రైలోక్యమునందుఁ గానము రణం బెచ్చోట లేకుండఁగాఁ
జేతు ల్వేయు వృథాభర మ్మగుచుఁ దోఁచెం దేవ యిప్పేనికిన్. 72

అల్లసాని పెద్దన హరికథాసారమున:—

సీ. అత్రినేత్రుఁడు వనజాతదళాక్షుని, గూరిచి తపముఁ గైకొనినచోటు... 73

వ. అని యీరీతి ఆయాప్రబంధములం దున్నది గనుక దెలియఁ గలదు. 74

## సంధిగతప్రాసము.

అనంతచ్ఛందంబున (I 59):—

క. ధృవముగ సంధిజనితరూ, పవిశేషప్రాస మగుచుఁ బరగుఁ బకారం

---

1 సంఖ్యఁ. 2 ఈపద్యము హరివంశమునఁ గానరాదు గాని అప్పకవీయము లో కూడా ఉదాహృతము. (చూ. 3-320).

బవిరళవకార మగు న,య్యు [1]వదాఅవపేరెఱుంగు ననఁగ ముకుందా. 76

అధర్వణచ్ఛందంబున:—

గీ. అరయఁ గన్గవ చన్గవ యనెడిరెండు, నుడులపొల్లులు బిందుతను గని పొ్రిస
సంగతిని సంధిగత మగుఁ గంగవ యన, చంగవ యన బిందుయతి యొసంగనెందు.

కవిలోకసంజీవనియందు.—

క. [2]ప్రథమాంతవిభక్తులపై, కథితము లగుకచటతపలు గసడదవ లగుకా
పృథివినవి గజడదబ లగు, ప్రథమపునున్న లగు నాంతపదములమీఁదకా.. 77

తా. ప్రథమాంతవిభక్తిగావుండే తెనుఁగుశబ్దముమీద కచటతప ఈ 5 అక్షరములు ఆదినుండే శబ్దములు నిలిచినట్టయితే కకారము గకారమగును. చకారము సకారమగును. టకారము డకారమగును. తకారము దకారమగును. పకారము వకారమగును. మఱియొకప్పుడాచకారము జకారమగును. పకారము బకారమగును. ఈ గజడదబలు వలపలిగిలక కలిగినయక్షరములతోఁ జేరివుంటే ఆవలపలిగిలకలు నున్న లగును.

ఇందుకు లక్ష్యము.—

గీ. అవని భవదీయకీర్తిలక్ష్మి పరమేశు,నిం గడిసి మించి యతనితురంగ మతని
మంజునిలయంబుఁ గేరి వెసం జెలంగె, నౌర యానంద రంగరాయాగ్రగణ్య! 78

మఱిన్ని, భారతము, ఉద్యోగపర్వమున.—

క. కావలిద్రైౖ సురరాజ్య, శ్రీ పాలింపం దగుకా......... 79

వసుచరిత్రమున:—

మ. వివిధోర్వీపతులకా జగన్నుతుల ముకా వీక్షింపమో వారిపెం
పు వరీక్షింపమొ నింపమో చెలిమి యేభూపాలునందైన నీ
భువనత్రాణపరాయణు... 80

భారతము, విరాటపర్వమున.—

శా. సింగం బాఁకటితో గుహాంతరమునకా జేట్పాటుపై నుండి మా
తంగస్ఫూర్జితయూథదర్శనసముద్యత్క్రోధమై వచ్చునో
జం గాంతారనివాసఖిన్నమతి నస్మత్సేనపై వీఁడె వ
చ్చెం గుంతీసుతమధ్యముండు సమరస్థేమాభిరామాకృతిన్. 81

1 వదాఅవపాలె. 2 ఈపద్యము అనంతచ్ఛందములో గ్రంథకర్తపద్యమువలె ఉన్నది. (చూ. 1-61.)

భారతము, భీష్మపర్వమున.—

శా. గంగానందనుఁ గూల్చి ద్రోణుపని చక్కం జేసి [1]ఘోరారి శౌ
ర్యాంగారంబుల నొక్కఁబెట్టి గొని బాహాటోప మేపారని
త్తుం గౌంతేయుల కిమ్మహీవలయముక్ ... 82

భారతము, కర్ణపర్వమున.—

క. సంజయ మురభంజనుని ధ, నంజయునిం జీరికింగొనఁడు కర్ణుం డిం
ద్రుం జెనకి యైన గెలుతు న, నుం జచ్చెనె యట్టివాఁడునుం గయ్యమునన్. 83

వ. అని మహాకవుల ప్రయోగము లున్నవి గనుక జాడ తెలుసుకోనేది. 84

## ప్రాసమైత్రి.

[2]అనంతచ్ఛందమున:—

గీ. లళలు రెండును నొండొంటిఁ గలసివచ్చు, నమరు నన్యోన్యముగ బుయుతాయుతములు
బిందుపూర్వమై తమలోనఁ బొందుబమలు, ప్రాసమైత్రి కినిది స్వరూపంబు గృతుల. 85

మఱియు, గోకర్ణచ్ఛందమున.—

గీ. తగబు కారాన్వితంబు ద్విత్వంబు గాఁగఁ
బరఁగు నచ్చుపుజడ్డతోఁ బ్రాసమైత్రి
యక్కృపానిధి మాకిఁ గని మొ క్క నవఁగ
సంభృతా శ్రితుఁ డతియశో జృంభి యనఁగ. 86

తా. లకారరకారములు ప్రాసములున్నా వట్రువసుడి లేనియక్షరము ప్రాసమున్నా సున్నలుగలిగినబకారము మకారము ప్రాసములున్నా అది ప్రాసమైత్రి.

అనంతునిచ్ఛందమున (1-41):—

గీ. లాలితానందరంగ రాజ్మౌళి చాల, నెమ్మితో రాయసింహాసనంబు నెక్కి
సకలరాజన్యపూజితసుకృతి యగుచు, శాశ్వతఖ్యాతిఁ జెందు నీవిశ్వమునను. 87

గీ. నీలవర్ణగర్భగోళంబునందు లోకంబులెల్ల నుండు నెమ్మితోడ
శ్రీకి నొడయఁ డుజ్జ్వలాకృతి యితఁడన్న, [3]బ్రాసమైత్రి యొసఁగు వాసుదేవ! 88

భారతము, ఆనుశాసనీకపర్వమున.—

క. భ్రాతృస్నేహము గలిగి య, రాతులు భయమందఁగా ధరారాజ్యము సం
ప్రీతి ననుభవించిరి జను, లాతతహర్షమునఁ బొంది రందఱు నెమ్మిన్. 89

---

1 కౌరవ్యవీర్ రాంగమ్మల్ నుఱుమాడి క్షేత్రపృబల సైన్యంబెల్ల మాయించి యుత్తుం. 2 ప్రాతప్రతులలో ఇది ఉత్తమగండచ్ఛందములోని దని ఉన్నది. 3 బ్రాసమైత్రి యిట్లు పరఁగుఁ గృష్ణ.

రాఘవపాండవీయమున.—

శా. లోకత్రాణరతిన్ దదాదిమమహీలోకప్రవేశోత్కభా
షాశ్లిష్టప్రథమద్వితీయపదగుంజన్మంజుమంజీరగ
ర్జాకల్పామల రామభారతకథాసర్గంబుల న్మించువా
ల్మీకివ్యాసులఁ గొల్చెదన్ దదుభయశ్లేషార్థసంసిద్ధికిన్. 90

భాస్కరరామాయణము, యుద్ధకాండమున.—

క. నా కింకను దిక్కెవ్వరు, శోకాంబుధిఁ గడచుపెట్టు శూరతమై భూ
లోకాధిపసుతు ననిలో, నేక్రియ నిర్జించువాఁడ నెట్టిది వెరవో. 91

క. అకృతాస్త్రుఁడ బాలుఁడఁ గార్ముకవిద్యాప్రౌఢిమై నిరూఢు లయినయా
శకుని జయద్రథ దుర్ముఖ, వికర్ణ కర్ణాదియోధవీరుల కెదురే. 92

అనివున్నది. దీనినే కొందఱు సమలఘుప్రాసమందురు.

ఇందుకు అనంతచ్ఛందంబున (1-49).—

. కీలి రేఫతోఁ గూడియు నూఁదఁబడక, తేలి తెనుఁగునఁ దమయట్టివ్రాలతోన
సమలఘుప్రాస మగు రెక్కలమరఁబట్టి, విఱచెఁ గృష్ణుఁ డసురదిక్కు లద్రువ ననఁగ.

ప. అనియున్నది గనుక జాడ తెలిసికొనునది. 94

## లాటానుప్రాసము.

పెద్దిరాజు నలంకారమున (6-17).—

క. పాటిగఁ జెప్పినశబ్దమె, చాటుగతిన్ సారిడిఁ బల్కుచక్కటి నర్థా
ఘాటోత్కర్షము చేసిన, లాటానుప్రాస మనఁగ లలితం బయ్యెన్. 95

తా. అనుకరణముగా చెప్పినశబ్దమే యర్థము వేఱువేఱుగావుంటే అది లాటానుప్రాసము.

ఇందుకు లక్ష్యము.—

క. రంగలరంగల దానికు, రంగటఁ జేరంగఁ దగునె రంగ నృపతి పా
రంగ యొనరంగ సుగుణత,రంగ జితారిచతురంగ రంగపతి సమా! 96

ప్రబంధరాజమున.—

క. నినుఁ గనుకన్నులు కన్నులు, నినుఁ బేర్కొనుపలుకు పలుకు నీపుణ్యకథల్
వినియెడువీనులు వీనులు, నినుఁ దలఁచుతలంపు తలఁపు నీరజనాభా! 97

మఱియును పెద్దిరాజు నలంకారమున (6-14).—

క. కందర్పదర్పదము లగు,సుందరదరహాసరుచుల సుందరిచందం
[1]బందం బెందును లేదని, వందారూదారు విశ్వవరు నర్చించెన్. 98

1 బందముఁ గూరఁగ శంకర.

భీమనచ్ఛందమున (సంజ్ఞ. 86).—

క. చిత్రస్తాఘుపవిత్రచరిత్ర జితత్రిదశవర ధరిత్రీసుతస
న్మిత్రాంబుజమిత్రగుణా, మత్ర యనుప్రాస మిదిరొ మల్లియరేచా! 99

వ. అనియున్నది గనుక కొందఱు ఇదే ఛేకానుప్రాసమనిన్ని లాటానుప్రాసమనిన్ని గొందఱ అనుప్రాస మనిన్ని వాడుకొందురు గనుక జాడ తెలుసుకొనేది. 100

## శకారప్రాసలక్షణము.

అథర్వణచ్ఛందంబున:—

క. తొలుత శకారమ్ములు తిగ, గలిగి సకార మొకటైన గాక సకార
మ్ములు తిగ శకార మొక్కటి, గలిగిన శప్రాస మండ్రు కంజదళాక్షా! 101

తా. శకారములుమూఁడు ఒకసకారమయినా సకారములు మూఁడు ఒకశవర్ణమయినా ప్రాసము లుంచి పద్యములు చెప్పవచ్చు ననుట.

లక్ష్యము.—

క. వసునగసమధీరుండై, పొసఁగినయానందరంగ భూపతి సభ నిం
పెసఁగినతారలనడుమన్, శశి భాసిలురీతి వెలయు జనులు నుతింపన్. 102

మఱిన్ని, నన్నయభట్టు ఇంద్రవిజయమున.—

క. అసరనిజాక్షికొనుకు, గా సరి యొక్కింతపోలుకతమునఁ గద యా
కౌశ మనంతాహ్వయమునఁ, గేసరి హరినామమునఁ దగెన్ విను మింద్రా! 103

అప్పన్న ఆంధ్రపదప్రయోగమున.—

క. పసలేని పనికిఁ బోయిన, రసభంగము గాక మేలు రానేర్చునె యెం
తసహాయశూరుఁ డైనను, దశ దప్పిన నేమిసేయు దశరథరామా! 104

పరమభాగవతచరిత్రమున.—

క. ఆశీర్వదించి శుకుఁ డుచి, తాసీనుం డగుచు రాజు నంద నునిచి యా
వేశకృపామతి బాప, క్లేశవిషాదాత్ముఁ డగుటఁ గృతనిశ్చయుఁ డై. 105

భాస్కరరామాయణము, యుద్ధకాండమున.—

ఉ. వ్రేసియుఁ జీరియున్ బొడిచి వ్రేచియుఁ గ్రుచ్చియుఁ జించి త్రుంచి చి
ట్టేసియుఁ గూల్చియున్ బగుల నెమ్ములు రాల్చియుఁ గ్రుచ్చి నుగ్గుగాఁ
జేసియుఁ గంఠముల్ దునిమి చిందఱవందఱగుఁ గాఁగ మోదినన్
గీశులు భీతిఁ జెంది దమకించుచు రాఘవుమఱ్ఱు చొచ్చినన్. 106

జానకీనాయకశతకమున:—

మ. కసుమాలం బగుదేహిపుట్టువు(ను)ల నీకష్టంబులం బాపి ది
వ్యశరీరం బొనరింతు వెప్పుడు నిను న్వాక్రుచ్చినన్ యోగిమా
నసగేహంబుల నుండి లోహము సువర్ణచ్ఛాయలం జేయఁగా
రసవాదంబుల నేర్చితొంటె రఘువీరా జానకీనాయకా. 107

వ. ఈరీతిని అనేకకవులు చెప్పినారుగనుక తెలియగలదు. 108

## వికల్పప్రాసము.—

శ్రీధరచ్ఛందమున.—

గీ. [1]సానునాసికతనువర్గహల్లులవి తృతీయలుగ వికల్పప్రాసమై యొలర్చు
ప్రాఙ్నగంబునరవిదోఁచెనగ్నిఁబోలి, ప్రాఙ్ముఖుండయినుతియించె వాగ్మి యనఁగ.

తా. అనునాసికసంయోగమైనయక్షరములు సమాససంధిచేత వికల్పమవును. ప్రాక్ + ముఖము = ప్రాఙ్ముఖము. ఈప్రాఙ్ముఖశబ్దము 'గ్మ' ప్రాసమునకు చెప్పవచ్చును. దిక్ + ముఖము = దిఙ్ముఖము. ఈదిఙ్ముఖశబ్దము, 'గ్మ' ప్రాసమునకు చెప్పవచ్చును. ఉద్యత్ + మోదము = ఉద్యన్మోదము ఈ ఉద్యన్మోదశబ్దము 'ద్మ' ప్రాసమునకు చెప్పవచ్చును.

లక్ష్యము, అనంతచ్ఛందమున:—

[2]క. పద్మాసమాన యగుమన, పద్మావతిఁ జూచి ధరణిపాలకసుతుఁ డు
ద్యన్మోదంబున దనముఖ, పద్మము నలరించె ననుచుఁ బరిజను లలరన్. 110

కావ్యచింతామణియందు.—

గీ. తిగ్మదీధితి వెలిఁగించు దిఙ్ముఖముల, దిఙ్మహీతలవాఘుండు వాగ్మి యనఁగ... 111

వ. అని యివ్విధంబున మహాకవిప్రయోగము లుదాహరణము లున్నవి గనుక సూచనగా వ్రాయడమయినది. 112

## ఇఁక యతిప్రకరణము.

స్వరయతి: భీమనచ్ఛందమున (సంజ్ఞ. 64).—

క. స్వరగణము కకారాద్యక్షరములతో సంధిచేసి కదియించినఁ ద
త్స్వరము కొని చెప్పునవి వ, ల్లరవిందజసదృశ కవిజనాశ్రయకృతులన్. 113

మఱియును.—

క. అఆ ఐ ఔలకు మఱి, ఇఈలు ఋకారసహిత మెఏలకు నా
ఉఊ ల్తమలో నొడఁబడి, ఒఓలకు వళ్లగు న్నయోన్నతచరితా! 114

1 ఈపద్యము అనంతచ్ఛందమున గ్రంథకర్తపద్యముగా ఇచ్చివున్నది. (1–60).
2 ఇది అనంతచ్ఛందమున కనబడదు.

వ. ఈరెండు శ్లోకటొకటికి యతిచెల్లును. ఇది స్వరము లైనఅచ్చులకున్ను వ్యంజన
ము లైనహల్లులకున్ను కూడా నిర్ణయముగనుక తెలియగలది. 115

గీ. అమితధీరత్వమునఁ గనకాద్రిఁగేరి, యుజ్జ్వలాకృతి మాధవు నోహటించి
యెన్నఁ దగువిక్రమమున మృగేంద్రుఁ డెగడి, ప్రబలి తారౌర యానందరంగధీర!

మఱిన్ని, పెద్దిరాజు నలంకారంబున (7-33).—

గీ. అవనిధర్మజుఁ బోలు నిత్యార్యచర్య,నాదిరాజులఁ దొరయు నిత్యైంద్రభూతి
నరుల నిర్జించు [1]భుజశక్తి నతిశయిల్లి, వినుసలాగ్రణి చాళుక్యవిశ్వవిభుఁడు. 117

వ. అనివున్నది గనుక ఈజాడను అన్నిటికీ తెలుసుకొనేది. 118

## గూఢస్వరయతి.

అధర్వణచ్ఛందంబున:—

గీ. అరయ నన్యోన్యశబ్ద పరోక్షములకు, న్యోరుసర్గంబు లగు నుర్వి నుతచరిత్ర
వినుము గూఢస్వరములగు వీనియందు, నచ్చులకు హల్లులకు యతు లమరు నండ్రు.

తా. అన్యోన్య పరోక్ష దాసోఽహ శబ్దములయందు గూఢస్వరములుండుట
చేత నవి యచ్చులకు హల్లులకు యతులుచెల్లును.

లక్ష్యము:—

గీ. ఒనరవైభవవిజితబిడౌజ నీకు, నహితనికరంబు మ్రొక్కి దాసోఽహ మనుచు
నమరఁ గవిరాజవినుత యశోఽబ్ధివగుట, నవ్యకవితాప్రసంగ యానందరంగ.120

మఱియును, నన్నయ లక్షణసారంబున:—

గీ. స్వరముతుద నుండు లుప్తవిసర్గకోత్వ,మైనగూఢస్వరయతి దాసోఽహ మనఁగ
నచ్యుతాశ్రితు లుర్వి నన్యోన్యమిత్రు,లనఁగ నమ్మాధవుండు యశోఽబ్ధియనఁగ.

వ. అని వున్నదిగనుక తక్కిన అన్నింటికిని తెలియగలది. 122

## కాకుస్వరయతి.

[2]అధర్వణచ్ఛందంబున:—

క. కాకుస్వరయతిదగు నితఁ,డే కదలక జలధిఁ బవ్వళించె ననఁగ [3]బు
జ్యాకలితో దీర్ఘముగ నితఁ,డే శవ్వడి రథము గడపె నిమ్ముల ననఁగన్. 123

---

1 బాహుదండాగ్ర్యమునను.

2 ఈపద్యము అనంతచ్ఛందములో అనంతుఁడే చెప్పినట్లున్నది (చూ.1-95)
అప్పకవీయములో అనంతచ్ఛందమునందు అని ఉన్నది. (చూ. 3-94.)

3 ప్రి,శ్నాకలిత (అనంతచ్ఛందములోను, అప్పకవీయములోను ఉన్నది).

తా. చరణము మొదటియక్షరమయినా విశ్రమస్థానాక్షర మైనా స్వరముండఁ జెప్పి యందుకు విశ్రమాక్షరము వల్లువుంచితే అది కాకుస్వరయతిగాఁ జెప్పుట.

లక్ష్యము:—

క. వసుమతి రసికాగ్రణి యై, యొసఁగిన నానందరంగఁడే పోషించు సుధీ
విసరముల నామహాత్ముని, యసమతరఖ్యాతి వింటిరా కవులారా! 124

భారతము, విరాటపర్వమున.—

ఉ. చూచుచుఁ జేరి పోల్చి నడుచుచుం దలయూఁచుచు నిర్విదగ్ధయై
యా చపలాక్షి యక్కుపయి నంగుళముం గదియించి దీనికిఁ
గీచక యింతచేసితి సుఖత్వముఁ బొందుదుగాక యింక న
న్నేచిన నిట్లు కాకుడుగునే యనుచుఁ బెటఁ గొందు చుండఁగన్. 125

భారతము, ఉద్యోగపర్వమున.—

క. నీచెప్పెడిపెద్దలు ద్రోణాచార్యులు మొదలుగాఁగ ననికొల్లనివా
రై [1]చన్న వారలంగొని, యేచక్కంబెట్టువాఁడ నేఁ బాండవులన్. 126

మనుచరిత్రమున:—

ఉ. అక్కట! గంధవాహ! తగవా హరిణాంకునిఁగూడి పాంథులన్, బొక్కఁగఁజేయ...

భాస్కరరామాయణము, అరణ్యకాండమున.—

క. ఓనారీమణి! యీ మెక, మే నిప్పుడు తెచ్చియుంతునే నీ ప్రేమలన్
గానుకగా నని రాముఁడు, చే నమ్ములు విల్లుఁ దాలిచి యొకండె తమిన్. 128

వ. అనియున్నది గనుక ఈజాడను అన్నీ తెలుసుకొనేది.

## ప్లుతయతి.

క. దూరాహ్వానమునందు మ, హారోదనగానసంశయార్థములతుదన్
[2]వారక జనియించిన ప్లుత, [3]మారయ వడిఁ గల్పఁజెల్లు నచ్చులతోడన్. 129

వ. అని భీమనచ్ఛందంబున నున్నది (చూ. సంజ్ఞ. 70) గనుక ప్లుతయతులు నాలుగు విధాలు. అందు ప్రత్యక్షముగా మాట్లాడినట్లు చెప్పుట అహ్వానప్లుతము. శోకరసయుక్తముగాఁ జెప్పుట రోదనప్లుతము. సంశయార్థముగా చెప్పుట సంశయప్లుతము. స్వరసంగతిని గానము చేసినట్లుచెప్పుట గానప్లుతము గానప్లుతము మాత్రము ప్రబంధాదులయందు అపూర్వము గనుక దక్కినమూఁడుప్లుతములకు లక్ష్యములు.

---

1 చేరనివారింగొని. 2 జేరువఁదగనాద్యచ్చుల; జేరువతో-జేరుపఁ దగునాద్యచ్చుల. 3 నారూఢిగఁ బ్లుతమువడి నుహ త్త్వము మీఱుటన్ ; తోరూఢిన్ బ్లుతమువడి యొదుర్కొనినిలుచున్.

## ఆహ్వానప్లుతము.

మల్లికార్జున పండితారాధ్యుల శివతత్త్వసారంబున.—

*క. ఆయతిఁ ద్రిపురాంతకదేవా యనిపిల్చుటయు నధిక మంతయు వినంగా...180

శరణాగతవజ్రపంజరశతకమున.—

*చ. గృహాగతు లేమి సేయు...
ఇహపరసాధనా రఘుపతీ! శరణాగతవజ్రపంజరా. 181

క. ఆనందరంగపతి మో, వానంజూచెదవు దొరకునా నీకు వధూ
టీనవమదనుం డొసఁగుట, యేనాతికొ కాని దానిదే భాగ్యమిలన్. 182

పారిజాతాపహరణమున.—

చ. ...ఇదె చనుదెంచి వత్తునను మీ శతమన్యునితోడ సంయమీ! 183

శృంగారనైషధమున:—

శా. ...ఏలా! నాపయి దక్షిణానిలము పక్షీ సేయు దాక్షిణ్యమున్. 184

ఆముక్తమాల్యదయందు, నాల్గవచరణము.—

క.........గా కాకోదరనగోదయస్థపతంగా! 185
అని యున్నది.

## రోదనప్లుతము.

భాస్కరరామాయణము, అరణ్యకాండమున.—

ఉ. ఏ జనకాత్మజన్ దశరథేశ్వరుకోడల రాముభార్యఁ జుం
డోజనులార! యడ్డపడరో సురలార! సురారి కంచునం,భోజదళాక్షి... 186

కళాపూర్ణోదయమున.—

మ. అకటా! యేమని దూరుదాన మిము నాథా! వేగుజామయ్యె... 187

బ్రహ్మాండపురాణమున.—

సీ. రోషంబునను గావరో మునీశ్వరులార యనిపల్కు వనవీథి నరుగువేళ... 188
అని యున్నది.

## సంశయప్లుతము.

విజయసేనమున.—

ఉ. ...ఉల్లమ నీకు నిట్లు తగునో తగదో పరికించి చూడుమా! 189

భారతము, ఉద్యోగపర్వమున.—

ఉ. ...ఎక్కినపార్థుపైఁ గవిసెనే పసి నాతఁడు గ్రమ్మరింపఁగాన్. 190

---

* కొన్ని ప్రతులలో లేవు.

భాస్కర రామాయణము, యుద్ధకాండమున.—

గీ. అన్న నీవు బుద్ధు లన్నకుఁ జెప్పుచు, నున్నమాట లెల్ల విన్నగోలెఁ
భోగులుచున్నదాన మొగ మొప్పకున్నది, యెత్తెఱంగొ చెప్పవే కుమార! 141

మనుచరిత్రమున.—

శా. ఈపాండిత్యము నీకుఁ దక్క మఱి యెందేఁ గంటిమే కామశా
స్త్రోపాధ్యాయివి నా వచించెదవు... 142

శృంగారనైషధమున.—

ఉ. హింసయ నీకు వేడ్క యగునేని కృపాశ్రయ మైనయీసరో
హంసముఁ జంపనేల కఱవా తరవాత వసుంధరాధిపా, త్రంస... 143

మఱియు, శృంగారనైషధమున.—

చ. ...హరిహయుఁ డేమియయ్యెనో కదా మదనానలతాపవేదనన్. 144

భారతము, ఉద్యోగపర్వమున:—

క. సభ నీకయి రోఁ బలికితి, నిభపురమున మాటపుట్టదే నీవు నను... 145

భాస్కర రామాయణమున.—

ఉ. అరఘువీరుతోడఁ బగ యందుట యల్పమె తద్వధూటి మా
యారుచిఁ దెచ్చి నిల్పఁ దరమా యతఁ డస్త్రము నారిఁ గూర్చినన్
వారిధు లుండునో విపినవర్గము లుండునో... 146

## వృద్ధియతి.

*కావ్యాలంకారచూడామణియందు (7-72).—

క. ఏకైకపదమ్మునకున్, నాకౌకశ్శబ్దమునకు నచ్చులువడిగాఁ
గాక్షౌకారంబులు నిలుపఁ, గైకొనఁజను వృద్ధివళ్లు కవు లాడఁబడుటన్. 147

మఱిన్ని, నన్నయభట్లు లక్షణసారంబున.—

గీ. కృతులలో శబ్దశాస్త్రజ్ఞమతముచేత, వృద్ధియొందును రూఢిగా నెసఁగియుండె
నట్టియెడఁ బ్రకృతివికృతుల ననుసరించి, యుభయమును జెల్లు వళ్లకు శుభచరిత్ర.

తా. ఏకైక, నాకౌక, రసైక, అక్షౌహిణి మొదలయినశబ్దములయందలి అచ్చులకు హల్లులకు రెంటికి యతిచెల్లుననుట.

---

*ఈపద్యము వేదము వేంకటరాయశాస్త్రిగారు సంప్రతించిన కావ్యాలంకారచూడామణిప్రతిలో కొంచెము భిన్నముగా ఉన్నది.

లక్ష్యములు:—

గీ. అనఘ! యానందరంగ లోకైకమిత్ర, యేలమి నీసూక్తి యమృతరసైక మయ్యె
నింద్రుని హసించునట్టి భోగైకపటిమ, నోసరు నినుఁ బొగడుదురు దివౌకులెల్ల.

అధర్వణచ్ఛందమున:—

గీ. హరియె పరమాత్ముఁడును ద్రిలోకైకనాథుఁ, డిందిరాదేవి సకలలోకైకజనని
యున్నక్షరనూనుఁ డయ్యెనక్షౌహిణీశుఁ, డట్లశల్యుఁడు నాథుఁ డక్షౌహిణులకు. 150

విష్ణుపురాణమున:—

క. ఊర్వీశతిలక నాపే, రూర్వశి నొకపనికిఁగా దివౌకులమహిమల్
సర్వంబు విడిచి వచ్చితి, నుర్వర నొకకొంతకాల ముండెదుకొఱకున్. 151

భారతము, విరాటపర్వమున.—

ఉ. ఆకమలాక్షిరూపమహిమాతిశయంబు మనోహరంబు భో
గైకపరాయణుల్ పురుషు లంగజుఁ డప్రతికారచేష్టిత
స్వీకృతలోకుఁ డట్లగుటఁ జేటు పురమ్మునవారి కెమ్మెయిన్
రా కెటులుండు నిట్టియపరాధపుఁబొత్తు మనంగ వచ్చునే? 152

భాస్కరరామాయణము, యుద్ధకాండమున.—

శా. నీకంఠార్పితకాలపాశము శిరోనిర్ఘాతపాతంబు లం
కాకస్సంచయకాళరాత్రి గళబద్ధోదగ్రకాలాహి క
న్యాకారాగతమృత్యు వాజనకకన్యన్ వేగ యొప్పించి లో
కైకత్రాణుని రాముని గనుము నీకీ బుద్ధిగాకుండినన్. 153

*విజయవిలాసమున.—

క. ......ర, సైకము నెమ్మొగము దీనిమృదుమధురోక్తుల్. 154

వ. ఇట్లు అనేకప్రబంధాలలో ఉన్నది గనుక తెలియ దగినది. 155

## నఞ్ సమానయతి.

ఉత్తమగండచ్ఛందంబున.—

క. నసమానసనఞ్సమాసము, లసమమ్ముగ నచ్చుహల్లులన్ యతిగుఁ దా
పసమానసస్రితమానస, రసజలవిహరణవిలోల రాజమరాళా! 156

* వ్రాతప్రతులలో సుభద్రాపరిణయ మని ఉన్నది. విజయవిలాసమునకు అది రెండవపేరు.

తా. అనుపమ, అనంత, అనేక, అనన్వయ, అనవద్య మొదలైన నసమాస నఞ్సమాసశబ్దములయందలియచ్చులకును యతి చెల్లుననుట.

గీ. ఇలఁ గుటుంబప్రతిష్ఠ లనేకములు న్యనంతగుణనిధి యైనయానందరంగఁ
డమరఁ గావించి కాంచె ననంతకీర్తి,నూత్న మా యెన్న నతనియనుపమమహిమ.

భారతము, ఆదిపర్వమున:—

ఉ. ఆశ్రితపోషణంబున ననంతవిలాసమునన్ నిషివిమ
ద్యాశ్రమతత్త్వవిత్తమున... 158

భారతము, కర్ణపర్వమున:—

ఉ. మ్రొగ్గడు వాహనంబులును మోములు ద్రిప్పక పాఱుదంతులున్
సెగ్గితొలంగు పైనికు లనేకులు... 159

వ. అని మఱిన్ని బహుప్రబంధములయందు చెప్పియున్నది గనుక జాడ తెలుసుకోగలది.

భిన్నయతి.

అనంతచ్ఛందమున (1. 123).—

గీ. అటఇకారాంతపదముమీఁదటిదికార, మది యనంగ నవ్వలిభిన్నయతికిఁ జెల్లు
దివిజవిభవంబు శౌరిచేతిది యనంగ, నసురనాశంబు హరిచేతి యది యనంగ. 161

*మఱిన్ని, పెద్దిరాజు అలంకారంబున.—

క. అంచితతిలకము శౌరి ధ,రించె ననఁగ జగణమధ్యరేఫవిరతి యా
వంచితతిలకము హరి ధరి,యించె ననఁగ భిన్నవిరతి నిత్యము వచ్చున్. 162

తా. ధరించె-ధరియించె, వరించె-వరియించె, భరించె-భరియించె, అను నీమొదలైనశబ్దములున్ను; చేతిది-చేతియది, వానిది-వానియది, ఊరిది-ఊరియది, అను నీమొదలయినశబ్దములున్ను మధ్యాక్షరవిరళములగును గనుక అచ్చుకు హల్లుకు యతిచెల్లుననుట.

క. ఆనందరంగనృపతి య,హీనధరాభార[1]మున్ భరించుటచే ని
ష్మానవపతినిన్ సారెక,హీనప్రముఖు లానర స్నుతింతురు ప్రేమన్. 163

అధర్వణచ్ఛందమున.—

క. ...ముంచుకొనుతాలజడికి భ,రించెద గోవర్ధనాద్రి యెులచేఁ గృష్ణా. 164

రాజశేఖరచరిత్రమున.—

ఉ. చొచ్చినఁ బోకు పోకు మనుచు న్నృపకేసరి తేరు డిగ్గి నీ
వెచ్చటి కేఁగినన్ విడుతునే పటుబాణపరంపరాహతిన్

*ఇది అనంతచ్ఛందములో అనంతుఁడు చెప్పినపద్యముగా నున్నది. (చూ 1-122).

1 మూద్ధరించు.

బచ్చడి సేయువాఁడ నని ఫాలనటత్ఫ్రకుటీకరాళుఁడై
యిచ్చ నొకింతయేనియుఁ జలింపక తద్బిలవీధిఁ దూఱఁగన్. 165

హరికథాసారమున.—

క. తెంపరియై మది యింత చ,లింపక ననిలోనఁ దెగియె నెవ్వఁ డతఁడు నై
లింపసభనుండు ననుఁడుఁ బ్ర,దంపడి యార్యులు వచింపఁ దా నిట్లనియెన్. 166

భారతము, ఆరణ్యకాండమున.—

క. వంచనయు మాయయుమదిఁ గ్ర,యించి పరాక్రాంతి నయ్యమేశాస్త్రమునన్
గొంచక నంతకపురి కే,గించితి పౌలోమకాలకేయాసురులన్. 167

వ. అని యిట్లు బహుప్రబంధములయందు నున్నది గనుక జాడ తెలియగలదు. 168

## నిత్యసమాసయతి.

అనంతునిచ్ఛందమున (1. 103).—

గీ. ఏని యనుపదమ్ముతో నాదిపదమూది, సంధి నిత్యయతులు జరుగు రెంట
నెట్టి క్రూరకర్ముఁ డేని సద్గతిఁ జెందు, నిన్ను నాత్మఁ దలఁచె నేని కృష్ణ. 169

మఱియు, ఉత్తమగండచ్ఛందమున.—

క. చను నాపోశన వాత్స్యాయనము లలరసాయనము పరాయణనారా
యణ శుద్ధాంతైకాంతము, లనునిత్యసమాసములను యతు లిరు తెఱఁగుల్. 170

తా. "ఏని" యను తెనుఁగుపదము నిత్యసమాసపదమైనపుడు 'కనెనేని, విని నేని, ఎవ్వఁడేని' యని బహువిధములుగా విస్తరిల్లినది కావున వానియందచ్చునకు హల్లునకు రెంటికి యతిచెల్లును. మఱియు సంస్కృతమున ఆపోశన వాత్యాయన రసాయన పరాయణ నారాయణ శుద్ధాంతైకాంతాది నిత్యసమాసశబ్దముల నచ్చునకు హల్లునకుఁ గూడ చెల్లు ననుట.

క. ఆనందరంగరాయమ,హీనాయకచంద్రుఁ డెన్నఁ డేని దురాశల్
దా నొడువఁడు సుకవుల కనె, నేనియు నాక్షణమె యొసఁగు నెమ్మది తనియన్.

మఱియు, నంది సింగన వామనపురాణమున.—

గీ. సరసచిత్రాన్నములును రసాయనములు,భక్ష్యములు నూరుఁబిండ్లును బాలుజున్ను...

బ్రహ్మాండపురాణమున.—

సీ. అంబుధిశయన నారాయణ విగ్రహ యంబుజనాభ వేదాంతవేద్య... 173

మనుచరిత్రమున —

ఉ. ఇంతలు ... ... రే

కాంతమునందు నున్న జవరాంద్ర నెపంబిడి పల్కరించు... 174

నంది సింగన వామనపురాణమున. —

క. కాంతాలలామ నీ కే, కాంతంబున బల్కరింతు గల్గినకార్యం

బంతయు ముదమలరగ విను, మంతట నీమదికి దెలివి డై యుండు సుమీ! 175

వరాహ(వామన)పురాణమున. —

గీ. ...త త్తరమున నాపోశన మెత్తబోయి, భూసురుం డెత్తె నుత్తరాపోశనంబు.

భారతము, ఆదిపర్వమున. —

గీ. కామభోగములకును నేకాంతగృహము, పాలుపుమీఱిన ధర్మార్థములకు నిదియె

యాస్పదంబును వర్గత్రయానిరుద్ధు, లయినజనుల నెంతయు నొప్పు నప్పురంబు.

వ. అని మఱిన్ని అనేక ప్రబంధముల నున్నదిగనుక జాడ తెలియవది. 178

## దేశ్యయతి.

కావ్యాలంకారచూడామణి (7. 69). —

చ. కఱకరి [1]కల్లడంబు కడు గట్టెడి తెమ్మెర యోలమాస గ్ర

చ్చఱ యొసలా[2]రజాబెఱకులాడడి వీటెడి రజ్జులాడు క్రి

క్కిఱియుట నా దెనుంగునకు నీయుభయంబు యతిప్రకాశమై

మెఱయు గవిత్రయోగముల మేర లెఱింగి రచింప నేర్చినన్. 179

మఱియు నథర్వణచ్ఛందంబున. —

గీ. దేశ్యతెలుగులయం దెలియు నొక్కకచోట, హల్లులోన నచ్చు లణగియుండు

నట్టిచోట రెండు నమరు వళ్లకు జెప్ప, నాదిసుకవివరులయనుమతమున. 180

తా. తెమ్మెర, ఓలమాస, క్రచ్చఱ, అఱడి, వీటెడి, క్రిక్కిఱిసె అనుని మొద లుగాగల దేశ్యతెనుగుశబ్దములయందు హల్లులలో నచ్చులైన స్వరము లిమిడియుం డుటచేత అచ్చుకు హల్లుకు ఆయక్షరమునే యతిగా జెప్పనగు ననుట.

క. దొరలదొర యనగ విని గ్రచ్చఱ విజయానందరంగ హంవీరునియ

బ్బరపునగరివాకిట గ్రిక్కిఱిసి కవుల్ కాచినా రహీనప్రార్థిన్. 181

భారతము, అనుశాసనికపర్వమున. —

క. అతిథి నిను వచ్చి వేడిన, మతి గింకిరి పడక యోలమాసగొనక సన్మతితో...182

---

1 ప్రల్లదంబు. 2 రులుబ్బుఱకులాడెడి.

ముక్కుతిమ్మన వాణీవిలాసమున.—

క. తెలివా తరువాతను గ్రుచ్చిలి నీనాయకుఁడు వత్తుఁ డగు నెట్లంటే
మఱువక విను కలఁగాంచిన, తెఱఁగెల్ల నటంచుఁ దేటతెల్లమి గాఁగన్. 183

భారతము, విరాటపర్వమున.—

క. మాటిమాటి చీఁకటియప్పుడు, నటిమాటి సుభటులు గడంగి యనిసేయంగా
మెఱసి తను మెల్లచోఁ గ్రిక్కిఱిసిన మఱి పొటి నిలిచి రింతను నంతన్. 184

వ. అని మఱిన్ని అనేక ప్రబంధములయం దున్నది గనుక తెలుసుకోగలది. 185

## మకారయతి.

*గోకర్ణచ్ఛందంబున.—

గీ. యరలవశషసహార్ణము లాదిబింద్యుయుతము లై మవర్ణవిశ్రామయుక్తి నలరు
మారుతాత్మజుఁ డరిదిసంయమి యనంగ, మదనజనకుఁడు దితిజసంహారుఁ డనంగ.

మఱిన్ని, గావ్యచింతామణియందు.—

క. సున్న యనంగ మకారము, పన్నగ శషసహలమీఁదఁ బ్రభవించిన యా
సున్న మకారంబునకున్, గొన్నిట మవడియని చెప్పుకొందురు సుకవుల్. 187

తా. యరలవశషసహలకు దాపలసున్నలు కలిగి మకారమునకు యతిగాఁ జెప్ప వచ్చును. ఎటువలెనంటే సంయమి, సంరానము, సంవాసము, సంశయము, సంసారము, సంహరణము ఇవి మొదలయినశబ్దములయందలి దాఁపలసున్నగలయక్షరములు మకారముతో యతిచెప్పవచ్చును.

గీ. మహితభక్తవత్సలత సంయములఁ బ్రోచు, మాధవునివలె విగతసంశయత శ్రితుల
మనుపుచు నరాతిదంతిసింహమయి మించె, మహిమరంగేంద్రుఁడర్థసంసక్తిఁగొనక.

ఆదిమకవి భీమన చాటుధార.—

చ. గరళపుముద్దలోహ మవగాఢమహాశనికోట్లు సమ్మెటల్
హరునిటలాగ్నికొల్మి యురగాధిపుకోరలు పట్టుఁగార్లు ది
క్కరటికిశంబు దాయి లయకారుఁడు కమ్మరి వైరివీరసం
హరణరణాభిరాముఁ డగుమైలమభీమనఖడ్గసృష్టికిన్. 189

*ఈపద్యము అనంతచ్ఛందములో అనంతుఁడు చెప్పినట్లున్నది. (చూ.1-117) అప్పకవీయములో అనంతునిఛందమునందు అని ఉన్నది (చూ. 3-77). సులక్షణసారములో పెద్దిరాట్ ఛందమున అని ఉన్నది.

బ్రహ్మాండపురాణమున.—

క. ఓ సంయమిశేఖర ! సంన్యాసమ్మునకు భవదాశ్రమము లెస్స యనం
గా పెలవి నగవు దెచ్చుక, యాసురవల్లభుని జూచి యతఁ డిట్లనియెన్. 190

నాచనసోముని హరివిలాసమున.—

క. జయమగుటకు నీమది సంశయ మేటికి వినుమనుచు సమంచితకరుణా
లయుఁడగుమునీంద్రుఁ డెంతయుఁ బ్రియమునఁ గమంత్రంబు చెప్పె నృపతికి నెలమిన్.

వ. అని తరచుగాఁ బ్రబంధములలో వ్రాసి ఉన్నది గనుక జాడ తెలుసుకోఁగలది. 192

వికల్పయతి

అనంతచ్ఛందమున.—

గీ. నలినఁగకారవాల్లితరానునాసికాఖ్యఁ, గదిసి తత్పంచమముగా వికల్పవిరతి
గలుగుఁజక్రివల్లీసుదృఙ్నాథుఁడనఁగఁ,గమలనేత్రుండుసకలదిఙ్మహితుఁడనఁగ.

కవిరాక్షసచ్ఛందమున.—

గీ. హయుతవర్గ హల్లువికల్పయతికిఁ జెల్లు, దేవకీనందనుఁడు జగద్ధితుఁ డనంగ
హరికుమారాగ్రజుండు వాగ్ఘరుఁ డనంగ, నవనిఁ దాల్చినయవి కకుబ్భర్త యనఁగ.

తా. వాక్ఛబ్దము, కకుప్ఛబ్దము, దిక్ఛబ్దము, దృక్ఛబ్దము, జగచ్ఛబ్దము యీ మొదలైనశబ్దములు సమాససంధిచేత వికల్పము లగును. గనుక వాటికి యతి చెప్పితే వికల్పయతి అనిపేరు.

గీ. అవని భవదీయవిక్రమోద్ధతికి వెఱచి, దెసలకును బాఱె విద్విషన్నికర మెల్లఁ
గడఁక నీవిక్రమం బవాఙ్మనస గోచరంబుగా నున్న దానందరంగనృపతి. 195

నాచన సోముని ఉత్తరహరివంశమున.—

మ. ఒకనాఁ డిందుధరుండుఁ బార్వతియు లీలోద్యానకేళీసరి
న్నికటానేకవిహారదేశముల దైతేయేంద్రకన్యాప్సరో
నికురుంబంబులు,... .. 196

బేతాళపంచవింశతియందు.—

శా. చోరాగ్రావ్యగజాంకుశంబు నలినీశుంభన్మదేభంబు ది
గ్నారీహారిక్తికదర్పణంబు రజనీకాంతామనోహారి వి
స్తారాంభోధితరంగకారి గిరిజాప్రాణేశభాస్వజ్జటా
శ్రీరమ్యాభరణంబు చంద్రుఁ డుదయించెన్ సుప్రభాభాసియై. 197

మనుచరిత్ర, వంశావళియందు.—

సీ. అరివీరభటమహోద్ధతి నడ్గింపఁ దరమనఁ గదిసి తద్గో)హుః దునిమి .. 198

బ్రహ్మాండపురాణమున.—

మ. అవనీనాథ! తదాహవాంతరమునం దస్మత్కృతాకృష్టశా
ర్ఙ్గవినిర్ముక్తనిశాతసాయకశతాగ్రచ్ఛిన్నమై... 199

వ. అని యిట్లు పెక్కుప్రబంధముల నున్నదిగనుకఁ దెలియునది. 200

బిందుయతి.

కావ్యాలంకారచూడామణియందు.—

గీ. టతపవర్గాక్షరములకు దాపలించి, యొనరనూఁదిన బిందువు లుండెనేని
వరుస నణమలు యతులగు వానికెల్ల, నవనిఁ గొందఱు సుకవులయనుమతమున.

తా. టఠడఢ తథదధ పఫబభ యీపంక్తైదక్షరములకు దాపల నున్నలుంటే ణకారనకారమకారములకు వరుసగా యతులు చెల్లును. ఇదిగాక యేయక్షరము వలప లగిలఁకతో గూడియుఁన్నదో ఆయక్షరములన్ని నకారణకారములకు యతి చెల్లును.

లక్ష్యము.—

గీ. మహిఁ గుబేరునివంటిసంపదలఁ బొదలి, నిఖిలదిక్కులఁ గీర్తిచంద్రిక లవార
ణస్థితి వెలుంగ సుకవితండములఁ బ్రోచి, తార యానందరంగధరాధినాథ. 202

మనుచరిత్రమున.—

శా. శీలంబుల్ గులముల్... ... ...
సాలగ్రామములున్నగాఁ గొనఁడు మాన్యక్షేత్రముల్ పెక్కుచం
డాలం బందు వొకప్పుడుం దఱుఁగ దింటం బాడియుం బంటయున్. 203

విజయవిలాసమున.—

శా. చెండ్లాగుబ్బలు ... ... యీజవ్వనిన్
బెండ్లాడంగలవాఁడు చేసినది సుమ్మీ భాగ్య మూహింపఁగాన్. 204

మనుచరిత్రమున.—

మ. అకలంకౌపధ... ... ...మంచుకొం
డకు రాఁజెల్లునె బుద్ధిజాడ్యజనితోన్మాదు ల్గదా శ్రోత్రియుల్. 205

రుక్మాంగదచరిత్రమున.—

మ. ధరఁ బాలించెఁ బురూరవుల్ సగరునిన్ దైత్రిశంకునిన్ హైహయున్
బురుకుత్సున్ నెరు నంబరీషు శశిబిందున్ రంతి నంగున్ మరు
త్తు రఘూత్తంసు భగీరథున్ బృథు సుహోత్రున్ నాహుషున్ భార్గవున్
భరతక్ష్మాధిపునిన్ డిలీపు గయు మాంధాతన్ శిబిం బోలుచున్. 206

కళాపూర్ణోదయమున.—

ఉ. కావునఁ జంద్రుఁ గింద్రుఁ జిలుకన్ గిలుకన్ బికమున్ గికంబునుం
గావు మటంచు వేఁడకుఁడు నా బ్రదు కీరపుజాతికిన్ బ్రియం
బే వివరింప మీకుఁ బలెఁ బెంచినజాతికి ముద్దుగాక పెన్
బావురుబిల్లికిన్ గలుగునా మొకమోట మొకింత చిక్కపైన్. 207

మల్లన కూర్మపురాణము; మలయమారుతమున.—

క. తలిరాకుఁబోఁడినిడుకన్నెలఁకులఁ గర్ణాగ్ర పాళి నీలాంబురుహం
బల రె నది యొట్టులన దృక్కుల కిది తులగామిఁ జేరి కొలుచువిధమునన్. 208

భారతము, అశ్వమేధపర్వమున(1).—

చ. అనుమతి యింక వేఱె పడయన్ గత మెయ్యది కౌరవేంద్ర నన్
బనుపుము వాజిమేధకరణంబున కెయ్యది సేయువాఁడ నీయనుజులు... 209

వ. అని యున్నది గనుక నీజాడఁ దెలిసి యతులు చెప్పవచ్చును. 210

## ప్రాదియతి.

*కవిరాక్షసచ్ఛందమున.—

గీ. ప్రాదినిత్యసమాసశబ్దములు గాక, పెఱపదంబులపై యచ్చు బెరసినప్పు
డన్నియునుస్వరయతులగు సాంబశివుఁడు, శ్రీశుఁడమరాన్వయాబ్ధిపూర్ణేందుఁడనఁగ.

తా. సాష్టాంగము, సాహంకారము, సాంబశివుఁడు, సాంగోపాంగము, సాటోపము యివిమొదలైనవానియందు అద్యక్షరహల్లుతో అచ్చుకూడి ఉన్నందున హల్లునకైనను, అచ్చునకైనను యతియుండ జెప్పితే ప్రాదియతియగును గనుక రెంటికి లక్ష్యము.

గీ. అమలభక్తితోడ సాష్టాంగముగఁ బూని, సాంబమూర్తి దివ్యచరణములకు
దాసులెల్ల మ్రొక్కుదారి మ్రొక్కిరి నీకుఁ, బ్రబలులైన రిపులు రంగనృపతి! 212

మఱియు, కేతన-కాదంబరియందు.—

గీ. జనవరేణ్యుఁ గాంచి సాష్టాంగ మెఱఁగిన, నావిభుండు వాని లేవనెత్తి
కౌఁగిలించి వానిఁ గనుఁగొని కేయూర, కాభిధాన మొసఁగెఁ [1]గౌతుకమున. 213

నాచనసోముని హరివిలాసమున.—

క. శంబరవైరివిభంజన, సాంబశివా యంధకప్రశాసక గజచ
ర్మాంబరధర యని నీదుపదంబులు పూజించువాఁడు ధన్యుఁడుసుమ్మీ! 214

---

*ప్రతులలో ఇట్లేఉన్నది గాని ఈపద్యము అనంతచ్ఛందములో అనంతుఁడు చెప్పినట్లున్నది (చూ: 1=92). 1 కడుముదమున.

కాశీఖండమున.—

క. అంగీకరించు మనుజుఁడు, సాంగోపాంగాధ్వరక్రియాఫలము వియ
ద్గంగాపులినంబున శివలింగార్చన మాచరింప లెస్సఁగ శౌరీ! 215

మనుచరిత్రమున.—

శా. సాహంకారత శంకరుం డలిగి నేత్రాగ్నిం బయిం బంచినన్
స్వాహాకాముకుఁ డౌట... 216

అధర్వణాచార్యులు.—

గీ. అనవరతమును బూజించి సాంబశివునిఁ
దలఁపఁ దలఁపులు ఫలియించుఁ గలుష మణఁగు.... 217

వ. అని యనేకప్రబంధములయందుఁ జాలా చెప్పియున్నది గనుక సూచనవ్రాసినాను.

## ఆదేశయతి.—

కవిరాక్షసచ్ఛందంబున.—

గీ. ద్వీప నా కాంతరీప ప్రతీపశబ్దములకు నచ్చుహల్లులకు యతులు చెలంగు
నితఁడు పటుశక్తి జాంబవద్వీప మేలి, నాకవాసులచే నుతు లందె ననఁగ. 219

తా. ద్వీప నాక అంతరీప ప్రతీప ఈశబ్దముల హల్లులలో అచ్చు లిమిడి యుండుటచేత రెంటికిని యతులు చెల్లును.

లక్ష్యము.—

గీ. ఎలమి సత్కీర్తి జాంబవద్వీపమునకు, భర్త యగు పొదుపా చేతఁ బ్రణుతులంది
నాకపతివైభవముఁ బూని యమరి తౌర, రసికమందార! యానందరంగధీర! 220

మఱిన్ని, పెద్దిరాజు అలంకారమున (7-65).—

ఉ. ద్వీపులఁ ద్రుంచు విశ్వజగతీపతి యుత్తమశక్తి జాంబవ
ద్వీపమునందు గోవులకు నిమ్ముగఁ జేయుటచేఁ బ్రసన్నయై
గోపతిధేను వవ్విభునకున్ దనవైభవ మిచ్చెఁగాక యే
భూపతు లీవదాన్యగుణబుద్ధిఁ బ్రసిద్ధివహించి రుర్వరన్. 221

మఱిన్ని, అందే.—

క. నీకరవాలము పాలై, నాకంబున కేఁగి రాజి నారాయణ యా
భూకాంతు లెట్టి చనవో, నాకవిటోత్తములఁ దూల నడుతురు లీలన్. 222

భాస్కరరామాయణమున.—

క. నాకులజుఁ డైనరాముఁడు, శ్రీకంఠునివిల్లు విఱిచి సీతను ప్రేమన్
గైకొను రే పని చెప్పఁగ, నాకమునకు నరుగువిధమునన్ రవి గ్రుంకెన్. 223

రంగనాథరామాయణమున.—

ద్వి. నాకీశ మొదలమునన్నాఁడఁ బల్కితివి. 224

వ. అని చాలాదిక్కుల నుదాహరణములున్నవి గనుక సూచన తెలుసుకోఁగలది. 225

ప్రభునామాఖండయతి.

అనంతచ్ఛందంబున (1-120).—

గీ. ఒరుల నన్నప్ప యనుచోట నూఁదఁబడక, ద్వివిధమగుఁ బ్రభునామాంతవిరమణంబు
మహి నయోధ్యకు రాజు రామన యనంగ, నతనిపట్టపుదేవి సీతమ యనంగ. 226

మఱిన్ని, నీలకంఠచ్ఛందంబున.—

క. తెనుఁగున నామాంతరములఁ, గనుపట్టెడి స్వరముఁ జెప్పఁగాఁ దగుహల్లున్
జనువళ్లకు రంగన సింగన యనఁగన్ వరుసతో నుదాహరణంబుల్. 227

తా. రామన, రామయ, సీతక, సీతమ అని యొకరిపేరితో కూడి తేలికగా బలుకఁబడినశబ్దముల యచ్చులకు హల్లులకు యతి చెల్లును.

లక్ష్యము.—

గీ. అవనిలో నలమేలుమంగమకు సాటి, యాదిలక్ష్మి యానందరంగనకు సాటి
విష్ణు నటుగాన నోములు వేయు నోచి, మహిమ నాతనిఁ గన్నలక్ష్మమదె కీర్తి. 228

కాశీఖండమున.—

మ. అనవేమాధిపురాజ్యభారభరణవ్యాపారదక్షుండుఁ బె
ద్దనమంత్రీశుఁడు మామిడన్నసుతుఁ డేతన్మాత్రుఁడే చూడఁగన్. 229

ఎఱ్ఱాప్రగ్గడ హరివంశమున.—

చ. నగినగియేనియున్ విను జనార్దన యెన్నఁడు బొంకు వల్క మ
త్యగణితవిక్రమోరుబలధైర్యసమగ్రుల మట్లుగాక కా
లగతిఁ దొలంగఁద్రోవఁగఁ దలం బగునే యగుగాక నీకు మె
చ్చుగ నిదె ప్రాణ మిచ్చెదమ సుక్కము చావున కొత్త నేమియున్. 230

వ. అని యనేకప్రబంధములయం దున్నది. 231

ఘుష్ యతి.

నన్నయభట్టు-లక్షణసారమున.—

గీ. అచ్చు హల్లును లాపశబ్దాదివర్ణములకుఁ జెప్పిన ఘుష్ యతు లనఁగఁ దనరు
నంబురుహగేహిని మధురాలాప యనఁగ, లక్ష్మి వాగ్జితకోకిలాలాప యనఁగ. 232

తా. అలాపశబ్దమధ్యవర్ణ మగులకారమునందు స్వరముకూడా గలసియుండుట చేత ఆ లకారము యతినచ్చుతావున అచ్చుకు హల్లుకు యతి చెల్లును.

లక్ష్యము.—

క. శ్రీపరిఢవిల్ల సత్యాలాపవిలాసి యగుకృష్ణు నటువలె రంగ
క్ష్మాపతి శ్రీకరసత్యాలాపవిలాసమునఁ బ్రజల లాలన సేయుఁన్. 233

పింగళి సూరన గిరిజాకల్యాణమున.—

క. కోపాటోపంబున ధర్మిణీపాలకచంద్రముఁడు మునిశిఖామణులన్
దీపించిన వారు దుర్యాలాపము లాడుచును బోయి రాసమయమునన్. 234

ఆముక్తమాల్యదయందు.—

ఉ. గోపురకందరాళికడకున్ శశిపుష్కరిణీకణార్ద్రసం
తాపహరానిలంబులు పతాకరణన్మణికింకిణీకలా
లాపములన్ సుఖంబడుగనాటిట జొచ్చి యకొండగాహనా
చాపలకృష్ణరుద్గణముఁ జందుఁడు దోలెడులోనివాకిటన్. 235

[1]ప్రబంధరాజమున.—

సీ. రమ్యతరాదినారాయణవిగ్రహాహారివైణికకలాలాపహృదయ.... 236

నాచన సోముని హరివంశమున.—

గీ. అగ్రజన్మ నాతోమృషాలాప మిప్పు, డాడినందుకు ఫలము జిహ్వాంచలంబుఁ
గత్తరించెద నీసూరకత్తిచేత, ననుచు దగ్గర జేరిన యసురఁ జూచి. 237

వ. అని యచ్చులైనస్వరముల కుండఁజెప్పినది కాన హల్లుకు నిస్సంశయ మని తెలియఁగలది. 238

## శకంధుయతి.

కవిలోకసంజీవనియందు.—

గీ. స్వాంత వేదండ మార్తాండ శబ్దములకు
యతుల నుభయంబు నగు బుధస్వాంతమునకు
నతిసుఖావహుఁ డెపుడు వేదండవరదుఁ
డనఁగ హరి దైత్యతిమిరమార్తాండుఁ డనఁగ. 239

తా. "శుబ్దస్వాంతధ్వాంత" అనేసూత్రాన నిపాతమైనప్పటికిన్ని లింగాభట్టీయమున భిన్నముగా వ్యాఖ్యానము చేసినందువల్లనున్ను, పూర్వమహాకవి ప్రయోగసరణిచేతనున్ను శకంధు, కర్కంధు, కులటా, సీమంత, మనీషా, హలీషా, లాంగలీషా, పతంజలి, సారంగ శబ్దములకు నచ్చు హల్లు ఈరెండుయతులు చెల్లును.

1 ప్రబంధరాజవిజయ వేంకటేశ్వరవిలాసము.

లక్ష్యము.—

గీ. అనఘ! యానందరంగ! మార్తాండతేజ!, యమర విశౌర్యమునకు వేదండవైరి
స్వాంతమున భీతిఁ జెంది మహాగుహాంతరమున దాఁగెను మిగులఁ జిత్రంబుగాను.

భారతము, ఆదిపర్వమున.—

మత్త. దండితాహితవీర సూరినిదాన దానవినోద శ్రీ
దండపార్థ పరాక్రమ ప్రియ ధామదిక్పరిపూరితా
ఖండపాండుయశోనిధీ పరగండభైరవ వైరివే
దండతుండవిదారిఘోరతరాసిభాసినిజాంగుళా! 241

భారతము, భీష్మపర్వమున.—

ఉ. పాండునృపాలనందనుల పావని మున్నుగ నేచి యప్డు భీ
ష్ముండు కడంకమై నడుచుచోటికిఁ జక్కటిగాఁగఁ ద్రోచి యొం
డొండఁ గడంగి సేన తమయుబ్బున కుబ్బగ నన్యసైన్యవే
దండముఖాంగముల్ తృణవితానముగాఁ గొని నిర్వికారులై. 242

భారతము, విరాటపర్వమున.—

ఉ. స్వాంతము బాహుగర్వఘనసంతమసాంధముగాఁగ శంక యొంతయు లేక...

శృంగారనైషధమున —

గీ. అధికరోషకషాయితస్వాంతుఁ డైన, నరపతికి విన్నవించకు నాయనర్థ... 244

భారతము, ద్రోణపర్వమున.—

మ. ధరణీచక్రము దిర్దిరం దిరిగె మార్తాండుండు కుంభీభవ
త్కిరణుండయ్యె దిశావితానమువడంకెన్... 245

సారంగధరచరిత్రమున.—

ఉ....సారంగధరా యనన్ గువలయప్రమదం బగు... 246

బహులాశ్వచరిత్రమున.—

ఉ. ఇందతి మించి పల్కెదు మనీషి వె... 247

వ. అని యీరీతి వారువారు మహాకవులు చెప్పిరి గనుక లెస్సఁగాఁ దెలియఁగలది. 248

## సంయుక్తయతి.

భీమనచ్ఛందమున (సంజ్ఞ. 71).—

క. వెలయఁగ సంయుక్తాక్షరములలో నెద్దాని నైన మునుకొని వడిగా
నిలుపఁగ నగుఁ బాదమ్ములు, నలఘుపరాక్రమదృఢ రేచనా! వినయనిధీ! 249

తా. అక్షరానికి సావత్తు, పావత్తు, మూవత్తు, వలపలగిలుక, క్రారవడి యివి మొదలైనవర్ణము లేవి కూడియుండినా అజాతియక్షరములకు కూడా యతులు చెప్ప వచ్చును.

లక్ష్యము.—

గీ. ప్రకటమతి విజయానందరంగనృపతి,క్షణములోఁ దృణమును మేరుసమముచేయు
క్షణములో మేరువుఁ దృణమ్ముఁగాఁగ జేయుఁ, దనదుచూపులనిదివిచిత్రంబుగాదె.

ఆముక్తమాల్యదయందు.—

గీ. ఆతఁ డఘమర్షణస్నాన మమ్మరుద్ధ్రి,దాంబువుల నాడి మాధ్యాహ్నికంబు దీర్చి
స్నాతయు నలంకృతయు నొతనయను దోడి,కొనుచు వైష్ణవపరిషత్తు కొలువ వరిగి.

భీమన నృసింహపురాణమున.—

క. మానవనాథుఁడు గంగా,స్నానానంతరము సకలదానములు మహా
దీను లగువిప్రకోటికి, సేనాదయతోడ నిచ్చి శివు సేవించెక్. 252

వ. దీనినే కొందఱు తకారయతి యందురు. కడమ సంయుక్తయతులు నిట్లే యని యెఱుంగునది. 253

విభాగయతి.

*కవిరాక్షసచ్ఛందమున.—

గీ. సంఖ్యకును బరిణామసంజ్ఞకుఁ దనర్చు
శబ్దములపై విభాగోక్తిసంఘటించు
నప్పుడు యతులు రెండేసియగు నుపేంద్రుఁ
డిచ్చుచుం డర్థమును మోపెఁడేసి యనఁగ. 254

తా. రెండవది, మూఁడవది, నాలవది యనిపలుకఁబడు సంఖ్యాపరమైనశబ్దము లకున్ను గంపెఁడేసి, మోపెఁడేసి, చేరెఁడేసి, పట్టెఁడేసి యనిపలుకఁబడు ప్రమాణ పరమైనశబ్దములకును అచ్చుహల్లులకు రెంటికిని యతి చెల్లును.

లక్ష్యము.—

గీ. అతులవైభవపటిమ రెండవసురేంద్రుఁ, డీతఁడే యనఁ దగి పెట్టెఁడేసిసొమ్ము
లింపుతో నర్థులకు మోపెఁడేసివలువ, లిచ్చునానందరంగేంద్రు నెన్నవశమె?

భారతమున.—

సీ. ఆయుంబునందు నాలవభాగమొండె మూఁడవభాగమొండెఁ దదర్థమొండె...

*ఈపద్యము అనంతచ్ఛందములో అనంతుఁడు చెప్పిన ట్లున్నది. (1–121).

మనుచరిత్రమున.—

మ. గవిలో... రెం,డవకాండంబున నాత్రియుక్ గనుక డాయక్ వచ్చి కాన్షేయక
ప్రవిభిన్నం బయి యోలిఁ గూలెఁ బవిధారాకీర్ణశైలాకృతిక్. 257

కాశీఖండమున.—

మ. ...రెం,డవకైలాసముఁబోలె నున్నయది బ్రహ్మాండంబుతో రాయుచుక్. 258

*అనంతచ్ఛందమున.—

గీ. కృష్ణుఁడిచ్చె నాలుగేనికోకలు కూర్మి, యింతులకును నాలుగేనిమణులు
శివితోడ దోసెఁడేనిరూకల కడు, నింపెసంగ గంపెఁడేనిసొమ్ము. 259

వ. అని వున్నది గనుక సూచన తెలియ వ్రాసినాను. 260

చక్కటియతి.

నన్నయభట్టు లక్షణసారంబున.—

గీ. పుఫుబుభులకు ముకారంబు పూర్వమునను
గాని పైగాని చెప్పఁ జక్కటియతియగు
ముప్పిఁ గొని కృష్ణుఁ డురమునఁ బొడిచె ననఁగ
బుధుల వినుతులఁ దగె వ్యాసముని యనంగ. 261

తా. పు, ఫు, బు, భు యీనాలుగక్షరములు ముందు గావున్నా వెనుకను
న్నా యతిచెల్లును.

లక్ష్యము.—

గీ. మొనసి యానందరంగభూభుజునికీర్తి, భువనముల నాక్రమించిన మురహరుండుఁ
బురహరుండును దమగీము లరయలేక, నధివసించిరి యతనిచిత్తాబ్జమునను. 262

భాస్కరరామాయణమున.—

మ. అనుచుక్ జేరఁగ వచ్చి లక్ష్మణ వృథాయాసంబు నీకేల వే
చను మెచ్చోటికి నైన నీతరమె దోస్సారంబునక్ బోరఁగా
నను మున్నివ్వెఱుంగు దారయఁగ నానాగాస్త్రపాశంబు లే
పున బంధించినవన్నియుక్ మఱచితే మోహంబునం గల్గునే. 263

శ్రీరంగమాహాత్మ్యమున.—

క. అనుటయు నాగంధర్వుఁడు, మునివర! శ్రీకృష్ణుఁ డఖిలభూతావళియం
దును బాయకుండునేనియుఁ, గనరామి యదేమి యనినఁ గాశ్యపుఁ డనియెక్.

---

*ఈపద్యము అనంతచ్ఛందమున లేదు. అప్పకవీయములో కావ్యచింతామణి
యందు అని ఉన్నది (చూ. 3–220).

హరిశ్చంద్ర ద్విపద:—

భూతేశుఁ డప్పుడు ముష్టిని బొడిచె. 265

వ. అని యిట్లున్నది గనుక తెలియఁదగినది. 266

## సరసయతి.

*గోకర్ణచ్ఛందంబున.—

క. వెలయఁగ వర్గవు శషసలు, గలసిన సరసవడి యుంద్రు కవివరు లెల్లన్
కలికౌవర్గవు తతితోఁ, గలుపందగు వళ్లఁ గట్ల కందర్పనిభా! 267

భీమనచ్ఛందంబున.—

క. అయహాలుచఛజఝశషసలు, నయసన్నుతనణలురేచనాసరసగుణా
శ్రయ! యివి యొండొంటికి ని,శ్చయముగవళ్లయ్యె సర్వశాస్త్రవిధిజ్ఞా! 268

తా. అకారయకారహకారములకున్ను నకారణకారములకున్ను చఛజఝశషస యీ7 అక్షరములకున్ను ఒకటొకటికి యతులుచెప్పితే అది సరసయతి యనఁబడును.

లక్ష్యము.—

గీ. సరసకవిచకోరములకు శశివి నీవె, జగతిలో నెన్న నీశ్వరాంశజుఁడ వీవె
యఖిలజగములఁ బోషించు నాయకుఁడ వీవె, నవ్యకవితాప్రసంగ! ఆనందరంగ!

రాఘవపాండవీయమున.—

సీ. గంభీరవేదిలక్షణలక్షితంబులై... 270

వ. అని యీరీతి సకలకవులు విస్తారముగా చెప్పుటచేతను ఇందుకు పూర్వకవిప్రయోగము వ్రాయవలసినది అక్కరలేదు గనుక తెలియగలది. 271

## అభేదయతి.

జయదేవచ్ఛందంబున.—

గీ. రహిఁగ ళళలకు లడలకుఁ బ్రాసయతులు నొనరుప నవి యభేదప్రాసవిరతు లగును
గళల విలసిల్లు నిండునెల యనంగ, జాడ నేసె రాముఁడు సప్తతాళము లన. 272

తా. లకారళకారములకున్ను లకారడకారములకున్ను ప్రాసములు యతులు చెల్లును. లకారరేఫలకు లకారమునకున్ను దకారడకారములకున్ను యతులు మాత్రము చెల్లును.

లక్ష్యము.—

గీ. రంగనరపాల విష్ణుకళావిలాస, దీనజనపారిజాత పాటించి నిన్ను
డాయువారికి లేము లేదారిఁ గలుగు, సకలసామ్రాజ్యగరిమ పొసంగుఁ గాక. 273

* ఈపద్యము కొన్నిప్రతులయందుఁ గాన్పింపదు.

మఱియు, శ్రీనాథుని సునందనచరిత్రమున.—

సీ. శాశ్వతవిశ్వవిశ్వంభరాచక్ర మీ,రాజకుమారుఁ డేలంగఁ గలఁడు. 274

ధూర్జటివారి శాళహస్తీశ్వరశతకమున.—

శా. నీకుం గాక కవిత్వ మెవ్వరికి నే నీనంచు మీఁద త్తితిఁ
జేకొంటిఁ బిరుదంబుఁ గంకణము మున్నే కట్టితిఁ బట్టితిఁ
లోకు లెచ్చ వ్రతంబు నాతలఁపు తీరన్ ధీరునింగాదు ఛీ
ఛీ కాలంబున రీతితప్పుడు సుమీ శ్రీ కాళహస్తీశ్వరా ! 275

అల్లసాని పెద్దన.—

ఉ. ఏపునఁ గృష్ణరాయజగతీశ్వరుఖడ్గము మింటిమార్గమున్
జూపిన భానుమండలముఁ జొచ్చి హుటాహుటి శత్రు లేగుచో
రేపటిబాపనయ్య పగలింటిమహోగ్రభుజంగమయ్య యో
మాపటిదాసరయ్య మము మన్నన సేయు మటందు రంతయున్. 276

భారతము, ద్రోణపర్వమున.—

క. అభిముఖపరివృత్తము లగు, నిభతురగస్యందనంబు లిలఁ గూలఁగ సం
క్షుభితుం డగు వృషసేనుఁడు, రభసంబున నతని శరములను గడు నొంచెన్. 277

నన్నయభట్టు ఇంద్రవిజయమున.—

చ. ఒకపలువాతఁ గొన్నకిటియుం దలలో నిడుకూర్మభర్త వా
లిక లిరు గన్నసీదరపు టేఁడు పయోధరధారఁ బొట్టఁబెం
చుకులనగాలి యాడు ప్రతి జో డెన లెంచనఁ గూడ దేరి కె
న్నికగ యయాతియొండె ధరణిన్ భరియించి చెలంగు వానికిన్. 278

భాస్కరరామాయణమున.—

క. దానవసుందరు లత్తఱి,జానకి నందలమమీఁద సమ్మద మొదవం
గా నునిచి శారదాభ్రవిలీనత నేపారుచంద్రరేఖయుఁ బోలెన్. 279

రాఘవపాండవీయమున.—

రగడ. లలిత మగులవలీకుడుంగముల లుంగముల... 280

భాస్కరరామాయణమున.—

ఉ. గొబ్బున నానతిమ్ము రఘుకుంజర! నీకరుణాసముద్ధతిన్
డెబ్బదిరెండువెల్లువల దేవరలక్ష్మణు లంకఁ జేర్తునో
గబ్బిగ రావణాసురుని గర్వమడంచి... 281

కేతన కాదంబరియందు.—

శా. డాచే యంకతలంబుఁ జేర్చి నలచేతన్ మాలికన్ దాల్చి... 282

జైమినిభారతమున.—

శా. డిండీరోత్తరవీచులం దరని యుద్రేకించి కూలంకషల్
మందాకీపరిణీయమానవిలసన్మాహాత్మ్యమున్... 283

ఆముక్తమాల్యదయందు.—

చ. ఇలఁగలవస్తుసంతతుల నెల్లను గెల్చెడుమత్స్యజాతపా
టలరుచి యింక నేదె యొకదారికి వచ్చునె?... 284

మఱిన్ని, ఈయభేదయతికి నన్నయభట్టు లక్షణసారంబున.—

క. వపయోరభేద మనియెడు, నెపమునఁ బఫబభలు వాకు నిలిచినయెడలం
దుపమింప వచ్చుఁ గృతులం, దపనిషదుచితార్థసూక్తి యొనరుట వలనన్. 285

తా. పఫబభ యీనాలుగక్షరములకు వకారమునకు యతిచెల్లును.

భారతము, ద్రోణపర్వమున.—

క. తురగము తురగము కరి కరి, నరుఁడు నరుఁడు తేరు తేరు నలిఁ దాఁకినయు
ప్పరుసుఁదన మేమి చెప్పుదుఁ, బోరి మిణుఁగురు లెగసెఁ గైదువులపొడి రాలెన్.

భారతము, ఆదిపర్వమున.—

క. వీరుం డగునరుఁ డేయున, పారశరావళుల నడుమ వారింపంగా
నేరక యే టుడిగి మహాశూరుఁడు రాధేయుఁ డింద్రజునకి ట్లనియెన్. 287

భారతము, ఆదిపర్వమున.—

చ. నుతజలపూరితంబు లగునూతులు నూఱిటికన్న నూన్నత
వ్రత యొకబావి మేలు మఱి బావులు నూఱిటికన్న నొక్కస
త్క్రతు వదిమేలు సత్క్రతుశతంబునకంటె సుతుండు మేలు త
త్సుతశతకంబుకంటె నొకసూనృతవాక్యము మేలు చూడఁగన్. 288

ఎక్కటియతి.

భీమనచ్ఛందమున (సంజ్ఞ 72).—

క. ధర ఙఞ లనునీరెండక్షరములు విన్నయది లేదు శబ్దము మొదలన్
మరవఱల లనెడిరెండక్కరములు తమతమకె చెల్లుఁ గమలాధీశా! 289

అనంతచ్ఛందమున (1-118).—

క. ధర నెక్కటివళ్ళై చను, ఱరమఱవలు వానిలోఁ దొలంగక శాకున్
సరిలా యని విశ్రమవేళ రమాధిప! రెండునుం గలసి వర్తిల్లున్. 290

తా. మకారమునకు నుకారమున్ను, రేఫకు రేఫయున్ను, వకారమునకు వకారమున్ను, లకారమునకు లకారళకారమున్ను దాకు దాయున్ను యతిగా నుండునట్లు చెప్పిన నెక్కటియతి యగును.

వ. వీనికిఁ బ్రయోగములు సముద్రతరంగములవలెఁ బ్రబంధాదులయందుగలవు గనుక ఇటవ్రాయు లేదు. 291

## ఋయతి.

అనంతచ్ఛందంబున (1-87).—

గీ. క్షితి ఋకారరూపస్వరయతులు పరఁగు, ఋగ్యజుస్సామవినుతుండు కృష్ణుఁడనఁగ
వృష్ణికులజుండు కరుణాసమృద్ధుఁ డనఁగ, [1]హేమచేలుండు దేవతాఋషభుఁ డనఁగ.

తా. స్వరములలోని ఋకారమునకు హల్లులతోఁ గూడినఋకార మగువట్టువనుడికిని, ఇకార రూప మైనక్రారవడికిని, రేఫ చెప్పితే అది ఋయతి యగును.

లక్ష్యము.—

క. క్షితి ధనదుమించుకలిమియు, ఋతురాజును మించురూపరేఖావిభవో
న్నతి రంగపతికిఁ జెల్లును, గృతిశతముల కతఁడె కర్త శ్రీకరుఁ డగుటన్. 293

అధర్వణభారతమున.—

శా. తృష్ణాతంతునిబద్ధబుద్ధు లగురాధేయాదులున్ గూడి శ్రీ
కృష్ణుం గేవలమర్త్యుఁగాఁ దలఁచి మర్ధింపంగ నుత్సాహవ
ర్ధిష్ణుం డయ్యె సుయోధనుం డకట! ధాత్రీనాథ! యూహింపుమా
యుష్ణీషంబునఁ గట్టవచ్చునె మదవ్యాఘోగ్రశుండాలమున్. 294

వరాహపురాణమున.—

క. కావున మీరు రచించిన, శ్రీవారాహాంబు మఁచికృతి నాపేరన్
గావింపుఁ డనుచు సుముఖుం, డై వీడెముఁ గప్పురంబు నర్పించుటయున్. 295

మనుచరిత్రమున.—

సీ. ప్రతిఘటించుచిగుళ్లపై నెఱ్ఱవారినచరీతి నున్నవి వీనిమృదుపదములు... 296

వ. అని యిట్లు బహుప్రబంధములయందుఁ జెప్పఁబడి యున్నదిగానఁ దెలియునది. 297

## ప్రాకృతాదేశయతి.

నన్నయభట్టు లక్షణసారంబున.—

గీ. తొలుతఁ బ్రాకృతసూత్రంబువలన జ్ఞాకు,నార్ణ మాదేశముగ వచ్చి యమరుకతనఁ
బ్రాకృతాదేశసరసవిరామ మై తనర్చుఁ గృతుల శుకుండు సుజ్ఞాని యనఁగ. 298

---

1 హేమపీతాంబరుఁడు దేవవృషభుఁ డనఁగ.

అనంతచ్ఛందమున(1-114).—

గీ. యజ్ఞమునకు జన్న మాజ్ఞప్తి కానతి, యాజ్ఞ కాన సంజ్ఞ కరయ సన్న
విన్నపంబు వెండి విజ్ఞాపనమునకు, జ్ఞాకుఁ దద్భవంబు నా ధరిత్రి. 299

తా. జ్ఞాకు దద్భవపదముగా నకారము వచ్చును గనుక నారెంటికి యతి చెప్పితే అది యాదేశయతి యనఁబడును.

లక్ష్యము, వరాహపురాణమున.—

మ. ...జ్ఞానమూర్తి నం,దనమే లాత్మఁ దలంచి దేవరకు విజ్ఞాపింప నేవచ్చితిన్. 300

పావులూరు మల్లన గణితమున.—

ఉ. ...సత్యభారతీ,జ్ఞానులు పద్మగర్భవదనంబులు నాలుగు... 301

ప్రబంధరాజవిజయ వేంకటేశ్వరవిలాసమున.—

సీ. తావకనగజలస్నాతపాపహరాయ నతిమాత్రసాధన జ్ఞాయదాయ... 302

వ. అని వున్నదిగనుక తెలియునది. 303

పోలికయతి.

భీమనచ్ఛందమున (సంజ్ఞ. 73).—

క. పోలున్ పుఫుబుభులకు మూ, పోలికవడి శీలముల్లమున కెన యనఁగా
శీలం బుల్లం బనఁగా, భూలోకం బమరలోకమున కెన యనఁగన్. 304

తా. శీలము, శీలంబు; లోకము, లోకంబు; చిత్తము, చిత్తంబు; కరము, కరంబు; అని రెండువిధములుగా పలుకఁబడిన ముకారము తుదనుండేశబ్దములకు పుఫుబుభులు యతి చెప్పవచ్చును.

లక్ష్యము.—

క. ఆనందరంగనరపతి, భూనుతగుణశాలి లోకమున నతనికి సా
టైనదొర లేఁడు కావునఁ, బూనిక నిఁక రాయపట్టమున కర్హుఁ డగున్. 305

భారతము, శాంతిపర్వమున.—

క. దారుణకల్పాంతమరు, త్ప్రేరితహవ్యవహశిఖలపెల్లిది యన బృం
దారకమునిబృందస్తుతి, ఘోరనఁగా నగ్నిమూర్తములతో నెగసెన్. 306

వ. అని బహుప్రబంధాదుల విస్తరించి చెప్పియుండుటచేత నుదాహరణములు మెండుగ నిట వ్రాయలేదు. 307

అఖండయతి.

భీమనచ్ఛందమున (సంజ్ఞ. 66).—

ఉ. మానుగ విశ్రమాక్షరసమన్వితమై స్వర మాఁదినన్ దదీ
యానుగణాక్షరంబె కొనిరైనను జెప్పఁగవచ్చు నిక్రియన్

భానుసహస్రభాసి వృషభాధిపుఁ డన్నటు లర్థయుక్తమై
పూనినచో నఖండయతి పొల్పగు నాదికవిప్రణీతమై. 308

తా. హల్లుగా నిల్చియున్న విశ్రమాక్షరమందు స్వరము కూడియున్నను నాయక్షరమునే యతిగాఁ జెప్పినట్లైతే అది యఖండయతి యనఁబడును.

లక్ష్యము.—

క. ఆనందరంగనృపతి జనానందత నేయునొక్కనాఁటి సెలవు పా
చ్చానగరున సెలకట్టడ, మానుగ లెక్కింపఁ దుల్య మంపురు పేర్మిన్. 309

భారతము, అశ్వమేధపర్వమున.—

క. నీవును దల్లులు బంధుజనావళి పురజనులు హస్తినాపురమునకున్
రావలయు ధర్మజాని సంభావనయున్ బడయు దెసఁగుఁ బరమసుఖంబుల్. 310

భారతము, ద్రోణపర్వమున.—

ఉ. తేరులరొప్ప మోటువడఁ దేకువ దప్పి పదాతికోటి ను
గ్గై రుధిరమ్ములో మునుఁగఁ గ్రమ్మినయేనుఁగుపిండు వక్షముల్
ఘోరముగాఁగ... 311

భారతము, ఆదిపర్వమున.—

క. నావచనమున నపత్యముఁ, గావించున్ గుంతి నీకుఁ గడు నెయ్యముతో
నీ వడిగినయీయర్థము, సూవె మనంబునను దలఁచుచుండుదు నేనున్. 312

భారతము, ఉద్యోగపర్వమున.—

క. తమతండ్రి భంగి నీకును, సముచితముగ భక్తిఁ జేసి సజ్జనసుత మా
ర్గమునఁ జరింపంగా విమలమతీ నీకొడుకు నట్టు లరయంగ నగున్. 313

అష్టమహిషీకల్యాణమున.—

ద్వి. ఉన్నాఁడు తడవుగా నున్నాఁ డతండు, మన్నాఁడు మమ్ముఁ దెమ్మన్నాఁ డటన్న.
వ. ఋషిపర్యాయమున అచ్చు కద్దని పూర్వకవిప్రయోగముగలదు. 315

రంగనాథరామాయణమున.—

ద్వి. ఎక్కడ గురుఁడని యెఱుఁగ నీకు, నక్కటా! గురుఁడు విశ్వామిత్రుఁ డయ్యె.

అల్లసాని పెద్దన హరికథాసారమున.—

క. శతకోపయతికి ఖలతరు,కుఠారరూపమతికి శఠగురుమతవ్రాత్య—
ర్మనిరతికిఁ జతురాగమ,పఠనాయతనియతికి యజపాధికభృతికిన్. 317

భాస్కరరామాయణమున.—

క. రమణీయరత్నమూలరుచి, నమరెడునది పంక్తికంఠునగరు నృపాలో
త్తమ! ఇది దశయోజనవృ,త్తము వింశతియోజనాయతముమై యొప్పున్. 318

వ. దీనిని గొంద ఱాదేశయతికి నుదాహరణమందురు. అది కాదు, 319

భాస్కరరామాయణమున.—

ఉ. అన్నవు తండ్రియట్ల విను మంతియగా దటుమీఁద రాజ వే
షన్నను లెస్సయౌను మణిమండనముఖ్యము లైనకానుకల్
మున్నుగ సీత నిచ్చి జనలోకపతిన్ గని సంధిసేయు మీ
సన్నపుఁ గార్యము ల్వలదు సంధియె మే లటుగాక తక్కినన్. 320

పారిజాతాపహరణమున.—

చ. వనిత యొకర్తు మున్నొకని గవాక్షతలంబున నిల్చి యుండుటన్
గనుఁగొనఁ బోయి... 321

రాఘవపాండవీయమున.—

గీ. గళితహరికుంజరశతాంగముల ధరిత్రిఁ, గప్పుచు యథానునోరథగతిఁ జరించె
నవనిజారూఢమదవారణక్రియలకు, నిలువలేక పార్థబలయోధులు తొలంగ. 322

వ. అని యిట్లనేక ప్రబంధములయందు విస్తారముగా నుదాహరణయోగ్యముగా లక్షణ
కవులైన మహాత్ములు చెప్పియున్నారు గనుక ఇది జాడయని తెలిసి యతుల నిలు
పునది. 323

## ప్రాదియతులు.

భీమనచ్ఛందమున (సంజ్ఞ. 67).—

క. ప్రపరాపసమనుసుప్రత్యపినిర్దురధిన్యుపాభ్యుదాఙ్నిత్యవప
ర్యుపసర్గవింశతికివళ్లు పరస్వరవర్ణయుక్తి నుభయముఁ జెల్లున్. 324

తా. ప్ర, పర, అప, సం, అను, సు, ప్రతి, అపి, నిః, దుః, అధి, ని, ఉప, అభి, ఉత్, ఆ, ని, అతి, అవ, పరి, అని యిరువదివిధముల యుపసర్గములు కలవు, వీనికి స్వరము లున్నచో నచ్చులకును, హల్లులకును యతిచెల్లుననుట. ఇందొక్కొక్క దానికిఁ బ్రత్యేకముగాఁ బూర్వకవిప్రయోగములు వ్రాయుచున్నాఁడను.

1. 'ప్ర' అను నుపసర్గయందలి యచ్చునకు ఉత్తరహరివంశమున.—

శా. ప్రారంభం బగుశక్తి కుట్మలితహస్తాంభోజ యై యిట్లనున్. 325

హల్లుకు పాండురంగమాహాత్మ్యమున.—

శా. ప్రారంభించిన వేదపాఠములకున్ బ్రత్యూహమై నంచు నో... 326

2. 'పర' అను నుపసర్గయందలి యచ్చునకు శ్రీరంగమాహాత్మ్యమున.—

క. పరమ మిది యొకరహస్యం, బరవిందజ విను మపత్పరాయణు లెందున్
దురితములు పెక్కొనర్చియు, నరుగరు పటుఘోరనారకాఘోగతులన్. 327

పోల్లుకు భారతము, ద్రోణపర్వమున.—

చ. అమరనదీతనూజు సమరావనిఁ గోల్పడి నాదుయోధవ
 ర్గము మఱి యెవ్వరిన్ గొని పరాక్రమదుర్దమపాండుపుత్త్రసై
 న్యములను మార్కొనంగడఁగె నక్కట! కౌరవు లేమి సేసిరో... 628

3. 'అప' అను నుపసర్గయందలి యచ్చునకు భారతము, ఆనుశాసనికపర్వ
 మున.—

క. నాయంగమ్ముల నెల్లన్, బాయక మతిభక్తిఁ బూని పాదతలమునన్
 బాయవు కావునఁ గలుగు న,పాయం బరకాల నీకు నవిలంఘ్యం బై. 329

పోల్లుకు భారతము, ఆదిపర్వమున.—

క. భారతవంశాచార్యుఁడు, భారద్వాజుండు నా కపాయము సేసెన్
 ఘోరాజి నతనినోర్చు న,పారపరాక్రముని బుత్త్రిఁ బడయఁగవలయున్. 330

4. 'సం' అనునుపసర్గయందలియచ్చుకు భారతము,ఆనుశాసనీకపర్వమున.—

చ. అమరఁగ రాజధర్మము సమాశ్రయమై నడపున్ త్రివర్గమున్... 331

పోల్లుకు భారతము, ఆదిపర్వమున.—

క. చల్లని దక్షిణమారుత, మల్లన వీతెంచి తగిలె నాలలనాధ
 మ్మిల్లకుసుమాంగరాగస,ముల్లసితసుగంధి యగుచు మునివరుమీఁదన్. 332

5. 'అను' అను నుపసర్గయందలి యచ్చుకు భారతము, ఆదిపర్వమున.—

క. నయమును ధర్మము గలయ, న్వయమున జనియించినాఁడ వక్కట ధర్మ
 క్రియ లెఱుఁగంగావలయును, భయలోక విరుద్ధమైన పదమేమిటికిన్. 333

పోల్లుకు బ్రహ్మాండపురాణమున.—

సీ. నృపవరాగ్రణి విను మిఁక మీఁదఁ జానకాన్వయమున సారసనాభుఁ డుదయ
 మంది దుష్టాత్ముల నణఁచు... 334

6. 'సు' అను నుపసర్గయందలి యచ్చుకు భారతము, ఆరణ్యపరమున.—

చ. వదనభుజోరుపాదయుగవర్ణచతుష్టయమున్ యుగాదియం
 దొదవ సృజించు ఋగ్యజుషసూక్తులు సామ మథర్వణంబునన్. 335

పోల్లుకు భారతము, ఆరణ్యపర్వమున.—

ఉ. కప్పినయాదురాగ్రహము గర్వము మాంచుకొనంగ నాకు మున్
 జొప్పడియెన్ సుధాసదృశసూక్తులఁ దేర్చితి వీవ యచ్యుతా
 యిప్పుడు... 336

7. 'ప్రతి'అను నుపసర్గయందలి యచ్చుకు భీమన నృసింహపురాణమున.—

సీ. గీ. ఉల్లసిల్లుచు మేలిమి యొప్పునప్పు, డబ్జగర్భునిమ్రోలఁ బ్రత్యక్షమయ్యె. 337

హల్లుకు భారతము, అరణ్యపర్వమున.—

క. దక్షమఖక్షయకర నిట్యలాక్ష జహూతవహనభక్షితానంగ విరూ
పాక్షు మహోక్షధ్వజుఁ బ్రత్యక్షముగాఁ జేసికొనియెఁ దపముల పేర్మిన్. 338

8. 'అపి' అనునుపసర్గయందలి యచ్చుకు పెద్దిరాజు హారికథాసుధా రసమున.—

క. శయధృతఫణివలయ భవాప్యయ విహితవిశుద్ధసంవిదాత్మక మాయా
మయ నానావిధలీలోదయ సదయకటాక్ష శైలతనయాధ్యక్షా. 339

హల్లుకు నాచనసోముని హ(రి)రవిలాసమున.—

క. జయవిజయవినుత జన్యాప్యన్యయ దూరానందరూప భాసుర దత్తా
భయ హరిహయముఖనిర్జర, నయనన్నక్షత్ర యూథ నళినీనాథా! 340

9. 'నిః' అను నుపసర్గయందలి యచ్చుకు రాజశేఖరచరిత్రమున.—

ఉ. సాహసికాగ్రగామి నృపసత్తముఁ డట్లు తదీయఘోరమా
యాహిమికల్ హరింపుచు నిరంకుశవిక్రమకేళిఁ జూప ను
త్సాహముఁ దక్కి యాత్మపురిచక్కటి నొప్పెడు నొక్కకాళికా
గేహముఁ జొచ్చి తద్దనుజకీటము పాటిలుభీతి పెంపునన్. 341

హల్లుకు శ్రీనాథుని నందనచరిత్రమున.—

సీ. రామానుజుండు నిరంతరము పదాఱువేల నూ టెనమండ్రు వెలఁదు లతని... 342

10. 'దుః' అను నుపసర్గయందలి యచ్చుకు శ్రీరంగమాహాత్మ్యమున.—

ఉ. అంత నిరంతరంబును దురంతసమున్నతిమంత మయ్యె హే
మంత ముదారవిస్ఫురితమంజులమౌక్తికజాలఝల్లరీ
కాంతలసత్తుషారకరకాపరిగుంభితభిల్లభీరుసీ
మంతము దుర్దమభ్రమవిమర్దితపద్మవనాంత మెంతయున్. 343

హల్లుకు భీమన హరవిలాసమున.—

క. ఎంతయును దుస్తరంబు దురంతరసంసారవారిరాశి యది వెసన్
గంతుగొను మాసవుం డొకయింత శివస్మరణచేసి యేచిన భక్తిన్. 344

11. 'అధి' అను నుపసర్గయందలి యచ్చుకు.—

సీ. అగ్రజుచేత నధ్యాత్మరామాయణం బొకపరి విన జనులకును గలుగు... 345

హల్లుకు భీమన హరవిలాసమున.—

క. భువిలో మిత్రుం డగువాఁ, డవిరతమును వేఱులేక యాత్మీయమహో
త్సవముఖకృత్యంబుల నధ్యవసాయం బెఱుకపఱుపఁ దగు సంప్రీతిన్. 346

12. 'ని' అను నుపసర్గయందలి యచ్చుకు సునందనోపాఖ్యానమున.—

క. భూతలపతి మదిలోపల, నీతమిఁ బాలించి యస్మాయిన్ విప్రగురు
వ్రాతముల ధనములంతయు, నాతతదుర్మతి హరించి యఱమట నిడియెన్. 347

హల్లుకు సునందనోపాఖ్యానమున.—

గీ. నిఖిలజనములు గనుఁగొన నీబలంబు. 348

13. 'ఉప' అను నుపసర్గయందలి యచ్చుకు జైమినిభారతమున.—

ఉ. అఱ్ఱున వింటినారి బిగియం దగిలించి విరోధిమోముఁ గ
ట్టెఱ్ఱవహించుకన్నుల నిరీక్షణ మొప్పఁగఁ దెచ్చి వేఁటకాఁ
డిఱ్ఱియుఁబోలె నవ్వుచు నుపేంద్రుని ముందటఁబెట్టి వీఁడుగో
గుఱ్ఱపుదొంగ వచ్చె సమకొన్నప్రతిజ్ఞవహించె నావుడున్. 349

హల్లుకు దశకుమారచరిత్రమున.—

ఉ. ఆమగధేశమాళవధరాధిపు లెక్కటిఁబోరి రాజిలోఁ
గాముఁడు శంబరుండు శశిఖండధరుండు గజాసురేంద్రుఁడున్
రాముఁడు రావణుండు సురరాజతనూజుఁడు సింధునాథుఁడున్
భీముఁడు దుస్ససేనుఁడు నుపేంద్రుఁడు కంసుఁడు బోరునాకృతిన్. 350

మఱియు, అల్లసానిపెద్దన.—

గీ. అఖిలపారికాంక్షి శాత్రయపర్ణశా,లోపకంఠమునకు లోకకర్త
చేర నేఁగి యచట వారుపంబును డిగ్గి, యధివసించి యుండునట్టియెడను. 351

14. 'అభి' అను నుపసర్గయందలి యచ్చుకు భాస్కరుఁడు నందనోపా
ఖ్యానమున.—

గీ. ఇప్పు డేనుదలఁచినయభీష్ట మెల్లఁ, జేకుర నొనర్చి నీవు రక్షింపవయ్య. 352

హల్లుకు విజయసేనమున.—

ఉ. అల్లనఁ దొండ మెత్తి శివు నాదలయేటిజలంబుఁ బుచ్చి సం
ఫుల్లతఁ బాదపీఠమున బొంతనయున్న సహస్రనేత్రుపైఁ

జల్లి శివార్చనాకమలసంహతిఁ బ్రోక్షణ సేయునట్లు శో
భిల్లు గజాననుండు మదభీప్సితసిద్ధికరుండు గావుతన్. 353

15. 'ఉత్' అను నుపసర్గయందలి యచ్చునకు మనుచరిత్రమున.—

క. కాంచి తదీయవిచిత్రో,దంచితసౌభాగ్యమహిమ కచ్చెరువడి యా
కాంచనగర్భాన్వయమణి, యించుక దరియంగ నచటి కేఁగెడువేళన్. 354

హల్లుకు భారతము, ఆరణ్యపర్వమున.—

చ. పటువిశిఖంబులం ద్రిదశపాలతనూజుఁడు పంది సేసెఁ దా
నటు పరమేశ్వరుండును రయంబున దానికి మున్నె యేసె నొ
క్కట పడియెన్ హరార్జునుల ఘోరశరంబులు పందిమైఁ గుభృ
త్తటముపయిన్ వడిం బడునుదగ్రమహాశనులట్లు మ్రోయుచున్. 355

16. 'ఆఙ్' అను నుపసర్గయందలి యచ్చునకు అల్లసాని పెద్దన హరికథా
సారమున.—

క. బాలరసాలకిసాలముఁ, గ్రోలుచుఁ బలికెడిపికంబు కో యనఁ జాలా
జాలిపడియాన యలిమధు,రాలాపము లనియె నాదరణమున వినఁగన్. 356

హల్లుకు నాచనసోమన హర(రి)విలాసమున.—

క. మానితిలక! సజ్జనసం,తానమహీరుహ! భవత్సుధాలాపము నా
వీనులకు విందొనర్చెన్, మేనుగఁ గలతాపమణఁచె మృషగాదు సుమీ. 357

17. 'వి' అను నుపసర్గయందలి యచ్చునకు మనుచరిత్రమున.—

మ. అతఁ డావాతపరంపరాపరిమళవ్యాపారలీలన్. 358

హల్లుకు భారతము, సభాపర్వమున.—

క. ఉపగతశుద్ధులు పాపవ్యపగతబుద్ధులు వినీతివంతు లసములన్
సుపరీక్ష నియోగించితె, నిపుణుల నర్థార్జనాదినృపకార్యములన్. 359

18. 'అతి' అను నుపసర్గయందలి యచ్చునకు భారతమున.—

చ. ఇనసమతేజులై ధరణి నెన్న నధర్మపథంబుచక్కఁ ద్రొ
క్కనిభరతాదిరాజుల జగన్నుతవంశమునందుఁ బుట్టి య
త్యనఘచరిత్ర! యిట్లు తగునయ్య! యధర్మము సేయ నీ వెఱుం
గనినృపధర్మము ల్గలవె కౌరవపుంగవ! గౌరవస్థితిన్. 360

వాల్లుకు బ్రహ్మాండపురాణమున.—
మ. సమదేభాళి తలంకి పైపరికినన్ శంకించి భూపాలుఁ డా
లముఁ గన్నన్ గని దాని శూద్రకుఁడు లీలన్ ద్రుంచె నే నప్పు డ
త్యమితోద్యత్ప్రసవార్థి నై కుసుమగంధఘ్రాణలుబ్ధభ్రమ
ద్భ్రమరభ్రాజితపాటలీవిటపమధ్యస్థుండనై చూచితిన్. 361[1]

19. 'అవ' అను నుపసర్గయందలి యచ్చునకు భీమన నృసింహపురాణమున.—
సీ. నరనాథ! యతని దానమ్ములచేత నవాప్తకాములు గానియగ్రజన్మ(లు). 362

వాల్లుకు రంగనాథుఁడు మిత్రవిందాపరిణయమున.—
సీ. వనమాలి గొల్చినజనములం దెన్న నవాప్తకాములు గానివారు లేరు. 363

20. 'పరి' అను నుపసర్గయందలి యచ్చునకు రుక్మాంగదచరిత్రమున.—
ఉ. ఆయెడ దేవహూతిపుత్రు లఖిలావనిభాగము లావరింప నా
రాయణపాదపంకజపరాయణుఁ డంబుజగర్భసూనుఁ డా
మ్నాయవిశారదుండు మునినాయకమౌళివిభూషణంబు ప
ర్యాయపితామహుండు హృదయంబున నంతకుఁ జూడు వేడుకన్. 364

వాల్లుకు ధ్రువచరిత్రమున.—
సీ. రాజులకును విపర్యాసబుద్ధి జనింప నాసీమప్రజకెల్ల హానిగాదె? 365

తా. ఇట్లు ప్రాదియతుల కనేకప్రబంధముల నుదాహరణములు గలవు. గ్రంథవిస్తరభీతిచే నిట సూచనగా వ్రాయఁబడినవి. ఇట యతి ప్రాసలక్షణలక్ష్యప్రకరణంబంతయు విశదంబు గావించినాఁడ. ఇఁక సంధివిభక్తిసమాసగతులవింతలను వృత్తరత్నాకరప్రకరణంబును విస్తరించెద.

## ఆశ్వాసాంతము.

చ. ధృతమహీభార! భారవిసదృక్షవిరాజసమాజసన్నుతా
ద్భుతగుణవార! వారణరిపుప్రతిమానపరాక్రమారిప
ర్వతసుళతార! తారకవరాళనళాసనసన్నిభోజ్జ్వలా
మితభుజసార! సారతరమేరుధరాధరధీర ధీరతా!. 366

పంచ. త్వరాసదృగ్విధీయమానదానతోయశోషితాం
బురాశివర్ధనాతికృత్ప్రభూతకీర్తిమండల
స్ఫురత్సుధామయూఖవైరిభూమిభృచ్ఛిరోల్లస
త్కిరీటరత్నరాజికాంతిదీపితాంఘ్రిపంకజా! 367

మాలిని. విమలజలధికన్యా విస్ఫుటాగారధన్యా
శమితసుజనదైన్యా సర్వరాజన్యమాన్యా
సమధికతరపుణ్యా సత్యభాషానుగుణ్యా
నమదహితశరణ్యా నందశంకాగ్రగణ్యా! 368

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వర కరుణాకటాక్షలబ్ధసాహితీవిభవ ధర్మవెచ్చ కులజలధికుముదమిత్ర శ్రీవత్సగోత్రపవిత్ర వేంకటకృష్ణార్యపుత్త్ర విద్వజ్జన మిత్ర కుకవిజనతాలవిత్రి యార్వేలకమ్మనియోగికులీనలక్షణకవి కస్తురిరంగనామధేయప్రణీతం బైన యానందరంగచ్ఛందం బను లక్షణచూడామణియందుఁ దృతీయాశ్వాసము.

# చతుర్థాశ్వాసము.

శ్రీలలనావాణీరమ
ణీలసితకటాక్షవదనని రేజ సుహృ
జ్జాలసురసాల కీర్తివి
శాలా! ఆనందరంగ! సదయాపాంగా! 1

గీ. అవధరింపుము నీపేర నంకితముగ, సకలలక్షణగ్రంథవిస్తారసార
పటిమ లన్నియు నొకటిగా ఘటనపఱిచి, లక్షణగ్రంథ మొనరింతు రంగనృపతి.

క. వరసాహితి చెప్పినవే, మఱి సంధివిభక్తులును సమాసపువింతల్
పరికింపవలయుఁ గావున, ధర నేనవి కొన్ని తెలిపెదఁ రంగనృపా! 3

వ. సాహిత్యంబు రచియించునెడఁ బ్రాబంధికు లగుమహాకవీంద్రులు తమతమలాక్షణికసామర్థ్యంబు విశదం బగుటకునై యపూర్వంబు లైనసంధిభేదంబులు, నచ్చెరువైనవిభక్తిరీతులు, నరుదైనసమాససంగతులు వివరించియున్నవారు కావున నే నదిపరిశోధించి తత్కాలి సార్వభౌమవిరచితాంధ్రప్రబంధంబులం గలపద్యంబులు లక్ష్యంబులుగాను భవదీయనామధేయాంకితంబు లైనపద్యంబులు లక్షణంబులుగా జతగూర్చి యద్దంబులోన నేనుంగును గనుంగొనిపించినతెఱంగున సుకవులు ప్రయాసంబెఱింగి పొంగఁ గుకవు లసూయచే నంతరంగంబునం గ్రుంగ భవదీయసమగ్రదయావిశేషంబునఁ బురాతనకవినాయకపూర్ణానుగ్రహబలంబున, నుమామహేశ్వరసాంద్రప్రసాదవైభవంబున వివరించెద నాకర్ణింపుము. 4

*అనంతచ్ఛందంబున:—

గీ. సుఱులురులు బొల్లు లగును డెనుంగుసంధి
హేమ మది పదార్వన్నె; నల్లోములతఁడు
బ్రహ్మ; వారిఁ గొల్చియున్నవా ర్పరమమునులు
కోటిలో నొప్పు సతికిఁ గన్గొనలరంగ. 5

*ఈపద్యము అనంతచ్ఛందస్సులో లేదు; కొన్నిప్రతులలో ఇది ఎవరిదో చెప్పలేదు.

తా. పదాఱు+వన్నె=పదార్వన్నె; నలు+మోములు=నల్మోములు; వారు+ పరమమునులు=వార్పరమమునులు ; కను+కొనలు=కన్గొనలు ; పలు+మాఱు=పల్మాఱు. అని యిట్లు నుకార రుకార లుకారము లంతమందుఁగ తెనుఁగుశబ్దములు సమాస సంధిచేత ద్విత్వములుగూడ నగును.

క. తెల్లంబుగను నకారపుఁ, బొల్లులకు న్నచ్చుసంధి పొసఁగుఁ గవులకున్
గొల్లలుగ రంగధరణీవల్లభుఁ డిచ్చు న్నపారవస్తువు లనినన్. 6

తా. నకారపొల్లువెనుక నచ్చులయినయకారాదు లుండిన సంధి పొసఁగును.

లక్ష్యము భారతము, ఆదిపర్వమున:—

మ. అనిలం బాపురిపౌరచిత్తముల కత్యానంద మొందంగనం
దని యన్నేటితరంగలం బెనఁగుచున్ దివ్యద్రుమాకీర్ణనం
దనసందోహము దూరుచున్ వికచకేతక్యాదినానాలతాం
తనవామోదము నొందుచు న్నెగయు నిత్యంబున్ గరం బొప్పమై. 7

మఱియు భారతము, ఆరణ్యపర్వమున.—

చ. వరదుఁడు పార్థుశౌర్యవిభవంబున కాతనిధైర్యశక్తికి
న్నరుదుగ మెచ్చి సన్నిహితుఁ డయ్యె జటామకుటేందురేఖయున్
గరమున శూలమున్ గరళకాలగళంబు బృహద్గజాజినాం
బరముఁ దృతీయలోచనముఁ బన్నగహారము నొప్పుచుండఁగన్. 8

భారతము, ఆదిపర్వమున.—

మత్త. మానితం బగునాతపోమహిమం ద్రిలోకపరాభవం
బేను జేయఁగఁ బూని చేసితి నిట్టి దొక్కప్రతిజ్ఞ మున్
దీని నెట్టులు గ్రమ్మఱింతు మదీయభాషణ మెన్నఁడు
న్నేని మోఘము గాదు దిగ్ధరణీంద్రభాను లెఱుంగఁగాన్. 9

పారిజాతాపహరణమున:—

క. వచ్చినమునిపతి కెదురుగ, వచ్చి నమస్కృతు లొనర్చి వనితయుఁ దాను
న్నొచ్చెంబు లేనిభక్తి వి,యచ్చరరిపుభేది సల్పె నాతిథ్యంబున్. 10

వ. అని యున్నది గనుకఁ దెలియఁదగినది. 11

గీ. పొల్లుతోఁగూడ సంధిగా నచ్చుపొసఁగు, నెలమి నానందరంగరాయేంద్రుతోడ
సహితు లేలొక్కొ యీరీతి నలుకొనర్చి, వనముల వసించుచున్న వారనుచుఁ బలుక.

తా. ఏల+ఒక్కొ=ఏలొక్కొ; అలుక+ఒనర్చి=అలుకొనర్చి. అని పొల్లులైన కకారాద్యక్షరములతో నచ్చులైనస్వరము లిముడ సంధి గూర్పవచ్చును.

లక్ష్యము భారతము, ద్రోణపర్వమున.—

మ. వెఱ వేసంపదఁ గోరి గాండీవగుణావిర్భూతబాణాళికి
క్లైబ్యమై వచ్చుట యిమ్మహీపతి కితం డేలొక్కొ యత్యంతని
ష్ఠురశౌర్యోన్నతి నిన్నుఁ దాఁకఁదలఁపన్ జోద్యంబు వీఁ డగ్గమై
దొరకెం జర్జున! నీమతొంటిసుకృతస్తోమంబు కల్మింజుమీ! 13

భారతము, విరాటపర్వమున.—

క. జన్నములు సేయనెడఁ బ్రాహ్మణ్యంబులు గుడుచుచుండు మధిపతి నిన్నున్
జన్నియవిడిచె రణముతఱి, [1]మిన్నక కినుకుడిగి పొమ్ము మీగృహమునకున్. 14

వ. అని యున్నదిగనుకఁ దెలియునది. 15

గీ. క్రియలతుదిరేఫ పొల్లగుఁ గృతులయందు, మదిఁ దలంతు ర్విపక్షభూమండలేంద్ర
లహరహము భవదీయశౌర్యాతిశయము, శ్రీవజారత రంగధాత్రీతలేంద్ర! 16

తా. ఏతురు, ఒప్పగురు, తునుముదురు, చూతురు, ఖండింతురు అనుని మొదలగు బుకారాంతశబ్దముల రేఫ పొల్లుగాఁగూడ నుండవచ్చును.

లక్ష్యము భారతము, శాంతిపర్వమున.—

మ. పరిహాసంబునఁ దేలి భృత్యులయెడన్ బ్రహ్లాదముం జెందు భూ
వరునాజ్ఞంజన రేఁగి మెచ్చరు పనిన్ వంచింతు రిగ్గాడఁ జొ
త్తురు కౌతూహలవేషభాషణములన్ దుల్యత్వముం జెంది యే
తురు వా రెల్లపదంబు వేఁడుదురు సింతుర్భూమి మాఱొడ్డుచున్. 17

భారతమున:—

క. అప్పురుసునఁ బెనఁగినరిపు, లిప్పుడు భారతరణోర్వి కెర లైరి పలువుర్
కుప్పలు గొనఁబడి రనికిన్, దప్పినవాఁ డొకఁడొకండు ధర నింతంతన్. 18

వ. అని యున్నదిగనుక జాడ తెలియునది. 19

గీ. క్రియ విభక్త్యవ్యయములు సంస్కృతములు గను
దెనుఁగునందుండు శ్రీరంగ ధీవరాయ
భూపచంద్రాయ 'తుభ్యన్నమో' యటంచు
నహితు లేప్రొద్దు మ్రొక్కుచు రసుచుఁ బలుకు. 20

తా. క్రియలుగ నుండునవియు, విభక్తిరూపములుగ నుండునవియు, నవ్యయములుగ నుండునవియు నగుసంస్కృతశబ్దములు తెనుఁగున నొక్కొక్కదిక్కున ననుకరణమునందుఁ బ్రయోగింపవచ్చును.

---

1 మిన్నకుడిగి మగుడిపొమ్ము.

లక్ష్యము భారతము, విరాటపర్వమున.—

ఉ. శ్రీయన గౌరినాఁ బరగు చెల్వలయుల్లము పల్లవింప భ
ద్రాయితమూర్తియై హరిహరం బగు రూపముఁదాల్చి 'విష్ణు రూ
పాయ నమశ్శివాయ' యనిపల్కెడుభక్తజనంబు వైదిక
ధ్యాయిత కిచ్చు మెచ్చుపరతత్త్వము గొల్చెద నిష్టసిద్ధికిన్. 21

శృంగారనైషధమున.—

మ. క్రమతేందీవరషండమండితలసత్కాసారసేవారతిన్
గమికర్షీకృతసైకనివృత్తుఁడనై కంటిన్ విదర్భంబునన్
రమణిన్ బల్లవపాణిఁ బద్మనయనన్ రాకేందుబింబాననన్
సమపీనస్తని నస్తినాస్తివిచికిత్సాహేతు శాతోదరిన్. 22

అముక్తమాల్యదయందు.—

శా. అద్ధావాగ్విబుధం బహోపచనకవ్యాహార'మాహోవచ
స్విద్ధమ్మాః కృతతాంగతఃకలితి శ్రీసూక్తివిద్యాధరం
బిద్ధాద్ధత్య మగాల్లయం హి కథియా మిత్థం వదత్కన్నర
మ్మద్ధిరాగ్రణిగెల్పుటుత్సవమునం దయ్యెన్నభంబంతయున్. 23

రుక్మాంగదచరిత్రమున.—

సీ. అంబుజభవసురేంద్రార్చితచరణాయ మరణదూరాయ నమశ్శివాయ
పద్మాప్తకోటిప్రభాదివ్యదేహాయ మఘహరణాయ నమశ్శివాయ
డమరుత్రిశూలఖడ్గకపాలహస్తాయ మధితరోషాయ నమశ్శివాయ
గగనకల్లోలినికలితోత్తమాంగాయ మౌళిచంద్రాయ నమశ్శివాయ
తే. మధువిరోధిశరాయ నమశ్శివాయ, మౌనిసంసేవితాయ నమశ్శివాయ
మదనదర్పహరాయ నమశ్శివాయ, మంత్రరూపాయ తుభ్యన్నమశ్శివాయ. 24

మఱియును రుక్మాంగదచరిత్రమున,—

సీ. దంభోళిధరసతీ తాంబూలపేటీషు దహనబింబాధరీ స్తనభరేషు... 25

వ. అని తెలియఁదగినది. 26

గీ. ఇల నుకారాంతశబ్దము తెనుఁగులైన, నుత్వము విసర్గలోపమౌ నొనరు పురుష
మేరు శ్రీరంగపతి రఘుదారి నాపు,రూరువలె బాహుబలిమిచే మీఱు ననఁగ. 27

తా. మేరు, ఊరు, రాహు, రఘు, లఘు, ధేను, మను, తను, గురు ఈ మొదలగు నుకారాంతశబ్దములు తెనుఁగు లైనచో మేరువు, ఊరువు, రాహువు, బాహువు, రఘువు, లఘువు, తనువు, ధేనువు, మనువు, వసువు, గురువు అనియు, 'వు'కారము అంతమునలేకనే సంస్కృతశబ్దమువలెను చెప్పవచ్చును.

లక్ష్యము రఘుశబ్దమునకు భారతము, ఆదిపర్వమున.—

మ. రజనీనాథకు లేకభూషణుండ వై రాజర్షి వై ధారుణీ
ప్రజనెల్లన్ బ్రజవోలె ధర్మనియతిన్ బాలింపుచుం దొంటిధ
ర్మజు నాభాగు భగీరథుం దశరథున్ మాంధాతృ రామున్ రఘున్
విజయుం బోలితి సద్గుణంబుల జగద్విఖ్యాతపారిక్షితా! 28

బాహుశబ్దమునకు భారతము, కిరాటపర్వమున.—

గీ. నేలవాలుగుచెఱఁగుల నృపులకొలువు,లందు నేను వర్తించితి నవనినాథ
యగ్గలించి నాయెదురఁ బాహువ్వళింపఁ,గడఁగఁజాలినమల్లులఁ గాననెందు. 29

రాహుశబ్దమునకు భారతము, శల్యపర్వమున.—

క. ఉర్వీచక్రము వడఁకెను, బర్వములేకుండ రాహు భానునిఁ బట్టెన్
పర్వతము లురలె వరలుల్కు, సర్వదిశల నరచె నభము శర్కర గురిసెన్. 30

ఊరుశబ్దమునకు భారతము, కర్ణపర్వమున.—

శా. లీలన్ గేల నమర్చి మత్తగజకేళీసుందరోల్లాస మా
ఖీలత్వం బలరింపఁ ద్రిప్పఁ జదలన్ బృథ్వీస్థలిన్ వైచు ముం
గాలన్ ద్రోచు మొగంబువ్రేయు దిశ లుగ్రస్ఫూర్తి వీక్షించు మో
కాలూరుం బయిఁగ్రమ్మ నెక్కు మెండ నిక్కుం ద్రొక్కు లేచున్ నగున్. 31

మేరుశబ్దమునకు పాండురంగమాహాత్మ్యమున.—

శా. మీఁదన్ దారధరాధరంబుగల యామేరు న్నగంజాలి త
త్పాదప్రస్తుండరుచిన్ దలిర్చుఖగయూధస్వామి హేమప్రభా
ప్రాదుర్భావశుభప్రదుండు మనుచున్ రామానుజామాత్య శ్రీ
వేదాద్రీశు విదూరిమందిరు జగద్విఖ్యాతచారిత్రునిన్. 32

వ. అని యీరీతి నున్న దిగనుకఁ దెలియునది. 33

గీ. పరగునభిలాషశబ్దము భ్రమపదంబు, నొనరు స్త్రీలింగరీతి నొక్కొక్కచోట
భ్రమను సుందరు లానందరంగపతికి, వలచి రభిలాష యిట్టిదో వారి కనఁగ. 34

తా. భ్రమశబ్దము, అభిలాషశబ్దము అకారాంతములు గనుక నవి తేనుఁగులైనపుడు భ్రమము, అభిలాషము అని యుండవలెను. అట్లుగాక భ్రమ, యభిలాష అని స్త్రీలింగశబ్దములవలెఁ జెప్పవచ్చును.

భారతము, అనుశాసనీకపర్వమున.—

క. భ్రమచే నద్దేవుని జిత్తమునం దిడి శరణుశరణు దయఁగావుము న
న్నమి తైశ్వర్య... 35

వ. అని యున్నదిగానఁ దెలియునది. 36

గీ. హంస లన హంసము లనంగ నమరుఁ గృతుల, నిరుదెఱంగుల రంగనరేంద్రు కీర్తి
హంసమును గాంచి ధరఁ గల్గుహంసలెల్ల, మించ వెలవెలఁ బాఱెనటంచు బలుక.

తా. హంసయనియు, హంసమనియుఁ జెప్పవచ్చును.

లక్ష్యము భారతము, కర్ణపర్వమున.—

సీ. అనుటయుఁ గాక మిట్లను హంసములతోడ గతులు నూటొక్కటి గలవుగాన. 38

భారతము, ఆరణ్యపర్వమున.—

క. దమయంతికి నలునకు సంగమకారణదూత లైనకలహంస మనో
జ్ఞమనుష్యవాక్యముల నాదమయంతికి హర్ష మొదవఁ జా నిట్లనియెన్. 39

భారతము, కర్ణపర్వమున.—

క. బలశాలి రైనహంసముఁ, బిలిచిలిపురుడించి సాఱ బేలతనమునన్
గలవే! యింతకుమును హంసలతోఁ బురుడించువాయసంబులు జగతిన్. 40

వ. అని యున్నదిగనుకఁ దెలియునది.

గీ. కృతుల స్త్రీలింగములవలెఁ జరిప చరిత్ర, బరగు నానందరంగభూపాలుచరిత
వినవినఁగఁ జెవులకు బాలవేడ్కపుట్టె, మాధవచరిత్ర యాలించు మాడ్కి ననఁగ.

తా. చరిత, చరితము, చరిత్ర, చరిత్రము అని రెండువిధములుగను చెప్ప
వచ్చును.

భారతము, ఆదిపర్వమున.—

గీ. ధరణిప్రజఁ గరంబు దయతోడ సర్వధర్మాభిరక్షఁ బెంచి యమలచరిత
నేలి రాజ్యవిభవ మిదిరేల నని తపశ్చరణ మునికి వనికిఁ జనియె ననఘ! 42

భారతము, ఉద్యోగపర్వమున.—

గీ. హితముఁ గర్తవ్య మెఱిఁగించి తీవు నాకు, ధర్మపుత్త్రుచరిత విదితంబు నీకు
నట్లుగావున వివరింపు మఖిలకార్య, జాతమును జిత్తతాపోపశమము గాఁగ! 43

చరిత్రకు భారతము, ఆదిపర్వమున.—

చ. హిమకరుఁ దొట్టి పూరుభరతేశకురుప్రభుపాండుభూపతుల్
క్రమమున వంశకర్త లనఁగా మహి నొప్పుచు నస్మదీయవం
శమునఁ బ్రసిద్ధులై యమలసద్గుణశోభితు లైనపాండవో
త్తములచరిత్ర నాకు సతతంబు వినంగ వభీష్ట మెంతయున్. 44

వ. అని యున్నదిగనుకఁ జరిత చరిత్ర అను రెంటికిని లక్ష్యములు వ్రాసినాఁడను. చరి
తము, చరిత్రము వాడుకలోనివి గనుక వ్రాయలేదు. 45

గీ. భువిఁ దకారాంతశబ్దముల్ పురుషపరము, లైన నూఁదుచుఁ దేఁజుచు నలరుఁగ్రతుల
నమరుఁ గైటభజిత్తువలె యశముఁ గాంచు, శ్రీనజారతరంగధాత్రీశుఁ డనఁగ. 46

తా. కైటభజిత్తు, యుధాజిత్తు, పరీక్షిత్తు, ఇంద్రజిత్తు, సత్రాజిత్తు లివి మొదలగుపురుషవాచ్యశబ్దములు తెనుఁగున నొక్కొక్కదిక్కునఁ దేలికగాఁ గైటభజిత్తు, ఇంద్రజిత్తు, సత్రాజిత్తు, యుధాజిత్తు అనియుఁ జెప్పవచ్చును.

భారతము, ఆదిపర్వమున.—

చ. అనవరతాన్నదానయజనాభిరతుల్ భరతాన్వవాయవ
ర్ధను సకలప్రజాహితవిధాను ధనంజయసన్నిభుం భువ
జ్జనకుఁ బరీక్షితుం బటుభుజంగుఁ డసహ్యవిషోగ్రధూమకే
తనహుతిఁ జేసి చేసె నతిదాంతుఁ గృతాంతనికేతనాతిథిన్. 47

వ. అని యున్నదిగనుక జాడ తెలియునది. 48

గీ. కలిగి యనుచోట నై యని పలుకవచ్చు,నం డ్రు శ్రీసువ్వాబారతానందరంగ
రాయమణి గంధసింధురరాజముఖ్య,చిరతరవిభూతి యై ప్రకాశించు ననఁగ. 49

తా. 'కలిగి' యనుశబ్దము నిలుపఁదగినచోట 'ఐ' యనుశబ్దము నుంచినయెడల నాయర్థమునే యిచ్చును.

లక్ష్యము భారతము, విరాటపర్వమున.—

క. అరుణాశ్వంబులఁ బూన్చిన, యరదంబున వీఁడె సితుఁడ లగుచేతులు బం
ధురకంధరంబు వెడలుపు,టురమును నై ద్రోణుఁ డొప్పె నుత్తర కంటే. 50

భారతము, ద్రోణపర్వమున.—

సీ. తెల్లనిగొడుగు నై తేజరిల్లుచు నున్న యుల్లవాఁడే పాండవాగ్రజుండు... 51

భారతము, శాంతిపర్వమున.—

సీ. అర్థి విశ్వావసుఁ డాదిగాఁగలుగుగంధర్వులు హృద్యనాదన మొనర్ప
నప్సరోనికురుంబ మాటలుపాటలు నై వినోదింపంగ నమరగణము... 52

అని యున్నది.

గీ. పంచమివిభక్తిని నికారవర్ణ మొకటి, లోపముగఁ జెప్పవచ్చు నాల్లోకములను
గీర్తులను నించి మించి శ్రీకృష్ణుకంటె, నసము గనిరంగభూపాలుఁ డెసఁగె ననఁగ.

తా. కృష్ణుకంటె, కృష్ణునికంటె; రాముకంటె, రామునికంటె; అని పంచమీవిభక్తి రెండువిధములఁ జెప్పవచ్చును.

లక్ష్యము భారతము, విరాటపర్వమున.—

సీ. రాత్రిమైఁ దఁకి క్రూరతఁ బోరి సుగఁటిమి వాసినయంగారపర్ణుకంటె
ఘోషయాత్రావిధిఁ గురురాజు చెఱఁబట్టి మాన మేఁదినచిత్రసేనుకంటె

ఖాండవోద్యానంబుఁ గాన నేరక సిగ్గుపడి చన్న నిర్జరప్రభునికంటెఁ
క్రీడాకిరాతుఁడై క్రోడంబునకుఁ గాసి పెనఁగి చిక్కిన త్రిలోచనునికంటె. 54

వ. అని యున్నదిగనుకఁ దెలియునది. 55

గీ. ప్రథమలు విశేషణములుగాఁ బలుకవచ్చు
షష్ఠికి రమాధవుఁడు రంగశౌరియొక్కఁడె
పాటి యగు శ్రీయుతుఁడు రంగశౌరి కనఁగ
ఘనుఁడు తిరువేంగళేంద్రనందనున కనఁగ. 56

తా. షష్ఠీవిభక్తికి విశేషణములైనశబ్దములు ప్రథమావిభక్తులుగఁ గూడఁ జెప్పవచ్చును.

లక్ష్యము భారతము, భీష్మపర్వమున.—

క. అపరాహ్ణసమయమున ని, ట్లుపమాతీతాతిఘోరయుద్ధం బయ్యెన్
విపులభుజబలుఁడు భీమున, కపరిమితబలుండు కౌరవాధీశునకున్. 57

వ. అనియున్నదిగాన జాడ తెలియునది. 58

గీ. వెలయు మూర్ఖధూర్తవృద్ధనీచపదాళి, కొనరు దుత్వమైన సుత్వమైన
క్షోణి రంగనృపతి సుగుణవృద్ధుఁడై యొప్పు, సకలరాజవర్యసభల ననఁగ. 59

తా. ధూర్తు, ధూర్తుఁడు; మూర్ఖు, మూర్ఖుఁడు; నీచు, నీచుఁడు; వృద్ధు, వృద్ధుఁడు; అని యీ నాలుగుశబ్దములు రెండువిధములుగఁ బ్రయోగింపవచ్చును.

లక్ష్యము భారతము, ఉద్యోగపర్వమున.—

ఉ. చొచ్చినచోన చొచ్చి తెగఁజూచెద నంచుఁ గడంగుఁ గాని నన్
మెచ్చఁడు బాహుగర్వమున నీచు సుయోధనుఁ డట్టివానితో
నొచ్చెము లేక కూడి మన నూల్కొనియుండఁగ రాదు నాకు వి
వ్వచ్చుఁడు రాచవారుఁ గురువర్గము చావున కోర్వకుండుటన్. 60

భారతము, ఆరణ్యపర్వమున.—

క. అలయికయుఁ దలపడఁకు వ్యాకులు జనియింపుటయు నరలు గలుగుటయును వృ
ద్ధులలక్షణమే జ్ఞానము, కలిగెనియును బాలుఁడైనఁ గడువృద్ధరయున్. 61

వ. అని యున్నదిగనుక జాడ తెలియునది. 62

గీ. పరఁగ దిర్యక్కులిలశ్రేష్ఠపదము లైనఁ, బురుషవాచకములుగాను బూన్పవచ్చు
చక్కనితురంగరాజుపై నెక్కి వెడలె, స్వారి యానందరంగభూజాని యనఁగ. 63

తా. తిర్యక్పదములైనశబ్దములు శ్రేష్ఠవాచకములైనపుడు పన్నగేంద్రము, పన్నగేంద్రుఁడు; మృగరాజము, మృగరాజు; పతగశ్రేష్ఠము, పతగశ్రేష్ఠుఁడు;

అశ్వోత్థము, అశ్వోత్థుఁడు; గజేంద్రము, గజేంద్రుఁడు; అనియు నిదియుఁ గాక ఉరగము, ఉరగుఁడు; సముద్రము, సముద్రుఁడు; ఘనము, ఘనుఁడు; అనియుఁ జెప్పవచ్చును.

లక్ష్యము భారతము, సౌప్తికపర్వమున.—

ఉ. అగ్గురునందనుండు హరిణావళిఁ గాంచి కుశస్త్రటంబు వే
డిగ్గుమృగేంద్రచాపువఁ గడిందిమగంటిమి యుల్లసిల్లఁగా... 64

భారతము, ఆదిపర్వమున.—

మ. వివిధోత్తుంగతరంగఘట్టనచల ద్వేలావనైలావలీ
లవలీలుంగలవంగసంగతలతాలాస్యంబు వీక్షించుచున్
ధవళాక్షుల్ చని కాంచి రంత నెదుటన్ దత్తీరదేశంబునం
దవదాతాంబుజఫేనపుంజనిభు నయ్యశ్వోత్థముం దవ్వులన్. 65

భారతము, ఆరణ్యపర్వమున.—

క. గిరిశృంగతుంగవిగ్రహుఁ, డురుతరసత్త్వుండు విహంగమోత్తముఁ డపుడా
కహ్రూరుఁ డొయ్యన నయ్యెడకున్... 66

భారతము, ఆదిపర్వమున.—

చ. అరిదితపోవిభూతి నమరాయలఁ బాధలు వొందకుండఁ దా
నురగుల నెల్లఁ గాచినమహోరగనాయకుఁ డానమత్సురా
సురమకుటాగ్రరత్నరుచిశోభితపాదున కద్రినందనే
శ్వరునకు భూషితంబయినవాసుకి మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్. 67

భారతము, ఆరణ్యపర్వమున.—

క. మృగయార్థ మరిగి హిమవన్నగభూములయందుఁ బవననందనుఁ డొకప
న్నగుచేతఁ జిక్కువడి యిమ్ముగ ధర్మజుచేతఁ దాను మోచితుఁ డయ్యెన్. 68

వ. అని యీతీరున విస్తారముగా నున్నదిగనుకఁ దెలిసికొనఁదగినది. 69

గీ. పడెఁ బఱచెఁ బట్టెఁ బాటను నుడువు మెకటు,సంస్కృతంబునఁజెల్లును శత్రువులను
భంగపడఁజేసి యానందరంగనృపతి, ధీజనులకష్టపాటెల్లఁ దీర్చు ననఁగ. 70

తా. పడె, పఱచె, పట్టె, పాటు ఈనాల్గుశబ్దములు సంస్కృతపదములు కొన్నిటియందుఁ జేరియుండవచ్చును. సుఖపడె, సుఖపఱచె, సుఖపెట్టె; దుఃఖపడె, దుఃఖపాటు, దుఃఖపెట్టె, దుఃఖపఱచె; సంకటపడె, సంకటపఱచె, సంకటపెట్టె; భంగపడె, భంగపెట్టె, భంగపఱచె; అని యిటువంటిశబ్దములమీఁద నొకసమాసమువలె నుండవచ్చును.

లక్ష్యము.—

ఉ. దానవుచేతఁ గష్టపడి దైన్యము నొందుట కోర్వలేక నీ
దైనపదాంబుజంబుల భయంబు బనివేఁడితి... 71

భారతము, ఉద్యోగపర్వమున.—

గీ. తండ్రిలేని ప్రజలు తల్లిని బాసి పెద్దయును గాల మవ్విధమునఁబడఁతి
భంగపాటు దుఃఖపాటును సంకటపాటుఁ గలిగె విరటు పాలఁ బడప. 72

పాండురంగమాహాత్మ్యమున.—

సీ. దరిఁద్రొక్కియున్న యాతలిదండ్రులనుజాలఁబడుచచ్చె సంతోషపఱచచ్చెతి....

భారతము, ఆదిపర్వమున.—

చ. తిరుగుచుఁ బుట్టలం బొదలఁ ద్రిమ్మరుపాముల రోసిరోసి ని
ష్ఠురభుజదీర్ఘదండమునఁ డొల్లఁగవ్రేయుచు వచ్చి వచ్చి య
య్యెర నొకడుండుభం బనునహిం గని వ్రేయఁగ దండమెత్తుఁడున్
హరిహరి యంచు డుండుభమహాహి భయంపడి చేరి భార్గవున్. 74

వ. ఈరీతి నున్నదికనుక జూడ తెలుసుకొనఁ దగినది. 75

గీ. ఆంధ్రభాషను నాలుగైదక్షరముల, పైని సంస్కృతపదముఁ బూన్పఁగను జెల్లు
మగువ లానందరంగేంద్రుతో గరుమోవి, యమృతమును గ్రోలనాసింతురనుచుఁబలుక.

తా. తెనుఁగున నైదాఱక్షరములకు విశేషణమును నవతల సంస్కృతశబ్దము
విశేష్యముగను చెప్పవచ్చును.

భారతము, కర్ణపర్వమున.—

సీ. గీ. అవలికారవాధీశులఁ గవసి కడిమిఁ
బొదవుటయు నన్నికరముల భూరిరయము
మెఱయ నందఱఁ దెగటార్చి తఱుము నతనిఁ
దాఁకె వేయు మున్నూఱుదంతావళములు. 77

గీ. ఇంద్రునకు రుద్రుఁ డత్తఱి నిట్టులనియె, నసఘ యిరువదివేయుదివ్యాబ్దములు మ
హాతపం బొనరించెను నసుర వాని, కొసఁగె పద్మజుఁ డధికమహోగ్రబలము. 78

ఆముక్తమాల్యదయందు.—

మ. పునుగుందావినవోదనంబు మిరియంపుంబొళ్లతోఁ జట్టిచు
య్యనునాదారనికూరగుంపు మొకుమం దైరేయొర్చ్చినావం జిగు
రొక్కనుపచ్చళ్లును బాయసాన్నములు నూరుంగాయలుం జేచురు
క్కను నేయుం జిఱుబాలవెల్లువుగ నాహారంబిడుం జీతునన్. 79

మనుచరిత్ర.—

సీ. కటికిచీఁకటితిండికరముల గిలిగింత సెవ్వాఁడు తొగకన్నె నవ్వఁ జెనకు,... 80

వ. అనియున్నదిగనుక జాడ తెలియునది. 81

గీ. అగును స్త్రీలింగశబ్దంబు హ్రస్వముగ స,మాసమధ్యంబునను రంగమనుజవిభుని
కీర్తి హారజటాజూటసంకీర్ణదివ్య,గంగజలముల మితి మీఱు గరిమ ననఁగ. 82

తా. గంగాజలము, గంగజలము; తమసాతీరము,తమసతీరము; రాకాచంద్రుఁడు, రాకచంద్రుఁడు, నదీసుతుఁడు, నదిసుతుఁడు అని యీరీతి స్త్రీలింగశబ్దములు ఆకారాంత, ఇకారాంతశబ్దములవలె నుండనచ్చును.

లక్ష్యము, భారతమున, ఆదిపర్వమున.—

చ. జలరుహనాభ రమ్యగిరిసానువనంబుల వేఁట లాడుచుఁ
సలుపుద మీనిదాఘదివసంబుల నీవును నేను [1]నెమ్మదిఁ
నలినరజస్సుగంధియమునా ప్రాదతుంగతరంగసంగతా
నిలశిశిరస్థలాంతరవి నిర్మిత నిర్మలహార్మ్యరేఖలఁ. 83

రాఘవపాండవీయమున.—

క. నెలకొనియె వేఁటతమి న్బబ్బలియుఁడు శిశిరనగరుచిరపరిసరమహీమం
గలతమసతీరసికతా,విలసనములు డెందమునకు వింపొనరింపఁ. 84

శృంగారనైషధమున.—

ఉ. రాకసుధాంశుమండలమురాకకు మాఱుమొగంబు వెట్టుచో
దీకొనివచ్చు దండధరదిక్పవమాన మదక్షిణంబగుఁ... 85

వ. అనియున్నదిగనుక జాడ తెలిసికొనునది. 86

## వృత్తరత్నాకరప్రకరణము.

క. క్షితివృత్తనియమములసం,గతి విద్వజ్జనము లెన్న గణబద్ధములై
ధృతివెలయఁ జెప్పెద వజ్రా,రతవిజయానందరంగరాయబిడౌజా! 87

గీ. ధరను బ్రస్తార మనఁగ నధ్వం బనంగ, నష్టమన సంఖ్యయనఁగ నుద్దిష్ట మనఁగ
విను లగక్రియ యన నాఱువిధములుగను, ప్రత్యయములొప్పు నానందరంగశౌరి.

తా. ప్రస్తారప్రత్యయము, అధ్వప్రత్యయము, నష్టప్రత్యయము, సంఖ్యాప్రత్యయము, ఉద్దిష్టప్రత్యయము, లగక్రియాప్రత్యయము, అని యాఱువిధములప్రత్యయము లొప్పును. అందుఁ

1 సున్నిష, న్నలిన.

## ప్రస్తార ప్రత్యయము.

గీ. వరుస సర్వగురువు లుంచి గురువుక్రింద, లఘువు నవతలఁ బైబండిలాగు వ్రాసి
దాపటను గురు లుంచఁ బ్రస్తార మయ్యె, ననఘ! యానందరంగరాయాగ్రగణ్య.

తా. ఎన్నవఛందము ప్రస్తరింపవలె నన్న నన్ని గురువులువరుసఁగవ్రాసియందు తొలిగురువుక్రింద లఘువును నావలఁ బైబంతి యెట్లున్నదో యామేరకు వ్రాసిదాపట గురువు వ్రాసినఁ బ్రస్తారమగును. ఇట్లు సర్వలఘువు లగువఱకు వ్రాయునది.

## అధ్వప్రత్యయము.

గీ. అమర నుక్తాది యిన్నిఛందములవఱకు
నెన్నివృత్తంబు లెంచఁగింపు మన్న దాని
లెక్క రెట్టించి యందులో రెండు త్రోయఁ
దక్కునది యధ్వముగురంగధారుణీంద్ర! 90

తా. మొదటిఛందస్సు మొదలుకొని యిన్నిఛందస్సులవఱకు నెన్నివృత్తము లని యడిగినచో నడిగినఛందస్సుకుమాత్ర మెన్నివృత్తము లున్నవో యవి రెట్టించి యందులో రెండు త్రోసి మిగిలిన వెన్నియో యన్ని చెప్పునది.

## నష్టప్రత్యయము.

గీ. పలుకఁబడులెక్క భాగ మేర్పడినలఘువు వ్రాసి బేసైన నొక్కటి వ్రాసిఁ గూర్చి
యది సగము చేసి గురువుంచి తుదకుఁ గనిన, నష్టలబ్ధాఖ్య మయ్యె నానందరంగ! 91

తా. ఎన్నవవృత్త మేరీతి నుండు నని యడిగిన నాలెక్క భాగించి సరిగా నున్న లఘువువ్రాసికొని బేసిగానుండిన నొకటికూర్చి భాగించి యందుకు గురువు వ్రాసికొను నది. ఇట్లు కడదనుక భాగించుకొని గురువులఘువువ్రాయుచు వచ్చినట్లయిన నది నష్ట ప్రత్యయ మగును.

## సంఖ్యాప్రత్యయము.

గీ. వెలయ నీచందమున కన్నివృత్తము లన్నియడుగ నేకోత్తరంబుగా నదివఱకును
గూర్చి యా లెక్క రెట్టించుకొనిన వృత్తసంఖ్య యగు నది రంగరసాతలేంద్ర!

తా. ఈఛందమున నెన్నివృత్తములు పుట్టు నని యడిగిన నెన్నవఛందము చెప్పు చున్నాఁడో యదివఱకు నేకోత్తరవృద్ధిగా రెట్టించి కడనువచ్చినలెక్కను రెట్టించి యిన్నియని చెప్పునది.

## ఉద్దిష్టప్రత్యయము.

గీ. వృత్తమున గురులఘువులు పేర్చి దానిక్రింద నేకోత్తరర్ధి లెక్కించి యాల
ఘువులసంఖ్యతో నొక్కటి గూర్చుకొనిన, నామ ముద్దిష్ట మయ్యె నానందరంగ.

తా. ఈఛందములో నిది యెన్నవవృత్త మనియడిగిన నావృత్తమున్న మేరకు గురులఘువులు వరుసఁగా వ్రాసికొని దానిక్రింద నేకోత్తరవృద్ధిగా లెక్కలెన్నిటి యందు లఘువులక్రింద నుండులెక్కమాత్రము కూడి యందు మఱియొకటిగూడఁ గూర్చుకొని యిన్నవవృత్త మని చెప్పునది.

## లగక్రియాప్రత్యయము.

సులక్షణసారంబున:—

సీ. చక్రి లగక్రియాచక్రంబునకు మేరు వర్ధమేరు వనంగ నమరు నందు
నాదినొక్కటిఁ బెట్టి యాక్రిందటిండ్లలో నారెంటి నిడుచు నయ్యడ్డబంతి
రెండవ దాదిగా రెట్టించి దానిలో నొక్కటొక్కటి తీసి లెక్క విడుచు
నడిచాలిలో నొప్పుకడలెక్క కెక్కుడౌ నంతన నిలుపుచు నవలికడకు
తే. మీఁదియోలికఁబుచ లాదట నినుమడుల్, గూర్చి వ్రాసికొదునహసు మునుపటి
వలెనె నొకటిత్రోసి వ్రాయంగ నగు నిట్టు, లన్నిఛందములకు నవధరింపు. 94

సీ. వరుస నీచక్రాదిఁ బరగడ్డబంతిని సర్వగుర్వులవృత్తసమితి కలరు
నాక్రిందిచాలున నమరు వృత్తములెల్ల నొక్కొక్కమాత్రల నొప్పుచుండు
నావెన్కచాలిపద్యములెల్ల రెండేసిలఘువులు గలవి యై లలిఁ దనర్చు
నానాలుగవచాలినలరువృత్తములు మాత్రలు మూఁటమూఁట నై తనరుచుండు
తే. నిటుల బంతుల కన్నింటి కిట్టిసంజ్ఞ, జరుగుఁ గడబంతివృత్తముల్ సర్వలఘువు
లిది లగక్రియ యనఁదగు నిలను బ్రత్యయంబు నాఱవదైయొప్పు నంబుజాక్ష. 95

తా. మేరువు, అర్ధమేరువు అని రెండుకలవు. అందు మేరుచక్ర మిరువది యాఱుఛందములకు నిరువదియాఱిండ్లునిడివిని, బహుగా నిండ్లు నడ్డబంతులుండ వ్రాసి నిడివిబంతి మొదటియింట నొకటి పెట్టి యాక్రిందియిండ్ల ౨,౪,౮,౧౬,32 యాక్రమమున రెట్టింపులెక్కలు నిరువది యాఱిండ్లను వ్రాసి, ఒక అడ్డబంతి రెండవ యింటి రెండును ఒకటి మూఁడు లెక్కవెట్టి అది రెట్టించి ఒకటితీసి ౫ అవలియింట వ్రాసి యాతీరున నిరువదియాఱుఛందములకును వ్రాసి మొదటినిడివిబంతి రెట్టిలెక్కచేత నడ్డ బంతుల నెల్ల నాయాపైబంతిఁ గూర్చి వ్రాయుచు నధిక మైనలెక్క పుట్టిన విల్పి మఱి యాక్రిందటిరెంటిలెక్కను దాని కలుచ లెల్ల నన్నిఛందస్సుల కొకటొకటి విడిచి యీవిధమున సావధానముగా వ్రాయవలెను.

ఇది షట్ప్రత్యయముల లక్షణము.

## —— లక్షణవృత్తంబులు. ——

౧. ఇఁక నిర్వదియాఱుఛందములకు వివరము. ఉక్త, అత్యుక్త, మధ్య, ప్రతిష్ఠ, సుప్రతిష్ఠ, గాయత్రి, ఉష్ణిక్, అనుష్టుప్, బృహతి, పంక్తి, త్రిష్టుప్, జగతి, అతిజగతి, శక్వరి, అతిశక్వరి, అష్టి, అత్యష్టి, ధృతి, అతిధృతి, కృతి, ప్రకృతి, ఆకృతి, వికృతి, సంకృతి, అభికృతి, ఉత్కృతి అనునామధేయంబులఛందంబు లిర్వదియాఱై విస్తరిల్లె. అందు మొదటిఛందంబున వృత్తములు ౨, రెండవఛందంబున ౪, మూఁడవచ్ఛందంబున ౮, నాలవచ్ఛందంబున ౧౬, ఐదవ చ్ఛందంబున ౩౨, ఆఱవచ్ఛందమున ౬౪, ఈతీరున నేకోత్తరవృద్ధిగా నిరువదియాఱు ఛందంబుల వృత్తంబులు పదుమూఁడుకోట్లు నలువదిరెండులక్షలు పదునేడువేలు నేడునూట యిరువదియాఱు ఉద్భవిల్లి నాల్గేసిపాదంబులుగల్గి యొకయక్షరము మొదలుగఁ గ్రమక్రమంబున నెక్కుడుగణాక్షరంబులు వెలయుచు వేఱువేఱఁ బ్రశస్తంబులై ఛందంబు లనియెడుగనుల వృత్తంబు లనియెడురత్నంబులు పుట్టి విస్తరిల్లె నందుఁ బ్రశస్తంబులైనవిద్యున్మాలయుఁ, జిత్రపదంబును, బ్రమాణియుఁ, గీరకిశోరంబు నుత్సుకంబును, వాగ్మియుఁ, గోమలంబును, శుద్ధవర్ణాటియు, నుపజాతియు, నుపేంద్రవజ్రంబును, శృంగారిణియుఁ, గలరవంబును, నింద్రవజ్రంబును, దోదకంబును, స్వాగతంబును, శ్యేనియు, వాతోర్మియుఁ, భుజంగప్రయాతంబును, దోటకంబును, నింద్రవంశంబును, వంశస్థంబును, ద్రుతవిలంబితంబును, స్రగ్విణియు, జలధరమాలికయు, మత్తమయూరంబును, మంజుభాషిణియు, బంభరగానంబును, లతావృత్తంబును, వసంతతిలకంబును, వనమయూరంబును, బుష్పదామంబును, బ్రహర్షణకలితంబును, సురుచిరంబును, మణిగణనికరంబును, గజరాజంబును, మాలినియు, సుగంధియు, కాంతియు, లలితగతియు, బ్రియకాంతయుఁ, బాలాశదళంబును, బంచచామరంబును, జంద్రభానువును, బృథ్వియు, శిఖరిణియు, మందాక్రాంతంబును, ద్విరితపదగతియు, మత్తకోకిలయు, దేవరాజంబును, శార్దూలవిక్రీడితంబును, గుసుమితలతావేల్లితంబును, దరళయుఁ, భూతిలకంబును, మత్తేభంబును, గలితయుఁ, భుజంగంబును, నుత్పలమాలికయు, నంబురుహంబును, ఖచరప్లుతంబును, సురభూజరాజంబును, స్రగ్ధరయుఁ, గనకలతికయు, మానినియుఁ, జంపకమాలికయు, లాటీవిటంబును, మణిమాలికయు, వనమంజరియు, మాలినియుఁ, గుసుమంబును, మహాస్రగ్ధరయుఁ, దురగంబును, మృగనాభియు, పికిల స్తబకంబును, బంచశరంబును, శృంగారంబును, నశ్వలలితంబును, గవిరాజవిరాజితంబును, సరసిజమాకుళంబును, గ్రౌంచపదంబును, వనరుహంబును, ననురుచియు, విజయంబును, బంధురంబును, బుధవరసుతంబును, భాస్క—

రవిలసితంబును, జారుమతియును, భుజంగవిజృంభితయు, మంగళమహాశ్రీయు నను నీమొదలుగాఁగల వృత్తంబు లపారంబులై విస్తరిల్లుటంజేసి తదీయలక్షణంబులు వివరించెద. నానందరంగేంద్ర! విన నవధరింపుము. మొదలియుక్తాచ్ఛందంబున నొకయక్షరంబు పాదంబుగా రెండువృత్తంబులఁ బుట్టె. నందు 96

శ్రీయనువృత్తము (భీమనచ్ఛందమున).—

"శ్రీ
శ్రీఁ
జే
యుఁ." 97

వ. రెండవయత్యుక్తాచ్ఛందమున రెండక్షరములు పాదములఁ గలనాలుగుసమవృత్తంబులు పుట్టె. అందు

శ్రీపెంపు అనువృత్తము (భీమనచ్ఛందమున).—

"శ్రీపెం
పొప్పన్
ప్రాపుం
దాపున్" 98

వ. మూఁడవమధ్యాచ్ఛందంబున మూఁడక్షరములు పాదములఁ గలసమవృత్తము లెనిమిదిపుట్టె. నందు నాలవదగు

వినయమనువృత్తము (భీమనచ్ఛందమున):—

"వినయం
బునయం
బునయు
జ్ఞానకున్." 99

వ. నాల్గవప్రతిష్ఠాచ్ఛందంబున నాల్గక్షరములు పాదములఁ గలసమవృత్తములు పదునాఱుపుట్టె. నందేడవ దగు

బింబయనువృత్తము (భీమనచ్ఛందమున).—

"పంబి భకా
రంబు గకా
రం బనఁగా
బింబ మగున్." భ. గు. 100

వ. అంద ౧౮వ దగు

సుకాంతియనువృత్తము (భీమనచ్ఛందమున).—

"జకారముఁ
గకారముఁ
సుకాంతి కొ
ప్పకుండు నే." జ. గు. 101

వ. ఐదవసుప్రతిష్ఠాచ్ఛందంబున నైదక్షరములు పాదములఁ గలసమవృత్తంబులు ౩౨ పుట్టె. నందు ౧౬వ దగు

వలమురి యనువృత్తము.—

"నలగపదం
బలవడఁగా
వలమురియో
జలదనిభా" న. లగ. 102

వ. అంద ౭వ దగు

సుందరీవృత్తము (భీమనచ్ఛందమున).—

"చెంది భకారం
బొంది గగంబుల్
సుందరి యగుఁ జే
రందురు మూరుల్." భ. గగ. 103

వ. ఆఱవగాయత్రీచ్ఛందంబునం దాఱక్షరములు పాదములఁ గలసమవృత్తంబులు ౬౪ పుట్టె. నందు ౧౬వ దగు

విజయశుభ మనువృత్తము (సులక్షణసారమున).—

"నయగుణవృత్తిఁ
నయచరణాప్తిఁ
జయశుభవృత్తం
బై యగుకుమారీ!" న. య. 104

వ. అంద ౨౫వ దగు

కిసలయ మనువృత్తము.—

"సస లింపొసఁగఁ
వసుధన్ బదమై
కిసలం బెసఁగుఁ
వసుదేవసుతా!" స. స. 105

వ. ఏడవయుష్ణిక్ఛందంబున నేడక్షరములు పాదములఁ గలసమవృత్తంబులు ౧౨౮ పుట్టె. నందు ౩౭వదగు

ప్రసవపర మనువృత్తము (సులక్షణసారమున).—

"ఎసఁగఁ బదమందుఁ
నసగములు చెందఁ
బ్రసవశర మయ్యెఁ
బిసరుహదళాక్షా!" న. సగ. 106

వ. ఎనిమిదవయనుష్టుప్ఛందంబున నెనిమిదక్షరంబులు పదంబులం గలసమవృత్తంబులు ౨౫౬ పుట్టె. నందు మొదటిదగు

విద్యున్మాలావృత్తము.—

"దేవా మాగా ప్తిఁ విద్యున్మా
లావృత్తం బా రంగాధీశా!" మ. మ. గగ. 107

వ. అందు ౫౫వ దగు

చిత్రపదం బనువృత్తము.—

"రాగిలుఁ జిత్రపదం బై
భాగయుగా న్తత రంగా!" భ. భ. గగ. 108

వ. అందు ౭౬వ దగు

ప్రమాణి యనువృత్తము.—

"ప్రమాణికిం జర ల్గదఁ
వ మొప్పు రంగపార్థివా!" జ. ర. వగణము. 109

వ. తొమ్మిదవ బృహతీచ్ఛందంబునఁదొమ్మిదక్షరంబులు పాదంబులఁ గల సమవృత్తంబులు ౫౧౨ పుట్టె. నందు ౧౭౩ వ దగు

సుత్సుక మనువృత్తము.—

"అంగుగ సుత్సుక మై చనుఁ
రంగనృపా భభరంబులఁ" భ. భ. ర. 110

వ. అందు ౧౭౪వ దగు.

కిశోర మనువృత్తము.—

"సునభరా ప్తి కిశోర మిం
పెనరు రంగమహీపతీ!" న. భ. ర. 111

వ. పదవపంక్తిచ్ఛందంబున పదియక్షరంబులు పాదంబులఁ గల ౧౦౨౪ సమవృత్తంబులు పుట్టె. నందు నేబదైదవదగు

కోమల మనువృత్తము.—

"శ్యామగురుప్రతిభన్ బెంపొందున్
గోమలవృత్త మనన్ రంగేంద్రా." భ. భ. మ. గ. 112

వ. అంద ౧౯౯వ దగు

వాగ్మి యనువృత్తము.—

"వారక యొప్పున్ వాగ్మికి భంబున్
ధారుణి రంగేంద్రా మసగంబుల్" భ. మ. సగ. 113

వ. అంద ౩౮౨వ దగు

శుద్ధవరాటి యనువృత్తము.—

"రంగచ్ఛుద్ధవరాటికిన్ మసల్
రంగోర్వీప వరా జగంబగున్." మ. స. జ. గ. 114

వ. పదునొకండవత్రిష్టుప్ఛందంబునఁ బదునొకొండక్షరంబులు పాదంబులం గలిగిన సమవృత్తంబులు ౨౦౪౮ పుట్టె. నందు ౩౫౬ వ దగు

నింద్రవజ్రావృత్తము.—

"ఆనందరంగేంద్ర మహానుభావా
తానింద్రవజ్రం బగుఁ దాజగా క్తిన్." త. త. జ. గగ. 115

వ. అంద ౩౫౪వ దగు

నుపజాతి (నుపేంద్రవజ్రా)వృత్తము.—

"జత జ్జగగ్గం బుపజాతి కొప్పున్
రతీశతుల్యాకృతి! రంగభూపా!" జ. త. జ. గగ. 116

వ. అంద ౮౩౯ వ దగు

తోట(దోద)క మనువృత్తము.—

"క్ష్మావన భత్రయగా క్తిని రంగో
ర్వీవర తోటకవృత్తము మీఱున్." భ. భ. భ. గగ. 117

వ. అంద ౩౭౭ వ దగు

నుపేంద్రవజ్ర యనువృత్తము.—

"ఉపేంద్రవజ్రం బొనరున్ సిరంగా
ధిపా! జతజ్జద్విగురు ల్చెలంగున్" జ. త. జ. గగ. 118

వ. అంద ౮౮౩ వ దగు

స్వాగత మనువృత్తము.—

"స్వాగతంబు రనభ ల్గగ యుక్తిన్
రాగిలున్ విజయరంగమహీపా!" ర. న. భ. గగ. 119

వ. అంద ౮౧౭ వ దగు

వాతోర్మి యనువృత్తము.—

“దాసత్రాతా మభతంబుల్ లగమై
భాసిల్లున్ రంగప వాతోర్మి కిలన్.” మ. భ. త. లగ. 120

వ. పంద్రెండవజగతీచ్ఛందంబునఁ బంద్రెండక్షరంబులు పాదంబులం గలసమవృత్తంబులు ౪౦౯౬ పుట్టె నందు ౮౮౦ వ దగు

కలరవ మనువృత్తము.—

“కలరవవృత్తము గాంచు నజాయల్
బలయుత రంగనృపాలకచంద్రా!” న. జ. జ. య. 121

వ. అంద ౧౭౫౬ వ దగు

తోటక మనువృత్తము.—

“ససలున్ ససలున్ వరుసం గదియన్
రసఁ దోటకమై తగు రంగనృపా!” స. స. స. స. 122

వ. అంద ౧౧౭౧ వ దగు

స్రగ్విణీ యను వృత్తము.—

“సారె భూభృద్యతిన్ స్రగ్విణీవృత్త మా
రారరల్ గూడినన్ రంగరాయాగ్రణీ!” ర. ర. ర. ర. 123

వ. అంద ౫౮౬ వ దగు

భుజంగప్రయాత మనువృత్తము.—

“యయాయాయల్ భుజంగప్రయాతాన కిష్టా
నయా నాగవిశ్రాంతి నానందరంగా!” య. య. య. య. 124

వ. అంద ౧౩౮౧ వ దగు

నింద్రవంశ మనువృత్తము.—

“తా నింద్రవంశం బగుఁ దాజరాప్తిచే
నానందరంగా! వడి! యామమైఖరిన్.” త. త. జ. ర. 125

వ. అంద ౧౩౮౨ వ దగు

వంశస్థ మనువృత్తము.—

“సనీతి వంశస్థ మగున్ జతజ్జరల్
పెనంగ రంగోర్విప! షడ్విరామతన్” జ. త. జ. ర. 126

వ. అందు ౧౪౬౪వ దగు

ద్రుతవిలంబిత వృత్తము:—

"ద్రుతవిలంబిత రూఢిని రంగభూ
పతి! మరుద్యుతిఁ జర్వు నభారలన్." న. భ. భ. ర. 127

వ. అందు ౮౮౦ వ దగు

తోధకవృత్తము.—

"ద్విపయతిఁ దోధకవృత్తము రంగా
ధిపతి నజాయలఁ దేజముఁ జెందున్." న. జ. జ. య. 128

వ. అందు ౨౪౧ వ దగు

జలధరమాలావృత్తము.—

"మారమ్యాస్యా జలధరమాలావృత్తం
బౌ రంగేంద్రా! మభసమ లందంబైనన్." మ. భ. స. మ. 129

వ. పదుమూఁడవదగు నతిజగతీచ్ఛందంబునందుఁ బదుమూఁడక్షరంబులు పాదంబులం
గలసమవృత్తంబులు ౮౧౯౨ పుట్టె. నందు ౩౫౨౦ వ దగు

బంభరగాన మనువృత్తము.—

"ప్రజితవిమత బంభరగాన మగున్
గజయుతి ననభాగల రంగనృపా!" న. న. భ. భ. గ. 130

వ. అందు ౪౦౪౮వ దగు

లతావృత్తము.—

"సతపడి రంగేశ్వర నయననగో
న్నతిని లతావృత్తము చెలువమరున్." న. య. నన. గ. 131

వ. అందు ౨౭౯౬వ దగు

మంజుభాషిణి యనువృత్తము.—

"చను మంజుభాషిణి సజల్సజప్రగా
ప్తిని రంగధీర! నవవిశ్రమోన్నతిన్." స. జ. స. జ. గ. 132

వ. పదునాల్గవశక్వరీచ్ఛందంబునందు పదునాలుగక్షరంబులు పాదంబులం గలసమ
వృత్తంబులు ౧౬౩౮౪ పుట్టె. నందు ౪౦౯౬వ దగు

సురుచిర మనువృత్తము.—

"యతి నిధి దుగనన లమరిన రంగ
క్షితిపతిమణి సురుచిర మగు గాప్తిన్." న. న. న. న. గగ. 133

వ. అందు ౨౯౩౩ వ దగు

వసంతతిలకావృత్తము.—

"ధీతత్పరా వసుయతిన్ తభజాగగప్ర
ఖ్యాతిన్ వసంతతిలకం బగు రంగధీరా!" త. భ. జ. జ. గగము. 134

వ. అంద ౩౮౨౩ వ దగు

వనమయూర మనువృత్తము.—

"అవనమయూరమున కా భజసనగ్గా
ప్రావిరళరత్నయతి రంగమహిపాలా!" భ. జ. స. న. గగ. 135

వ. అంద ౮౧౨౮ వ దగు

ప్రహరణకలిత మనువృత్తము.—

"బలునసభనవల్ ప్రహరణవిలస
త్కలితకుఁ దగు రంగనృప వసుయతిన్.", న. న. భ. న. వ. 136

వ. పదునైదవ యతిశక్వరీచ్ఛందంబునఁ బదునైదక్షరంబులు పాదంబులం గల సమ
వృత్తంబులు ౩౨౭౬౮ పుట్టె నందు ౧౫౭౮౮వ దగు

గజరాజ మనువృత్తము.—

"సజభా! సలఘు విశ్రమ రీతిఁ దనరినన్
గజరాజ మౌను రంగనృపాల వసుమతిన్." స. జ. భ. భ. స. 137

వ. అందు ౪౬౭౨ వ దగు

మాలినీవృత్తము.—

"నవవిరమణ యుక్తిన్ నామయాసంగతంబై
యవనిఁ దగును మాలిన్యాఖ్యచే రంగధీరా!" న. న. మ. య. య. 138

వ. అంద ౧౬౩౮౪ వ దగు

మణిగణనికర మనువృత్తము.—

"ననలను ననసల నవయతిఁ దగి రం
గనృపతిమణి మణిగణనికరము నా." న. న. న. న. స. 139

వ. అంద ౧౦౯౨౩ వ దగు

సుగంధి యనువృత్తము.—

"ఖండవిశ్రమంబునన్ సుగంధి యొప్పి మిన్నగా
నుండు సారజల్ రజల్ రయుక్తి రంగధీమణీ!" ర. జ. ర. జ. ర. 140

వ. అందు ౧౭౪౦౯ వ దగు

**లలితగతి యనువృత్తము.—**

"నలిని బదునొకటి యతి నానజసలున్
లలితగతి కలరు నిల రంగనృపతీ!" న. న. న. జ. స. 141

వ. పదునాఱవ యష్టిచ్ఛందంబున బదునాఱక్షరంబులు పాదంబులంగల ౬౫౫౩౬ సమవృత్తంబులు పుట్టె నందు ౪౩౬౮౯ వ దగు

**చంద్రభాను వనువృత్తము.—**

"నరజరల్ జగల్ గదించినం దిశావిరామ మై
యరయ జంద్రభానువృత్త మాను రంగభూవరా!" న. ర. జ. ర. జ. గ.

వ. అందు ౪౩౬౯౧ వ దగు

**పంచచామర మనువృత్తము.—**

"క్రమంబునం జరల్జరల్జగంబు గల్గి పంక్తివి
శ్రమా ప్తిc బొల్చుc బంచచామరంబు రంగధీమణీ!" జ. ర. జ. ర. జగ.

వ. అందు ౫౨౨౭౩ వ దగు

**ప్రియకాంత యనువృత్తము.—**

"నయనయసల్గం బలవడినంతన్ బ్రియకాంతా
హ్వయ మగు నేకాదశయతి రై రంగమహీశా!" న. య. న. య. స. గ.

వ. పదునేడవ, యత్యష్టిచ్ఛందంబునందు బదునేడక్షరంబులు పాదంబుల గల సమవృత్తంబులు ౧౩౧౦౭౨ పుట్టె నందు ౩౮౭౫౦ వ దగు

**పృథ్వీవృత్తము.—**

"జసల్జసయవంబుతోను జలజాప్తవిశ్రామతన్
బొసంగు నిల బృథ్వీవృత్తము సుభోగరంగాధిపా!" జ. స. జ. స. య. వ.

వ. అందు ౨౯౩౩౦ వ దగు

**శిఖరిణి యనువృత్తము.—**

"యశోభూపాయొప్పన్ యమనసభవప్రాప్తినిద్రయో
దశోద్యద్విశ్రాంతిన్ శిఖరిణిలసద్రంగనృపతీ!" య. మ. న. స. భ. వ.

వ. అందు ౧౫౯౨౯ వ దగు

**మందాక్రాంత యనువృత్తము.—**

"సంతుష్టాశా మభనతతగాసమ్మతిం ధాత్రి మందా
క్రాంతం బర్యున్ బదునొకయతిన్ రంగభూపాలవర్యా!"
మ. భ. న. త. త. గ. గ. 147

వ. అంద ౩౨౪౬౭ వ దగు

త్వరితపదగతి యనువృత్తము.—

"అయిదునగణములు గగ మమితగుణ రంగేం
ద్ర యతిపదునొకటఁ ద్వరితపదగతి కొప్పుఁ."

న న. న. న. న. గగ. 148

వ. పదునెనిమిదవ దగుధృతి యనుఛందంబునఁ బదునెనిమిదియక్షరంబులు పాదంబులం గలసమవృత్తంబులు ౨౬౨౧౪౪ పుట్టె నందు ౧౨౫౧౧౨ వ దగు

దేవరాజ మనువృత్తము.—

"క్షితినరల్ నజల్ భసలును జెన్నుగా నభవయతి
స్థితియు దేవరాజమునకుఁ జెల్లు రంగనరపతీ!" న. ర. న. జ. భ. స. 149

వ. అంద ౫౩౦౧౫ వ దగు

మత్తకోకిల యనువృత్తము.—

"సత్తయారసజాభరల్ భవసంఖ్య విశ్రమ మొప్పినన్
మత్తకోకిలవృత్త మౌ నసమానరంగనృపాలకా!" ర. స. జ. జ. భ. ర.

వ. అంద ౩౪౭౫౪ వ దగు

కుసుమితలతావేల్లిత యనువృత్తము.—

"శ్రీరంగోర్వీశా మతనయయయుల్ చెంది విశ్రాంతియున్ వే
ర్వేఱన్ మిత్రాప్తిన్ గుసుమితలతావేల్లితావృత్తమయ్యెన్."

మ. త. న. య. య. య. 151

వ. పందొమ్మిదవ యతిధృతిచ్ఛందంబునందుఁ బందొమ్మిదక్షరంబులు పాదంబులం గల సమవృత్తంబులు ౫౨౪౨౮౮ పుట్టె నందు ౧౮౫౩౩౪వ దగు

శార్దూలవిక్రీడిత యనువృత్తము.—

"సారంబౌ మసజస్సతాగురువులున్ శార్దూలవిక్రీడితం
బారూఢిం బదుమూటఁ గల్గుయతిచే నానందరంగాధిపా!"

మ. స. జ. స. త. త. గ. 152

అంద ౧౭౬౦౩౫ వ దగు

భూతిలక మనువృత్తము.—

"సారెకు భారసజాగముల్ మది సారసాప్తవిరామమున్
జేరిన భూతిలకం బగున్ సుతశీల రంగనృపాలకా!"

భ. భ. ర. స. జ. జ. గ. 153

వ. అంద ౧౮౬౦౪౦వ దగు.

తరళ యనువృత్తము.—

“తరళ కా నభరల్సజాగయుతంబుగా నినవిక్రమ
స్ఫురణా రంగనృపాలశేఖర భూరిదానగుణాకరా” న. భ. ర. స. జ. జ. గ.

వ. ఇరువదవ దగుకృతిచ్ఛందంబునం దిరువదక్షరంబులు పాదంబులం గలసమవృత్తంబులు ౧౦౪౮౫౭౬ పుట్టినందు ౫౨౨౧౭౬వ దగు

కలిత యనువృత్తము.—

“ననభసననవంబుల నలినాప్తవిరమణము రస
ప్రణుత కలితవృత్త మమరు రంగమనుజపతిమణీ”! న. న. భ. స. న. న. వ.

వ. అంద ౨౯౮౬౭౬వ దగు

మత్తేభవిక్రీడితావృత్తము.—

“నలువొందన్ సభరల్ నమ ల్యవలతో నంగూడి మత్తేభ మిం
పలరారున్ బదునాలుగా విరతిచే నానందరంగాధిపా!”
స. భ. ర. న. మ. య. వ. 156

వ. అంద ౩౫౫౭౯౯వ దగు

నుత్పలమాలికావృత్తము.—

“పన్నిపదాయతిన్ భరనభారవసంజ్ఞగణాళిఁ గూడి యు
త్పన్నతవృత్తితో వెలయు నుత్పలమాలిక రంగధీమణీ!”
భ. ర. న. భ. భ. ర. వ. 157

వ. అంద ౩౭౨౨౧౬వ దగు

భుజగ మనువృత్తము.—

“మును నభల్ నభరసవముల్ పదుమూఁట విశ్రమ మొప్పినన్
ఘనవజారతవిజయరంగశిఖామణీ భుజగం బగున్.న.” భ. న. భ. ర. స. వ.

వ. అంద ౩౭౨౧౫౧వ దగు

నంబురుహ మనువృత్తము:—

“నాలుగుభంబులపై రసవంబులు నల్వొగఁ బదుమూఁట నిం
పొలి విరామము లంబురుహంబున కొప్పు రంగమహీపతీ!”
భ. భ. భ. భ. ర. స. వ. 159

వ. ఇరువదియొకటవ దగుప్రకృతిచ్ఛందంబునం దిరువదియొకండక్షరంబులు పాదంబులం గలసమవృత్తంబులు ౨౦౯౭౧౫౨ పుట్టినందు ౭౮౬౧౦౪వదగు

సురభూజరాజ మనువృత్తము.—

"రవియతిఁ సురభూజరాజము ప్రబలు నభరనసారలఁ
తవిలి రంగమహీతలాధిప! దళితవిమతనృపాలకా!న" భ. ర. న. న. న.ర.

వ. అంద ౭౧౧౬౦౦వ దగు

చంపకమాలిక యనువృత్తము.—

"సలలితరీతితో నజభజాజరసంజ్ఞగణాళిఁజంపకం
బలవడ రుద్రవిశ్రమసమంచిత మై తగురంగభూవరా!"
న. జ. భ. జ. జ. జ. ర. 161

వ. అంద ౩౦౨౯౯౩వ దగు

స్రగ్ధర యనువృత్తము.—

"సారెఁ నాగాధిరాట్పంచదళవిరమతిఁ స్రగ్ధరావృత్త మౌఁ గాం
తారాజీవాస్త్ర యుద్యన్మరభనయయయోద్భానిమై రంగభూపా"
మ. ర. భ. న. య. య. య. 162

వ. అంద ౭౪౯౩౦౪వ దగు

వనమంజరి యనువృత్తము.—

"నగణముపై జజజాభరలుఁ పదునాల్గిటఁ విరమంబునఁ
దగి చెలఁగుఁ వనమంజరివృత్తము ధాత్రి రంగనృపాలకా"
న. జ. జ. జ. జ. భ. ర. 163

వ. ఇరువదిరెండవ దగు నాకృతిచ్ఛందంబునం దిరువదిరెండక్షరంబులు పాదంబులం గలవృత్తంబులు ౪౧౯౪౩౦౪ పుట్టె నందు ౧౭౯౭౫౫౯వ దగు

మానిని యనువృత్తము.—

"ఏడిటవళ్లు మహిఁ బదుమూఁడిట యొక్కమతెక్కువయిర్వదిటఁ
కూడిన మానిని కొప్పును శైలభగుర్వులు రంగప! గూఢమగాఁ."
భ. భ. భ. భ. భ. భ. భ. గురు. 164

వ. అంద ౨౦౯౭౧౫౨వ దగు

కనకలతిక యనువృత్తము:—

"దనర నిసుల కవలివడి సతనగణములు గురువు రం
గనృపతిమణి వితరణగుణిక నకలతికకును దగుఁ."
న. న. న. న న. న. న. గ. 165

వ. అందు ౬౦౫౯౮౮వ దగు

మహాస్రగ్ధర యనువృత్తము:—

“రవి ఖండగ్లౌకళావిక్రమములను మహాస్రగ్ధరావృత్త మా శ్రీ
సహితౌదార్యా సతావల్ సరరగురువు లుంచంగ శ్రీరంగభూపా!”
స. త. త. న. స. ర. ర. గ. 120

వ. అందు ౧౪౯౦౯౪౪వ దగు

తురగ మనువృత్తము:—

“ఇలను దురగము నెనిమిదిటఁ బదునేనిటన్ యతు లొప్పఁగా
నలరు నలునగణములు సజజగలంది రంగమహీపతీ!”
న. న. న. న. స. జ. జ. గ. 121

వ. ఇరువదిమూఁడవవికృతిచ్ఛందంబునం దిరువదిమూఁడక్షరంబులు పాదంబులఁగల
వృత్తంబులు ౮౩౮౮౬౦౮ పుట్టు నందు ౪౧౯౩౭౮౪ వ దగు

కుసుమ మనువృత్తము:—

“నభనభ త్రిగనగణము ల్వగణయుతమయి చెలు వలరినన్
విభుఁడు రంగనృపతి! త్రయోదశవిరతి వసుమతిఁ గుసుమమా.”
న. భ. న. భ. న. న. న. వ. 122

వ. అందు ౩౫౯౫౧౨౦వ దగు

కవిరాజవిరాజిత మనువృత్తము:—

“నగణము షడ్జగణంబులపై వగణంబుఁ ద్రయోదశవిశ్రమమున్
దగఁ గవిరాజవిరాజితవృత్త మునంజను రంగనృపాలమణీ!”
న. జ. జ. జ. జ. జ. జ. వ. 123

వ. ఇరువదినాల్గవ దగుసంకృతిచ్ఛందంబునం దిరువదినాలుగక్షరంబులు పాదంబులం
గలసమవృత్తంబులు ౧౬౭౭౭౨౧౬ పుట్టు నందు ౪౧౯౩౪౭౯వ దగు

పంచశర మనువృత్తము:—

“మించినరుద్రప్రౌఢిని బందొమ్మిదిటను యతి తగి మెఱసినయంతన్
బంచశరం బౌ రంగనృపాలప్రభుతిలక! భమసభనననయాప్తిన్.”
భ. మ. స. భ. న. న. న. య. 124

వ. అంద ౪౧౯౩౩౯౦వ దగు

శృంగార మనువృత్తము:—

"మృదువిశ్రామం బవలఁ బందొమ్మిదిటను యతి తగి మెఱసినయంతఁ
గడు శృంగారాఖ్యఁ జెలంగుఁ రంగనృపతి! సతయభననయయుక్తిన్."

స. త. య. భ. న. న. న. య. 125

వ. ఇరువదియైదవ దగు నతికృతిచ్ఛందంబునం దిరువదియైదక్షరంబులు పాదం
బులం గల సమవృత్తంబులు ౩౩౫౫౪౪౩౨ పుట్టె నందు ౧౬౮౮౬౬౦౧వ దగు

వనరుహా మనువృత్తము:—

"రుద్రప్రౌఢిని బందొమ్మిదిటఁ రుజ లగుయతు లానరుట వనరుహా హై
భద్రశ్రీయుత! రంగాధిపతీ! పరగులిపుల మసభభనననగల్."

మ. స. భ. భ. న. న. న. న. గ. 126

వ. అంద ౪౧౮౯౯౦౪వ దగు

సురుచి యనువృత్తము:—

"వసుమనువుల నిర్వదియొకటఁ జెల్వై విరమణములు వఱలం బాగా
నసమసురుచి శ్రీవారిసమ రంగేంద్రా! ననభసతననయగప్రాప్తిఁ."

న. న. భ. స. త. న. న. య. గ. 127

వ. అంద ౧౬౬౪౪౫౧౧వ దగు

విజయ మనువృత్తము:—

"భానులఁ బదియుం దొమ్మిదిటఁ జొప్పడి విరతులు సేర్పడ విజయ మగుఁ
పైనిరయుతరంగాధిపస్ఫ్లాణసు భసభతనల్ సననగములతోఁ."

భ. స. భ. త. న. స. న. న. గ. 128

వ. అంద ౨౩౯౧౩౧౧వ దగు

భాస్కరవిలసిత మనువృత్తము:—

"మానితసుగుణ త్రయోదశవిశ్రామంబున భనజయభననసగా ప్తిఁ
భానుసదృశరుచిరంగనృపాలా భాస్కరవిలసిత మగునిలలోనఁ."

భ. న. జ. య. భ. న. న. స. గ. 129

వ. అందు ౧౫౬౪౮౩౫వది యగు

చారుమతి యనువృత్తము:—

“చారుమతి యొప్పును భజల్ సనభజల్ సనగ
సంగతి కవీంద్రవినుతా !
సారకుఁ త్రయోదశకసప్తదశసద్యతి ల
సద్గతిని రంగనృపతీ !”

భ. జ. స. న. భ. జ. స. న. గ. 130

వ. ఇరువదియాఱవ దగు నుత్కృతిచ్ఛందంబునం దిరువదియాఱక్షరంబులు పాదంబుగాం గలసమవృత్తంబులు ౬౭౧౦౮౮౬౪ పుట్టె నందు ౧౫౬౫౮౩౫వ దగు

మంగళమహాశ్రీ యనువృత్తము:—

“సత్తుగనురత్నములు సప్తదశమంబునను
సద్యతులు మంగళమహాశ్రీ
వృత్తమున కా భజసవృత్తినభజల్సనల
పై గురులు రంగనృపధీరా !”

భ. జ. స. న. భ. జ. స. న. గ. గ. 131

ఇవ్విధంబున నుక్తాదియిరువదియాఱుచ్ఛందంబుల నుద్భవిల్లినవృత్తంబు లందు నూతనపురాతనవృత్తంబులు కొన్ని పూర్వకవిప్రయోగసరణి వివరించినాఁడ, నింకనం దుద్ధరమాలావృత్తంబులు స్వస్థానపరస్థానవృత్తంబులు మొదలుగాఁ గలవృత్తభేదంబులు వివరించెద.

క. ధర రంగధీమణీ! యీయిరువదియాఱక్షరముల కెక్కుడు లై యు
ద్ధరమాలావృత్తము లని, పరగు లయగ్రాహి లయవిభాతియుఁ గృతులన్. 132

లయగ్రాహివృత్తము:—

“విస్తృ వెలయన్ భజసనమ్ములు మఱిన్ భజస
నమ్ములపయిన్ భయగణమ్ములు లయగ్రా
హి స్ఫుటయు రంగనృప! యిమ్మహిని బ్రాసయుతు
ల స్ఫుటని నాల్గుచరణమ్ములను వేడ్కన్.”

భ. జ. స. న. భ. జ. స. న. భ. య. 133

లయవిభాతి:—

"నగణము సనమ్ములును నగణము సనమ్ములును
నగణము సనమ్ములును నగణము సగంబుల్
జగతిఁ గృతులందు వెలయఁగ లయవిభాతి యనఁ
దగు విజయరంగనృప! యగణితగుణాఢ్యా!"
న. స. న. న. స. న. న. స. న. న. స. గ. 134

వ. మఱియు లయవిహారి, తరువోజ, త్రిభంగి మొదలగునవియు, బహువిధోపరివృత్తంబులుంగలవు. వెండియు దండకవృత్తంబులు దశవిధంబులుగల వవి చండవృష్టి, అర్ణ, అర్ణవ, వ్యాళ, జీమూత, లీలాకర, ఉద్దామ, శంఖ, తగణ, యగణ దండకంబులు ప్రశస్తంబులై విస్తరిల్లు నందు మొదటి చండవృష్టిదండకంబునకు ౨౭ అక్షరంబు లొప్పు నది యెట్టులనిన.

"నగణయుగముమీఁద రేఫావళుల్ మానిసం
ఖ్యఁ దగఁ జండవృష్ట్య మహిఁ భూధవా!"
న. న. ర. ర. ర. ర. ర. ర. ర. 135

క్రమంబున [1]నర్ణాదిదండకములకు నొక్కొక్క రగణ మెక్కునగా నొప్పుచుండును.

భీమనచ్ఛందంబున:—

"అమరఁగ ననహంబు లందాదిగా నొండె కాదేని నాదిం దకారంబుగా నొండెలోనం దకారంబు లిమ్మైఁ గకారావసానంబుగాఁ జెప్పినన్ దండకం బండ్రు దీనిం గవీంద్రుల్ జగద్గీతకీర్తీ! పురారాతిమూర్తీ! సదాచారవర్తీ! వణిగ్వంశచూడామణీ! బంధుచింతామణీ! రేచనా! కావ్యసంసూచనా! దానవైరోచనా!"

అనియున్నది గనుకఁ బురాతనకవులు తగణప్రధానముగానే దండకములు రచియించినారు గనుక నాలాగునను జెప్పవచ్చును.

రగడలు:—

రగడలు తొమ్మిదివిధములు. హయప్రచారము, తురగవల్గనము, విజయమంగళము, ద్విరదగతి, విజయభద్ర, మధురగతి, హరిగతి, హరిణగతి, వృషభగతి అని. అందు హరిగతి యనురగడకు అటతాళము; హయప్రచారము, తురగవల్గనము, విజయమంగళము వీనికి రూపకతాళము; మధురగతి యనురగడకు నేకతాళము; ద్విరదగతి,

1 నార్ణాది.

విజయభద్ర వీనికి జంపెతాళము; హరిణగతి, వృషభగతులకుఁ ద్రిపుటతాళము. ఇట్లు నవవిధంబు లైనరగడలు తాళభేదంబులు దెలుఁగుచు నుదాహరణంబులకు నాకరంబైయుండు. ఆయుదాహరణములు వీరావలి మొదలయినవి పెక్కులుగలవు.

భీమనగారు సప్తవిభక్తులు సంబోధనతోఁగూడ నెనిమిదివిభక్తులకు వరుసగాఁ గృతినాయకాంకితపద్యంబులు రచియించి రగడల పోలిగా ౮ దళంబులతోఁ గళిక యనఁగా వివరించి యందు సగం బుత్కలికగా నేర్పరిచి యేదేసిపదమ్ము లేక సమాసరీతి విభక్త్యర్థమ్ము లుండఁజెప్పి వానికి సరిగా నెనిమిదవదళంబుఁ గూర్చి కడను బద్యం బొకటి సర్వవిభక్త్యర్థకంబుగాఁ జెప్పవలయుననియు నట్లుకాదేని యన్నియుత్కలికలకు విభక్త్యాభాసంబుగాఁ జెప్పి షష్ఠ్యుత్కలికకేనియుఁ జతుర్థ్యుత్కలికకేనియుఁ బొసఁగునట్లు రచియింపవలయునని చెప్పినారు. ఈవిభక్తుల కధిదేవతలు. ప్రథమకువీరావలి; ద్వితీయకుఁగీర్తిమతి; తృతీయకుసుభగ; చతుర్థికి భోగమాలిని; పంచమికిఁ గళావతి; షష్ఠికి గాంతిమతి; సప్తమికిఁ గమల; సంబోధనకు జయపతి. అను నీపేరులు గలుగఁ జెప్పినఁ దద్దేవతలు సకలశుభంబు లొసంగుదురు. ఇవ్విధంబునం బలుక నది యుదాహరణం బనందగును.

మఱియు ననంతనపథ్యార్య, విపులార్య, చపలార్య, ముఖచపలార్య, జఘనచపలార్యఅని యైదువిధంబుల యార్యావృత్తంబులును; మహాక్కర, మధ్యాక్కర, మధురాక్కర, అల్పాక్కర, అంతరాక్కర అనియక్కరజాతివృత్తంబులు ౫ తెఱంగులును; గద్య, బిరుదుగద్య, చూర్ణిక, వచనము, విన్నపములు నని ౫ విధములు గద్యలును, ఆటవెలఁది, తేటగీతి, పవడగీతి, మలయగీతి, ఉపగీతి, ఉద్గీతి, యార్యాగీతి యని ౭ విధంబులగీతంబులును; వృత్తప్రాససీసము, సర్వతఃప్రాససీసము, అర్ధసమసీసము, అవకలిసమసీసము, అవకలివడిసీసము, అవకలిప్రాససీసము, సర్వలఘుసీసము, ఉత్సాహవేదండసీసము, విషమసీసము, సమనామప్రాససీసము, గీతరహితచతుష్ప్రాససీసము, సర్వవడిసీసము అని ౧౨ విధములసీసపద్యములును; సమకందము, విషమకందము, ఆర్యాకందము, రుచకందము, నిడుదకందము, ద్వివిధకందము, చతుర్విధకందము, వృత్తగర్భితకందము, ప్రమితాక్షరకందము నన ౯ విధంబులకందపద్యములును; పంచరత్నంబులు, దిగ్గజంబులు, నవరత్నంబులు, కళావళి, తారావళి, విద్యావళి, శతకము, వృత్తమాలిక, కందమాలిక, సీసమాలిక, యక్షగానము, నాటకము, కీర్తనలును, పదములు, నూళాదిశాళకా(క)ట్నములు, ధవళములు, శోభనములు, ఉరుటణులు, ఆరతిపాటలు, జోలలు, అష్టకములు, ఏలలు, గొబ్బిళ్లు, చందమామపదములు మొదలుగాఁగల బహువిధగతుల నతుల ప్రభావంబుల గంగాప్రవాహంబులై విస్తరిల్లు. మఱియుఁ బద్యభ్రమక, పాదభ్రి

మళ, సౌగంధిక, కుసుమమంజరీగర్భితోత్పలమాలికా, కందగీతగర్భిత చంపకమాలికా, వృత్తకందగర్భితసీస, మంగళమహాశ్రీ, వనమయూరగర్భితలయగ్రాహి, కందద్వయగర్భితక్రౌంచపద, గీతగర్భితవృత్తాదులును; చలజిహ్వ, అచలజిహ్వ, ఓష్ఠ్యము, నిరోష్ఠ్యము, ఉత్వకందవృత్తములు, ఇత్వకందములు, అత్వకందములు, పాదగోపనంబులు, గుణితరీతులు, తురగ, శంఖ, డిండిమ, మండూక, చక్రవాళములును; త్రిపాదసంఘట్టనంబులును; శంఖబంధ, చక్రబంధ, ఖడ్గబంధ, శార్ఙ్గబంధ, గదాబంధ, పద్మబంధ, ఛత్రబంధ, చామరబంధ, శూలబంధ, దశావరణచక్రబంధ, కులాలచక్రబంధ, మణిమాలికాబంధ, పుష్పగుచ్ఛబంధ, పుష్పమాలికాబంధ, చతురంగబంధ, డమరుబంధాదిచిత్రకవిత్వనానావిధబంధనిబంధనంబులును; త్రిపాదసమస్యాపూర్తి విషమసమస్యాపూర్తులు మొదలుగాఁ గలప్రయాసబంధంబు లనేకంబులు గలిగి, ఆశు చిత్ర మధుర విస్తారంబు లనుచతుర్విధకవితాచాతురీమహిమంబులు విస్తరిల్లియున్న యవి. కావున నిట్టికవిత్వంబునందుఁ బదవాక్యాదిదోషంబులు పెక్కులు గల వవి యెట్లనిన:— 137

సీ. పునరుక్తి గ్రామ్యంబు పోఁవ విసంధి సంశయము హీనోపమ చతురుప్రాస
భంగంబు విశ్రమభంగంబు ప్రక్రమభంగంబు ఛందోవిభంగము యతి
మాత్రయు న్యూనోపమయు భిన్నలింగంబు వ్యర్థంబు పరమగూఢార్థసరణి
యమరఁ గ్లిష్టార్థ మనన్యప్రయోగంబు లాది యానష్టాదశాతిదోష

తే. ములను వర్జించి కృతిపతికులము తారఁ
గని శుభగణంబు తద్యామమునను మొదట
నిలుపు పెడ సమముఖవర్ణములును బీజ
యుక్తముగఁ జూచి కృతి పూన్ప నొదవు శుభము. 138

వ. కావునఁ గవీంద్రు లగువార లిన్ని తెలుంగుల విమర్శించి కృతులు రచియించిరేని యవి యుత్తమకావ్యంబు లనంబరగుఁ గావున నేను గవితాలక్షణప్రకరణంబు లన్నియు టీకామూలంబును లక్షణలక్ష్యయుక్తంబును గాఁ దేటపఱచుటం జేసి సుకవు లైనవారు తప్పొప్పు లారసి క్షమించి యీ యానందరంగచ్ఛందంబు నాచంద్రార్కంబుగా వర్ధిల్లునట్లు ననుగ్రహింపఁదగిన దని వేఁడుకొనియెద:

మత్తకోకిల:—

సాధుపోషణ దుష్టభీషణ సత్యభాషణభూషణా
యోధనాయక ధీరగాయక యూథగేయక సాయకా

బోధబంధుర ధీయుగంధర భూధురంధరసింధురా
సాధువిగ్రహ భీమవిగ్రహ శాత్రవాగ్రహనిగ్రహా! 139

మ. హరిసద్విక్రమచంద్రచేలవిధుభక్తాగ్రేసరాయబ్జసుం
దరపాణిద్వయసోమభూతియుతసన్నాథాసు(న)జైవాతృకా
యరిహారాజకళానిధీ కుముదమిత్రాగోమదీశాన్వయా
హరిణాంకస్ఫుటబింబసన్నిభముఖా యానందరంగాధిపా! 140

క. భువనందసంతతిపయో,వననిధిరాకాశశాంకవాసవవిభవా
వనితాజనతానూతన, మనసిజయానందరంగమహీపతిచంద్రా! 141

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వర కరుణాకటాక్షలబ్ధసాహితీవిభవ ధర్మవెచ్చ కులజలధికుముదమిత్ర వేంకటకృష్ణార్యపుత్త్ర శ్రీవత్సగోత్రపవిత్ర విద్వజ్జనమిత్ర సుకవిజనతాలవిత్ర యార్వేలకమ్మనియోగికులీనలక్షణకవి కస్తురిరంగనామధేయప్రణీతం బైన యానందరంగచ్ఛందం బను లక్షణచూడామణియందు సర్వంబును జతుర్థాశ్వాసము.

ఆనందరంగరాట్ఛందము సంపూర్ణము.

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—19[illegible].